# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

**OFFICIAL REPORT**

శుక్రవారము, అక్టోబరు 7, 2005

12 వ శా. స. IV స. వాల్యూం -- VII నంబరు --6

శక సంవత్సరము - 1927, అశ్వీయుజం - 15

**FRIDAY, THE 7th OCTOBER, 2005**

**12 L.A. IV S. VOL-- VII No. - 6**

**15 - Asvin , 1927 - S.E.**

#


శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

ఆంధ్రప్రదేశ్ శాసనసభ

# ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ కె. ఆర్. సురేష్‌రెడ్డి |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ టి. జీవన్ రెడ్డి |
| | | శ్రీ బి. వేదవ్యాస్ |
| | | శ్రీమతి కుతూహలమ్మ |
| | | శ్రీ నాదెండ్ల మనోహర్ |
| | | శ్రీ డి. నరేంద్ర కుమార్ |
| | | శ్రీ ఎ. గోవింద నాయక్ |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| సంయుక్త కార్యదర్శి | : | శ్రీ షాబాజ్‌ఖాన్ |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ ఎస్. వెంకటేష్ |
| | | శ్రీ ఎస్. రాజ సదారామ్ |
| | | శ్రీ యు. జగదీశ్వర్ |
| | | శ్రీ ఎన్. అంజయ్య |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ డి.శివరావు |
| | | శ్రీ ఎం. పాండురంగాచార్య |
| | | శ్రీ పి. సీతారాములు |
| | | శ్రీ కె.ఎ.నర్సింహరాజు |
| | | శ్రీ డి. నర్సింహులు |
| | | శ్రీ పి. సత్యనారాయణ |
| | | శ్రీ ఎ. అశోక్‌రావు |
| | | శ్రీ కె. తులసీరాం |
| | | శ్రీ డి. సత్యనారాయణ |
| | | శ్రీ ఎ. రామిరెడ్డి |
| | | శ్రీ పి. సుదర్శన్ రెడ్డి |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీమతి వి. గిరిజా సుందరి |

--------

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
# అధికార నివేదిక

## ( పన్నెండవ శాసనసభ)
## ( నాల్గవ సమావేశము : ఆరవరోజు )
## శుక్రవారము, అక్టోబరు 7, 2005
## సభ ఉ. గం. 8.30 లకు ప్రారంభమైనది
## ( గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు )

----------

### విషయ సూచిక


1. సభా కార్యక్రమము

    వాయిదా తీర్మానములు

2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు
3. సభా కార్యక్రమము
4. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు
5. నక్షత్రపు గుర్తులేని ప్రశ్నలు – వ్రాతపూర్వక సమాధానములు (అనుబంధము –1)
6. సభా సమక్షములో ఉంచిన పత్రములు
7. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు
8. విశేషాధికారాల సమితి నివేదిక సమర్పణ
9. లఘు చర్చ

   పోతిరెడ్డిపాడు హెడ్‌రెగ్యులేటర్ గురించి (కొనసాగింపు)

10. ప్రభుత్వ బిల్లులు

    1. 2005, ఆంధ్రప్రదేశ్ విలువ ఆధారిత పన్ను ( సవరణ)బిల్లు (2005/ఎల్.ఎ.బిల్.నెం.31 )
    2. 2005, ఆంధ్రప్రదేశ్ న్యాయస్థానాల ఫీజు, దావాల మదింపు ( సవరణ)బిల్లు (2005/ఎల్.ఎ.బిల్.నెం.32 )
    3. 2005, ఆంధ్రప్రదేశ్ నీటిపారుదల వ్యవస్థల యాజమాన్యాల బిల్లు (2005/ఎల్.ఎ.బిల్ నెం.24 )
    4. 2005, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యామండలి ( సవరణ) బిల్లు (2005/ఎల్.ఎ.బిల్.నెం.43 )
    5. 2005, ఆంధ్రప్రదేశ్ వినోదపు పన్ను (సవరణ)బిల్లు (2005/ఎల్.ఎ.బిల్.నెం.33)
    6. 2005, ఆంధ్రప్రదేశ్ వినోదపు పన్ను ( రెండవ సవరణ)బిల్లు (2005/ఎల్.ఎ.బిల్.నెం.34)
    7. 2005, ఆంధ్రప్రదేశ్ వినోదపు పన్ను ( మూడవ సవరణ)బిల్లు (2005/ఎల్.ఎ.బిల్.నెం.35)

(ఆమోదించబడినవి)

--------------------

## సభా కార్యక్రమము

## వాయిదా తీర్మానముల గురించి

MR.SPEAKER: I have received the following Adjournment Motions today:

1. Adjournment Motion given notice of by Dr. N.Janardhan Reddy garu and others regarding attack on media persons, police and opposition party workers by ruling party during municipal elections held recently – is disallowed,

2. Adjournment Motion given notice of by Dr. G.Vijaya Rama rao garu and others regarding to take steps to provide reservations in professional private colleges for B.C., S.C., S.T., and other weaker sections to overcome the Supreme Court judgment – is disallowed,

3. Adjournment Motion given notice of by Sri G. Kishan Reddy garu regarding inaction of the Government on problems and suppression of rights of workers of private industries, public sector undertakings, un-organised sectors etc. where they are refused the minimum wages particularly the textile workers and the proposed strike by RTC employees – is disallowed.

4. Adjournment Motion given notice of by Sri Komireddi Ramulu Garu regarding formation of Metpalli Revenue Division – is disallowed and

5. Adjournment Motion given notice of by Sri L.Raja Rao garu regarding refusal of entry into class rooms of 726 SC, ST and BC students although they are admitted into NRT Health University as per G.O.No.167 - is disallowed.

We are going into the Question Hour. We will sort out these issues in an appropriate form.

Question No. 3141 is postponed at the request of the Member.

(తెలుగుదేశం పార్టీ సభ్యులచే అంతరాయం)

ఈ ఇష్యూస్ పై మిమ్మల్ని నా ఛేంబర్స్‌లో ఒప్పించగలుగుతాను. దయచేసి, నా ఛేంబర్స్‌లో కలవండి. We will sort it out. ఏ అంశాన్ని ఏ పద్ధతిలో తీసుకోవాలనేది అందరం కలిసి చర్చిద్దాము.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

### గొర్రెలు, మేకల అభివృద్ధికి సమాఖ్య

ప్రశ్న నెం.42(3757)

సర్వశ్రీ నోముల నర్సింహయ్య (నకిరేకల్), ఎం.ఎ. గఫూర్ (కర్నూలు), సున్నం రాజయ్య (భద్రాచలం), టి. వీరభద్రం(ఖమ్మం), పి. రామయ్య (నిడుమోలు), కె. వెంకట నరసయ్య (మధిర), జె. రంగారెడ్డి(మిర్యాలగూడ), ఎం. నర్సింహా(ఇబ్రహీంపట్నం), కె. లక్ష్మణ మూర్తి (నాగూరు) – గౌరవనీయులైన పశుసంవర్ధన, పాడిపరిశ్రమాభివృద్ధి శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) గొర్రెలు, మేకల అభివృద్ధి కోసం సమాఖ్య ఏర్పాటును ప్రభుత్వం ప్రకటించిన విషయం వాస్తవమేనా ,

ఆ)	వారికి సమాఖ్య ఏది లేనందును గొర్రెల, మేకల పెంపకందార్లు నాబార్డు నుండి ఏ విధమైన ఆర్థిక సహాయాన్ని పొందడం లేదన్న విషయం ప్రభుత్వానికి తెలుసా;

ఇ)	అయితే, వారి సమస్యను పరిష్కరించడానికి తీసుకున్న చర్యలు ఏమిటి?

**పశుసంవర్థన, పాడిపరిశ్రమాభివృద్ధి శాఖామాత్యులు (శ్రీ జి. సూర్యారావు):**

అ)	అవునండి.

ఆ)	అవునండి.

ఇ)	గొర్రెలు, మేకల అభివృద్ధి సహకార సమాఖ్యను క్రియాశీలకం చేయడానికి చర్యలను ప్రారంభించడమయింది. ఎన్సిడిసి, నాబార్డు నుండి ఇది నేరుగా నిధులను పొందవచ్చు, సమాఖ్యను పునర్వ్యవస్తీకరించే విషయాన్ని ప్రభుత్వం చురుకుగా పరిశీలిస్తున్నది.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, నేను మంత్రి గారికి ధన్యవాదాలు చెబుతున్నాను. మొత్తం ధన్యవాదాలు ఎప్పుడు తీసుకుంటారో తెలియదు. ఈ ప్రభుత్వం ఏర్పడగానే రాజశేఖర రెడ్డి గారు రాజీవ్ పల్లె బాటలో నక్రేకల్‌కి వచ్చినప్పుడు వాగ్ధానం చేసారు. పలు చోట్ల వాగ్ధానాలు చేసారు, ఈ అసెంబ్లీలో చేసారు. వాళ్లకు వస్తున్నటువంటి హర్డిల్స్ ఏమిటి? అక్కరలేని కార్పొరేషన్‌లకు ఛైర్మన్లను వేసారు. ఎప్పుడెప్పుడో మూల పడ్డ వాటికి వేసారు. రాష్ట్ర బాడీ మాత్రమే లేదు. జిల్లా బాడీ ఏర్పడింది. నాబార్డ్ నుండి అప్పు తీసుకోడానికి ప్రాథమిక సొసైటీలకు ప్రత్యేకంగా గొర్రె పెంపకందార్లకు లోన్లు రావడం లేదు. దానికి కారణం ఏమిటంటే, రాష్ట్ర ఫెడరేషన్ లేకపోవడం. అనేక రకాలుగా గొర్రెల సంపద మొత్తం క్షీణించిపోతుంది. క్షీణించిపోతుంటే, దానికి తీసుకోవలసిన చర్యలలో ఈ రకంగా జాప్యం చేస్తే ఎట్లా? అరచేతిలో బెల్లం పెట్టి మోచేతితో నాకిస్తున్నారు. నేను అనేదేమిటంటే, క్యాటగోరికల్‌గా చెప్పమనండి. రోశయ్య గారు ఆర్థికపరమైన భారం ఉందని అన్నారు. దాని డబ్బు దానికి వస్తుంది. ఎప్పటి వరకు చేస్తారో చెప్పమనండి. ఆ చేసేది కూడా పొలిటికల్ రిహాబిలిటేషన్ కోసం చెయ్యొద్దనండి. కాస్త ఆనెస్ట్‌గా ఉన్నవాళ్లకు చూసి వెయ్యండి.

శ్రీ జె. రంగారెడ్డి: అధ్యక్షా, గొర్రెలకు, మేకలకు అనేక సందర్భాలలో రోగాలు వచ్చి చనిపోవడం జరిగింది. వాటికి కావలసిన వైద్య సదుపాయాలు కల్పించడంలో ప్రభుత్వం వైపు నుండి ఏ రకమైన చర్యలు తీసుకోవడం లేదు. వైద్య సౌకర్యాలు లేక మెడిసిన్స్ లేక డాక్టర్లు లేక వందలాది పశువులు చనిపోయాయి. చాలా మంది గొర్రె కాపారులు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి ఉంటుంది. మా జిల్లాలో కూడా ఇదే పరిస్థితి. వీటి అభివృద్ధి కోసం కావలసిన చర్యలు తీసుకోవాలి. లోన్స్ మంజూరు చెయ్యడంతోపాటు వాటిని పెంచడానికి కావలసిన కొన్ని స్థలాలను ప్రత్యేకంగా కేటాయించడం, వైద్య సౌకర్యాలు కల్పించడంలో ప్రభుత్వం శ్రద్ధ తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ ఎం.ఎ.గఫూర్: అధ్యక్షా, గతంలో ఈ విషయం మీద చర్చ జరిగింది. అప్పుడు ప్రభుత్వం వైపు నుండి categoricalగా మేము వెంటనే ఏర్పాటు చేస్తామని మాట ఇచ్చారు. ఇప్పటికి సంవత్సరంన్నర అయ్యింది. ఏ ఇబ్బంది ఉందో చెప్పాలి. కరువుకాటకాలు వచ్చినప్పుడు ఆ కుటుంబాలకు ఆదుకునేవి ఇవే. చాలా దుర్భరమైన పరిస్థితిని గొర్రెపెంపకందార్లు అనుభవిస్తున్నారు. ప్రభుత్వం నోటీసుకు వచ్చిందో లేదో కాని ఇంతకు ముందు డీవార్మింగ్ చేసేవారు, మందులు ఇచ్చేవారు. ఈ మధ్య అస్సలు పట్టించుకోవడం లేదు. మందులు కొనుగోలు చెయ్యడం లేదు. కాబట్టి నిధులు అలకేట్ చేస్తారా లేదా చెప్పాలని మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ చాడా వెంకటరెడ్డి (ఇందుర్తి): ఈ సమాఖ్య పునర్వ్యవస్థీకరించే విషయాన్ని ఎప్పటిలోగా పూర్తి చేస్తారు? గత మూడు సంవత్సరాల నుండి ఎలాంటి యూనిట్లు గొర్రెలకు సంబంధించి మంజూరు చెయ్యడం లేదు. ఆ యూనిట్లకు గతంలో లాగ సబ్సిడీ ఇచ్చే ఆలోచన ఉందా అని అడుగుతున్నాను. అదే విధంగా గొర్రెల పెంపకానికి సంబంధించి హాస్పిటల్స్ ఎప్పుడు పూర్తి చేస్తారు? హాస్పిటల్స్ ఏమైనా పెంచుతారా అని ప్రభుత్వాన్ని అడుగుతున్నాను.

శ్రీ జి. సూర్యారావు: అధ్యక్షా, మన ఆంధ్రరాష్ట్రంలో సుమారు రెండు కోట్ల అరవై మూడు లక్షల నాలుగు వందల అరవై నాలుగు గొర్రెలు, మేకలు ఉన్నాయి. ముఖ్యమంత్రి గారు పోయిన జూలైలో వాగ్దానం చెయ్యడం జరిగింది. ఆ మేరకు ఇప్పటికే అన్ని రకాలైన సాంకేతిక సలహాలు కాని లీగల్‌గా అభ్యంతరాలుంటే ఎక్కడిక్కడ పర్‌ష్యూ చేసుకుని నాలుగైదు రోజులలో అంటే అసెంబ్లీ అయిన రెండు మూడు రోజులలో ఈ జి.ఒ ఇవ్వడానికి ప్రభుత్వం అన్ని రకాల నిర్ణయాలు తీసుకుందని తెలియజేస్తున్నారు. ఈ రాష్ట్రంలో ఇప్పటికే నత్తల నివారణ విషయంలో గాని మేకలకు, గొర్రెలకు వస్తున్న తెగుళ్ల విషయంలో గాని చాలా అప్రమత్తంగా ఉన్నాము. మొదటి విడత నత్తల నివారణ కోసం జూలై మాసంలో కోటి అరవై లక్షల రూపాయలను విడుదల చెయ్యడం జరిగింది. నవంబర్ నెలలో రెండవ విడత నిధులు విడుదల చెయ్యడానికి సిద్ధంగా ఉన్నాము. తుఫాను, వరదల వల్ల గొర్రెలకు, మేకలకు వచ్చిన వ్యాధుల నివారణకు అరవై లక్షల రూపాయలు విడుదల చెయ్యడం జరిగింది. జిల్లాల వారీగా ఆ డబ్బు విడుదల చేసాము. ఇంకా అత్యవసరం వచ్చి ప్రభుత్వ దృష్టికి రావడం లే ట్ అవుతుందనుకున్నప్పుడు కలెక్టర్లు కాని జిల్లా అధికారులు వాటి యొక్క నివారణకు ఖర్చు చేసిన దాఖలాలున్నాయి. ప్రభుత్వం ఏదైతే మాట ఇచ్చిందో ఆ మాటకు కట్టుబడి ఉందని తెలియజేస్తున్నాను. ఏ రకమైన ఆర్థిక ఇబ్బందులు లేవు. గొర్రెల కాపరుల యొక్క సమాఖ్య ఈ 56, 57 స్వాతంత్ర దినోత్సవాలైన సందర్భంలో మొట్టమొదటిగా ఆంధ్రరాష్ట్రంలో మేమే ఏర్పాటు చేసాము.

ఉ.8.40

దీని వల్ల అనేకానేక లాభకరమైన విషయాలే కాకుండా ఆర్థికంగా చిన్న జాతికి చెందిన కుటుంబాలు అభివృద్ధి చెందడానికి అవకాశాలు వస్తాయి. ఆ విధంగా ఆదేశాలు వచ్చాయి. ప్రస్తుతానికి గ్రామా స్థాయి, జిల్లాస్థాయి అని రెండు విభాగాలుగా యూనియన్లు ఉన్నాయి. గ్రామంలో సొసైటీ, జిల్లా స్థాయిలో యూనియన్, రాష్ట్ర స్థాయిలో సమాఖ్య ఉంటే ఫైనాన్సు చేస్తామని కేంద్ర, రాష్ట్రాలు ఆర్థిక యాజమాన్యాలు ముందుకు వచ్చాయి. బ్యాంకులు కూడా అనేక రకాల ప్రోత్సాహకాలు ఇచ్చే అవకాశాలున్నాయి.

శ్రీ ఇ.దయాకరరావు (వర్ధన్నపేట) : మంత్రిగారు చాలా చాకచక్యంగా రిప్లై ఇచ్చారు. అన్నీ అవాస్తవాలు చెప్పారు. గతంలో జన్మభూమి లో గొర్రెలు, మేకల గురించి వాటి ఆరోగ్యం గురించి డబ్బు రిలీజ్ చేయడం జరిగింది. సంవత్సరం ఆరు నెలలు అయింది రు.1.20 కోట్లు రిలీజ్ చేశామని, మెడిసెన్సు ఇచ్చామని అన్నారు. జిల్లాల వారీగా చేతులు ఎత్తి వేశారు. డిడిని అడిగాము. మెడిసెన్సు, ఇంజెక్షన్సు, నట్టల మందులు మీరు కొనుక్కోండి, డాక్టర్సును పంపిస్తామని అన్నారు. గ్రామాలలో సొసైటీలు, జిల్లాలలో సొసైటీలు చేయడం జరిగింది. అంతకు ముందు సొసైటీకి ఐదు ఎకరాల లాండ్ కొనుక్కుంటే యాభై శాతం వాళ్లు, యాభై శాతం గవర్నమెంట్ ఎయిడ్ ఇచ్చేది. దానిని కంటిన్యూ చేస్తున్నారా? లేదా? చెప్పాలి. మీరు ఎవరినైనా అడగండి మెడిసెన్సు ఎక్కడైనా ఇస్తున్నారా? కనుక్కోండి. ఏ హాస్పిటల్సులో కూడా మెడిసెన్సు లేవు. ఇప్పటికైనా మెడిసెన్సు సప్లై చేస్తే బాగుంటుంది.

శ్రీ జె.రత్నాకర రావు (బుగ్గారం ): గొర్రెలు మేకల అభివృద్ధికి సంబంధించినంత వరకు శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ రాకముందు గోదావరి పరిసర ప్రాంతాల నుండి వచ్చే నీటితో గొర్రెలకు ఎక్కువగా రోగాలు వచ్చే అవకాశం ఉంది. ప్రభుత్వం వాటికి నట్టల మందులు ఇవ్వడం జరిగింది. ఈ సంఘాలను బిసి కార్పోరేషన్‌తో ముడిపెట్టారు. వాళ్ల లోను ఇవ్వడం లేదు. ఈ మధ్య లోన్సు ఇచ్చే కార్యక్రమం ఆగిపోయింది. రెవిన్యూ వాళ్లకు, బిసి కార్పోరేషన్, పశు సంవర్థక శాఖకు చెబుతున్నారు. మీరు చేసే కార్యక్రమం లో కొంత లోటు ఉంది. ఈ మధ్య హాస్పిటల్సు తక్కువగా ఉన్నాయి. వాటిని శాంక్షన్ చేయాలి. మంత్రిగారు ఆ విధంగా సహకరించాలని కోరుతున్నాను.

శ్రీ సున్నం రాజయ్య: తుఫానులు, గోదావరి వరదలు కారణంగా నా నియోజక వర్గంలో భద్రాచలం, కూనవరం, చింతూరు, వియ్యార్‌పురం మండలాలలో వైద్య శిబిరాలు లేక గొర్రెలు, మేకలు, వేలాది పశువులు చనిపోయాయి. మా దగ్గర 8డాక్టర్ పోస్టులుంటే ఇద్దరు డాక్టర్సు మాత్రమే ఉన్నారు. ఎటువంటి సహాయక చర్యలు లేవు. నట్టల మందులు లేవు. వరదలలో పశువులు కొట్టుకుపోయిన వారికి ఆర్థిక సహాయం చేయాలని మంత్రిగారిని కోరుతున్నాము.

శ్రీ ఇ. రాజేందర్ (కమలాపూర్) : గ్రామీణ ప్రాంతాలలో వ్యవసాయం తరువాత ఆధారపడిన వృత్తి గొర్రెల కాపరుల వృత్తి. కాబట్టి గతంలో చాలాసార్లు వాక్సిన్స్ గురించి, నట్టల మందుల గురించి డిస్కస్ చేశాము. ఆ చర్యలు ఎంతవరకు చేపట్టారు? వాటి జనాభా ఎంత? మనం వాటికి ఖర్చు పెడుతున్న డబ్బు ఎంత? మనం చాలా తక్కువ డబ్బు ఖర్చు పెడుతున్నాము. మంత్రిగారు హామీ ఇచ్చిన విధంగా ఫెడరేషన్ ఏర్పాటు చేయాలి. అవుట్ డేటెడ్ వాక్సిన్స్ ఇస్తున్నారు. గతంలో చర్చ జరిగినప్పుడు వ్యాక్సిన్ ఫెయిల్యూర్ అని అన్నారు. కాని స్టోర్ చేసేది లేక అలా జరిగింది. వ్యాక్సిన్స్ స్టోర్ చేసుకోవడానికి కోల్డ్ స్టోరేజ్ ఫెసిలిటీస్ నెలకొల్పాలి. ఈ వర్షాకాలం వస్తే పంటలు వేసుకుంటారు కాబట్టి గొర్రెల కాపరులకు ల్యాండ్ లేకపోవడం వల్ల వందలాది కిలోమీటర్సు వలస పోయి పశువులను మేపుకోవలసి వస్తుంది. గతంలో భూములు ఇస్తామన్నారు. ఆ సంఘాలకు 5 నుండి 10 ఎకరాలు ఎలాట్ చేయాలని కోరుతున్నాము.

శ్రీ జి. సూర్యారావు: ఈ సమాఖ్య ఏర్పడిన తరువాత గొర్రెల కాపరులకు స్థలాలు సేకరించడంలో కాని స్థలాలు ఇవ్వడం సమాఖ్య ఏర్పడిన తరువాత జరుగుతుంది. ఇప్పటి వరకు ఆ విధమైన ప్రొవిజన్ లేదు. సమాఖ్య ఏర్పడిన వెంటనే తప్పకుండా యానిమల్ హజ్‌బెండరీ స్థలాలు కాని ప్రభుత్వం సేకరించి వారికి ఇవ్వాలని చూస్తున్నాము. జి.ఒ. ఆ విధంగా పొందుపరుస్తున్నాము. దయాకర రావుగారు నేను అబద్ధం ఆడానని అంటున్నారు. అబద్ధం చెప్పవలసిన అవసరం లేదు. మూగ జీవాల మనుగడ కోసం అతి ప్రధానమైన ఒక స్ఫూర్తిని ఇచ్చి పశువుల తెగుళ్ల నివారణ విషయంలో ప్రభుత్వం అప్రమత్తంగా ఉంది. వాటిని నివారించి పశువుల ప్రాణాలను జీవన విధానాన్ని మెరుగుపరిచి విషయాలు అతి జాగ్రత్తగా ఉంటున్నాము. సమాఖ్య వస్తే బిసి కార్పోరేషన్ ద్వారా వారికి లోన్సు ఇస్తాము. సమాఖ్య ద్వారా వాళ్లకు చాలా రకాల మేలైన పరిస్థితులు వస్తాయని తెలియ చేస్తున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య: క్వశ్చన్‌లో క్లారిటీ రాలేదు. ఆన్సర్ సి–లో గొర్రెల, మేక అభివృద్ధి సహకార సమాఖ్య క్రియాశీలకం చేయడానికి చర్యలు ప్రారంభించడమైందని అన్నారు. ఇది టెస్ట్‌ట్యూబ్ బేబినా? క్రియాశీలకం అంటే ఏమిటి? చెరువులు , తుమ్మ చెట్ల విషయంలో ఫెడరేషన్‌కు సంబంధించి ప్రభుత్వానికి సంబంధించి భూములలో మేపడానికి వ్యాధుల నివారణకు ఏమి అమౌంట్ అవసరం లేదు. వారిని చైతన్యవంతం చేయడానికి ఈ ఫెడరేషన్ కు కొన్ని పవర్సు ఉన్నాయా? మీ డ్రాఫ్ట్ పెట్టమని అడుగుతున్నాను.

శ్రీ జి. సూర్యారావు: సామాజిక స్పృహే కాదు ఆర్థికంగా సామాజికంగా బల పడడానికి ఈ సమాఖ్య ఉపయోగ పడుతుంది. నర్సింహయ్యగారు బలహీన వర్గాల నుండి వచ్చినవారు. వారి ఆవేదన నాకు తెలుసు. వారి సలహాలు తీసుకుంటాము. ఈ సమాఖ్యల వల్ల ఆ వర్గాల వారికి చాలా లబ్ది చేకూరడమే కాక కుటుంబాల పునరుద్ధరణకు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని, ఆ విధంగా ఉపయోగ పడతాయని మనవి చేస్తున్నాను. సమాఖ్య ఏర్పడిన తరువాత తుమ్మ చెట్ల కోసం అనేక ఎకరాల భూములున్నాయి.

ఉ.8.50

అలాంటి ప్రదేశాలలో కూడా అవసరమయితే ఈ సమాఖ్యలకు పది ఎకరాలు, ఇరవై ఎకరాలు, యాభై ఎకరాల భూమి ఇచ్చే విధంగా, వాళ్ల గొర్రెలను, మేకలను ఆ స్థలాలో మేపుకొనే అవకాశం కూడా కల్పించాలనేటటువంటి ఆలోచనతో వున్నాము. తప్పకుండా వారి యొక్క ఆవేదన, ఆలోచన ఏదైతే వుందో దానికి పది రెట్లు ఈ ప్రభుత్వం ఆలోచిస్తున్నది. మేకలు, గొర్రెలులాంటి అతి చిన్న జీవులను మేపుకుంటూ ఏ రకమైన ఉనికి, గుర్తింపు లేకుండా, సామాజిక మర్యాదలు లేనటువంటి ఈ పేద వర్గాల విషయంలో ఈ సమాఖ్యలు చాలా దోహద పడతాయని మనవి చేస్తున్నాను.

( అంతరాయం )

ముసాయిదాకు సంబంధించిన ఆలోచనలు, ఈ వర్గాల యొక్క ప్రయోజనాలు, వారి భద్రత విషయంలో ఏ రకంగా నిర్ణయాలు తీసుకోవాలనే విషయంలో మేము మా అధికారులతో మాట్లాడాము, తీసుకున్నాము. చట్టం రూపంలో తేవడానికి సమయం లేనందున జీవో రూపంలో తేవడానికి నాలుగైదు రోజులు వేచి చూడవలసిందిగా మనవి చేస్తున్నాను.

( శ్రీ నోముల నర్సింహయ్య గారి నుండి అంతరాయం )

మిస్టర్ స్పీకర్ : ప్రతిసారీ ఈ విధంగా చేస్తే ఎలా?

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, నేను సైడ్ ట్రాక్ తీసుకోవడం లేదు. గొర్రెల పెంపకందార్లు ప్రాథమిక సొసైటీలో సభ్యులుగా వున్నందున వారి దగ్గర నుండి వసూలు చేసినటువంటి పదకొండు కోట్ల రూపాయల సొమ్ము ప్రభుత్వం వద్ద చాలా కాలం నుండి వున్నది. గవర్నమెంట్‌కు లక్షల కోట్ల రూపాయలు ఎగ్గొట్టిన పెద్దలు ఈ దేశంలో వుంటే, పదకొండు కోట్ల రూపాయలకు పై చిలుకు పెట్టారు వాళ్లు. మీరు వారికేమో జుట్టు కత్తిరివ్వరు, వీరికేమో జుట్టు కత్తిరిస్తారు. ఏమిటండీ ఇది? దీనికి జవాబు చెప్పమంటే చెప్పరు సార్.

శ్రీ జి. సూర్యారావు : అధ్యక్షా, గౌరవ సభ్యులు ఏయే రకమైన ఆందోళన చెందనవసరం లేదని హామీ ఇస్తున్నాను. వారికి కావలసినటువంటి భద్రతను 5,6 రోజులలో చేస్తాము. ప్రస్తుతం అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్నాయి గనుక జీవోను ఇష్యూ చేయకూడదని ఆగిపోయాము తప్ప ఆల్‌మోస్ట్ అంతా అయిపోయింది. ముఖ్యమంత్రి గారు కూడా అప్రూవ్ చేశారు.

## విద్యార్థులకు ఖద్దరు దుస్తులు

ప్రశ్న నెం.43(3180)

శ్రీ ఆనం వివేకానందరెడ్డి (నెల్లూరు), మాగుంట పార్వతమ్మ (కావలి), ఆనం రామనారాయణ రెడ్డి(రాపూరు), కె. ప్రభాకర్ రెడ్డి (సర్వేపల్లి), కె. విష్ణువర్ధన్ రెడ్డి (అల్లూరు) – గౌరవనీయులైన పాఠశాల విద్యాశాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) రాష్ట్రంలోని చేనేత కార్మికులకు ప్రయోజనం కలిగించేందుకు విద్యార్థులు తప్పనిసరిగా ఖాదీని ధరించాలనే ప్రతిపాదన ఏదైనా ప్రభుత్వ పరిశీలనలో వుందా?

ఆ) అయితే, దీనిని ఎప్పుడు అమలు పరుస్తారు?

**పాఠశాల విద్యాశాఖ మంత్రి ( శ్రీమతి యస్. రాజ్యలక్ష్మి ):**

అ) లేదండీ.

ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ ఆనం వివేకానంద రెడ్డి : నమస్కారం అధ్యక్షా, సమాధానం చక్కగా వుంది, పూర్తిగా సంతృప్తి చెందాను.

## రెవిన్యూ వసూలులో తరుగుదల

ప్రశ్న నెం. 44(3915)

Sri Akbaruddin Owaisi(Chandrayanagutta), Mumtaz Ahmed Khan (Yakatpura), Md.Muqtada Khan (Karwan), Syed Ahmed Pasha Quadri (Chariminar) and Mohd.Moazam Khan (Asif Nagar) - Will the Minister for Finance and Planning be pleased to state:

a) Whether there is a shortfall in taxes and Revenue collection in the current Financial Year?
b) If so, the department-wise details of shortfall and the reasons therefor; and
c) the steps taken by the Government to augment the Revenue collection?

**MINISTER FOR FINANCE, PLANNING & LEGISLATIVE AFFAIRS (SRI K. ROSAIAH):**

a) There is shortfall of Rs. 411.47 crores compared to the estimation of Revenue collection upto August, 2005. However, as the Growth in Revenue is better compared to the corresponding period of last year, it is expected that the total target would be achieved by the end of the year.
b) Short fall upto August, 2005 is as follows:

| Less than Target | | (Rs.in crores) |
|---|---|---|
| Commercial Taxes | | 155.81 |
| Excise | | 140.24 |
| Transport | | 151.92 |
| Mines | | 10.61 |
| Forest | | 1.23 |
| Revenue | | 5.28 |
| | Total: | 465.09 |
| Excess on Target: | | |
| Registration & Stamps | | 53.62 |
| Net Shortfall | | 411.47 |

c) Revenue Collections are being monitored closely and we are being reviewed at the highest level. Any issues or problems are being tackled promptly.

SRI SYED AHMED PASHA QUADRI:

جناب سید آحمد پاشاہ قادری- فائینانس منسٹر صاحب نے جو تفصیلات پیش کئے ہیں اس میں یہ معلوم کرنا چاہتا ہوں کہ آمدنی کا ٹارگٹ کیا تھا اس ٹارگٹ میں کمی کی کیا وجہہ ہے- اس کمی کو پورا کرنے کیلئے حکومت کیا اقدامات کررہی ہے-اس آمدنی کی کمی کو پورا کرنے کیلئے حکومت کیا کوئی نئے ٹیکس عائد کرنا چاہتی ہے؟ آمدنی میں اضافہ کرنے کیلئے حکومت کیا اقدامات کرنے والی ہے-

---

SRI K. ROSAIAH: Mr. Speaker, Sir, for the convenience of the Hon'ble Members, this question and answer has been put in English. since I don't know Urdu, I will try to give reply in English. I request you to kindly cooperate with me. These are only the estimates before the commencement of the financial year. Naturally, the Government makes some estimates about the income and expenditure also and the same will be placed before the House for approval. When there are variations, we will try to review and find out the means and we will try to sort out them. We are very regularly reviewing the situation at the officers level, at my level and even at the level of the Hon'ble Chief Minister. What is why, we are not afraid of this short fall. It will be changed from month to month. In certain months, there will be more income while in some other months the income will be less. Month wise, we cannot conclude about the short fall or excess collection. Only at the end of the financial year, what we feel, there will not be any short fall. We will achieve our targets. We are making all out efforts to improve the revenue collection.

శ్రీ ఎం.ఎ. గఫూర్ : అధ్యక్షా, గౌరవ సభ్యులు అడిగిన దానిలో నెల,నెలా అడగలేదు. ఆగస్ట్ నెల వరకే ఆరు నెలలు అయింది. ఆరు నెలలు అనేటటువంటిది గౌరవ ఆర్థిక మంత్రిగారి దృష్టిలో ఏముందో నాకు తెలియదు. ఆరు మాసాలలో వందల కోట్ల రూపాయల ట్యాక్స్ బకాయిలు వున్నాయా, లేక టార్గెట్స్ రీచ్ కాలేకపోతున్నారు, షార్ట్ ఫాల్ వుందా? అనేటటువంటి విషయాలను గౌరవ ఆర్థిక మంత్రి గారు చెప్పాలి. నాలుగు వందల పదకొండు కోట్ల రూపాయలకు అడిషనల్‌గా యాభై మూడు కోట్ల రూపాయలు వచ్చినందున మొత్తం నాలుగు వందల అరవై అయిదు కోట్ల రూపాయలు అయినదని చెబుతున్నారు. ఈ విషయం గురించి నిశితంగా సమీక్షిస్తున్నాం అని చెబుతున్నారు. దీని ఎడ్వర్స్ ఎఫెక్ట్ ఏముంటుందంటే బడ్జెట్‌లో ఆదాయాన్ని బట్టి ఖర్చులు వుంటాయి. ఇప్పుడు ఆర్థిక మంత్రి గారు చెప్పినట్లు ఎప్పుడైతే కలెక్షన్స్‌లో పూర్‌గా వుండరో, ఖర్చులలో కూడా పూర్‌గా వుండరు. ప్రస్తుతం పలు డిపార్ట్‌మెంట్స్‌లలో డబ్బులు లేవు. బి.సి. కార్పోరేషన్ గురించి మేము రోజూ మొత్తుకుంటున్నాము. మైనారిటీ కార్పోరేషన్‌కు ఇప్పటి వరకూ బడ్జెట్ రిలీజ్ కాలేదు. కాబట్టి ఇప్పుడు మీరు వసూలు చేసే దగ్గర అశ్రద్ధ చేస్తూ, ఇంత సమీక్ష జరిగినప్పటికీ కూడా ఎందుకు వసూలు చేయలేకపోతున్నారు? ఇవ్వవలసింది మీరు చివరిలో కలెక్ట్ చేయవచ్చు. మీరు ఇవ్వవలసింది చివరి ఒక్క రోజులో ఇస్తే ఏమి ఉపయోగం? ఆ మొత్తాన్ని ఖర్చు పెట్టలేరు. కాబట్టి దయచేసి ఇప్పుడు చెప్పలేము. దయచేసి ఒకసారి సీరియస్‌గా సమీక్ష చేయండి.

శ్రీ చాడా వెంకట రెడ్డి : అధ్యక్షా, మంత్రిగారు నెలవారీ సమీక్ష చేస్తూ వుండవచ్చు లేదా మూడు నెలలకొకసారి సమీక్ష చేస్తూ వుండవచ్చు. దాని మీద అభ్యంతరము లేదు. వారు సమీక్ష చేస్తారనే నమ్మకం వుంది. వాణిజ్య పన్నులకు సంబంధించిన వ్యాట్ చట్టం తరువాత రికవరీస్ తగ్గినాయని చాలా మంది చెబుతున్నారు. దీనిని ఒకసారి ప్రభుత్వం సమీక్షించి, వాణిజ్య పన్నులు రావడానికి ప్రభుత్వం ఏమైనా ప్రత్యేకమైన చర్యలు తీసుకుంటున్నదా? అలాగే ఈ అబ్కారీకి సంబంధించి పెరిగిందని అనుకుంటున్నాము. ఇక్కడేమో తరుగుదల వచ్చింది. లైసెన్స్‌లు బాగా ఇచ్చారు, ట్యాక్స్‌లు వసూలు చేశారు. దీనికి సంబంధించి జనరల్‌గా పబ్లిక్‌లో చర్చ వుంది. దానికి సంబంధించి ఎందుకు తరుగుదల అయింది? ట్యాక్స్‌లు వసూలు చేయడానికి యంత్రాంగము వుంది. ఆ యంత్రాంగము వసూలు చేయనందు వలన సంక్షేమ పథకాల అమలులో అనేక లోపాలకు, అనేక ఇబ్బందులకు గురవుతున్నాయి. రికవరీస్‌ను తొందరగా వసూలు చేయడానికి ప్రభుత్వం పటిష్టమైన చర్యలు తీసుకోవాలని చెప్పి తమ ద్వారా కోరుతున్నాను.

ఉ.9.00

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, గౌరవ సభ్యులు ఇచ్చినటువంటి సూచనలను నేను సంతోషంగా ఆహ్వానిస్తున్నాను. గఫూర్ గారు, వెంకట్ రెడ్డి గారు అందరూ కూడా చెప్పారు. రాష్ట్ర ఆదాయాన్ని పెంచుకోవాలని, ఆదాయాన్ని సెంక్షేమ కార్యక్రమాల కోసం, రాష్ట్ర ప్రగతి కోసం ఖర్చు పెట్టాలనే ఆత్రుత అందరి మాటల్లో ప్రతిధ్వనిస్తుంది. ప్రభుత్వ ఆలోచన కూడా అదే! కనుక ఎక్కడా వ్యత్యాసం లేదు. వాల్యూ యాడెడ్ టాక్ట్ వచ్చిన తరువాత కమర్షియల్ టాక్సెస్‌కి రెవెన్యూ కలెక్షన్స్ కొంత తగ్గాయి అని వారు అన్నారు. ఏ.పి.జి.ఎస్ యాక్ట్ మనకు 2005 మార్చి, 31 వరకు అమలులో ఉండేది. 1.4.05 వ్యాట్ అని కొత్త సిస్టమ్ వచ్చింది. కొత్త సిస్టమ్ వచ్చిన తరువాత తొలి రెండు మూడు మాసాలలో అధికారులు ఎంత ఎక్సర్‌సైజ్ చేసినా ట్రేడ్ అర్థం చేసుకోవడంలో కొంత చిక్కు, కొంత అయోమయం వచ్చిన మాట వాస్తవం. అది క్రమక్రమంగా ఇంప్రూవ్ అవుతుంది. మనం ఏ టార్గెట్స్ అయితే పెట్టుకున్నామో అల్టిమేట్‌గా ఆ టార్గెట్స్‌కి భంగం కలగకుండా ఆదాయం రాబట్టడానికి ప్రయత్నం చేస్తున్నాము. ఉదాహరణకి ట్రాన్స్‌పోర్ట్‌లో 150 కోట్ల 92 లక్షలు ఉంది. ఆర్.టి.సి నుండి వచ్చే ఆదాయాన్ని కూడా మనం లెక్క వేసుకున్నాము. ఒక పైసా కూడా మోటార్ వెహికిల్స్ టాక్స్ డిపార్ట్‌మెంట్ నుండి ఆర్.టి.సికి పన్ను రావడం లేదు. షార్ట్‌ఫాల్ ఉంది. మూడవది, ఎక్సైజ్‌లో కూడా నేను ఇంతకు ముందే చెప్పారు. ఓవరాల్‌గా ఇయర్ మొత్తం మీద చూస్తే we are confident. మా అంచనాలకు ఏ మాత్రం తగ్గకుండా ఆదాయం వస్తుందనే విశ్వాసం ఉంది. ఆరు నెలలైనా కూడా కరెక్ట్‌గా పన్నెండు వందలంటే, నెలకు వంద రూపాయలు లాగ రాదు. ఒక నెలలో యాభై రూపాయలు వస్తుంది. మరొక నెలలో 140 రూపాయలు రావచ్చు మూడవ నెలలో నూట పదకొండు రూపాయలు రావచ్చు. ఈ విధంగా వ్యత్యాసాలు రావచ్చు. ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్ డ్యూటీ ఈజ్ అంచనాలకు సక్రమంగా ఆదాయం వస్తుందా రాదా? అలాగే ఖర్చు పెట్టే డిపార్ట్‌మెంట్‌లో కూడా. ఉదాహరణకు ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్ కానివ్వండి, అగ్రికల్చర్ డిపార్ట్‌మెంట్ కానివ్వండి మిగిలినటువంటి సంక్షేమ కార్యక్రమాల రంగాలలో కానివ్వండి పీరియాడికల్‌గా ఆదాయాని గురించి రెవ్యూ చేస్తుంది అలాగే ఖర్చు పెట్టే దాంట్లో కూడా రెవ్యూ చేస్తుంది. నార్మల్‌గా మన ప్రాక్టీస్ ఏమిటంటే, మూడు నెలలకు సంవత్సరం ప్రారంభంలో అంటే ఆర్థిక సంవత్సరం ప్రారంభంలో మొదటి క్వార్టర్ రిలీజ్ చెయ్యడం పరిపాటిగా వస్తుంది. ఈసారి ఆరు నెలలకు బడ్జెట్ రిలీజ్ ఆర్డర్ ఇచ్చాము. అదే మా విశ్వాసానికి ప్రతి రూపం అనే మాట మనవిచేస్తున్నాను. ఎక్కడైనా షార్ట్‌ఫాల్ ఉంటే we are trying to make good. మనకు కొంత ఇబ్బంది ఉండి కొంత ఆదాయం తగ్గినా ఓవరాల్‌గా రాష్ట్రప్రభుత్వ అంచనాలకు ఏ మాత్రం ఇబ్బంది ఉండదు. అంచనాల ప్రకారం ఆదాయం రాబట్టగలుగుతాము. టాక్స్ కలెక్షన్‌కి కూడా డ్రైవ్ పెట్టి చేస్తున్నాము. పన్ను కట్టిన వాడిని తీసుకొని, పన్ను కట్టకుండా ఉన్నటువంటి వాళ్లను వదిలిపెట్టే పరిస్థితి లేదు. వారి దగ్గర నుండి కూడా రాబట్టడానికి ప్రయత్నం చేస్తు ఉంటాము. ఒకొక్కసారి కంప్లెయింట్స్ వస్తూ ఉంటాయి. కమర్షియల్ టాక్స్ డిపార్ట్‌మెంట్ రామకృష్ణుడు గారి ఆధ్వర్యంలో ఉన్నటువంటి డిపార్ట్‌మెంట్. వ్యాట్ వల్ల తగ్గింది, మమ్మల్ని హెరాస్ చేస్తున్నారని కొన్ని ఫిర్యాదులు వచ్చాయి. వారికి ఎక్స్‌ప్లెయిన్ చేస్తున్నాము. ఓవరాల్‌గా

రాష్ట్రప్రభుత్వం అంచనాలు తలకిందులు కావడం కాని, పొరపాటు కాని కాదు. అంచనాలకు అనుగుణంగానే ఆదాయం వస్తుంది. కొంచెం షార్ట్‌ఫాల్ ఒకచోట ఉన్నా we are confident of making good.

Question No. 45(3593) has been withdrawn at the request of the Member.

## మహారాష్ట్ర కర్ణాటకలచే ప్రాజెక్టుల అక్రమ నిర్మాణం

ప్రశ్న నెం.46(3700)

Sri P. Keshav (Uravakonda)–, S. Maruthi (Choppadandi), T.Devender Goud (Medchal), Devineni Umamaheswara Rao (Nandigama), N. Janardhan Reddy (Nagar Kurnool), V.Narender Reddy (Mahaboobabad), T.Padma Rao (Secunderabad) and T. Harish Rao (Siddipet) - Will the Minister for Major Irrigation be pleased to state:

a) Whether it has been brought to the notice of the Government that the neighbouring States of Maharashtra and Karnataka are taking up illegal constructions across the Rivers of Krishna, Godavari, Bhima and Tungabhadra;
b) If so, the details of such projects together with the measures taken by the State Government to stop the construction of these projects;
c) The measures taken by the State Government to prevent these states from taking up any constructions illegally in future contrary to regulations?

**MINISTER FOR MAJOR IRRIGATION (SRI P. LAXMAIAHA):**

a) Yes Sir,
b) KARNATAKA

Karnataka is constructing illegal projects such as Upper Tunga, Singatlur, Basavapur LI Scheme, Bennur Balancing Reservoir, Hirehalla, Maskinala LIS, Sasalwadi, Upper Hirenalla, Varda, Upper Bhadra and other projects on Tungabhadra river and also constructing oversized project at Almatti on main river Krishna apart from several KT Weirs and Barrages across river Bhima in violation of Bachawat Award. the Government of Andhra Pradesh brought to the notice of Government of India about all these illegal constructions from time to time and also has taken up the matter before several forums including Parliament. These issues have been filed before present Krishna Water Disputes Tribunal, for adjudication and redressal.

Across Manijra, a tributary of Godavari, Karnataka also constructed several KT Weirs / Barrages which affect the inflows into Singur particularly in lean years. These facts have also been brought to the notice of Karnataka and also Government of India.

***MAHARASHTRA***

The State of Maharashtra is constructing several illegal projects on main Krishna river like Balkewadi, Jihe-Kathapur lift, Urmodi, Tarali, Wang, Morna, Tembhu LIS, Koyna – Krishna LIS, Kadvi, Kasari, Dudhganga and Vedganga. The State of Maharashtra is also constructing several illegal projects like Bhama Akshed, Kalmodi Lift, Mulshi LIS, Nira at Deoghar, Gujnavani, Temghar, Purandar LIS, Janai-Shirsai Lift, Dashigoan Lift, Ashti Lift, Ekruk Lift, Barshi Lift, Bhima-Sina Link Canal Shirapur Lift, Bori Storage Chilhewadi and Bohra Khind Tunnel apart from creating huge storage capacity at Ujjani to appropriate more waters in river Bhima. The Government of Andhra Pradesh has brought these violations to the notice of Central Government and present Krishna Water Disputes Tribunal.

Across Godavari, the State of Maharashtra has taken up construction of barrage at Babhali within the reservoir prism of SRSP illegally.. It also proposed another 11 barrages across Godavari below Paithan and above SRSP to usurp water in excess of 60 TMC entitled under Godavari Award.

These matters have been brought to the notice of Hon'ble Union Minister for Water Resources, Sri Priyaranjan Das Munshi by the Hon'ble Minister for Major and Medium Irrigation, Government of Andhra Pradesh on 18-06-2005 when all party delegation from Andhra Pradesh met the Union Minister. the State of Maharashtra has been subsequently directed by the Union of India to keep on hold further construction of Babhali barrage pending resolution of the matter between the two States.

Recently, it has come to the notice of Andhra Pradesh that Maharashtra has constructed an M.I. tank at Yedur upstream of Kaulasnala project in violation of the award. This has also been brought to the notice of Government of India.

c) The State of Andhra Pradesh has filed its complaint before the Government of India requesting for constitution of a Tribunal for adjudication of disputes in sharing of Krishna river Waters. the Government of India in its notification dt. 02-04-2005 have constituted the Krishna Water Disputes Tribunal and it has already started functioning. the party states have filed replies to the complaints of the States on 29-06-2005. the State of A.P. and Karnataka have exchanged their rejoinders to the replies of comments before the Tribunal on 25-08-2005. the Tribunal has yet to announce its next date of hearing.

Regarding Godavari, Inter State meetings between Andhra Pradesh and Maharashtra Officials with regard to Babhali and other barrages are taking place under the aegis of Central Water Commission at New Delhi.

శ్రీ పి.కేశవ్: అధ్యక్షా, మంత్రి గారు సుదీర్ఘంగా టైం తీసుకున్నారు. ఎన్ని అక్రమ ప్రాజెక్టులు కడుతున్నారు అనడానికి వారు చెప్పినటువంటి సమాధానానికి పట్టిన టైం ను బట్టి మనకు అర్థం అవుతుంది. దీంట్లో స్టేట్ ఇంట్రస్ట్ ఇక్కడ పొరుగు రాష్ట్రాల కాన్‌ఫ్లిక్ట్ ఏమో గాని వితిన్ ది స్టేట్ కాన్‌ఫ్లిక్ట్ క్రియేట్ చెయ్యగలిగిన శక్తి సామర్థ్యాలు ఈ గవర్నమెంట్‌కే ఉన్నాయని చెబుతున్నాము. వన్ వాయిస్‌తో పక్క రాష్ట్రాలతో ఫైట్ చెయ్యవలసిన పరిస్థితులలో వితిన్‌ది స్టేట్ కాన్‌ఫ్లిక్ట్ చెయ్యగలిగిన శక్తిని ఒకసారి గుర్తుచేసుకోమని చెబుతున్నాను.

ఉ.9.10

దయచేసి సభ్యులు మాట్లాడే ముందు కొంత క్లారిటీ ఉంటే బాగుంటుంది.

సార్ ఈ రోజు తుంగ, భద్ర ఈ రెండూ నదులపైన అక్రమ ప్రాజెక్టులు కడుతున్నారు. అట్లాగే కృష్ణా మీద, గోదావరి మీద, భీమా నదిపై అక్రమ ప్రాజెక్టులు కడుతున్నారు అని ఆ లిస్టు అంతా మంత్రిగారు చదివి వినిపించారు. తుంగ గాని, భద్ర గాని అదనంగా వినియోగిస్తున్న నీటి పరిణామం ఎంత? ఎంత అక్రమ ఆయకట్టును వారు తీసుకుని వచ్చారు? దీని ద్వారా ఎంత నీటిని తీసుకుని వెళ్లుతున్నారని అనే ఫిగర్స్ ఒక్కొక్క నదీ వారీగా మంత్రిగారు చెపితే బాగుంటుంది. ఎందుకంటే తుంగభద్ర నదిపైన గవర్నమెంట్ ఆఫ్ కర్ణాటక కొత్త టెక్నిక్ నేర్చుకుంది. బ్యారేజ్‌లు లేవు, రిజర్వాయర్లు లేవు, నదికి రెండు వైపులా ఎలక్ట్రిసిటీ కనెక్షన్లను ఫ్రీ ఆఫ్ కాస్ట్‌తో ఎస్టాబ్లిష్ చేస్తున్నది. దాంతో రైతులు ఎంత వీలైతే అంత ఎక్కువగా లిఫ్ట్ ఇరిగేషన్‌లు పెట్టుకునే ధోరణికి పోవడంతో దాదాపు లక్షలాది ఎకరాల ఆయకట్టును, మన రాష్ట్రంలో ఎంత ఉందో, అంత ఆయకట్టును అక్కడ ప్యారలల్‌గా డెవలప్ చేసిన పరిస్థితి ఉంది. ఆ విధమైన అక్రమ ఆయకట్టు ఎంత ఉంది? ఎందుకంటే సి.డబ్ల్యూ.సి. ముందు వెళ్లి ఆర్గ్యు చేశామన్నారు. కాబట్టి కర్ణాటక ఎంత మేరకు అక్రమ నీటిని వాడుకున్నదని మీరు ప్రజంట్ చేశారు. ఆ నీటిని కర్ణాటక అకౌంట్‌లో

బుక్ చేయడానికి చర్యలు ఏమి తీసుకుంటున్నారు? అదే విధంగా మహారాష్ట్ర అకౌంట్‌లో బుక్ చేయడానికి ఏమి చర్యలు తీసుకుంటున్నారో మంత్రిగారు చెప్పితే, ఫర్దర్‌గా అడగడానికి అవకాశం ఉంటుంది.

శ్రీ ఎస్.మారుతి : స్పీకర్ సార్, ఇల్లీగల్ ప్రాజెక్టుల కన్‌స్ట్రక్షన్ లిస్టు చూస్తే, గోదావరి మీద గాని, కృష్ణా నది మీద గాని మనకు అర్థమయ్యేది ఏమిటంటే, ట్రిబ్యునల్ అవార్డులకు విరుద్ధంగా, ఇల్లీగల్‌గా అప్పర్ స్టేట్స్ ఎన్ని రకాలుగా నీటిని ఆపుతున్నారు అర్థమవుతున్నది. దాని పరిణామం ఏమిటంటే, మనకు నీటి ప్రవాహం తగ్గిపోతున్నది. నిజానికి ఇటువంటి ఇల్లీగల్ కన్‌స్ట్రక్షన్స్ తెలుసుకోవడానికి ఈనాడు మనకు అవకాశం లేదు. ఆపడం వేరు. అసలు ఇన్‌ఫర్మేషన్ రావడానికి కూడా ఏ మెకానిజమ్ లేదు. స్పెసిఫిక్‌గా నేను అడుగుతున్నాను. Whether the Government is thinking of any proposal to develop a mechanism to share the information first to stop the illegal constructions of projects by the neighboring states under the aegis of CWS. అది లేనంత వరకు మనం కనుక్కునే అవకాశం లేదు. ఏమి కన్‌స్ట్రక్షన్ చేస్తున్నారు, ఎక్కడ చేస్తున్నారు అనేది తెలుసుకోవడానికి లేదు. Spy తప్ప మరో మార్గం లేదు. బాబ్లీ ప్రాజెక్టు సంగతి చూస్తే, ఏప్రిల్ 8వ తేదీన తెలుగుదేశం పార్టీ తరఫున మేము నిజామాబాద్ వెళ్లి చూసి రావడమయింది. కాని జూన్ 18 వరకు కూడా మనం సెంట్రల్ గవర్నమెంట్ దృష్టికి తీసుకుని వెళ్లలేదని జవాబులోనే ఉంది. వర్షాల ముందు వరకు మహారాష్ట్ర ప్రభుత్వం పనులు చేసింది, వర్షాలు వచ్చాక పనులు ఆపివేశారు. మనం ఆపితే ఆగలేదు. కాబట్టి మనం ఇప్పుడు ఒక మెకానిజమ్ డెవలప్ చేసుకోవాలి. సెంట్రల్ గవర్నమెంట్‌తో మాట్లాడి, సి.డబ్ల్యూ.సి. తరఫున ప్రతి సంవత్సరం మైనర్ ఇరిగేషన్‌తో సహా ఎక్కడెక్కడ ప్రాజెక్టులు కడుతున్నారో సమాచారం తెప్పించుకోవలసిన అవసరం ఉంది. ఇప్పుడు ఉన్న అవార్డు ప్రకారం, మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టుల గురించి ఎవరికీ తెలియచేయవలసిన అవసరం లేదు, కాబట్టి మైనర్ ఇరిగేషన్ పేరుతో వారు అనేక కట్టడాలు ఇల్లీగల్‌గా కడుతున్నారు. ప్రతి ఇన్‌ఫర్మేషన్ ప్రతి సంవత్సరం షేర్ చేసుకోవడానికి ఒక మెకానిజమ్ డెవలప్ కావాలి. దాని కొరకు ప్రయత్నించే ప్రతిపాదనలు ఏమైనా చేస్తున్నారా?

శ్రీ దేవినేని ఉమామహేశ్వరరావు : అధ్యక్షా, కృష్ణా, గోదావరి నదులపై అక్రమ ప్రాజెక్టుల గురించి మంత్రిగారు సమాధానం చెపుతూ, అంతరాష్ట్ర నదులపై ఎలాంటి ప్రాజెక్టులు కట్టాలన్నా, కేంద్ర జల సంఘం యొక్క అనుమతి తీసుకోవాలని చెప్పారు. ఈ రోజున 1400 కి.మీ. పొడవున ప్రవహించే కృష్ణా నదీపైన కర్ణాటక, మహారాష్ట్ర ప్రభుత్వాలు హైడల్ ప్రాజెక్టుల పేరుతో కాని, ఇతరత్రా గాని అక్రమంగా నీటిని తరలించుకుంటున్నాయి. ఒక్క కర్ణాటక రాష్ట్రమే 266 టిఎంసిల నీటిని అక్రమంగా వాడుకుంటున్నారు. బచావత్ ట్రిబ్యునల్ కాలపరిమితి ముగిసి, కొత్తగా బ్రిజేష్‌కుమార్ నాయకత్వంలో ఏర్పడిన కమీషన్ ముందు మన రాష్ట్రం ఆర్గ్యూ చేయబోతున్నది. అయితే ఈరోజు మన రాష్ట్రంలో మనకు సిడబ్ల్యూసి క్లియరెన్స్ లేకుండానే సిద్దేశ్వరం అలుగు, పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ వంటి నిర్మాణాలను చేస్తున్నప్పుడు, రేపొద్దున కొత్త ట్రిబ్యునల్ ముందు ఏ విధంగా ఆర్గ్యూ చేసుకోగలము? ఒక ప్రక్కన మహారాష్ట్ర ప్రభుత్వం హైడల్ పవర్ పేరుతో అరేబియా సముద్రంలోకి నీటిని పంపించి వేస్తోంది. మరో పక్క కర్ణాటకలో ప్రతి రహదారి మీద ఒక చెక్‌డామ్ నిర్మాణం చేసి ఎక్కడికక్కడ నీటిని తరలిస్తున్నారు. దయచేసి మంత్రిగారిని అడుగుతున్నాను అన్ని పార్టీలకు సంబంధించిన ఇద్దరేసి సభ్యుల చొప్పున ఒక అఖిల పక్ష కమిటీని ఏర్పాటు చేసి మన శాసనసభ్యుల బృందం, కృష్ణా, గోదావరి నదుల పరివాహక ప్రాంతాలను చూసి వస్తే, మనం రేపొద్దున ట్రిబ్యునల్ ముందు, మీరు, మేము అందరం కలిసి గట్టిగా పోరాటం చేసి గోదవారి, కృష్ణా జలాల హక్కుల్ని మనం కాపాడుకునే అవకాశం ఉంది. ఎందుకంటే కర్ణాటక ప్రభుత్వం మన నికర జలాల్లోని 800 టిఎంసిల నీటినే వాడుకుంటున్నారు. ఇంకా 100,200 టిఎంసిల నీటిని తగ్గించమని కూడాపోరాడుతున్నారు. మంత్రిగారు పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్‌కు సంబంధించిన జి.ఓ.లను దయచేసి రద్దు చేసి మీరు నిష్పక్షపాతంగా వ్యవహరించినట్లయితే మనం కొత్త ట్రిబ్యునల్ ముందు ఆర్గ్యూ చేసుకోవడానికి అవకాశం ఉంటుందని తెలియచేసుకుంటున్నాను.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : అధ్యక్షా, గౌరవ సభ్యులు కేశవ్‌గారు మాట్లాడుతూ, అక్రమ కట్టడాల వల్ల ఏ మేరకు నీటిని తరలించే అవకాశం ఉందని అడిగారు. కృష్ణా బేసిన్ కింద మహారాష్ట్ర ప్రభుత్వం కడుతున్న అక్రమ కట్టడాల వల్ల సుమారు 370 టిఎంసిల నీరు దుర్వినియోగం అయ్యే అవకాశం ఉంది. అదే విధంగా కర్ణాటక ప్రభుత్వం కృష్ణా బేషిన్‌లో సుమారు 382 టిఎంసిల నీటిని అక్రమంగా వాడుకునే అవకాశాలు ఉన్నాయి. అయితే ప్రాజెక్టు వారీగా చెప్పమంటే చెపుతాను.....

శ్రీ పి. కేశవ్ : తరువాత అయినా సర్క్యులేట్ చేయండి.

MR.SPEAKER: Let him reply.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : ముఖ్యంగా మహారాష్ట్ర ప్రభుత్వం కృష్ణా బేసిన్‌లో చేపట్టిన ప్రాజెక్టులు ఏవయితే ఉన్నాయో, ఉదాహరణకు బాబ్లీవాడీ అనే ప్రాజెక్టును 1993-97 ప్రాంతంలో మొదలుపెట్టారు. అది 6.96 టిఎంసిల సామర్థ్యం కలది. అట్లాగే జి.ఏ. కతాపూర్ లిఫ్ట్ ఇరిగేషన్‌ను 1997-2002 సంవత్సరాల మధ్యన ప్రారంభించారు. Still it is under construction. దాని సామర్థ్యం 7.87 టిఎంసిలు . అట్లాగే ఊర్‌మోడిని 1992-97 మధ్య కట్టారు. అది 14.45 టిఎంసిలు . ఈ రకంగా మేజర్ ప్రాజెక్టులన్నీ 1980-85 సంవత్సరాల మధ్య మూడు కట్టారు. మిగతా 27 ప్రాజెక్టులు 1997-2000 సంవత్సరాల మధ్యన కన్‌స్ట్రక్షన్ ప్రారంభించారు. They are still under construction stage........

శ్రీ ఇ. దయాకర రావు : ఈ మధ్యలో చేసినవి చెప్పండి. బాబ్లీ గురించి చెప్పలేదు.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : అయ్యా కృష్ణా బేసిన్ పూర్తి కాకుండానే గోదావరి గురించి చెప్పమంటే ఎట్లా? బాబ్లీ గురించి కూడా వస్తాను.

తరువాత అధ్యక్షా, కర్ణాటక ప్రభుత్వం 382 టిఎంసిల నీటిని వాడుకుంటుందని చెప్పాను. ఇందులో ఒక్క ఆల్మట్టి ప్రాజెక్టు ద్వారానే 282 టిఎంసిల నీటిని అదనంగా వాడుకునేందుకుగాను ఆనకట్టు ఎత్తును పెంచింది. దానిని అడ్డుకోవడం జరిగిందనే విషయం గమనించాలి. అప్పర్ తుంగ వచ్చి 12.24 టిఎంసిలు, సింగాపూర్ 18.65 టిఎంసిలు, బెన్నూరు బ్యాలన్సింగ్ రిజర్వాయర్ వచ్చి 2 టిఎంసిలు, హీరేలాల్ వచ్చి 2.27 టిఎంసిలు, అప్పర్ భద్ర వచ్చి 42 టిఎంసిలు, ఈ రకంగా మొత్తం 382 టిఎంసిలు నీరు దుర్వినియోగం అయ్యే అవకాశాలు కన్పడుతున్నాయి. గౌ.సభ్యులు మారుతిగారు మా దగ్గర ఇన్‌ఫర్మేషన్ లేదని చెప్పారు. అయితే వారు నా కంటే ఎక్కువుగా ఇందులో అనుభవం ఉన్న వారు. I have to agree with him certainly, because I cannot disagree with his point.

ఉ.9.20

MR. SPEAKER: He is not only a politician, but also a technically professional person.

SRI PONNALALAXMAIAH: Fortunately, he is a technical person, unfortunately he is utilising more political leverage than technical leverage.

SRI P. KESHAV: Which is disadvantage to the Minister.

SRI PONNALA LAXMAIAH: It is disadvantage to the construction of the projects. అధ్యక్షా, కర్ణాటక, మహారాష్ట్ర ప్రభుత్వాల వయలేషన్స్ ఏమో గాని, ఈ సభలో మన సాంప్రదాయాల్ని, మన రూల్స్‌ని వయలేట్ చేస్తున్నాము.

గౌ.సభ్యులు చెప్పినట్లుగా 18 జూన్ వరకు బాబ్లీ విషయమై ప్రభుత్వానికి ఇన్ఫర్మేషన్ లేదన్నారు. I will give the chronological events. On 9th May, the Principal Secretary, Govt. of A.P. has written a latter to Government of Maharashtra, on 12th May, the Principal Secretary has written a letter to the Secretary, CWC again on the same day, the Principal Secretary has written a letter to the Government of Maharastra. On 23rd May, the Principal Secretary has written a letter to the Government of Maharastra, on 25th May, the Chief Minister has written a letter to the Union Minister for Water Resources, on 27th May, the Chief Engineer, Inter-State has written a letter to the Chairman, CWC, on 18th June, I took the delegation, consisting of 7 MPs and all the Floor Leaders in the House to the Union Minister for Water Resources. ఆ రోజే క్యాటగారికలీగా ఈ విషయాలను దృష్టిలో పెట్టుకుని 15 రోజుల్లోగా పూర్తి సాంకేతిక వివరాలతో తెలుపమని ఆదేశించడం జరిగింది. ఆ తరువాత 28 జూలై మన Chief Engineer, Inter-State has again written a letter to the Chairman, CWC, on 5th September, again the Chief Engineer, Inter-State has again written a letter giving all the required information to the Chairman, CWC. Again on 26th September, the Chief Engineer has written a letter to the Chairman, CWC. అదే విధంగా 11 జూలైన ఫస్ట్ ఇంటర్ స్టేట్ అఫీషియల్స్ మీటింగ్ జరిగింది ఇరు రాష్ట్రాలతో. మొన్న 5-10-05వ తేదీన సి.డబ్ల్యూ.సి. has ordered stoppage of construction of projects on the Babali. అయితే కంట్రాక్చువల్ ఆబ్లిగేషన్స్ ఉన్నాయి కాబట్టి వాటిని కొనసాగించాలని మహారాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదిస్తే, అది వాటర్ ప్రెజ్యూమ్‌లో వచ్చింది కాబట్టి you are violating the agreement of the Chief Ministers. Without the consent of the Government of A.P., the Government of Maharastra is constructing projects illegally against the interests of the state of A.P. అని చెప్పేసి ఆంధ్ర గవర్నమెంట్ కన్సెంట్ లేకుండా మీరు కన్‌స్ట్రక్షన్ చేపట్టవద్దని సిడబ్ల్యూసి చాలా స్పష్టంగా చెప్పింది. ఏడూరు ప్రాజెక్టు విషయమై 29 జూలైన మన ప్రిన్సిపల్ సెక్రటరీ, మహారాష్ట్ర ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రటరీకి లెటర్ వ్రాశారు. అట్లాగే ఆగష్టు 11వ తేదీన Secretary to Ministry of Water Resourcesకు లెటర్ వ్రాశాము. మొన్నటి 5వ తేదీ మీటింగులో కూడా Superintending Engineers of both the States were asked to report back to the CWC. గౌ.సభ్యులు అడిగిన దానికి సమాధానంగా, we are contemplating to constitute a proper mechanism. KWDT లో exchange of information కు ఫెసిలిటీ ఉన్నప్పటికీ, అది సరిగా జరగడం లేదు. కాబట్టి ఒక మెకానిజమ్ కావాలని అడుగుతున్నాము. అదే విధంగా Godavari Water Dispute Tribunalలో exchange of information కు అవకాశం లేదు. అందువల్ల మానిట రింగ్ మెకానిజమ్ కావాలని మేము సి.డబ్ల్యూసి ని కోరుతున్నాము.

శ్రీ పి. కేశవ్ : సార్, మంత్రిగారు కృష్ణా నదిపై అక్రమ కట్టడాల వల్ల మహారాష్ట్ర 370, కర్ణాటక 382 టిఎంసిల అదనంగా వాడుతున్నారని చెప్పారు. అది ఒక్కటే దాదాపు 750 టిఎంసిలు క్రాస్ అవుతున్నది. భీమా నదిలో ఎంత వాడుతున్నారు? గోదావరి నది మీద ఎంత వాడుతున్నారు? మీరు ప్రాజెక్టుల వరకే చెపుతున్నారు. నది వెంట అక్రమంగా ప్రాజెక్టులతో సరిసమానంగా, లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుల ద్వారా నీటిని వాడుకుంటున్నాయి. ఆ నీరు ఎంత? ఆ నీటి ద్వారా సాగుతున్న ఆయకట్టు పరిమాణం ఎంత? కనీసం ఆ అంచనాలు మన దగ్గర ఉన్నాయా లేదా? ఒకవైపు KWDT ముందు మనం ఆల్‌రెడీ ఆర్గ్యూ చేసేశాము, అభ్యంతరాలకు రిప్లయ్స్ ఇచ్చేసామని అంటున్నారు. కనీసం మనం ఎక్కడ ఉన్నాము, కర్ణాటక అకౌంట్‌లో ఎంత అక్రమ నీటి వాడకం ఉంది అనే విషయాల్ని దృష్టిలో పెట్టుకునే పరిస్థితిలో ప్రభుత్వం ఉందా? మంత్రిగారు వాటికి స్పష్టంగా సమాధానం చెప్పలేకపోయారు. ఈరోజున ఒక్క భీమా నదిపైనే ఏడెనిమిది రోడ్ బ్రిడ్జ్ కమ్ బ్యారేజీలు కట్టినట్లుగా మన దృష్టిలో ఉంది. వాటి వల్ల ఒక టిఎంసి నీరే వాడుకున్నా, దాని వెనుక ఉన్న లిఫ్టుల ద్వారా ఎంత నీటిని తీసుకుంటున్నారో తెలుస్తున్నదా? అది దాదాపుగా ............

MR.SPEAKER: You have made your point very clear. Repetition is not advisable.

శ్రీ పి .కేశవ్ : పాయింట్ కాదు సార్, స్టేట్ ప్రయోజనాలకు సంబంధించినది.

MR.SPEAKER: I will come back to You later.

శ్రీ టి. హరీష్‌రావు : అధ్యక్షా, గత బడ్జెట్ సమావేశాల్లోనే మా సభ్యురాలు ఈ సమస్య గురించి మంత్రిగారి దృష్టికి తీసుకుని వచ్చింది. చర్యలు తీసుకుంటామని ప్రభుత్వం చెప్పింది. అప్పటి నుండి ఇప్పటి వరకు ఎలాంటి చర్య తీసుకోలేదు. ఈరోజున రాష్ట్రంలోని అన్ని ప్రాజెక్టులు వరద నీటితో నిండిపోయి, సముద్రంలోకి పోతుంటే, మెదక్ జిల్లాలోని సింగూరు, అదే విధంగా మీ జిల్లాలోని నిజాంసాగర్ ప్రాజెక్టులు నిండని పరిస్థితి ఉంది. కర్ణాటక, మహరాష్ట్ర ప్రభుత్వాలు మంజీరా నదిపై ఇప్పటికే 22 చోట్ల రోడ్ బ్రిడ్జి కమ్ రిజర్వాయర్లు కట్టడం జరిగింది. ప్రతి చిన్న స్ట్రీమ్ మీద ఎక్కడ అవకాశం ఉంటే అక్కడ ఈ రిజర్వాయర్లు కట్టడంతోపాటు, లిఫ్టులు కూడా కట్టుకుని వరద నీటిని కిందకు వదలకుండా చేస్తున్నారు. దాని వల్ల సింగూరు, నిజాంసాగర్ ప్రాజెక్టులు నిండలేదు. ఈ 22 కట్టడాల్లో ఒక్క కరంజీకి మాత్రమే పర్మిషన్ ఉంది. మిగతా 21 రిజర్వాయర్లకు ఎటువంటి పర్మిషన్ లేనటువంటి పరిస్థితి ఉంది. గ్రామాల మధ్య రోడ్డు కనెక్టివిటీ పేరుతో రోడ్ బ్రిడ్జి కమ్ రిజర్వాయర్లను కడుతున్నారు. ఈ రిజర్వాయర్లకు ఒక్కొక్క చోట 22 షట్టర్లు, 24 షట్టర్లు పెట్టిన సందర్భాలు కూడా ఉన్నాయి. ఒక్కొక్క దగ్గర అయితే అర కిలో మీటరు దూరం వరకు ఈ రిజర్వాయర్లు కట్టి అక్కడనే నీటిని ఆపుకుంటున్నారు. దీని విషయంలో చర్య ఏమి తీసుకున్నారు అని అడిగితే, సి.డబ్ల్యు.సి.కి చెప్పామంటున్నారు. చెప్పితే అయ్యేది కాదు కదా సార్. కాబట్టి సమర్థవంతంగా ఈ అక్రమ కట్టడాలను మానిటరింగ్ చేయడానికి పర్మినెంట్‌గా ఒక కమిటీ కాని, ఒక సెల్ గాని ఏర్పాటు చేసి, అవసరమైతే న్యాయస్థానాల్లో రిప్రజెంట్ చేసి, ఆపేందుకు కఠినమైన చర్యలు తీసుకోవలసి ఉంది. ఈ మధ్య కాలంలో మా పార్టీ నాయకులు కేంద్ర మంత్రి చంద్రశేఖర్‌రావుగారు చేసిన విజ్ఞప్తి మేరకు రాష్ట్ర ప్రభుత్వం సింగూరు జలాలను మెదక్ జిల్లాకు తీసుకుని వెళ్లేందుకు 89 కోట్ల రూ.లు మంజూరు చేశారు. ఈ డబ్బుతో కాల్వలు అయితే త్రవ్వుతున్నారు కాని, కాలువల్లో నీరు లేదు. నీరు లేకుండా మరి కాల్వలు ఎట్లా ఉపయోగపడతాయి? కాబట్టి నీళ్లు రావడానికి ప్రభుత్వం చేస్తున్న కృషి ఏమిటో చెప్పవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ వి.నరేందర్ రెడ్డి : సార్, గోదావరి నదిపై కట్టిన శ్రీరామ్‌సాగర్ ప్రాజెక్టు యొక్క బ్యాక్‌వాటర్‌లో మహరాష్ట్ర ప్రభుత్వం బాబ్లీ ప్రాజెక్టు కడుతోంది. దానిని మేము కూడా విజిట్ చేసి రావడమయింది. దాదాపు 30 కి.మీ. విస్తీర్ణంలో ఎస్ఆర్ఎస్పి యొక్క బ్యాక్‌వాటర్ ఉంది. దాని లోపలే బాబ్లీ కడుతున్నారు. సెపరేట్‌గా కట్టడం లేదు. ఇప్పటికే ఎస్ఆర్ఎస్పిలో 50 టిఎంసిలు షార్ట్‌ఫాల్ ఉంది. బాబ్లీ ప్రాజెక్టే కాకుండా మరో 11 ప్రాజెక్టులను కూడా కడుతున్నారు. అటువంటప్పుడు రేపు ఎస్ఆర్ఎస్పి పరిస్థితి ఎలా ఉంటుందో ఒకసారి ఆలోచించుకోవాలి. రెండవది కరీంనగర్ వరకు ఇది పరిమితం అయితే, స్టేజ్ 2 కింద కాల్వలు అన్నీ కంప్లీట్ అవుతాయి. అయితే స్టేజ్ 1 కింద నా నియోజకవర్గంతోపాటు, రెడ్యానాయక్‌గారి నియోజకవర్గంలో కూడా కాల్వలు పూర్తయ్యాయి. నీటి కోసం ఎదురుచూస్తున్నారు. పోయిన సెషన్‌లోనే మేము మంత్రిగారికి ఒక ప్రపోజల్ చెప్పడం జరిగింది. దేవాదుల నుండి ఒక లిఫ్టును తీసుకుని వచ్చి 260 కి.మీ. వద్ద కలిపితే కింద ఉన్న నల్గొండ, వరంగల్ జిల్లాల్లోని 7 లక్షల ఎకరాలకు సాగునీరు లభించే అవకాశం ఉందని చెప్పడం జరిగింది. సంబంధిత ఎం.ఎల్.ఏ.లతో మీటింగ్ పెడతామన్నారు. ఇంతవరకు పెట్టలేదు. దీని గురించి రిమైండర్ కూడా ఇవ్వడం జరిగింది. ఇంతవరకు ఎటువంటి మీటింగ్ పెట్టలేదు. కాల్వలు కంప్లీట్ అయ్యాయి కాని, నీళ్లు లేవు........

MR.SPEAKER: Illegally they are tapping the water.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : అధ్యక్షా, గౌ.సభ్యులు కేశవ్‌గారు మాట్లాడుతూ ప్రత్యేకంగా ఆయా నదుల మీద కట్టిన అక్రమ కట్టడాల వల్ల ఎంత నీరు దుర్వినియోగం అయ్యే అవకాశం ఉందో డిటేల్స్ ఇవ్వమని అడిగారు. ఇంతకు ముందు నేను ఇచ్చిన ఫిగర్స్‌లోనే లిఫ్టులు కూడా ఇన్‌క్లూడ్ అయి ఉన్నాయి. మీకు కావాలంటే individual గా పంపిస్తాను. మీరు అన్నట్లుగా కర్ణాటక

ప్రభుత్వం భీమా నదిపై కట్టిన కట్టడాల వల్ల 19.9 టిఎంసిలు నీరు దుర్వినియోగం అయ్యే అవకాశం ఉంది. మహారాష్ట్ర భీమా నదిపై 18 బ్యారేజ్‌లు కట్టింది. దానితోపాటు, నీరా మరియు ఇతర నదులపై మరో 26 బ్యారేజ్‌లను కట్టడం వల్ల మొత్తం 134 టిఎంసిల అదనపు నీటిని వాడుకునే అవకాశం ఉన్నట్లుగా కనపడుతున్నది. మీకు కావాలంటే ఈ డిటేల్స్ అన్నీ తరువాత పంపిస్తాను....

శ్రీ పి. కేశవ్ : లిఫ్ట్ ఇరిగేషన్‌ల గురించి చెప్పండి....

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : అవన్నీ లిఫ్టు ఇరిగేషన్లే. మా దగ్గర ఇన్‌ఫర్మేషన్ అంతా లిఫ్టులకు సంబంధించినదే.

MR.SPEAKER: Illegally they are tapping the water that is what the Member is telling. అంటే ప్రయివేటు లిఫ్టు ఇరిగేషన్‌ల ద్వారా ఇంకా అదనంగా ట్యాప్ చేస్తున్నారని వారు చెపుతున్నారు.

ఉ. 9.30

అధ్యక్షా, ఇప్పుడిచ్చిన ఫిగర్స్ అన్నీ కూడా ది మిస్‌యూజ్ అఫ్ వాటర్ బై కర్నాటక. టోటల్ ఫిగర్స్ ఇచ్చారు. తరువాత వాటర్ ప్రిజం ఏరియాలో కూడా లిఫ్ట్ చేసి తీసుకుపోయేటువంటి విధంగా వారు చేస్తున్నారు. మేము అబ్జెక్ట్ చేసాము. అదే విధంగా ఉమా మహేశ్వర రావు గారు మాట్లాడారు all party delegation to visit. ఈ వయోలేషన్స్ అన్ని కూడా కృష్ణా వాటర్ ట్రిబునల్ ముందు ఖచ్చితంగా పెట్టడం జరుగుతుంది. వాళ్లు ఇచ్చిన కంప్లెయింట్స్ మీద ఇప్పటివరకు ఓన్లీ కౌంటర్ మాత్రమే ఎక్స్‌ఛేంజ్ చేసుకున్నాము. మా వాదనను కృష్ణా వాటర్ ట్రిబునల్ ముందు వినిపించి, తప్పనిసరిగా అన్ని పార్టీల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుంటాము.

(ఇంటరప్షన్స్)

2004లో ఏప్రిల్ 2వ తేదీన కృష్ణా వాటర్ ట్రిబునల్ కాన్స్‌టిట్యూట్ అయ్యింది. 14 మే, 2005న ప్రిలిమినరీ డిస్కషన్ కోసం పిలిచారు. ఆ డిస్కషన్ పై కర్నాటక ప్రభుత్వం కంప్లెయింట్ చేసింది.The State of Karnataka filed an application against Andhra Pradesh to stop 11 projects, Telugu Ganga, SLBC, SRBC, Bhima, Pulichintala, Kalwakurti, Nettempadu, Koilsagar, HNSS Lift, GNSS and Velugonda Projects. దీనికి ఆరు వారాల టైం ఇస్తే 29 జూన్ నాడున కౌంటర్ ఫైల్ చేశాము. అదే విధంగా 30 జూన్‌న మహారాష్ట్ర ప్రభుత్వం కర్నాటకకు against గా కంప్లెయింట్ చేసింది. అదే విధంగా 10 ఆగస్టున The State of Maharashtra filed 2 I.As. against Karnataka. OneSecond one expediting hearing on the application with regard to Almatti height filed by Maharashtra. ఈ రెండు ఈ విధంగా ఉన్నాయి. ఈ ట్రిబునల్ ముందు మన రాష్ట్ర హక్కులను కాపాడుకోడానికి మన వాదనను సమర్థవంతంగా వినిపించడానికి అవసరమైన సహాయసహకారాలను అన్ని రాజకీయ పార్టీల ఫ్లోర్ లీడర్స్ నుండి తీసుకుంటాము. This is a bit too early. Whenever it is decided, we will file a Statement of Objections before the Tribunal. We will definitely come back to that. అదే విధంగా హరీష్ గారు చెప్పారు. అక్రమ కట్టడాల మీద యాక్షన్ తీసుకోవడం లేదంటున్నారు. ఇవన్నీ కన్స్‌ట్రక్షన్‌లో ఉన్నాయి. డైవెర్సిఫికేషన్‌కి పాసిబిలిటీగా వారు యాక్ట్ చేస్తున్నారు. బాబ్లీ విషయానికి వచ్చేసరికి వారు ఒకటి అర్థం చేసుకోవాలి. ఇది మా దృష్టికి రాగానే నేను క్రోనోలాజికల్‌గా ఈవెంట్స్ అన్నీ చెప్పాను. ఈ దేశ చరిత్రలో మొట్టమొదటి సారిగా సెంట్రల్ వాటర్ కమీషన్ ఒక రాష్ట్రాన్ని ప్రాజెక్టులు ఆపాలని చెప్పింది. అధ్యక్షా, ఇకపోతే సింగూర్

జలాశయం మీద ప్రస్తావించారు. ఇక్కడ ఒకటి స్పష్టంగా చెప్పవలసిన అవసరం ఉంది. 2004లో మే, 14వ తేదీన ముఖ్యమంత్రిగా రాజశేఖర రెడ్డి గారు ప్రమాణస్వీకారం చేసారు. మే, 22న మంత్రి అయిన తరువాత మొదటి రెండు వారాల లోపల మెదక్ జిల్లా శాసనసభ్యలందరినీ పిలిచి సమావేశం ఏర్పాటు చేసాము. ఆ సమావేశంలో ఈ అంశాలన్నింటినీ ప్రస్తావించాము. వీటి మీద చర్యలు తీసుకోవడం జరిగింది. 1) The bridge across Manjira.2) Compensation pending for many years. and 3) Use of 2 tmc of water from Singoor for irrigation purpose. ఈ మాట మేము డిసైడ్ చేసి తీర్మానం చేసిన నేపథ్యంలో మరో రెండు వారాలలో మళ్లీ జిల్లాలో సమీక్ష చేసి ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకురావడం జరిగింది. ఇందులో బ్రిడ్జ్ శాంక్షన్ చెయ్యడం జరిగింది, కాంపెన్సేషన్ ఇవ్వడం జరిగింది. రెండు టి.యం.సిల నీళ్లను వాడుకోడానికి అవసరమైన సర్వేలు జరిపించి అదే విధంగా హైదరాబాద్, సికిందరాబాద్ జంట నగరాలకు మెట్రో వాటర్ వర్క్స్ ఆల్టర్నేట్‌గా అరేంజ్ చేసుకోమని కోరుతూ లెటర్ రాయడమే కాకుండా 89 కోట్ల రూపాయల అడ్మినిస్ట్రేటీవ్ శాంక్షన్ చేయడం జరిగింది. ఇది ఈ ప్రభుత్వం వచ్చిన మూడు వారాల లోపల తీసుకున్న నిర్ణయాలకు అనుగుణంగా చేయడం జరిగింది. శాసనసభ్యులు గాని పార్లమెంట్ సభ్యులు గాని ఇతర పెద్దలు ప్రభుత్వ దృష్టికి తీసుకొచ్చిన నేపథ్యంలో, ఇది మొట్టమొదటి సారిగా తీసుకున్న నిర్ణయాలనే మాట గుర్తుంచుకోవాలని తెలియజేస్తున్నాను. మిత్రులు నరేందర్ రెడ్డి గారు తన ప్రస్తావనలో చెప్పారు. అన్ని పరిశీలిస్తున్నాము. ఎల్లంపల్లి, ప్రాణహిత, ఫ్లడ్ ఫ్లో కెనాల్, గోదావరి లిఫ్ట్ ఇరిగేషన్ దీంట్లో భాగంగా ఎస్.ఆర్.ఎస్.పి ఫేజ్.2లో ఆయకట్టుకు తప్పనిసరిగా ఏమాత్రం ఇబ్బందులు లేకుండా నీటిపారుదల జరుగుతుందని తెలియజేస్తున్నాను.

శ్రీ డి. శ్రీధర్‌బాబు (మంథని): అధ్యక్షా, అక్రమ ఇరిగేషన్ ప్రాజెక్టులు మహరాష్ట్ర, కర్నాటకలు కడుతున్నారని అంటున్నారు. ఇప్పటికైనా కళ్లు తెరిచినందుకు చాలా సంతోషం. గత ప్రభుత్వ హయాంలో దయాకర్ రావు గారు కూడా సభ్యులుగా ఉన్నారు. బాబ్లీ ప్రాజెక్ట్ విషయంలో మహరాష్ట్ర ప్రభుత్వం టెండర్స్ పిలుస్తుంటే కళ్లు మూసుకుని కూర్చున్నారు. అప్పుడు తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉంది. ఈ ప్రశ్నకు సమాధానం చెప్పవలసిన బాధ్యత వారి పైన ఉంది. టెండర్స్ పిలిచేటప్పుడు నిద్రపోయారు. మేము వచ్చిన తరువాత మా మంత్రివర్యులు అందరూ కూడా వెళ్లారు. చేసిన తప్పులను సరిదిద్దడానికే సమయం అంతా వెచ్చిస్తున్నాము. దయచేసి ఇది అందరూ గమనించాలి. ఇది వాస్తవం కదా!

SRI P.KESHAV : We have lot of unanswered questions. You have to give me.

శ్రీ టి. దేవేందర్ గౌడ్: సార్ మీరు ఇప్పుడే చూసారు. మినిస్టర్ గారి రిప్లైలో చాలా ప్రాజెక్టులు కడుతున్నట్లుగా వారే స్వయంగా ఒప్పుకున్నారు. క్రింద ఉన్నటువంటి లోయర్ రైపేరియన్ రైట్స్ క్రింద కట్టుకున్నటువంటి ప్రాజెక్టులపైన స్టేట్స్ నానా రకాలుగా కంప్లెయింట్స్ చేస్తున్నారు. మనం ప్రాజెక్టులు స్టార్ట్ కాక ముందే కంప్లీట్ చేస్తున్నారని అనేక కంప్లెయింట్స్ చేస్తున్నారు. ఈ విధంగా మనకు రావలసిన నీళ్ల గురించి యాక్టివిటీస్ జరుగుతున్నాయి. వీటిపైన సమగ్రమైన సమాచారం ప్రభుత్వం దగ్గర అథెంటికేటెడ్‌గా లేదు. ఎంటైర్ ఆఫీసర్స్‌తో అసెస్‌మెంట్ చేయించారా? రివర్స్ కోర్స్ పైన అన్ని ప్రాజెక్టుల పై కెపాసిటీ వారీగా టెక్నికల్ ఎక్స్‌పర్ట్స్‌తో సంప్రదించారా? దయచేసి టెక్నికల్ ఎక్స్‌పర్ట్స్‌తో సంప్రదించండి లేదంటే ఆల్ పార్టీస్‌తో వెళ్లడానికి చర్యలు తీసుకుంటారా? శ్రీధర్ బాబు గారు చాలా అవస్థ పడ్డారు. బాబ్లీ పైన ఫస్ట్ మా పార్టీ వెళ్లి అక్కడ ఫోటోలు తీయించి అన్ని చేశాము. ఈ విధంగా జరుగుతుందంటే మినిస్టర్ గారు ఏమి స్టేట్‌మెంట్ ఇచ్చారు? వాళ్లేదో చెక్ డ్యామ్ పెట్టుకుంటే ఇంత గొడవ పడతారేంటని అన్నారు. అప్పుడు మేము వెళ్లి చూసాము. నీళ్లకు తెలియదు. ఇంకా 11 కడుతున్నారు. ఇప్పటికే ఎస్.ఆర్.ఎస్.పి కి సిల్టేషన్ అయ్యింది. పదకొండు ప్రాజెక్టులు చేపట్టినట్లయితే ఎస్.ఆర్.ఎస్.పిలోకి నీళ్లు వస్తాయని మనం మరచిపోవాలి. దానిపై చర్యలు తీసుకోవాలి. ఆల్ రివర్స్ పైన టెక్నికల్ ఎక్స్‌పర్ట్స్‌తో అథెంటికేటెడ్‌గా ఉండాలి. వట్టి మాటలు చెబితే లేనిపోని ఇబ్బందులు వస్తాయి. ఇంపార్షియల్‌గా ఉన్నటువంటి ఒక ఇండిపెండెంట్ ఏజెన్సీతో ప్రాజెక్టులపైన సమాచారం తెప్పించుకునే ప్రయత్నం చేస్తారా?

ఉ. 9.40

లేదంటారూ, హౌస్ నుంచి ఒక ఆల్ పార్టీ డెలిగేషన్ ఏర్పాటు చేయండి. పూర్తి ఇంట్రెస్టు ఉన్న సభ్యులం వెడతాము. మనం చూడటం వేరు. ఏదో అధికారులు ఇచ్చిన సమాచారం మీద మనం ఆర్గ్యుమెంట్సు బిల్డప్ చేసుకోకూడదు. ఆ విధంగా చర్యలు తీసుకుంటారా?

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, మంత్రి గారు చాలా లెంగ్తీ ఆన్సర్ ఇచ్చారు. అంతే ఎక్స్‌ప్లెయిన్ చేశారు. ఇప్పటికిప్పుడు ప్రభుత్వం తనకున్న సమాచారంతో కన్‌క్లూషన్‌కి రావడం కంటే బచావత్ అవార్డు తర్వాత ఇంకొక అవార్డు కోసం అక్కడ ఒక రంగం సిద్ధంగా ఉంది. మనకు మనం ఎసెర్టెయిన్ చేసుకోవడం కోసం ఆల్ పార్టీ మీటింగ్ ఏర్పాటు చేసి, ఎంత వాటర్ రైపేరియన్ రైట్సుకు నష్టం కలిగేలా తీసుకుంటారో పరిశీలించడం వల్ల ప్రయోజనం జరుగుతుంది. ఆల్ పార్టీ మీటింగు వేయండి. ఎక్స్‌పర్ట్సును పిలవండి. ప్రయోజనం ఉంటుంది.

డా. జి. విజయరామారావు(స్టేషన్ ఘన్‌పూర్) : స్పీకర్ సర్, కర్ణాటకలో, మహరాష్ట్రలో అనేకమైన అక్రమ ప్రాజెక్టులు వస్తున్నాయి. అట్లాగే రావలసిన ప్రాజెక్టులు కూడా వచ్చాయి. అయితే ఇవన్నీ కొత్తగా నిర్మించబోతున్న అక్రమ ప్రాజెక్టులు నికర జలాల కిందకు వస్తాయా? లేక వరద జలాల కిందకు వస్తాయా? కృష్ణా నదికి సంబంధించినంత వరకూ నిన్న, మొన్న చర్చ జరిగినపుడు, వరద జలాలు 400 టిఎంసి అని చెప్పారు. ఈ కొత్త ట్రిబ్యునల్ ముందు కర్ణాటక, మహరాష్ట్ర ఇద్దరూ మాకు వరద జలాలలో వాటా రావాలని అంటున్నారు. ఒకరు 50 శాతం, మరొకరు 20 శాతం వరద జలాలు అడుగుతున్నారు. మన లెక్క ప్రకారం కృష్ణా పైన వరద జలాలు 400 టిఎంసి. వరద జలాలను కొత్త ట్రిబ్యునల్ ఒకవేళ పంపిణీ చేస్తే కొత్తగా నిర్మాణం అవుతున్న వారి ప్రాజెక్టులలో నీళ్లు ఏవి? మన రాష్ట్రంలో కాంటెంప్లేట్ చేస్తున్న ప్రస్తుతం చర్చ జరుగుతున్న పోతిరెడ్డి పాడు గాని, నెట్టెంపాడు గాని, కల్వకుర్తి గాని, శ్రీశైలం ఎడమ గట్టు కాలవ ద్వారా ఇవ్వవలసిన వరద నీటిని ఎక్కడ నుంచి ఇస్తారు?

శ్రీ చాడా వెంకట రెడ్డి : అధ్యక్షా, మంత్రి గారు చాలా సుదీర్ఘమైన సమాచారం ఇచ్చారు. కాకపోతే ఈ వివరాలు అర్థం కావాలంటే నిమిషాల మీద పేపర్ల మీద కాదు. మా ప్రతినిధి బృందం బాబ్లీ ప్రాజెక్టును స్వయంగా చూసి వచ్చింది. ఇందువల్ల వీటిని చూడటానికి ఆల్‌పార్టీ ద్వారా ఫ్లోర్ లీడర్సుతో వెళ్లి సైట్ చూసి, సాంకేతికమైన సలహాలు తీసుకుని అవసరమైన పద్ధతులలో మన రాష్ట్రం యొక్క హక్కులను కాపాడుకోడానికి ప్రయత్నం చేస్తే బాగుంటుందని తమ ద్వారా మనవి.

శ్రీ పి. కేశవ్ : స్పీకర్ సర్.

మిస్టర్ స్పీకర్ : మీ డెప్యూటీ లీడర్ అడిగేరు. కూర్చోండి. నాలుగుసార్లు అడిగేరు. ప్రతి దానికి ఏమిటిది? He has spoken. What is this ? Everytime you want to deviate like this.

శ్రీ పి. కేశవ్ : చెప్పనివ్వండి అంటారు, మైక్ ఇవ్వరు.

మిస్టర్ స్పీకర్ : కేశవ్ గారూ వినండి. What is it that you want to achieve ? మీరు ఇల్లీగల్‌గా ట్యాప్ చేస్తున్న లిఫ్ట్ ఇరిగేషన్ గురించి అడిగేరు. చాలా అడిగేరు మీ డెప్యూటీ లీడరు గారు. వారి అభిప్రాయం చెబుతూ ఫ్లోర్ లీడర్సుతో సమావేశం పెడితే మాట్లాడటానికి వీలుంటుందన్నారు. So, we have to cut short that discussion. దాని పైన స్పందిస్తున్నారు. మిగతా సభ్యుల అభిప్రాయం కూడా అదే. కూర్చోండి.

SRI P. KESHAV : You have said that you will give me an opportunity. I would like to bring one more point to the notice of the Minister.

MR. SPEAKER : Let the Minister reply. Kindly take your seat now.

శ్రీ పి. కేశవ్ : ఈ రాష్ట్ర ప్రభుత్వం వద్ద సమాచారం లేదు. We want to establish that.

MR. SPEAKER : You have all demanded for an All Party Meeting. Let the Minister react. ఇక్కడనే చర్చిద్దామంటే ఇక ఆ మీటింగు ఎందుకు? Please take your seat. Now, he is replying.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : గౌరవ డెప్యూటీ లీడరు గారు ఈ ఇన్‌ఫర్మేషను గేదరింగ్ విషయంలో గాని, నీటి లభ్యత విషయంలో గాని ఆషామాషీగా కాకుండా పకడ్బందీగా ఈ సమాచారాన్ని సేకరించి, కృష్ణా వాటర్ ట్రిబ్యునల్ ముందు ఉంచమన్నారు. ఈ స్టేట్‌మెంట్ ఏదైతే ఉందో అది మంచి స్టేట్‌మెంటు. అంతకు ముందు 16 మాసాల క్రితం ఏట్లా ఉందో నాకు తెలియదు కాని ఇప్పుడు ఖచ్చితంగా వ్యవహారం చేసే విధంగా సమాచారం సేకరించే ప్రయత్నం ప్రభుత్వం చేస్తోంది. అందుకే ప్రభుత్వం సుభాష్ చంద్ర, ఐఐటి, ఢిల్లీ said, we have technical experts working in the water availability in the river Krishna and also Godavari River Flows. గోదావరి రివర్ పై వాస్‌కోస్ అనే ప్రభుత్వ సంస్థ చేత అధ్యయనం చేయిస్తున్నాము. అట్లాగే కృష్ణా వాటర్ మీద సుభాష్ చంద్ర అనే ఎక్స్‌పర్టు చేత వాటర్ ఎవైలబిలిటీ , మిస్యూజ్, అక్రమ కట్టడాల మీద పూర్తి సమాచారం సేకరించడం జరుగుతోంది. ఇప్పుడున్న అంశంతో బాటు దీనిని కూడా జోడించి కృష్ణా వాటర్ ట్రిబ్యునల్ మీద వాదన ఇంకా పెట్టలేదు. ఆల్‌పార్టీ మీటింగు ఏర్పాటు చేసి, అందులో మీ సలహాలు తప్పనిసరిగా తీసుకుంటాము. మీ అభిప్రాయాలకు అనుగుణంగా ప్రభుత్వ అభిప్రాయాలను జోడించి ఈ రాష్ట్ర ప్రజల ప్రయోజనాలను కాపాడటానికి అన్ని చర్యలూ తీసుకుంటాము.

విజయ రామారావు గారు ఆల్ పార్టీ మీటింగు గురించి, వరద నీటి గురించి కూడా అడిగేరు. ముఖ్యంగా మొన్నటి ట్రిబ్యునల్ పూర్తయ్యే నాటికి సంపూర్ణ అధికారం మన రాష్ట్రానికి ఉండేది. ఇప్పుడు ఈ ట్రిబ్యునల్ ముందు ఏం నిర్ణయం తీసుకుంటారో వేచి చూడాలి. ఆ నిర్ణయం తీసుకునే ముందు ఆ ప్రాజెక్టు వివరాలను, మన అవసరాలను, హక్కులను గతంలో పొందుపరచిన మేరకు కాపాడుకోడానికి ప్రయత్నం చేస్తున్నాము.

శ్రీ ఇ. దయాకర రావు : స్పీకర్ సార్.

SRI P. JANARDHANA REDDY : Sir, Sir.

MR. SPEAKER : PJR Garu, it will be sorted out. Nothing more on this. He has agreed for an All Party Meeting. Now, please take your seat.

## తుపాను షెల్టర్ల నిర్మాణం

ప్రశ్న నెం.47(3880)

శ్రీ డి. వెంకటేశ్వర్లు (తాళ్లరేవు) – గౌరవనీయులైన రెవిన్యూ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా :

అ) తూర్పు గోదావరి జిల్లా, తాళ్లరేవు నియోజకవర్గంలో సముద్ర తీరం నుండి 600 లేదా 700 మీటర్ల దూరంలో గల గాదిమోన, గోపాలపురం, రాంజీ నగర్, పెద వలసల, చిన వలసల, లక్ష్మీపతిపురం, చిన బోదన వెంకటాయపాలెం, పెద బోదన వెంకటాయపాలెం, రామన్నపాలెం, బొల్లాంగిమోండ మొదలైన గ్రామాలలో తుఫాను రక్షణ షెల్టర్లు లేని మాట వాస్తవమేనా?

ఆ) అయితే, ఆ షెల్టర్లను నిర్మించడానికి నిధులను ఎప్పటిలోగా మంజూరు చేస్తారు?

**రెవిన్యూ, సహాయ, పునరావాస శాఖ మంత్రి (శ్రీ ధర్మాన ప్రసాదరావు) :**

అ) మొత్తం 10 గ్రామాలకు గాను 4 గ్రామాలలో అంటే పెద వలసల, చిన వలసల, చిన బొడ్డు వెంకటాయపాలెం, పెద బొడ్డు వెంకటాయపాలెం లలో తుఫాను షెల్టర్లు ఉన్నాయి. వీటిలో పెద వలసల, పెద బొడ్డు వెంకటాయపాలెంల లోని రెండు తుఫాను షెల్టర్లు బాగానే పని చేస్తున్నాయి. చిన వలసల, చిన బొడ్డు వెంకటాయ పాలెంలలోని రెండు తుఫాను షెల్టర్లు శిథిలావస్థలో వున్నాయి.

ఆ) ప్రపంచ బ్యాంకు సహాయం అందిస్తున్న కేంద్ర ప్రభుత్వ నేషనల్ సైక్లోన్ రిస్క్ మిటిగేషన్ ప్రాజెక్టు కింద గాదిమోగ, పెద వలసల, చిన వలసల, చినబొడ్డు వెంకటాయపాలెం, పెదబొడ్డు వెంకటాయపాలెం, రామన్నపాలెం వంటి ఆరు జనావాసాలలో కొత్త తుఫాను షెల్టర్లను ప్రతిపాదించడమవుతున్నది.

ఉ.9.50

## ప్రభుత్వ ఉద్యోగాల భర్తీపై నిషేధం

ప్రశ్న నెం.48(3848)

సర్వశ్రీ కె. అచ్చన్నాయుడు(హరిశ్చంద్రాపురం), ఎన్. అమర్‌నాథ్ రెడ్డి (పుంగనూరు), సి.హెచ్. బాబు రమేష్(రంపచోడవరం), జి. శ్రీనివాసరావు (చోడవరం), సిహెచ్. సత్యనారాయణ మూర్తి (పాలకొల్లు), దేవినేని ఉమా మహేశ్వరరావు – గౌరవనీయులైన ఆర్థిక, ప్రణాళిక శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

అ) రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగాల నియామకంపై ఏదైన నిషేధాన్ని ప్రభుత్వం విధించిందా?

ఆ) గత ఒకటిన్నర సంవత్సరంలో శాశ్వత ప్రాతిపదికపై ఎన్ని ఖాళీలను భర్తీ చేశారు?

ఇ) శాశ్వత ప్రాతిపదికకు బదులుగా కాంట్రాక్టు ప్రాతిపదికపై ఖాళీలను భర్తీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందా?

ఈ ) అయితే, అందుకు గల కారణాలేమిటి?

**ఆర్థిక, ప్రణాళిక, శాసన సభావ్యవహారాల శాఖ మంత్రి ( శ్రీ కె. రోశయ్య )ః**

అ) లేదండి.

ఆ) 6,475 రిక్రూటింగ్ ఏజెన్సీలకు నోటిఫై చేయడమయింది.

ఇ) లేదండి.

ఈ ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ కె. అచ్చన్నాయుడు : అధ్యక్షా, వీరు చేసినటువంటి మోసాలలో ఈ ఉద్యోగాలు అనేది ఇదొక పెద్ద మోసం. దీని గురించి గౌరవ మంత్రిగారిని స్పష్టంగా అడుగుతున్నాను. రాష్ట్రంలోని వివిధ శాఖలలో వున్న రెండున్నర లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామని చెప్పి ఎన్నికలకు ముందు మీరు స్పష్టంగా చెప్పారు. గ్రామ, గ్రామాన మీరు ఈ విధంగా హామీ ఇచ్చారు. అందులో ఈ పదహారు మాసాలలో మీరు ఎన్ని ఉద్యోగాలు భర్తీ చేశారన్నది మొదటిది. రెండవదేమిటంటే యస్‌సి., యస్‌టి., బ్యాక్‌లాగ్ ఉద్యోగాలు యాభై వేలు వున్నాయి. అదే విధంగా బిసి., బ్యాక్‌లాగ్ ఉద్యోగాలు 70 వేలు వున్నాయి. మీరు అధికారంలోకి వచ్చిన తరువాత ఆరు మాసాలలో ఈ బ్యాక్‌లాగ్ ఉద్యోగాలన్నీ మేమే భర్తీ చేస్తామని మంత్రి గారు అసెంబ్లీలో చెప్పారు, బయట కూడా చెప్పారు. ఇందులో మీరు ఎన్ని భర్తీ చేశారు, అనేది రెండవది. మూడవదేమిటంటే కాంట్రాక్ట్ ఉద్యోగాలకు సంబంధించి. మేము అధికారంలో వున్నప్పుడు వీటిని చాలా వేశాము. అందులో మీరు పదహారు మాసాలలో ఏ శాఖలో ఎన్ని కాంట్రాక్టు ఉద్యోగాలను తీసివేశారనేది మూడవది. గతంలో ప్రతిపక్ష నాయకులుగా రాజశేఖర్ రెడ్డి గారు మాట్లాడుతూ తప్పనిసరిగా ఉద్యోగాలను రెగ్యులరైజ్ చెస్తామని అన్నారు. కాంట్రాక్టు ఉద్యోగులు ఎవరైనా ఆయన దగ్గరకు వెళ్లినప్పుడు, మేము అధికారంలోకి వస్తున్నాము, మీకు తప్పనిసరిగా రెగ్యులరైజ్ చేస్తామని చెప్పి చాలా సందర్భములలో, చాలా మందికి హామీలు ఇచ్చారు. ఈ పదహారు మాసాలలో మీరు ఎంత మందిని రెగ్యులరైజ్ చేశారనేది నాల్గవది. ఎంత దౌర్భాగ్యం అంటే అధ్యక్షా, వీళ్లకు కొత్త ఉద్యోగాలు ఇవ్వలేదు కాని వున్న ఉద్యోగాలు తీసినవే ఎక్కువగా వున్నాయి. మేము అధికారంలో వున్నప్పుడు 2003వ సంవత్సరములో ఈ రాష్ట్రంలోని ఉపాధ్యాయులకు సంబంధించి పరీక్ష నిర్వహించి, అన్నీ పూర్తి చేశాము. వాళ్లకు కూడా ఇంతవరకూ ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వనటువంటి దౌర్భాగ్యమైన పరిస్థితి వుందంటే మీరు యువతను ఎంత మోసం చేశారనేది అర్థం చేసుకోమని కోరుతున్నాను. ఇప్పుడు ఈ క్వాలిఫైడ్ టీచర్స్ చాలా మంది వున్నారు. ఇది చాలా అపహాస్యమైన పరిస్థితి. ఎక్కడకు వెళ్లినా సరే, క్వాలిఫైడ్ వారు ఎవరు అడిగినా సరే ఇది స్పష్టం. దీని గురించి నేను అబద్ధం ఆడడం లేదు, మీరు చెప్పినటువంటి మాటలే నేను ఈ రోజున చెబుతున్నాను. రాజశేఖర్ రెడ్డి గారు ఎక్కడైనా వెళ్లినప్పుడు క్వాలిఫైడ్ టీచర్స్ వారి ఉద్యోగాల గురించి అడిగినప్పుడు వారికి తప్పనిసరిగా ఉద్యోగాలు ఇస్తామని చెప్పారు. ఈ రోజున క్వాలిఫైడ్ ఉద్యోగాలు ఇవ్వలేమని అంటున్నారు. అసలు ఇవ్వలేనటువంటి ఉద్యోగాల గురించి ఎందుకు మీరు ఇస్తామని చెప్పి మోసం చేశారు. ఇంకా చాలా విషయాలు వున్నాయి. ముందు మంత్రి గారు వీటన్నింటి గురించి సమాధానాలు చెప్పమని కోరుతున్నాను.

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, యాక్చువల్‌గా ప్రశ్నకు సంబంధించి అయితే నేను సమాధానం చెబుతాను. రాజకీయమైనటువంటి చర్చకు నేను సమాధానం ప్రిపేర్ కాలేదనేది మొదటిది. రెండవదేమిటంటే ఉద్యోగాలు ఇవ్వడంలో ఒక విధానం వుంది. మనకు అవసరమైనవి ఏమిటనేవి అంచనా వేసుకొని క్రమ,క్రమంగా ఈ ఉద్యోగాల ఖాళీలను భర్తీ చేయడానికి ప్రయత్నిస్తున్నాము. ఆ ప్రాసెస్‌లో 6,475 పోస్టులను నోటిఫై చేసి, రిక్రూట్ చేస్తామనే మాట చెప్పాము. కాంట్రాక్టు అపాయింట్‌మెంట్స్ కానివ్వండి, అవుట్ సోర్సింగ్ కానివ్వండి, మేము వేసిన వారిలో ఎంత మందిని తీసివేశారనే ఉప ప్రశ్న వేశారు. ఎంత మందిని తీసివేయడం కాదు. 19,105 మంది ఆ క్యాటగిరీలో వున్నారు. కాంట్రాక్టు అపాయింట్‌మెంట్స్ అన్నీ కూడా ఒక సంవత్సరం లోపు వరకే ఇస్తారనే విషయం వారికి కూడా తెలుసు. ఇప్పుడు కూడా మరలా అదే పద్ధతి కొనసాగుతుంది. మీరు అనుసరించిన పద్ధతులను మేము కూడా కంటిన్యూ చేస్తున్నామని చెబుతున్నాను. అంతేగాకుండా కొన్ని కొన్ని క్యాటగిరీలలో రెగ్యులరైజ్ ఉద్యోగాలకు సంబంధించి రెగ్యులర్ పే స్కేల్స్ ఇచ్చే దానికి ప్రయత్నం చేస్తున్నాము. ఉదాహరణకు :- డాక్టర్సను తీసుకుంటున్నాము. గతంలో రిక్రూట్‌మెంట్ లేదు. కేవలం కాంట్రాక్టు అపాయింట్‌మెంట్స్ వున్నాయి. ఈసారి అలా కాకుండా ఒక వెయ్యి డాక్టర్స్ పోస్టులను భర్తీ చేసేదాని కొరకు ప్రయత్నం చేస్తున్నాము. ఏజెన్సీ ఏరియాలలో మరికొంత మంది ఈ విధంగా సుమారు 1200 మంది ప్యారా మెడికల్ స్టాఫ్‌ను రెగ్యులర్ పే స్కేల్స్ మీద అపాయింట్ చేసే దానికి ప్రబలమైనటువంటి ప్రయత్నం చేస్తున్నాము. రాజశేఖర్ రెడ్డి గారు ఎక్కడకు వెళ్లినా ఉద్యోగాలను రెగ్యులరైజ్ చేస్తామని చెప్పారని ఇంతకు ముందు వారు

చెప్పారు. ఆ ప్రాసెస్‌లో కాంట్రాక్ట్ ఉద్యోగాలలో వున్న వారందరికీ కూడా అధిక ప్రాధాన్యత వస్తుంది. ఉదా:- వంద మార్కులకు సంబంధించి వారికి చదువులలో వున్న మార్కులకు సంబంధించి 55 శాతం తీసుకొని, కాంట్రాక్టు అపాయింట్‌మెంట్స్‌లో ఎంత పని చేశారు, ఏమిటి అనేది చూసి 45 మార్కులను తీసుకుంటాము. అది కరెక్ట్ అని కాదు. ఆ విధంగా పెట్టి వారికి ప్రాధాన్యత ఇచ్చి, పోస్ట్ చేస్తే కనీసం కొన్ని పోస్టులయినా భర్తీ అవుతాయి. కొన్ని పోస్టులు ఎంత ప్రయత్నించినా కూడా భర్తీ కావడం లేదు. దయచేసి మీరు కూడా అర్థం చేసుకోండి. వెయ్యి మంది డాక్టర్స్ కావాలని డాక్టర్స్ పోస్టులను నోటిఫై చేసి, గత ఆరు మాసాలుగా ప్రబలమైన ప్రయత్నం చేస్తున్నప్పటికి కూడా ఇంకా 700 దగ్గరే వున్నారు. అపాయింట్‌మెంట్ రావడమే కష్టం, వచ్చిన తరువాత లెటర్ తీసుకొని, కౌన్సిలింగ్‌లో వెళ్లి జాయిన్ అయ్యి, పర్సనల్‌గా సెలవు పెడుతున్నారు. ఏజెన్సీ ఏరియాలలో ఇటీవల ప్రబలిన విష జ్వరాలు మొదలైన పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని అధిక ప్రాధాన్యత ఇవ్వాలనే ఉద్దేశ్యముతో వంద పోస్టులను రెగ్యులర్ పే స్కేల్స్ పైన భర్తీ చేయడానికి ప్రయత్నిస్తే అక్కడకు రాకుండా వున్నారు. అందు వలన డిఫరెంట్ క్యాటగిరీస్ వున్నాయి. ప్రస్తుతం అరవై వేల మంది విద్యా వాలంటీర్స్ పని చేస్తున్నారు. అంటే గ్రామ స్థాయిలో హెల్త్ వర్కర్స్‌గా 55,400 మందిని రిక్రూట్ చేయడానికి ప్రయత్నం చేస్తున్నాము. అవి కాకుండా యాక్చువల్ పే స్కేల్స్‌కి సంబంధించిన ఉద్యోగాలు ఒక రకం. ఇంకొక రకంగా ఉపాధి కల్పించడానికి కూడా అనేకమైన పథకాల ద్వారా ప్రయత్నం చేస్తున్నామనే మాటను కూడా గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. ఈ రాష్ట్రంలో నిరుద్యోగులు పెద్ద సంఖ్యలో వున్నారు. పనికి ఆహార పథకం వుంది. పియంఆర్‌వై., పథకం లాంటి కార్యక్రమాల ద్వారా కొంతమందికి ఉపాధి కల్పించడానికి ప్రయత్నం చేస్తున్నాము.

MR. SPEAKER : Yes, anything more Achchannayudu garu.

శ్రీ కె. అచ్చన్నాయుడు : అధ్యక్షా, రోశయ్య గారి లాంటి పెద్దలతో మాట్లాడలేను గాని, వాళ్లు చెప్పిందే నిజమని అనుకుంటున్నారు. నేను అడిగింది చాలా స్పష్టంగా అడిగాను. ఇప్పటి వరకూ మీరు 6,700 ఉద్యోగాల గురించి నోటిఫై చేశామని అన్నారు. 2,50,000 ఉద్యోగాలు ఇస్తామని మీరు అన్నారు. 6,700 ఉద్యోగాలు నోటిఫై చేస్తే ఈ పదహారు మాసాలలో రెండు శాతం కూడా నోటిఫై చేయలేదు. ఒక్క పోస్టు కూడా ఇవ్వలేదు. మీరు ఎన్ని నోటిఫై చేశారు, ఎన్ని తీసేశారు? మీరు అధికారంలోకి రాగానే యంపిఈఓ.,లు 7,350 మందిని తీసివేశారు. వాణిజ్య పన్నుల శాఖ నుండి 157 మందిని తీసేశారు. హౌసింగ్ డిపార్టుమెంట్ నుండి 500 మందిని తీసేశారు. ఈ విధంగా వివిధ శాఖలకు సంబంధించి చాలా మందిని తీసేశారు. అయితే నేను మిమ్ములను ఎందుకు అడుగుతున్నానంటే కాంట్రాక్ట్ మీద వున్న వారిని తీసేశారు. కాంట్రాక్ట్ మీద మరలా మీరు వేసుకుంటున్నారు. ఇక్కడ మీరు అర్థం చేసుకోవలసిన విషయమేమిటంటే కాంట్రాక్ట్ మీద వున్న వారికి తీసివేసి మరలా రెగ్యులరైజ్‌గా ఇస్తామని ఎలక్షన్స్ ముందు చెప్పారు. రెగ్యులరైజ్‌గా ఎలాగూ మీరు ఇవ్వడం లేదు. మరలా ఇప్పుడు కాంట్రాక్ట్ మీద వేసుకోవడంలో అర్థం ఏమిటనేది మీరు చెప్పండి. ఏమిటి సార్ ఇది? మేము చేయడం కాదు, ఈ విషయం గురించి మేము స్పష్టంగా అడుగుతున్నాము. నేను అడిగిన వాటిలో మీరు ఒక్క దానికి కూడా స్పష్టంగా సమాధానం చెప్పలేదు. ఈ పదహారు మాసాలలో మీరు ఈ రోజు వరకూ ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారని నేను అడిగాను. అది కూడా చెప్పలేదు. మీ నోటితోనే చెప్పారు. యస్‌సి., యస్‌టి., లకు చెందిన 50 వేల బ్యాక్‌లాగ్ ఉద్యోగాలకు టైం బైండ్ కూడా పెట్టారు. అధికారంలోకి వచ్చిన తరువాత ఆరు మాసాలలో యస్‌సి., యస్‌టి., బ్యాక్‌లాగ్‌కు సంబంధించి 50 వేల ఉద్యోగాలు ఇస్తామని అన్నారు. బిసి., బ్యాక్‌లాగ్ 70 వేలు ఇస్తామని అన్నారు. ఒక్కటైనా మీరు ఇచ్చారా? అదే విధంగా అగ్రికల్చర్ డిపార్టుమెంట్‌కు చెందిన ఏడు వేల మంది యంపిఈఓ.,లను తీసివేశారు. మేము రెగ్యులర్ చేస్తున్నామని ఆ రోజు కూడా మీరు అన్నారు. ఎంతమందిని తీసేశారండి? మీరు తీసిన తరువాత ఒక సంవత్సరం గడిచిపోయింది. వ్యవసాయంలో పూర్తిగా నిర్లక్ష్యం అయింది. క్రింది స్థాయిలో కూడా ఎవరూ లేరు. మీరు రెగ్యులర్ చేస్తామని చెప్పిన వారిలో ఎంత మందిని ఇప్పటి వరకూ రెగ్యులర్ చేశారో చెప్పండి. మీరు ఏది చెప్పినా నిజమవుతుందనుకుంటే ఎవరు నమ్ముతారు సార్. మీరు మాటలైతే చెబుతున్నారు కాని ఈ పదహారు మాసాలలో ఏమీ చేయలేదు. ఐదు సంవత్సరములలో రెండున్నర లక్షల ఉద్యోగాలని అన్నారు. పదహారు మాసాలలో ఏడు వేల మందికి కూడా

ఇంకా రెగ్యులరైజ్‌గా ఇవ్వలేదు. నోటిఫికేషన్ ఇచ్చామని అన్నారు. ఎప్పుడు భర్తీ చేస్తారు? ఏమైనా అంటే మేము ఉపాధి కల్పిస్తాం అని అంటున్నారు. కొత్తగా మీరు ఉపాధి కల్పించడం లేదు.

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, ఇబ్బంది ఏమిటంటే వారు ప్రశ్న అడిగితే జవాబు చెప్పాను. పొలిటికల్ ఉపన్యాసం చెబితే నేను కూడా మొదలు పెడితే అవతల నుండి దయాకర్ రావు గారు గాని, మిగిలిన అచ్చన్నాయుడు గారు మొదలైన వారు గాని మేము పొలిటికల్‌గా చెబుతున్నామని అంటున్నారు. గవర్నమెంట్ ఉద్దేశ్యం అది కాదు. ఉపాధి అవకాశాలు అనేక రకాలుగా వున్నాయి. వాటిని పెంచడానికి ప్రయత్నం చేస్తున్నాము.

ఉ.10.00

చదువుకున్న ప్రతి ఒక్కరికీ ఉద్యోగం ఇస్తామని నాకు తెలిసినంతవరకూ మేము ఎక్కడా హామీ ఇవ్వలేదు. అటువంటి హామీని ఏ ప్రభుత్వమూ ఇస్తుందని నేను అనుకోవడం లేదు. ఒక్క విషయం ఏమిటంటే, ఈ ఉద్యోగాలు ఇచ్చే సందర్భంలో కాంట్రాక్టు అపాయింట్‌మెంట్స్‌ను మళ్లీ ఎందుకు ఇస్తున్నారని అడిగారు. వారు ఒక పద్ధతి పెట్టారు, ఆ పద్ధతిని కొనసాగిస్తున్నాము. మీరు చేసిన కార్యక్రమాలన్నీ తప్పని నేను అనుకోవడం లేదు. కొన్ని మంచివి కూడా చేసారు, కొన్ని పొరపాటువి వుండవచ్చు. బాగా చేసిన వాటిని అనుసరిస్తున్నాము. తప్పేమి వుందండీ ? కాంట్రాక్టు అపాయింట్‌మెంట్స్ ఎక్కడ అవసరమైతే అక్కడ ఇస్తున్నాము.

ఇక ఎం.పి.ఇ.ఒ. లకు సంబంధించి, రెగ్యులర్ పే స్కేల్స్ క్రింద 275 మందికి ఇచ్చాము. ఇంతవరకూ, అచ్చన్నాయుడు గారికి కూడా తెలుసు, కాంట్రాక్చువల్ అపాయింట్‌మెంట్స్ క్రింద ఇంకొక 500 పోస్టులు కూడా శాంక్షన్ చేసాము. 491 పోస్టులు ఇవ్వబోతున్నాము. అది వారికి కూడా తెలుసు, గుర్తుకు తెచ్చుకోమని అడుగుతున్నాను. ఎం.పి.ఇ.ఒ.లను రిక్రూట్ చేసేటపుడు జిల్లాలకు అధికారాలను ఇచ్చాము. జిల్లా కలెక్టరు, అగ్రికల్చర్ జాయింట్ డైరక్టరు, ఇంకొకరిని కలుపుకుని, రిక్రూట్‌మెంట్స్ చేయడం జరిగింది. కొన్ని చోట్ల బి.ఎస్.సి., అగ్రికల్చర్ చేసిన వారిని తీసుకున్నారు, మరి కొన్ని చోట్ల టెన్త్ క్లాస్ చేసిన వారిని, మరి కొన్ని చోట్ల ఎం.ఎ. పాస్ అయిన వారిని తీసుకున్నారు.

ఆనాడు వున్న అవసరాలను దృష్టిలో పెట్టుకుని, తాత్కాలికంగా వారిని రిక్రూట్ చేసారు. అటువంటి వారిని యధాతథంగా రెగ్యులరైజ్ చేయడమంటే వారికి కాని, మాకు కాని సాధ్యం కాదు. కాంట్రాక్చువల్ అపాయింట్‌మెంట్స్ అన్నీ ఒక్కొక్క జిల్లాకు ఒక్కొక్క పద్ధతిలో జరిగాయి. అన్ని జిల్లాలలో ఒకటే ఎడ్యుకేషనల్ క్వాలిఫికేషన్లు పెట్టి చేసి వుంటే దాని గురించి ఆలోచించడానికి వీలు వుంటుంది. వారిని ఇంటర్‌వ్యూలకు పిలిచినపుడు వెయిటేజ్ మార్కులు ఇవ్వడం జరుగుతోంది. ఇక యానిమల్ హజ్బెండరీ డిపార్ట్‌మెంట్‌లో there are no regular candidates available. Therefore, we are taking contract employees.

డాక్టర్ల విషయంలో, బహుశా త్వరలోనే మీ అందరితో మాట్లాడాలని అనుకుంటున్నాను. ఏమి చేయాలో పాలుపోని పరిస్థితి వుంది. అనేక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో డాక్టర్లు లేరు. నిత్యం మిత్రులు కలిసినపుడు అడుగుతున్నారు, డాక్టర్లు లేరు, వైద్యం అందుబాటులో లేదని. అది నూటికి నూరుపాళ్లూ నిజం. కాని ఎవరికైనా అపాయింట్‌మెంట్ ఇస్తే – అధ్యక్షా, మీరు ఆశ్చర్యపోతారు – ఏజన్సి ఏరియాలో 100 పోస్టులు మంజూరు చేసి, వారిని పిలిచి, కౌన్సిలింగ్ చేసి, వారిని, వారి అంగీకారంతోనే నియమిస్తూ ఒక లెటర్ ఇస్తే, వారు లెటర్ తీసుకుని ఇంటికి వెళుతున్నారు కాని, జాయిన్ కావడం లేదు. ఒక వేళ పొరపాటున అక్కడకు వెళ్లి జాయిన్ అయితే, ఆ మరునాటి నుంచే సెలవు పెట్టేస్తున్నారు.

వైద్య, ఆరోగ్య శాఖలో వున్న విషయాలను నేను ప్రస్తావన చేస్తున్నాను. మిగిలిన డిపార్ట్‌మెంట్లలో ఇట్లా వుండవు. పారా మెడికల్ స్టాఫ్, డాక్టర్ల విషయంలో దయచేసి మీరు ఒక ఆలోచన చేసి నాకు సలహా చెప్పాలి. ఏమి చేసి మనం ప్రజలకు మెరుగైన వైద్య సౌకర్యాలను కల్పించగలుగుతామని ప్రభుత్వానికి ఒక ప్రశ్నగా మారి, చాలా ఇబ్బందికరంగా మారింది. కాబట్టి మీరు ఈ విషయంలో ప్రభుత్వానికి ఒక సలహా చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ కె.అచ్చన్నాయుడు : సర్, గౌరవ మంత్రిగారు సమాధానం చెబుతూ, అందరికి ఉద్యోగాలు ఇస్తామని ఎక్కడా హామీ ఇవ్వలేదని అంటున్నారు. మరి ఆ మేరకు మీ మానిఫెస్టోలో పెట్టిన విషయాన్ని తొలగిస్తున్నారా ? 2.5 లక్షల మందికి ఉద్యోగాలు ఇస్తామని మీ మానిఫెస్టోలో పెట్టారు. ఇక్కడేమో మేము అట్లా చెప్పలేదని అంటున్నారు.

శ్రీ కె.రోశయ్య : ఇది మానిఫెస్టో మీద ప్రశ్న కాదు. మానిఫెస్టోల విషయం గురించి చెప్పాల్సి వస్తే, తమరు ప్రభుత్వంలో వుండగా, మీరు, మీ మిత్రులూ 20 సంత్సరాలకు ' విజన్ – 2020 అని రు.37 లక్షల కోట్లను ఖర్చు పెట్టబోతున్నాము, అది ఎస్కలేషన్ వుంటే కనుక రు.74 లక్షల కోట్లు ఖర్చవుతుందని, ఇతర దేశాలు కూడా ఆశ్చర్యపోయేలా ప్రింటెడ్ బుక్స్ ఇచ్చారు. మరి ఏమి చేసారు ? మీరు డాక్యుమెంట్లు ఇచ్చిన తరువాత 3 సంవత్సరాలు పెత్తనంలో వున్నారు. ఖర్చు పెట్టారా ?

ఈ రకమైన సమాధానం చెబితే బాగుండదని నేను రెస్ట్రెయింట్‌గా వున్నాను. కాదు, కాదు, చెప్పమంటే ఎట్లా ? మీరూ, మేమూ పొలిటికల్‌గా ఏమి చెప్పామనేది వేరే సంగతి. ప్రశ్నోత్తరాల సమయంలో మీరొక ప్రశ్న వేసారు, నేను దానికి సమాధానం చెప్పాను. దానికి పరిమితమై సమాధానం చెప్పాను. అంత వరకే సమాధానం చెప్పగలను. నా దగ్గర వున్న సమాచారాన్ని మాత్రమే చెప్పగలను.

## ఉస్మానియా, గాంధీ ఆసుపత్రులకు ప్రత్యేక బడ్జెటు

ప్రశ్న నెం.49(3128)

డా. సిహెచ్. వంశీకృష్ణ (అచ్చంపేట) – గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారాన్ని తెలియజేస్తారా :

అ) ఉస్మానియా జనరల్ ఆసుపత్రికి, గాంధీ ఆసుపత్రికి ప్రత్యేక బడ్జెట్‌ను కేటాయించడానికి ప్రభుత్వం వద్ద ఏమైనా ప్రతిపాదనలు వున్నాయా ?

ఆ) అయితే మంజూరు చేసిన బడ్జెట్ మొత్తం ఎంత ? ఈ మొత్తాలను ఎప్పటిలోగా విడుదల చేస్తారు ?

**వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖా మంత్రి ( శ్రీ కె.రోశయ్య ):**

అ) లేదండీ

ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

డా. సిహెచ్.వంశీకృష్ణ: అధ్యక్షా, ఈ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడ్డ తరువాత, ఈ రాష్ట్ర ముఖ్యమంత్రిగా డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారు ప్రమాణ స్వీకారం చేసిన వెనువెంటనే ఆసుపత్రులలో వున్న యూజర్ ఛార్జీలను రద్దు చేయడం జరిగింది. ఈ రాష్ట్ర ప్రజల తరపున వారికి కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను. ఉస్మానియా, గాంధీ వంటి టీచింగ్ ఆసుపత్రులు ఈ రాష్ట్రంలో

వున్నాయి. వాటికి సెపరేట్‌గా బడ్జెట్‌ను కేటాయించవలసిన అవసరం ఎంతైనా వుంది. ముఖ్యంగా ఉస్మానియా ఆసుపత్రి, it is the oldest premier institution in the State. దీనికి చాలా పేరు ప్రఖ్యాతులున్నాయి. ఈ ఆసుపత్రి నుంచి తయారైన డాక్టర్లు మన దేశంలోనే కాకుండా, విదేశాలకు కూడా వెళ్లి పేరు ప్రఖ్యాతులు గడించారు. ప్రపంచంలోనే ఒక మంచి ఇన్‌స్టిట్యూషన్‌గా పేరుంది. ఉస్మానియా ఆసుపత్రిలో రోగులకు అన్ని విధాలా సౌకర్యాలను ఏర్పరచి, వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలంటే ఈ టీచింగ్ ఆసుపత్రులకు ప్రత్యేకమైన బడ్జెట్‌ను అందించాలి. ఈ రోజు ఆంధ్ర ప్రదేశ్‌ను హరితాంధ్ర ప్రదేశ్‌గా కావాలని ప్రజలు కోరుకుంటున్నారు. ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి రాజశేఖర రెడ్డి గారు మన రాష్ట్రాన్ని హరితాంధ్ర ప్రదేశ్‌గా చేయాలనే దృఢ సంకల్పంతో వున్నారు. అయితే మన రాష్ట్రాన్ని హరితాంధ్ర ప్రదేశ్‌గానే కాకుండా హెల్తాంధ్ర ప్రదేశ్‌గా కూడా చేయాలి. ఆ విధంగా చేయాలంటే గాంధీ, ఉస్మానియా ఆసుపత్రులకు ప్రత్యేకమైన బడ్జెట్ కేటాయింపు వుండాలి.

దాదాపు గత 5, 6 సంవత్సరాల నుంచీ బడ్జెట్‌ను తక్కువ చేసుకుంటూ, చేసుకుంటూ పోతున్నారు. ఉస్మానియా ఆసుపత్రికి ప్రస్తుతం ఇస్తు న్న బడ్జెట్ చాలా నామినల్‌గా వుంది. ఉస్మానియా ఆసుపత్రికి ప్రతి సంవత్సరం 6,76,798 మంది అవుట్ పేషెంట్లుగా వచ్చి ట్రీట్‌మెంట్ తీసుకుంటుండగా, 48,700 మంది ఇన్ పేషెంట్లుగా ట్రీట్‌మెంట్ తీసుకుంటున్నారు. అరకొర వైద్య సేవలతో ఆ ఆసుపత్రులు పని చేస్తున్నాయి.

' నిమ్స్ 'కు ప్రత్యేకమైన బడ్జెట్‌ను ప్రభుత్వం ఇస్తున్నది. మిడిల్ క్లాస్, రిచ్ పీపుల్ డబ్బులు చెల్లించి, నిమ్స్‌లో వైద్య సేవలు పొందుతున్నారు. పేద ప్రజలు గాంధీ, ఉస్మానియా ఆసుపత్రులకు వస్తున్నారు. వారు అక్కడ సరియైన వైద్య సేవలు లభించక చాలా ఇబ్బందులు పడుతున్నారు. కాబట్టి అక్కడ సఫీషియంట్ బడ్జెట్ కేటాయించాలి. అట్లాగే రాష్ట్రంలో దాదాపుగా 40 ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలు 30 పడకల ఆసుపత్రులుగా అప్‌గ్రేడ్ అయ్యాయి. వాటికి బిల్డింగ్స్ వున్నాయి, ఎక్విప్‌మెంట్ లేదు, స్టాఫ్ లేరు. ఆ విషయాన్ని దృష్టిలో పెట్టుకుని, ప్రభుత్వం అప్‌గ్రేడ్ అయిన ఈ 40 ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలకూ స్టాఫ్‌ను, ఎక్విప్‌మెంట్‌నూ సమకూర్చాలని కోరుతున్నాను.

శ్రీ కె.రోశయ్య : అధ్యక్షా, గౌరవనీయులైన మిత్రులు గాంధీ, ఉస్మానియా ఆసుపత్రుల గురించి మాట్లాడుతూ జనరల్‌గా కొన్ని విషయాల గురించి గూడా చెప్పారు. ఉస్మానియా ఆసుపత్రికి సంబంధించినంత వరకూ 2004-05లో యూజర్ ఛార్జెస్ క్రింద రు.32.73 లక్షలు విడుదల చేయడం జరిగింది. ఈ సంవత్సరం మొదటి 6 నెలలకూ రు.16,20,100 రిలీజ్ చేయడం జరిగింది. గాంధీ ఆసుపత్రికి గత ఆర్థిక సంవత్సరరలో రు.38,07,000 ఇవ్వడం జరిగింది. ఈ సంవత్సరం మొదటి 6 నెలల్లో రు.18,82,176 మంజూరు చేయడం జరిగింది. మెటీరియల్స్ అండ్ సప్లయ్స్ క్రింద గత సంవత్సరంలో ఉస్మానియా ఆసుపత్రికి రు.57,78,763 మంజూరు చేయడం జరిగింది. ఇప్పటికే రు.55.54 లక్షలను మొదటి 6 నెలలకూ ఇచ్చాము. గాంధీ ఆసుపత్రికి గత సంవత్సరం రు.39,48,560 ఇచ్చాము.

ఉ.10.10

ఈ సంవత్సరం మొదటి ఆరు నెలల్లో 48,12,000 ఇచ్చాము. మెడిసెన్స్ అండ్ డ్రగ్స్‌కి ఉస్మానియాలో క్రితం సంవత్సరం రు.1,98,20,800, ఈ సంవత్సరం ఆరు నెలలో రు.1,67,97,000 ఇవ్వడం జరిగింది. గాంధీ ఆసుపత్రికి రు.1,44,00,000 క్రితం సంవత్సరం, ఈ సంవత్సరం ఆరు నెలల్లో రు.1,67,97,000 ఇవ్వడం జరిగింది. క్లాత్ అండ్ టెంటేజ్ ఉస్మానియాకి రు.3,71,78,000, ఈ సంవత్సరం ఆరు నెలల్లో రు.5,47,00,000, గాంధీ ఆసుపత్రికి రు.6 లక్షలయితే ఈ సంవత్సరం ఆరు నెలల్లో రు.4,74,000 ఇవ్వడం జరిగింది. ఉన్నటువంటి పరిమితుల్లో ఆసుపత్రిలో మెరుగైన వైద్యం అందచేయాలనీ, ఏమైనప్పటికీ నిన్నటికన్నా రేపు మెరుగైన వైద్యం ఇవ్వాలని ప్రభుత్వానికి ఉంది. కేంద్ర ప్రభుత్వం నుండి రావలసిన సహాయం కోసం ప్రయత్నం చేస్తున్నాము. మిత్రులందరితో విడివిడిగా మాట్లాడుతున్నాను. కూర్చొని కంబైన్డ్‌గా కొన్ని

అవసరమైన నిర్ణయాలు తీసుకుంటేతప్ప ఈ శాఖలో ఇంకా మెరుగైన వైద్య సేవలు అందించలేమనే పద్ధతి ఉంది. మిత్రులందరితో కూర్చోని మాట్లాడతాను.

శ్రీ వంశీకృష్ణ: మంత్రిగారు బడ్జట్ ఇస్తున్నామని చెప్పారు. ఇచ్చే బడ్జట్ అక్కడున్న రిక్వైర్‌మెంట్‌కి సరిపోవడం లేదు. ఉస్మానియాలో శాంక్షన్డ్ బెడ్స్ సంఖ్య 1,168 అయితే, ఉన్న బెడ్స్ 1,550. శాంక్షన్డ్ బడ్జట్ ఇస్తున్నామన్నారు. కానీ తేడా ఎక్కువగా ఉంది. ఈనాడు ఒక చిన్న ఉదాహరణ చెబుతాను. ప్రస్తుతం ఉన్న బడ్జట్ సర్జికల్ డిస్‌పోజబుల్స్‌కి రు.47 లక్షలు. రిక్వైర్‌మెంట్ రు.1,60,00,000. మెడిసిన్స్ కోసం రు.23 లక్షలు ఇచ్చారు. దానికిగాను రిక్వైర్‌మెంట్ రు.50 లక్షలు ఉంది. రిపేర్స్ అండ్ మెయిన్‌టెనెన్స్ క్రింద రు.13 లక్షలయితే, రిక్వైర్‌మెంట్ రు.60 లక్షలు. వేజెస్ అండర్ కంప్యూటర్ ఆపరేటర్స్, కాంట్రాక్ట్ బేస్డ్ వర్కర్స్‌కి రు.28 లక్షలయితే, రిక్వైర్‌మెంట్ రు.60 లక్షలు. పెట్రోల్, డీజిల్ అండ్ ఆయిల్ లూబ్రికెంట్స్‌కి సంబంధించి రు.2,20,000 అయితే రు.10,00,000 రిక్వైర్‌మెంట్. యూజర్ ఛార్జీలు రు.90 లక్షలు అప్పుడు ఉంటే, ఇప్పుడు ప్రభుత్వం రు.38 లక్షలు ఇస్తోంది. తేడాలు చూడాలి. ఉస్మానియా ఆసుపత్రిలో సి.టి. స్కాన్ ఉంది. మెకానికల్ ప్రాబ్లమ్ వచ్చి రిపేరుకు వెళితే ఇబ్బంది. కాబట్టి మరొక సి.టి. స్కాన్ యం.ఆర్.ఐ., కావాలి. సర్జికల్ గ్యాస్ట్రోఎంట్రాలజి యూనిట్ మేము చదువుకునేటప్పుడు పెడతామన్నారు. ఇప్పటివరకూ అది పెట్టలేదు. ఇంటెన్సివ్ కేర్ యూనిట్ సర్జరీకి కావాలి. డయాలిసిస్‌కి రెండు మిషన్లు పని చేస్తున్నాయి. మరొక రెండు మిషన్లు కావాలి. నిమ్స్‌కి స్పెషల్ బడ్జట్ కేటాయించినట్లుగా, ఉస్మానియా, గాంధి ఆసుపత్రుల్లోనూ కేటాయించాలని కోరుతున్నాను.

శ్రీ కె. రోశయ్య: సభ్యులు చెప్పిన అన్ని సలహాలతోనూ నేను ఏకీభవిస్తున్నాను. మిగిలిన ఆసుపత్రులలోనూ అవసరాలు చాలా ఉన్నాయి. పరిమితమైన వనరులకు సరిపడా చేయాలి. ఇంకా ఏదైనా పద్ధతి ఉంటే ఒక పది రూపాయలు అదనంగా సమకూర్చే మార్గం ఉందాలని ఆలోచిస్తున్నాము. సి.టి.స్కాన్ 10 సంవత్సరాల ముందు నేను ఇదే శాఖను చూస్తున్నప్పుడు ఉస్మానియాలో ఒకటి ఇవ్వడం జరిగింది. మరలా అక్కడ ఇచ్చే ప్రతిపాదన పరిశీలన చేస్తున్నాము. త్వరలోనే తుది నిర్ణయం తీసుకుంటామని తమ ద్వారా తెలియచేస్తున్నాను.

## పోలవరం వద్ద గోదావరి నదిపై ఆనకట్ట ఎత్తు

ప్రశ్న నెం.50(3720)

Sri D. Srinivasa Rao (Chennur ), K. Nagesh (Alair), K. Eshwar (Maidaram) - Will the Minister for Major Irrigation be pleased to state:

(a) the height of the dam being constructed across the river Godavari at Polavaram;
(b) the extent of area that will be submerged and ayacut area that will be brought under cultivation and the number of persons displaced; and
(c) the action proposed to be taken for their rehabilitation?

**MINISTER FOR MAJOR & MEDIUM IRRIGATION (SRI PONNALA LAKSHMIAH):**

(a) The height of the dam proposed to be constructed across the river Godavari at Polavaram is for an FRL of +45.72 M
(b) I) The extent of areas likely to be submerged is 56,168 Ha.

ii) The extent of ayacut area that will be brought under cultivation: 2,91,400 Ha (7.20 lakhs acres)

iii) Number of persons nearly to be displaced is 1,17,034 in 276 villages.

(c) The project affected families will be extended the benefits envisaged in new R & R Policy in G.O.Ms.No.68, I & CAD (PW.R&R.LA.IV) Dept., dated 08-04-2005.

శ్రీ డి. శ్రీనివాస రావు: అధ్యక్షా, పోలవరం ప్రాజెక్ట్ పేరుతో ఈ రోజు తెలంగాణా ప్రాంతంలో గోదావరి బేసిన్ రైతాంగం ఇక్కట్లు తెలిసినవే. ప్రాజెక్టులన్నింటిని నిర్లక్ష్యం చేస్తూ ప్రక్కన పెడితే, 20 లక్షల ఎకరాల ఆయకట్టు సాగులో ఉన్న ఉభయ గోదావరి జిల్లాల ముంపు రైతుల కోసం ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్న క్రమం, టి.ఆర్.ఎస్., పార్టీ తరపున తప్పు పడుతున్నాము. ముఖ్యంగా ఖమ్మం జిల్లాలో ఈ ప్రాజెక్ట్‌లోని ఏజెన్సీలలో చాలామంది ముఖ్యంగా 200 ఆదివాసీగ్రామాలు అనేకం ఉన్నాయి. విస్తారమైన అటవీ సంపద ఉంది. ముంపుకి గురవుతోంది. ఛత్తీస్‌గఢ్, ఒరిస్సా రాష్ట్రాల్లో కూడా ముంపుకు గురవుతున్న ప్రాంతాలు ఉన్నాయి. ఆ రాష్ట్రంలో వీరికి సంబంధించి ప్రభుత్వం అనుమతి పొందలేదు. ఈ మండలంలో 1/70 చట్టం ప్రకారంగా వారికి భూమి ఉంది.అయితే కాంపెన్‌సేషన్‌లో ఇబ్బంది ఉంది.

ముఖ్యంగా ఈవిషయంలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఈ నెల 10వ తేదీన పోలవరం డ్యామ్ వద్ద పబ్లిక్ హియరింగ్ కోసం డేట్ డిక్లేర్ చేయడం జరిగింది. తెలంగాణా ప్రాంతంలో 9,10,11,12 ప్రభుత్వం సెలవు దినాలు. 10వ తేది మాత్రమే సెలవు లేదు. పండుగ రోజులు కాబట్టి ఆ రోజు హియరింగ్ పెట్టడం వాయిదా వేయాలని డిమాండ్ చేస్తున్నాము. తరువాత ఏదైనా తేదీ నిర్ణయించాలని విజ్ఞప్తి చేస్తున్నాము. ముఖ్యంగా స్పష్టంగా తమ ద్వారా స్పష్టమైన సమాధానం గౌ.వ మంత్రిగారి ద్వారా రావాలనేదే మా ఆశ. ఎత్తు తగ్గించడం కోసం ప్రభుత్వం ఒక నిపుణుల కమిటిని ఏర్పాటు చేసింది. ఆ కమిటి నివేదిక వచ్చిందా? సర్వే జరుగుతోంది. పూర్తి అయిందాఅని అడుగుతున్నాము. పూర్తికాకుండా పబ్లిక్ హియరింగ్ ఎందుకోసం పెట్టారు. సర్వే జరిపిస్తే, హియరింగ్ జరిపిస్తే పనులు జరుగుతాయాఅని అడుగుతున్నాను. ముఖ్యంగా హైకోర్ట్ స్టే వెకేట్ చేయించారా? స్టే ఉండగా,అక్కడ కాలువ పనులు జరుగుతున్నాయి. ఇది ప్రాజెక్ట్‌లో అంతర్‌భాగం అవునా, కాదా? స్పష్టమైన సమాధానం కావాలి.

ఢిల్లీలో, దిగ్విజయసింగ్‌గారు, కె.సి.ఆర్.గారు, గౌ.నీయులు డా.వై.ఎస్. రాజశేఖరరెడ్డిగారు సమావేశమైన సమయంలో నిపుణుల కమిటి వేస్తారని అన్నారు. ఎత్తు తగ్గించడం కోసం ప్రయత్నం చేస్తామన్నారు. దీనికిగాను స్పష్టమైన ప్రకటన చేయాలని కోరుతున్నాను. చివరగా ఎత్తును బాగా తగ్గించి తెలంగాణా ప్రాంతాలను ముంపు లేకుండా, ముంపుకు గురికాకుండా ఆ ప్రాజెక్ట్ నిర్మాణం చేపడితే బాగుంటుందని టి.ఆర్.ఎస్., భావిస్తోంది. ఈ విషయాలకు స్పష్టమైన సమాధానం చెప్పవలసిందిగా తమ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య: రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా తీసుకొన్న ప్రాజెక్టులలో పోలవరం ఒకటి. పెండింగ్ ప్రాజెక్టులు 26 అయితే, గోదావరి జలాలు సద్వినియోగం చేసుకునే ప్రాజెక్టులలో యల్లంపల్లి, దేవాదుల, ప్రపోజ్డ్ దుమ్ముగూడెం, తరువాత పోలవరం. దీని విషయంలో న్యాయస్థానాన్ని ఆశ్రయించి పనులు కాకుండా చేసిన నైపుణ్యంలో న్యాయస్థానాల సూచనల మేరకు రివర్ పైన ఉన్న స్పిల్‌వే మిగతా కట్టడాలు నిలిపి వేయడం జరిగింది.
ఉ.10.20

ఈ కాలువల విషయంలో, న్యాయస్థానాల సూచనల మేరకు పనులు జరుగుతున్నాయి. నదిపైన, మెయిన్ డ్యాం పైన, స్పిల్‌వే పైన పనులు జరగడంలేదు. స్పిల్ వేకి పనులు ప్రారంభించి నిలిపివేయడం జరిగింది. ఎవరి అవగాహన మేరకు వారు మాట్లాడుతున్నారు. బాధ్యత గల మంత్రిగా నేను సమాధానం చెపుతున్నాను.

(INTERRUPTIONS)

MR.SPEAKER: Do you want me to postpone it? It cannot be postponed. You can only withdraw it.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య:- నన్ను పూర్తిగా సమాధానం చెప్పనీయండి. పులిచింతల విషయంలో న్యాయస్థానాన్ని ఆశ్రయించినప్పుడు త్వరితగతిన అనుమతులు తీసుకురావడం జరిగింది. పోలవరం విషయంలోగతంలో చెప్పిన విధంగా అన్ని అనుమతులు తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నాము. దీంట్లో భాగంగానే పబ్లిక్ హియరింగ్ చేపడుతున్నాము. మిగతా కార్యక్రమాలు చేయకపోతే , త్వరితగతిగా పనులు చేయడానికి ఆస్కారం ఉంటుంది. పదవ తేదీన పోస్టుపోన్ చేయమంటున్నారు. అది ఏ మాత్రం సబబుకాదు. త్వరితగతిన పూర్తి చేయాలి. లేకపోతే మిగతా అనుమతులకు ఇబ్బంది ఔతుంది. ముంపును తగ్గించడానికి ఎక్స్‌పర్ట్స్ కమిటి ఏర్పాటు చేశారా, లేదా అని అన్నారు. 29.8.2005న ఎక్స్‌పర్ట్ కమిటిని ఏర్పాటు చేయడం జరిగింది. శ్రీ ఎమ్. వెంకటరావు, సి.ఇ. రిటైర్డ్ ఛైర్మన్‌గా, ప్రీతం సింగ్, రిటైర్డ్ ఛైర్మన్ సి.డబ్ల్యు.సి.,ఎస్. బాలసుబ్రహ్మణ్యం, మెంబర్ సిడబ్ల్యుసి, ఎల్.ఆర్. కపూర్, ఇఎన్‌సి రిటైర్డ్, వై.లవకుశరెడ్డి, అడ్వైజర్, తెలంగాణా ప్రాజెక్టులు, సి.ఎల్.ఎన్. శాస్త్రి, ఇ.ఎన్.సి. రిటైర్డ్, కమీషనర్ గోదావరి వాటర్, డా. పి. సీతాపతి, అడ్వైజర్ ఇరిగేషన్, టి.ఎస్. ప్రకాశరావు, అడ్వైజర్, ప్రాజెక్ట్ మానిటరింగ్, సి.ఇ. ఇందిరాసాగర్ ప్రాజెక్టు లను సభ్యులుగా వేయడం జరిగింది. To protect 10.5 lakh acres of Godavari Delta during Rabi and 7.2 lakh acres in Khariff, to generate 960 MWs of power, to divert 80 T.M.C., upstream of water to Prakasham Barrage and to provide water to Visakhapatnam City for drinking and industrial use. The main contention is to study the submersion aspect and possible reduction of submersion.

(INTERRUPTIONS)

ఈ రకంగా ఎక్స్‌పర్ట్ కమిటిని నియమించాము. దీని మొట్టమొదటి సమావేశం జరిగింది. అడుగు అడుగుకి ఎత్తు తగ్గిస్తే, ఏమేరకు ఆశించిన ఫలితాలు వస్తాయని by every feet they are analyzing it. ఈ రిపోర్టు వచ్చిన తరువాత ప్రభుత్వం పరిశీలిస్తుంది. అన్ని రాజకీయ పార్టీల వారితోనూ ఈ విషయంలో సంప్రదిస్తాని తెలియజేస్తున్నాను. గతంలో కూడా చర్చా వేదికలపై ముంపుకి గురైన బాధితుల విషయంలోనూ, ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీలో వెలిబుచ్చిన అనుమానాలు, అపోహలు కూడా వివిధ స్థాయిలో సమావేశంలో నివృత్తి చేయడానికి ప్రభుత్వం ప్రయత్నం చేసింది.

MR.SPEAKER: The Government came forward. Do you want to say any thing more Srinivas Rao garu?

శ్రీ డి.శ్రీనివాసరావు :- అధ్యక్షా, కాలువలు కూడా ప్రాజెక్టుల్లోని అంతర్భాగముని గౌరవ మంత్రిగారు దాదాపుగా ఒప్పుకొన్నారు. డ్యాం పనులను కోర్టు ఆదేశాల మేరకు ఆపారు. కోర్టులో క్లియర్ అయ్యేవరకు డ్యామ్ లేనిదే కాలువలు సెకండరీ ఇస్యూ ఔతాయి. ఆ పనులు కూడా ఆపించాలని కోరుతున్నాము. అన్ని పార్టిలతో ఒక సమావేశాన్ని ఏర్పాటు చేయించాలని కోరుతున్నాను. తెలంగాణాని ముంపుకి గురి చేయవద్దని కోరుతున్నాను. ఇక్కడ అన్యాయం చేసి అక్కడెక్కడో న్యాయం చేయడం సిరికాదు. ఈ విషయంలో ప్రభుత్వం పునరాలోచించాలని కోరుతున్నాను.

శ్రీపొన్నాల లక్ష్మయ్య :- అధ్యక్షా, డ్యామ్ నిర్మాణం, నిర్వహణలు న్యాయస్థాన సూచనలు, ప్రభుత్వ ప్రాధాన్యతలు ఇవన్ని ఆలోచన చేసి, న్యాయస్థానం సూచనల మేరకే కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఈ ప్రభుత్వానికి ఫ్రీడం ఇచ్చే పరిస్థితులలో లేరు. కనీసం న్యాయస్థానం చెప్పిన దానికైనా విలువ లేకపోతే బాగుండదు కదా? ఈ ముంపు ఎక్కువగా లేకుండా చేయడానికే నిపుణుల కమిటిని ఎర్పాటు చేయడం జరిగింది. ముంపు లేకుండా ప్రపంచంలో ఎక్కడా ప్రాజక్టులు కట్టలేరు. దానిని తగ్గించడం, ఎక్కువ బాధ లేకుండా ఉండడానికి, ప్రత్యామ్నాయ పునరావాస పథకాలు, మెరుగైన రీతిలో ఇవ్వడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నది.

శ్రీ డి. శ్రీనివాసరావు :- అధ్యక్షా, అక్కడ సర్వే పూర్తి కాకుండా, ఎక్స్‌పర్ట్ కమిటి రిపోర్టు రాకుండా, కోర్టు ఆదేశాలు ధిక్కరించకుండా చెయ్యాలి. కోర్టు ఆదేశాలు ధిక్కరించ లేదనడానికి డ్యామ్ పనులు ఏవిధంగానైతే ఆపారో, అలాగే కాలువల పనులను ఆపాలని విజ్ఞప్తి చేస్తున్నాను. All party meeting ని పిలిచి చర్చించి ఏ పనులైనా ప్రారభిస్తే బాగుంటుంది.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య :- నేను స్పష్టంగా చెప్పాను. న్యాయస్థానాలన్నా, న్యాయస్థాన ఆదేశాలన్నా , వారి సూచనలన్నా మాకు అత్యంత గౌరవం ఉంది. ఆ సూచనల మేరకు, వారి ఆదేశాల మేరకు, పద్ధతుల మేరకు మా ప్రభుత్వం పనిచేస్తోంది. దానికి వ్యతిరేకంగా పని చేయదని గౌరవ సభ్యులకు మళ్లీ చెపుతున్నాను. అన్ని రాజకీయ పార్టీల నాయకులతో ఈ విషయంపై సమావేశాన్ని తప్పనిసరిగా నిర్వహిస్తామని తెలియజేస్తున్నాను.

## జిల్లా పరిషత్తుల్లో డివిజన్‌స్థాయి కార్యాలయాలు

ప్రశ్న నెం.25(3741-క్యూ)

శ్రీ ఇ. ప్రతాప్‌రెడ్డి (ఆత్మకూరు) - గౌ. పంచాయితీరాజ్ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ;

అ) రెవిన్యూ శాఖలోని ఆర్‌డిఓ కార్యాలయాలవలె జిల్లా పరిషత్‌లో డివిజనల్ స్థాయి కార్యలయాలు లేని విషయం వాస్తవమేనా?

ఆ ) మున్సిపాలిటీలలో వలె మండల పరిషత్‌లలో గ్రేడులు లేని విషయం కూడా వాస్తవమేనా ;

ఇ ) అయితే, పరిపాలనను మెరుగు పర్చడానికి ప్రభుత్వం పరిశీలించి పై వ్యవస్థను ప్రవేశపెట్టడమవుతుందా ?

**పంచాయితీరాజ్ శాఖ మంత్రి ( శ్రీ జె.సి. దివాకరరెడ్డి ):**

అ) అవునండి.

ఆ) అవునండి.

ఇ) అట్టి ప్రతిపాదన ఏదీ ప్రభుత్వం సముక్షంలో లేదు.

శ్రీ ఇ. ప్రతాప్‌రెడ్డి :-అధ్యక్షా, ఈ రోజు ప్రతి జిల్లాలో అన్ని డివిజనల్ స్థాయి కార్యాలయాలు ప్రభుత్వ శాఖలకు సంబంధించినవి ఉన్నాయి. ఏదేమైనా పంచాయితీ శాఖ విభాగాల్లో, జిల్లాపరిషత్ కేంద్రాల్లో, డివిజనల్ స్థాయిలో ఉండాల్సినవి లేవు. ఒక్కో జిల్లాని తీసుకొంటే 50 నుండి 60 మండలాలు ఉన్నాయి. మంచి అడ్మినిస్ట్రేషన్ నిమిత్తం వీరంతా సి.ఇ.ఓ. పై ఆధారపడాల్సి వస్తోంది. ఎఫెక్టివ్ అడ్మినిస్ట్రేషన్ ఉండడానికి డివిజనల్ స్థాయిలో డెప్యూటి సి.ఇ.ఓ.లను నియమిస్తారా? (కం)
ఉ. 10.30

ఈరోజు ఎఫెక్టివ్‌గా సూపర్‌విజన్ లేనందు వల్ల కార్యక్రమాలు గాని, ఈ జరుగుతున్న పనులు కొంత లోపించడం, పర్యవేక్షణ లేనందువల్ల ఇవన్నీ జరుగుతున్నాయి అనేటటువంటిది మీ దృష్టికి వచ్చాయా అని మీ ద్వారా మంత్రి వర్యులను అడుగుతున్నాను.

శ్రీ జె.సి. దివాకర రెడ్డి : ఇప్పుడు పంచాయతీరాజ్ డిపార్టుమెంటులో ఒక అభివృద్ధి కార్యక్రమాలే గాని మరొక కార్యక్రమాలు లేవు. రెవిన్యూ డిపార్టుమెంటులో అయితే వారు చాలా కార్యక్రమాలు తీసుకోవలసి ఉంటుంది. వివిధ

డిపార్టుమెంటుల్లో పర్యవేక్షణ చేయడానికి అవకాశం ఉంటుంది కాబట్టి, అక్కడి వారు డివిజన్ కార్యాలయాలు పెట్టారు. ఇక్కడ అవసరం లేదు. కాని ఒకటి మాత్రం చెప్పాలి. ఎమెండుమెంటు 74 ప్రకారం డెవల్యూషన్ ఆఫ్ పవర్సు రాబోయే రోజులలో ఇవ్వడం జరుగుతుంది. అప్పుడు అవసరమైతే చాలా కార్యక్రమాలు జిల్లా పంచాయత్‌లు, గ్రామ పంచాయత్‌లు టేకప్ చేయవలసిన అవసరం ఏర్పడుతుంది. అవసరమైతే అప్పుడు ఆలోచన చేయవచ్చును గానీ as it is ఈ రోజు ఆ కార్యక్రమం లేదు.

శ్రీ ఇ. ప్రతాప రెడ్డి : అధ్యక్షా, రెవిన్యూ డివిజనులో చాలా అబ్జెక్షన్సు ఉంటాయి. మాకు లేదు అంటున్నారు. మీ ద్వారా మంత్రివర్యులకు చెప్పేది ఏమిటంటే, సుమారు ఈ రోజు రు.900 కోట్ల వార్షిక ఆదాయం మనం ఖర్చు పెడుతున్నాము. ఈ రోజు ఎఫెక్టివ్‌గా అడ్మినిస్ట్రేషను లేనందు వల్ల సుమారు రూ.491 కోట్ల విలువ గల 1 లక్షా 9 వేల 150 అభ్యంతరాలుగా పెండింగులో ఉన్నాయి. అది వాస్తవమా కాదా? అలాగే ఆడిట్ అబ్జెక్షన్‌కు సంబంధించి, 906 లో 4,291 అభ్యంతరాలు ఉన్న విషయం వాస్తవమా కాదా? అది మీ దృష్టికి వచ్చిందా లేదా?

అదే విధంగా ఈ రోజు 73వ రాజ్యాంగ సవరణ ప్రకారం సుమారు 25 శాఖలు మనం పంచాయతీరాజ్‌లో విలీనం చేయాలనుకుంటున్నాము . ఆల్‌మోస్టు అన్నింటికీ చాలా వరకు చేశాము. ఇవన్నీ ఎఫెక్టివ్‌గా పని చేయడానికి మనకు ఎక్కువ మంది అధికారులు డెప్యూటీ సిఇఓలు ఇంకో స్థాయి అధికారులు కాని, కావలసిన విషయం వాస్తవమా కాదా? అదే విధంగా ఈ రోజు మండల పరిషత్తు పని తీరు ఏ విధంగా ఉందంటే, మండల విద్య, మండల ఇంజనీరింగు గాని, ఎంపిడిఓలు ఈ ముగ్గురు ఒకరికింద ఒకరు సబార్డినేట్లుగా పని చేయాలి. ఇది చాలా ఇంపార్టెంటు. వీరందరూ ఇప్పుడు ఒకే పే స్కేలులో ఉన్నారు. ఒకరి మాట ఒకరు వినరు. కాబట్టి ఈ రోజు ఎంపిడిఓల యొక్క అధికారాలను ఎక్కువ చేయడం, పేస్కేల్సును ఎక్కువ చేయడం చేస్తారా లేదా? లేక ఎంపిడిఓలకు ఏమైనా స్పెషల్ అధికారాలు ఇస్తారా?

అదే విధంగా ఈ రోజు పేపర్లో చెప్పడం జరిగింది. అన్నీ పెద్ద పంచాయతీలే అని. అంటే 22 వేల పంచాయతీలు ఉంటే, 15 వేలకు కుదిస్తామంటున్నారు. అదే విధంగా రాబోయే కాలంలో మండలాలను కుదించే ఆలోచన ఉందా? రెండు మండలాలను ఒక మండలంగా చేసే ప్రతిపాదన ఉందా? ఇవన్నీ జరగాలంటే ఎఫెక్టివ్ అడ్మినిస్ట్రేషన్ జరగాలంటే తప్పకుండా డివిజన్ లెవల్లో డెప్యూటీ సిఇఓ గాని, వేరే అధికారులు గాని కావాలి. ఎందుకు చెబుతున్నానంటే ఈ రోజు పనిలో నాణ్యత లేదు. జరుగుతున్న కార్యక్రమాలపై పర్యవేక్షణ లేదు. సర్పంచులలో ఆడిట్ అబ్జెక్షన్సు ఉన్నాయా లేవా? ఆడిట్ చేస్తున్నారా?

శ్రీ జె. సి. దివాకర రెడ్డి : ఆడిట్ అబ్జెక్షన్సు అనేవి ప్రతి డిపార్టుమెంటులో ఉంటాయి. వాటిని సరి చేసుకోవడం జరుగుతుంది. ఈవేళ పంచాయతీలలో కేవలం గ్రామాభివృద్ధి కార్యక్రమాలు, బయటి ఇంజినీరింగు కార్యక్రమాలు మాత్రమే మేము చేపడుతున్నాం . రాబోయే రోజులలో ఈ డెవల్యూషన్ ఆఫ్ పవర్స్ ఇచ్చే సందర్భంలో చాలా పవర్స్ ఇవ్వాలి. ఆరోజు వివిధ కార్యక్రమాలు, అగ్రికల్చర్, ఎడ్యుకేషన్, హెల్త్ ఇలాంటి కార్యక్రమాలు చెపట్టాలి. అప్పుడు ఏ కార్యక్రమాలు చేపట్టాలి, ఏమిటి అన్న ఆలోచన చేస్తే అర్థం ఉంది. ఈ రోజు అలాంటి అవసరం లేదు. ఎ.జి. ఆడిట్ అబ్జెక్షన్సు వస్తూనే ఉంటాయి. అవి లేవని కాదు. అవి ప్రతి డిపార్టుమెంట్‌లో ఉంటాయి. వాటిని సరి చేసుకోవడం , వారికి మళ్లీ రిపోర్టు చేయడం జరుగుతుంది.

శ్రీ ఇ.ప్రతాప్ రెడ్డి : రాబోయే కాలంలో అంటున్నారు. రాబోయే కాలంలోనివి ఇప్పుడు పెడితే ఏమి అభ్యంతరం ? రాబోయే కాలంలో ఉంటే ఇప్పుడు ఉండే అవసరం లేదా? అడ్మినిస్ట్రేషన్ అబ్జెక్షన్స్ అందరికంటే ఎక్కువ మన డిపార్టుమెంట్ లోనే ఉన్నాయి. రాబోయే కాలంలో బదులు ఎఫెక్టివ్‌గా ఉండాలంటే ఇప్పుడే మొదలు పెట్టవచ్చు కదా?

శ్రీ జె.సి. దివాకర్ రెడ్డి : అధ్యక్షా, అబ్జెక్షన్ గురించే వారు చెబుతున్నారు. వారు చెబుతున్న కార్యక్రమాలు వేరు. రీజినల్ కార్యాలయంలో అక్కడ కొన్ని చోట్ల ఆడిట్ అబ్జెక్షన్స్ వస్తూ ఉంటాయి. ఈ రోజు పంచాయతి చేసే కార్యక్రమాల ఆలోచన ఏమిటి? ఈ రోజు వాళ్లు చేస్తున్నది ఒక్క గ్రామాల డెవలెప్‌మెంట్ వరకూ తప్ప మిగతావి ఏవీ లేవు. రాబోయే రోజులలో ఈ డెవల్యూషన్స్ కింద చాలా కార్యక్రమాలు తీసుకుంటున్నాము. అప్పుడు సూపర్‌వైజ్ చేయడానికి ఎఫెక్టివ్‌గా ఉండటాని కి అవసరం అనుకుంటే ఆలోచన చేయాలి తప్ప as on today there is no loss చేయవలసిన అవసరం లేదు.

మిస్టర్ స్పీకర్:- క్వశ్చన్ నెం.3710. టూరిజం మినిస్టర్ గారూ.......

శ్రీ పి. కేశవ్ : స్పీకర్ సార్ , వోక్స్ వ్యాగన్ మీద ఈ ప్రశ్న సభ ముందుకు మూడు రోజుల క్రితం వచ్చింది. అంటే చాలా పెద్ద ఇష్యూ. కాబట్టి దీని మీద డిబేట్ జరగాలని డిస్కస్ చేసిన తర్వాత ఆల్ పార్టీలు దాదాపు అంతా అదే అభిప్రాయం వ్యక్తం చేశారు. ప్రభుత్వం కూడా ముందుకు వచ్చి సభా వ్యవహారాల మంత్రి గారు ప్రభుత్వం షార్ట్ డిస్కషన్‌కు సిద్ధంగా ఉంది తమరు ఆదేశించండి అని ఛైర్ కు విన్నవించుకోవడం జరిగింది. తమరు కూడా సభలోనే ఇది షార్ట్ డిస్కషన్‌గా టేకప్ చేస్తామని ప్రకటించడం జరిగింది. తర్వాత ఆల్ పార్టీ మీటింగ్ తమ రూములో డిస్కషన్ జరిగిన తర్వాత , అక్కడ కూడా అప్పుడు షార్ట్ డిస్కషన్ పెట్టాలని డేట్ ఫిక్స్ చేశారు. 8th అంటే రేపు, షార్ట్ డిష్కషన్ రూపంలో వస్తే బాగుంటుందని అన్ని పార్టీల వారూ తమ అభిప్రాయం వ్యక్తం చేశారు. తర్వాత మీరు షార్ట్ డిస్కషన్ అన్నారు. నిన్న తమరికి మళ్లీ ఒక లెటర్ కూడా ఇవ్వడం జరిగింది. న్యాయం జరగాలంటే ఇది చర్చ రూపంలో సాధ్యం అవుతుంది. ప్రశ్న రూపంలో, ప్రశ్నావళికి సంబంధించిన నింబంధనలు వస్తాయి. తమరి చేతిలో కొన్ని ఇబ్బందులు ఉంటాయి. కాబట్టి ఇది ఎట్టిపరిస్థితులలో షార్ట్ డిస్కషన్ రూపంలో ఇవ్వమని అడిగాము. అయితే మంత్రి గారు పుట్టపర్తికి వెళుతున్నాం అన్నారు. అభ్యంతరం లేదు. ఈ రోజు షార్ట్ డిస్కషన్ రూపంలో లేకపోతే, అరగంట డిస్కషన్ కింద అనుమతి ఇస్తే మాకు ఎటువంటి అభ్యంతరం లేదు. కేవలం అది పోస్టుపోన్డ్ క్వశ్చన్‌గా అనుమతిస్తే , మేము సభలో అడిగింది ఒకటే , అటు అధికార పక్షం నుంచి వచ్చింది, మళ్లీ మీరు అడ్వాన్సు చేసింది అదే. రూములో మాట్లాడిందీ అదే. కానీ చివరకు ఎజెండాలో వచ్చేప్పటికి మార్పు రావడం, అది లేనిపోని అపోహలకు దారితీస్తుంది. దయచేసి మేము అడిగేది దీని మీద షార్టు డిస్కషన్ రూపంలో అనుమతి ఇవ్వండని . గవర్నమెంటు ప్రయారిటీస్ ప్రకారం ఎజెండా ఉంది అన్నట్లుగా మాకు తెలుస్తున్నది.

MR.SPEAKER: You have made your submission. మీరు కూర్చోండి నేను చెబుతాను. ఈ క్వశ్చను వచ్చింది రెగ్యులర్ ప్రశ్నోత్తరాల సమయంలో తొమ్మిదిన్నర తర్వాత. తొమ్మిదిన్నర తర్వాత ఏ ప్రశ్న వచ్చినా ఒక సభ్యుడు సప్లిమెంటరీ అడిగే అవకాశం ఉంటుంది కాబట్టి ఆ రోజు మీరు మాట్లాడటం, మాకు చాలా సప్లిమెంటరీలు ఉన్నాయని, ఇంకా మిగతా సభ్యులు మాట్లాడాలి అనే మాట అనడం, సింగిల్ పర్సన్ సప్లిమెంటరీ సమయం లో మిగతా సభ్యులకు మాట్లాడే అవకాశం సాంప్రదాయం లేదు. కాబట్టి మీరు అనుకోకుండా దీనిని షార్టు డిస్కషను అన్నారు. పోస్ట్‌పోన్డ్ క్వశ్చన్ అయితే ఏదో మార్గంలో టేకప్ చేయవచ్చు అనుకున్నాము. మిగతా సభ్యులు కూడా మాట్లాడతామని అన్నారు. ఆ ఉద్దేశ్యంతో నేను దీనిని పోస్టు చేయడం జరిగింది. మీ ఫ్లోర్ లీడర్సు ను పిలిపించడం జరిగింది. తర్వాత మళ్లీ పోతిరెడ్డి పాడు డిస్కషను తర్వాత నెక్స్ట్ దీనిని టేకప్ చేద్దాం. అప్పుడు మీరు అభిప్రాయం చెప్పారు. గిరిజన ప్రాంతంలో వైరల్ ఫీవర్‌కు మన ప్రయారిటీ ఇవ్వవలసి ఉంది అని చెప్పడం కూడా జరిగింది. ఆ తర్వాత నెక్స్ట్ ఎయిడ్స్‌కు సంబంధించి ఉంటుంది. 610 జీవోకి తర్వాత అవకాశం ఉంటుంది. తర్వాత ఈ వశిష్ట వాహన్ పై చర్చ వస్తుంది అని నిర్ణయం చేశాం. ఈరోజు వరకూ మనం మొదటి అంశం మీదనే ఉన్నాము. కావున ఈ ప్రశ్న పోస్ట్‌పోన్ చేసి, ఈ రోజు ఈ రూపంలో ఇవ్వడం జరిగింది. పోస్ట్‌పోన్డ్ క్వశ్చన్ రూపంలో అవకాశం వచ్చినపుడు ఎవరైతే సభ్యులు ఉన్నారో ఒక్క సభ్యుడికి కాక మిగతా సభ్యులకు మాట్లాడటానికి అవకాశం ఉంటుంది. దీనిపైన తప్పనిసరిగా చర్చించాలని ఆలోచన వచ్చింది. ఈ సమస్యను పరిష్కరించడానికి మళ్లీ పోస్టుపోన్డ్ క్వశ్చను కింద తీసుకురావడం జరిగింది.

ఉ.10.40

శ్రీ పి. కేశవ్: మంత్రిగారు సభలో చెప్పారు. షార్ట్ డిస్కషన్ క్రింద టేకప్ చేస్తామని ఛైర్‌నుండి ఆల్‌మోస్ట్ రూలింగ్ ఇచ్చారు. రూమ్‌లో కూడా చెప్పిన తరువాత ఆల్టర్‌నేటివ్ ప్రపోజల్స్‌తో పోతుంటే బయట అపోహలు వస్తాయి. లేనిపోని అపోహలు వస్తాయి. గతంలో ఎప్పుడూ ఇలా జరిగిన సంఘటనలు, సందర్భాలు లేవు. అటువంటి అపోహలు రావటం మంచిది కాదనే ఉద్దేశ్యంతోనే ఈ సబ్‌మిషన్ చేస్తున్నాను. మెంబర్స్ రైట్స్ మీరు ప్రొటెక్ట్‌చేయాలి. డిస్కషన్ ఎలా చేస్తామని చెప్పారు, చాలా సంతోషం. దయచేసి దీనికి సమయం ఇవ్వండి. క్వశ్చన్ ఫామ్‌లో ఉంది కాబట్టి ఇద్దరు, ముగ్గురు మాట్లాడగనే ముగించితే చాలా ఇబ్బంది అవుతుంది. ఎమౌంట్ తక్కువ కావచ్చుగాని గందరగోళం చాలా ఉంది. ప్రభుత్వ వ్యవస్థ మీదే ప్రజలకు నమ్మకంపోయే పరిస్థితి ఉంది. దీనిపైన రాజకీయం చేయదలచుకోలేదు. చాలా సూటిగా, స్పష్టంగా అడుగుతున్నాము. దయచేసి మీరు సమయం ఇవ్వండి.

మిస్టర్ స్పీకర్: ఇస్యూ ఇంపార్టెన్స్ ఉంది. ప్రశ్న మీరే వేశారు. ప్రశ్న వచ్చిన రోజు సింగిల్ సప్లిమెంటరీస్ టైమ్ కాబట్టి, ఆరోజు మాట్లాడే అవకాశం అందరికీ రాదు కాబట్టి షార్ట్ డిస్కషన్‌లో తీసుకుందామని అన్నాను. ఈరోజు కూడా మొదటి షార్ట్ డిస్కషన్ పైననే ఉన్నాము కాబట్టి షార్ట్ డిస్కషన్‌లో వచ్చే అవకాశం లేదు. కాబట్టి దీనిని పోస్ట్‌పోన్డ్ క్వశ్చన్‌క్రింద తీసుకున్నాము. ఆల్ పార్టీస్‌ను పిలిచినప్పుడు తీసుకున్న నిర్ణయం ఏమిటి? షార్ట్ డిస్కషన్‌లో తీసుకుందామని నిర్ణయించాము. దానికి అనుగుణంగా షార్ట్ డిస్కషన్‌లో ప్రయత్నం చేశాము. ఈరోజువరకు మనం మొదటి షార్ట్ డిస్కషన్‌లోనే ఉన్నాము. అందువలన అది సాధ్యం కాదు. అందువలననే we have taken it under postponed questions. Now, Minister for Legislative Affairs.

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, ఇందులో మాట పట్టింపులు అవసరం లేదు. ఈరోజు ఆ సమస్యపై మీరు రిలాక్స్ అయి కొంచెం లిబరల్‌గా నలుగురికీ ప్రశ్నలు వేసే అవకాశం ఇవ్వండి, సరిపోతుంది. ప్రభుత్వంవైపునుండి మాకు ఎటువంటి అవరోధం, ఇబ్బంది లేదు. మేము జవాబు చెప్పటానికి సిద్ధంగా ఉన్నాము. టైమ్ ఫిక్స్‌చేసి అందరూ కూడా సహకరిస్తే, ఈ టైమ్ లోపల దీనిని ముగించుకుందామనుకుంటే ఏ ఇబ్బందీ ఉండదు.

మిస్టర్ స్పీకర్: మినిస్టర్‌గారు ఈ ప్రశ్నకు సమాధానం చెప్పిన తరువాత దానిపై ఎంత సమయం కేటాయించుకుందామనేది నిర్ణయించుకోవలసిన బాధ్యత మనందరిపైన ఉన్నది. Now, Minister for Tourism and Major Industries.

SMT.J.GEETHA REDDY: Mr. Speaker, Sir, I would also like to stress that point as to what the Hon'ble Member has stated. గౌరవసభ్యులు చెప్పినట్లుగా ఇది చాలా ముఖ్యమైన అంశం. ఇంకా షార్ట్ డిస్కషన్‌లో నాలుగైదు సబ్జక్ట్‌లు ఉన్నాయి కాబట్టి ఇది షార్ట్ డిస్కషన్‌లో వచ్చే అవకాశం లేదు. మాకు కూడా నిజానిజాలు బయటకు చెప్పాలని ఉంది. కాబట్టే మేము మీకు మనవిచేసుకున్నాము. పుట్టపర్తిలో ఫస్ట్ టూరిజం కాంప్లెక్స్ తెరవబోతున్నారు కాబట్టి అక్కడకు నేను వెళ్లాలి. అది కూడా కేన్సిల్ చేసుకోవటానికి తయారుగా ఉన్నాను. సభ్యులందరూ తయారుగా ఉంటే ఈరోజే షార్ట్ డిస్కషన్ పెట్టుకుందాము. నాకెటువంటి అభ్యంతరం లేదు. If you want me to answer, I will answer.

MR.SPEAKER: You please reply to the question. I will give supplementaries to the members.

SMT. J.GEETHA REDDY: Mr. Speaker, Sir, as per your instructions I am replying to the questions posed by the Members concerned:

## వశిష్ఠ వాహన కంపెనీలో పెట్టుబడులు

ప్రశ్న నెం.28(3710-క్యూ)

Sri P. Keshav, Yanamala Ramakrishnudu (Tuni), GSS Sivaji (Sompet), E. Dayakar Rao, Smt. Padala Aruna (Gajapathinagaram), Ch. Ayyannapatrudu (Narsipatnam), Komireddi Ramulu (Metpally), Chada Venkat Reddy, P. Venkat Reddy (Munugodu), G. Demudu (Chintapalli), Shaik Nasar Vali (Vijayawada West), R. Ravindra Kumar (Devarakonda) and P. Venkateswarlu (Burgampahad).

Will the Minister for Tourism and Major Industries be pleased to state:

a) whether the Vasishta Vahana Company which received an amount of Rs. 11.00 crores as share capital from the State Government even before completing six months of its registration, has obtained the certificate of commencement'
b) if not, whether the transactions made with the said company are legal;
c) whether the said company has been registered as a private limited company or a public limited company;
d) the regulations under which the State Government had made investment in the shares of the said company; when the rules of the Companies Act prohibits the private limited company to raise funds; and
e) the action taken by the Government against the persons responsible, if the investment made by the Government is illegal?

**MINISTER FOR INDUSTRIES AND COMMERCE (SMT. J. GEETHA REDDY):**

a) As per the Sec.149 of Companies Act, 1956, certificate of commencement is not required to be obtained by a Private Company;
b) Transactions made with the said Company are legal, as a Private Limited Company, it can commence its operations from the date of incorporation and accept investments in equity from that date.
c) Vasishta Wahan Pvt. Limited has been registered as a Private Limited Company.
d) The Companies Act 1956 does not prohibit investments in a Private Company by the Government.
e) Does not arise.

శ్రీ పి. కేశవ్: సర్, ఏ నేపధ్యంలో ఈ ప్రశ్నలు వస్తున్నాయో అర్థంచేసుకోవాలంటే కొంత బ్యాక్‌గ్రౌండ్ అవసరం అవుతుంది. గతంలో తెలుగుదేశం ప్రభుత్వం ఉన్నప్పుడు రాష్ట్రంలో పెట్టుబడులు తీసుకురావాలనే ఉద్దేశ్యంతో జర్మనీకి చెందిన వోక్స్‌వ్యాగన్ కంపెనీని ఇన్వైట్ చేయటం జరిగింది. వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు కాంపిటీషన్‌కు వచ్చిన నేపధ్యంలో ఆంధ్రను కూడా సీరియస్‌గా కన్సిడర్ చేస్తున్నామని, possibility of investmentకు ఇక్కడే అవకాశాలు ఉన్నాయనేది వచ్చింది. దాని తరువాత ప్రభుత్వం మారింది. వోక్స్‌వ్యాగన్ ప్రతినిధులు రాష్ట్రానికి రావటం, మంత్రితోను మరియు అధికారులతోను చర్చలు జరపటం జరిగింది. ముఖ్యమంత్రిగారితో కూడా దీనిపై సుదీర్ఘంగా చర్చలు జరిపారు. రకరకాల ప్రకటనలు కూడా వచ్చాయి. ఒకవైపు ప్రభుత్వం దీనికి రాయితీలు ఇస్తుందని మరోవైపు ఆల్మోస్ట్ ఫైనలైజ్ అయిపోయిందని, ప్లేస్ డిసైడ్ చేస్తున్నామని మొదలైన ప్రకటనలన్నీ పత్రికలకే పరిమితమయ్యాయి. వోక్స్‌వ్యాగన్‌నుండి ఎప్పుడ కూడా ఫర్మ్‌గా మేము ఇక్కడ చేస్తున్నామనే ప్రకటనలు ఇక్కడనుండిగాని, జర్మనీనుండిగాని రాలేదు.

ఈ బ్యాక్‌గ్రౌండ్ జరుగుతుండగానే ఒకవైపు గవర్నమెంట్ సైడ్‌నుండి కూడా ప్రకటనలాంటిది వచ్చింది. భారతదేశంలో ఆంధ్రరాష్ట్రంలో వోక్స్‌వ్యాగన్ తరఫున పెట్టుబడి పెట్టాలని నిర్ణయించుకున్నారని, వారి ప్రతినిధిగా హెల్మట్ షూస్టర్ మాకు

తెలియచేశారని, ఆంధ్రప్రదేశ్‌లో విశాఖపట్టణంవద్ద ఈ ప్లాంట్ నెలకొల్పుతున్నారని, దానికి తాము రాయితీలను ఇస్తున్నామని ప్రభుత్వం తెలియచేసింది. అయితే మనం ఇక్కడ ప్రభుత్వ వాదనను కన్‌సిడరేషన్‌లోకి తీసుకున్నప్పటికీ దాని తరువాత జరిగిన సంఘటనలను చూస్తుంటే ఈ ప్రభుత్వం ఇండిపెండెంట్‌గా పనిచేస్తుందా, ప్రజాధనాన్ని దుర్వినియోగం కాకుండా కాపాడే దిశలో పనిచేస్తుందా లేక ఆయా సంస్థలతో కుమ్మక్కై తన జేబులు నింపుకునే పరిస్థితుల్లో ఈ యంత్రాంగం మొత్తం తయారైనదా అనే అనుమానాలు వస్తున్నాయి. బేసికల్‌గా వోక్స్‌వ్యాగన్‌వారు ఇండియాకు వస్తామనే ప్రకటన ఇచ్చింది ఎక్కడా లేదు. రెండవ అంశం వోక్స్‌వ్యాగన్ ఇండియాలో, ఆంధ్రాలో పెట్టుబడులు పెట్టాలనుకుంటున్నట్లు ఒక జి.ఓ. గవర్నమెంట్ ఇస్యూ చేసింది. జనవరి 10, 2005 తేదీన జి.ఓ. ఇస్యూ చేశారు. పరిశ్రమలశాఖ సెక్రటరి రావుగారు విడుదలచేశారు. ఇందులో ఆయన స్పష్టంగా ఏమి చెబుతున్నారంటే వోక్స్‌వ్యాగన్ జర్మనీ (ఎ.జి.) డిసైడ్ చేసుకుందని, మాన్యుఫాక్చరింగ్ ప్లాంట్ విశాఖపట్నంలో పెడుతున్నారని, ప్రభుత్వం కొన్ని రాయితీలను ఇవ్వటానికి సిద్ధమైనదంటూ ఆ రాయితీలను కూడా మెన్షన్‌చేస్తూ ఇక్కడ స్కోడా ప్లాంట్ మాన్యుఫాక్చరింగ్ స్టార్ట్ అవుతుందని, ఈ నేపథ్యంలో ఎ.పి.ఐ.ఐ.సి. ద్వారా నిధులు పెట్టుబడి పెట్టటానికి నిర్ణయించుకున్నామని, అయిదు మిలియన్ యూరోలు పెట్టుబడి పెడుతున్నామని, out of which రెండు మిలియన్ యూరోలను ఎ.పి.ఐ.ఐ.సి.నుండి పెడుతున్నామంటూ ఒక జి.ఓ.ను ఇస్యూ చేశారు. 10వ తేదీన వోక్స్‌వ్యాగన్‌లో పెట్టుబడులు పెడుతున్నామని గవర్నమెంట్ జి.ఓ. రిలీజ్ చేసిందని స్పష్టంగా చెబుతున్నాను. ఫైల్ ఎన్ని రోజుల్లో మూవ్ అయినదో చూడాలి. గవర్నమెంట్‌కు షూస్టర్‌నుండి ఒక లేఖ వచ్చినట్లుగా చెప్పబడుతున్నది. ఆ లేఖ క్రెడిబిలిటి ఏమిటి, లేఖ సృష్టించబడినదా లేక ముందే వచ్చిందా అన్నది కూడా ఎక్కడా ఎస్టాబ్లిష్ కాలేదు. ఒక్క రోజులో నిర్ణయం తీసుకున్నారు. ఇందులో రెండు మిలియన్ యూరోల పెట్టుబడి పెట్టారు. ఏ రూపంలో పెట్టుబడులు పెట్టారు? నార్మల్‌గా ఫైల్ మూవ్ అయి జి.ఓ. విడుదల అవ్వాలంటే 23 దశలు ఉన్నాయి. మన సెక్రటేరియెట్‌లో ఫైల్స్ ఎలా నడుస్తాయో మనందరకూ తెలుసు. ఈ ఫైల్ ఎ.పి.ఐ.ఐ.సి., ఇండస్ట్రీస్ డిపార్ట్‌మెంట్, ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్, మంత్రిగారి పేషీ , ఆ తరువాత ముఖ్యమంత్రిగారి పేషీ మొదలగు 23 దశలను కేవలం 12 గంటల వ్యవధిలో కంప్లీట్‌చేసి జి.ఓ. ఇస్యూ చేశారు. సాయంత్రానికల్లా జి.ఓ. ఇస్యూ చేయబడింది. నార్మల్‌గా ప్రతిదానిని ప్రశ్నించే ఫైనాన్స్ మినిష్టర్‌గారు దానికి చాలా శీఘ్రగతిన ఆమోదం తెలిపారు. జి.ఓ.లో కొన్ని అవాస్తవాలు మెన్షన్ చేశారు. విశాఖపట్టణంలో స్థలాన్ని పరిశీలించిన తరువాత వారు సంతృప్తి చెందారని, సంతృప్తిచెందిన తరువాత ఇక్కడ ప్లాంట్ పెట్టటానికి నిర్ణయించారనేది ఒకటి. వోక్స్‌వ్యాగన్ 51% ఇన్‌వెస్ట్‌మెంట్‌ను ఇక్కడకు తీసుకువస్తుంది. 2% ప్రభుత్వం నామమాత్రంగా పెట్టుబడి పెట్టాలి. అది కూడా తిరిగి కొనుక్కునే రీతిలో అని చెప్పారు. మిగిలిన 47% ఎవరు పెట్టుబడులు పెట్టాలని అనుకున్నారు? ప్రభుత్వంలో భాగస్వాములుగా ఉన్నవారే ఈనాడు ఈ సంస్థలో కూడా భాగస్వాములు కావాలని అనుకున్నారా అనేటువంటి అనుమానం ఆనాడు, ఈనాడు స్పష్టంగా ప్రతిపక్షాలు, మేము కూడా వ్యక్తంచేస్తున్నాము. 10వ తేదీన జి.ఓ. ఇస్యూ అయినది. జి.ఓ. విడుదలైన వెంటనే ఎ.పి.ఐ.ఐ.సి. నిధులను విడుదలచేసింది. ఎవరికి రిలీజ్ చేసింది? వశిష్టవాహన్ అనే కంపెనీకి డబ్బు రిలీజ్‌చేసింది. ఈ వశిష్టవాహన్ ఎవరిది, ఇది ఎందుకోసం తయారుచేయబడింది, ఏరకంగా దీనికి డబ్బు రిలీజ్‌చేశారు అనేదానికి ప్రభుత్వం ఈరోజువరకు ఎక్కడా సమాధానం చెప్పిన పాపానపోలేదు.

ఉ.10.50

అధ్యక్షా, ఇక్కడ ఒక విషయం గమనించవలసి వుంది. వశిష్ట వాహన్ కంపెనీ ఎప్పుడు నమోదైంది? అధ్యక్షా, తమరు కూడా పత్రికల్లో చూసి వుంటారు. గవర్నమెంట్ 10 తేదీన జి ఒ రిలీజ్ చేస్తే 12 వతేదీన ఢిల్లీలో ఆ కంపెనీ ఆడిటర్ ఒకరు రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీస్‌కు వెళ్లి పీపుల్స్ వాహన్ పేరుతో ఒక కంపెనీని రిజిస్టర్ చేయమని అప్లికేషన్ పెట్టారు. ఆ పేరుతో రిజిస్టర్ చేయడానికి కుదరదని రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీస్ చెబితే మళ్లీ దానికివశిష్ట వాహన్ అని పేరు మార్చి ఆ పేరుతో నమోదు చేసుకున్నారు. ఈ కంపెనీని 12వ తేదీన ఫ్లోట్ చేయడం జరిగింది. దీనిని ఫ్లోట్‌చేసింది భువనేశ్ కుమార్ చతుర్వేది అనే వ్యక్తి, జగ్‌దీశ్ అలగ్‌రాజా అనే వ్యక్తి. వీరు ఢిల్లీలోని ఈస్ట్ కైలాశ్ అనే ఏరియాలోని చిన్న డంజన్ లాంటి రూమ్‌కు సంబంధించిన అడ్రెస్ ఇచ్చారు. అయితే అక్కడ ఏ వ్యక్తీ కనపడలేదు. అయితే వెంటనే 12వ తేదీన భువనేశ్ కుమార్ చతుర్వేది రిజిస్ట్రార్ ఆఫ్

కంపెనీస్‌కు ఒక లెటర్ ఇచ్చారు. ఏమని? వశిష్ట వాహన్ కంపెనీతో నాకు సంబంధం లేదు. అలగ్‌రాజా అనే వ్యక్తి డైరెక్టర్‌గా కొనసాగుతారని ప్రత్యక్షంగా తెలియజేశారు. ఈ నిధులను 12వ తేదీన ఎపి ఐ ఐ సి నుండి 2 మిలియన్ యూరోలకు జి ఒ విడుదల చేస్తే......

(అంతరాయం )

MR. SPEAKER: You wanted to give some back-ground and then ask questions. Without asking the questions you are continuing to give back-ground. మీరు బ్యాక్ గ్రౌండ్ చెప్పి ప్రశ్న అడుగుతానని చెప్పారు. మీరు ఎంతవరకు బ్యాక్ గ్రౌండ్ చెబుతారో చెప్పండి.

శ్రీ పి. కేశవ్‌: సర్, అయిపోయింది. ఈ ఇబ్బందులు వస్తాయనే బ్రీఫ్‌గా చెప్పడానికి ప్రయత్నిస్తాను. సార్, 10 వతేదీన జి ఒ ఇష్యూ అయ్యింది. 12వ తేదీన కంపెనీ రిజిస్టర్ అయ్యింది. వెంటనే 13వ తేదీనహెచ్ ఎస్ బి సి బ్యాంకులో డబ్బులు డ్రా చేయబోతే అక్కడ ఒక ఇబ్బంది వచ్చింది. ఏమంటే ఆ డబ్బులు ఎస్క్రో. అనే అకౌంట్ సిస్టంలో వున్నందువల్ల డ్రా చేయడానికి కుదరదని దానిని కరెంట్ అకౌంట్‌కి మారిస్తేనే డబ్బును రిలీజ్ చేస్తామని బ్యాంకు వారు చెప్పడంతో.......

( అంతరాయం )

మా దగ్గరున్న సమాచారం మరియు డాక్యుమెంట్ల ఆధారంగా మేము ఈ విషయాలు తెలియజేస్తున్నాము. అందులో ఎవరెవరున్నారు, ఏయే శాఖలు ఇన్‌వాల్వ్ అయ్యాయి, టూరిజం శాఖ కూడా వుందా అనే విషయాల గురించి మీకు వాస్తవాలు తెలిస్తే వాటిని కూడా వెలుగులోకి తీసుకొస్తే మంచిది.

సర్, బ్యాంకు వాళ్లు ఆ డబ్బును రిలీజ్ చేయడానికి వ్యతిరేకత వ్యక్తం చేసిన విషయం గవర్నమెంటుకు చెప్పిన వెంటనే గవర్నమెంటు నుండి ఒక తాకీదు పోయింది. ఏమని? ఆ కంపెనీ అకౌంట్‌ను కరెంట్ అకౌంట్‌గా మార్చుకొమ్మని in written ఒక కమిట్‌మెంట్ ఇచ్చారు. ఈ విధమైన కమిట్‌మెంట్ వచ్చిన తరువాత బ్యాంకులో నుండి 11 కోట్ల రూపాయలు బయటికి పోయాయి. ఈ మొత్తం వ్యవహారం నడిచిన పరిస్థితి చూస్తే అంతా కూడా ఆ రోజు పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ బొత్సా సత్యనారాయణ గారి పర్యవేక్షణలో జరిగిందనేది స్పష్టంగా అక్కడున్న అధికారులు చెబుతున్నారు.

అధ్యక్షా, స్వయంగా మంత్రి గారు ప్రతి స్టేజ్‌లో కూడా ఇన్వాల్వ్ అయి మాకు చెప్పడం మూలాన మేము ఇంత స్పష్టంగా యాక్ట్ చేయవలసి వచ్చింది. మాకు అనుమానాలు అనేకం ఉన్నప్పటికీ మాకు వచ్చిన వత్తిడి మేరకే మేము ఆ విధంగా చేయవలసి వచ్చిందని స్పష్టంగా వారందరూ చెప్పారు. అయితే ఈ రోజు మేము ప్రభుత్వాన్ని స్పష్టంగా ఒకటే అడుగుతున్నాము. చివరికి ఈ విషయం ఎక్కడికి వచ్చిందంటే వశిష్ట వాహన్ పేరుతో డబ్బులు ఎక్కడా రిలీజ్ చేయలేదు. జగ్‌దీశ్ అలగ్‌రాజా అనే వ్యక్తి మంత్రి గారికి పార్ట్‌నర్ అని బయట ప్రచారం జరుగుతోంది సర్. దానిని మంత్రి గారు స్పష్టం చేయాలి. ఈ జగ్‌దీశ్ అలగ్‌రాజా ఎవరైతే వున్నారో ఆయనకు చెల్లించిన డబ్బును ఆయన స్వంత అకౌంట్‌కు ట్రాన్స్‌ఫర్ చేసుకున్నట్లు ఎస్టాబ్లిష్ అయ్యింది అధ్యక్షా. అది కూడా వర్జిన్ ఐల్యాండ్‌లో వున్న మెసర్స్ సెలిస్టియల్ ఒవర్‌సీస్ వెంచర్స్ లిమిటెడ్ అకౌంట్‌కు ఈ అమౌంట్ కొంత పోయింది. దానిలో మళ్లీ జగ్‌దీశ్ అలగ్‌రాజా, కార్తీక్ అనే ముగ్గురు డైరెక్టర్స్ వున్నారు. వీరి తరువాత రియల్ వెంచర్ థామస్ సివాస్ అనే లీగల్ వ్యక్తులు వున్నారు సర్. ఈ డబ్బును అలగ్‌రాజా అనే వ్యక్తి ప్రైవేట్‌గా తీసుకున్న అప్పులు కట్టడానికి ఉపయోగించారు. అలగ్‌రాజా అనే వ్యక్తి దయాకర్ షుగర్స్‌ను ఎస్టాబ్లిష్ చేయడానికి, ఆయన ఆ సంస్థను ఏర్పాటు చేయడం కోసం తీసుకున్న అప్పును తీర్చడానికి .......

( అంతరాయం )

సర్, ఎంత అసహనంగా వున్నారో చూడండి. వాస్తవాలు వినడానికి కూడా ఓపిక ఉండాలి సర్. పోనీ ఆ వాస్తవాలు మీరు చెప్పండి........

సర్, దయాకర్ షుగర్స్ కోసం ఆయన అంతకు ముందు లీగల్‌గా తీసుకున్న రు. 50 లక్షలను లీగల్‌గానే through a cheque రిటన్ చేయడం జరిగింది. అయితే ఆయన తన వ్యక్తిగత అప్పులను తీర్చుకోవడానికి ప్రభుత్వ ధనాన్ని వినియోగించుకుంటారా? ప్రభుత్వానికి ఈ వ్యవహారమంతా తెలుసని స్పష్టంగా అర్థమౌతుంది. అంతే కాకుండా ఈ డబ్బు అడిగింది వోక్స్ వ్యాగన్ కంపెనీ. బ్యాంక్ అకౌంట్ ఓపెన్ అయ్యింది వశిష్ట వాహన్ కంపెనీ పేరు మీద. ఈరెండింటికీ ఏమీ సంబంధం లేదు. పోనీ ఈ వశిష్ట వాహన్ కంపెనీ ఎస్టాబ్లిష్ అయిన దానికి డాక్యుమెంటరీ ఎవిడెన్స్ వుందా అంటే ఏమీ లేదు. సర్, ఇవన్నీ ఇలా కొనసాగుతుండగా ఈ విషయంలో లోకాయుక్త రియాక్ట్ అయ్యింది. దానికి సంబంధించిన ఫైల్స్ అన్నీ మాకు పంపించమని గవర్నమెంటును ఆదేశించింది. దీనిపై రెండు మూడు లెటర్స్ రాసినప్పటికీ ఫైల్సన్నీ ఇంత వరకు లోకాయుక్తకు పోలేదు. ఈ రోజు ఈ సభ ద్వారా మీ దృష్టికి తీసుకొచ్చేదేమంటే ఇంత డబ్బు ఎందుకు పే చేయవలసి వచ్చింది? తెలుగుదేశం పార్టీ ఈ కుంభకోణాన్ని బయట పెట్టిన తరువాత ముఖ్యమంత్రి గారు మాట్లాడుతూ దీని వల్ల మిన్ను విరిగి మీద పడిందా అన్నారు. 11 కోట్ల రూపాయలు ఈ ప్రభుత్వానికి చాలా తక్కువ అమౌంటే కావచ్చు. దానిలో మాకు అభ్యంతరం లేదు. అయితే ఈ రోజున గవర్నమెంటు ఖాతా నుండి కేవలం 11 రూపాయలు తీసుకోవాలన్నా రోశయ్య గారు ఎన్నో అభ్యంతరాలు చెప్పే పరిస్థితి వుంది. అసెంబ్లీలోనో, సెక్రటేరియట్‌లోనో 30 సంవత్సరాలు పని చేసి రిటైర్ అయిన ఉద్యోగికి రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ లాంటివి రావడానికి ఆరు నెలల పాటు గవర్నమెంట్ ఆఫీసుల చుట్టూ తిరిగితేనే కాని రాని పరిస్థితి వుంది. అలాంటిది అడ్రసే లేని వ్యక్తులు, ఈ ప్రభుత్వంతో సంబంధం లేని వ్యక్తులు వచ్చి ఒక తెల్ల పేపర్ మీద లెటర్ తీసుకువస్తే కోట్లాది రూపాయలు విడుదల చేసిన మంత్రి గారి విషయంలో ముఖ్యమంత్రి గారు ఈ విధంగా బాధ్యతా రాహిత్యంగా మాట్లాడడం నిజంగా బాధాకరం సర్. చివరిగా ఈ రోజు దీనిని చిన్న సమస్య అని డైవర్ట్ చేసే ప్రయత్నం చేస్తున్నారు. అయితే ఒకటి ప్రైమా ఫేసీ ఎస్టాబ్లిష్ అయ్యింది ఈ కేసులో .

ప్రైమా పేసీ ఎస్టాబ్లిష్ అయ్యాక ఇప్పుడు ప్రభుత్వం ఒక క్రిమినల్ కేసుగా లాడ్జ్ చేయాలి. డిపార్ట్‌మెంట్ పరంగా దర్యాప్తు జరపాలి. లేకపోతే ముఖ్యమంత్రి గారు చర్యలు తీసుకోవాలి. వీరు చేసిందేమిటంటే విధి లేని పరిస్థితుల్లో ప్రతిపక్షాల డిమాండ్‌కు తలొగ్గి ఈ కేసును సి బి ఐ కి హేండోవర్ చేశారు. సీ బీ ఐ కేసు నమోదు చేసిందా లేదా? లేక వారు కూడా ప్రైమా ఫేసీ కేసుగా ఎస్టాబ్లిష్ చేస్తున్నారా అనేది ఇంతవరకు తెలియదు సర్. అయితే ఐదు కోట్ల రూపాయలు బెంగుళూరులో వున్నటువంటి ఒక వ్యక్తి రియల్ ఎస్టేట్ వ్యాపారంలో పెట్టుబడి పెట్టినట్లుగా సి బి ఐ వారు రికార్డ్ చేశారు సర్. ఇక్కడ విడుదలైన నిధులు చివరికి బెంగుళూరు రియల్ ఎస్టేట్ వ్యాపారానికి పెట్టుబడిగా ఏ విధంగా తరలిపోయాయి? ప్రభుత్వం ఈ ప్రశ్నలకు సమాధానం చెప్పవలసిన అవసరముంది సర్. ఈ విషయంలో మాకు అనేక సందేహాలు వస్తున్నాయి. మాకే కాదు ప్రజలకు కూడా ఎన్నోఅనుమానాలున్నాయి. రాష్ట్రంలోని ప్రజల్లో ఈ రోజున అనేక అనుమానాలు, ప్రశ్నలు ఉత్పన్నమౌతున్నాయి.

ఉ 11.00

విశాఖపట్నంలో వోక్స్‌వ్యాగన్ ప్లాంటు నెలకొల్పడానికి వోక్స్‌వ్యాగన్‌కు, రాష్ట్ర ప్రభుత్వానికి అవగాహనా ఒప్పందం జరిగిందా లేదా? ఎపిఐఐసి ఈ క్విటీ పెట్టాలంటే బోర్డు ఆమోదం ఉండాలి, బోర్డు ఆమోదం పొందకుండానే నిధులను ఏ రకంగా ఒక ప్రైవేటు సంస్థలో పెట్టారు? ఈ ఫైలు మీ మంత్రిగారు, ముఖ్యమంత్రిగారు సంతకం చేశారా లేదా? సభకు తెలియజేయాలి. రిజిస్టర్ కానటువంటి కంపెనీకి ఈ నిధులను ఏ రకంగా విడుదల చేశారు? ప్రభుత్వం దీనికి ఏమి చెబుతుంది? జర్మనీ నుంచి జనవరి 13 నాడు హైదరాబాదుకు ఒక బృందం వచ్చింది. వారు ఆరోజు ఎంఓయు ఎలా చేసుకుందామనే విషయం గురించి మాట్లాడారు . అంటే ఆరోజు వరకు ఎంఓయు లేదన్నది స్పష్టంగా తెలుస్తోంది. ఎంఓయు లేకుండానే నిధులు విడుదల చేశార

న్నది స్పష్టంగా తెలుస్తోంది. దీని మీద రూ. 11 కోట్లు పెట్టుబడి పెట్టాలంటే కేబినెట్ డిస్కషన్ జరగాలి. కేబినెట్‌లో నిర్ణయం తీసుకున్న తర్వాత మాత్రమే పెట్టుబడి పెట్టాలి. కేబినెట్‌లో చర్చించారా లేదా? ఎస్క్రో ఎకౌంటును కరెంటు ఎకౌంట్‌గా ఏవిధంగా మార్చారు? అందులో ఇన్వాల్వ్ అయిన అధికారులు ఎవరు? అశోక్ జైన్, జగదీశ్ రాజాలకు, దీనికి సంబంధం ఏమిటి? ఆ వ్యక్తులు ఎవరు, వారి బ్యాక్‌గ్రౌండ్ ఏమిటి? మంత్రికి, ప్రభుత్వానికి ఆ వ్యక్తులతో సంబంధం ఏమిటి? అధ్యక్షా, మా డిమాండ్స్ చెబుతున్నాం .

మిస్టర్ స్పీకర్ ః యు కెనాట్ మిస్యూజ్ ది మైక్ . మీకు తెలుసో తెలియదో ఈ అంశాన్ని ప్రశ్న రూపకంగా తీసుకొచ్చింది మీరే. What is your demand now? Minister గారూ, మీరు మాట్లాడండి.

శ్రీమతి జె. గీతారెడ్డి ః అధ్యక్షా, గౌరవ సభ్యులు కేశవ్‌గారు చెప్పింది మనమంతా విన్నాం . వారు ఏవిధంగానైతే బ్యాక్‌గ్రౌండ్ ఇచ్చారో అదే విధంగా నేను కూడా దీనికి బ్యాక్‌గ్రౌండ్ ఇవ్వదలుచుకున్నాను. Volks Wagen is a German Company. మన రాష్ట్రంలో గత ప్రభుత్వంలో 2002 లో ప్రారంభమైంది ఇదంతా. ఆనాటి ముఖ్యమంత్రిగారి కరస్పాండెన్స్ మాదగ్గర ఉంది. We have got letters. ఒకసారి కాదు, రెండుసార్లు వ్రాయడం జరిగింది. These are all the communications of the previous Government. ముఖ్యమంత్రిగారు ఫస్ట్ అక్కడ వున్న అంబాసిడర్‌కు వ్రాశారు, ఆ తర్వాత one of the Members of the Volks Wagen company కు వ్రాశారు. So, the Chief Minister had started discussions with them in writing in May, 2002. ఆ తర్వాత హెల్మెట్ షూస్టర్–మెంబర్ ఆఫ్ ది బోర్డుకు కూడా వ్రాశారు. Schuster is the Head of the Volks Wagen India project. He is an official nominee of the Volks Wagen company. So, he has been dealing with us. ఆరోజుల్లో they have shown interest in India. ఈరోజు వోక్స్‌వ్యాగన్ is one of the largest multi-national companies and the Company has about 18 Country Heads already. మనది 19 వ దేశం , and it is the second largest company in the world. వాళ్లు ఇండియాలో పెట్టుబడులు పెడతామంటే, State Governments like Maharashtra, Tamilnadu, Rajastan and Karnataka were involved in it. దాంట్లో భాగంగానే ఆంధ్రప్రదేశ్ కూడా ఇన్వాల్వ్ అయింది. Everybody wants to get the project. ఆనాటి ముఖ్యమంత్రిగారు చూపిన చొరవను మేము తప్పు పట్టడం లేదు. అప్పటి ఫైనాన్స్ మినిస్టర్ రామకృష్ణుడు గారు, అలాగే మేజర్ ఇండస్ట్రీస్ మినిస్టర్ విద్యాధర్ రావుగారు డెలిగేషన్‌లో వస్తారు, మీతో కలిసి మాట్లాడుతారని చెప్పడం జరిగింది. అంత ఇంట్రస్ట్ వాళ్లు(తెలుగుదేశం) చూపించినపుడు, ఇప్పుడు మేము ఇంట్రస్ట్ చూపిస్తే ఎలా తప్పవుతుంది? ఈ రాష్ట్రానికి పెట్టుబడులు రావాలి, రాష్ట్ర ప్రజలకు మేలు జరగాలి, మనకున్నటువంటి నిరుద్యోగ సమస్య తీరాలనే దృక్పథంతో వాళ్లు ఆనాడు చేయడం జరిగింది. మాకు ఖచ్చితంగా ఇంట్రస్ట్ ఉందని చెప్పడానికి అప్పటి ముఖ్యమంత్రిగారు షూస్టర్, అశోక్ జైన్లకు వాళ్ల ఇంట్లో విందులు ఇవ్వడం, ఇంటి అల్లుళ్లుగా చూసుకున్నామని ప్రెస్‌తో చెప్పారు. వాళ్లకు షూస్టర్, అశోక్ జైన్లు బాగా తెలుసు . అలగ్‌రాజా గురించి అడుగుతున్నారు. అలగ్‌రాజాకు, దయాకర్ రెడ్డికి సంబంధం ఏమిటో వారికి బాగా తెలుసు . కేశవ్ గార్కి కూడా అన్నీ తెలుసు, తెలిసి కూడా అడుగుతున్నారు. విద్యాధర్‌గారు వెళ్లొచ్చిన తర్వాత on 7th January, there was a letter from Schuster. అధ్యక్షా, కావాలంటే మీకు ఈ కాపీలను పంపిస్తాను. ఈక్విటీ పార్టిసిపేషన్‌లోకి వెళ్లాలని అడుగుతూ అక్కడి నుంచి మాకు లెటర్ వచ్చిన తర్వాతే మేము వెళ్లాం . కాని ఇక్కడ without any letter from them మేము రూ. 25 కోట్లతో 50 అంబులెన్స్‌ను తీసుకుంటాం, each costs Rs. 5.00 lakhs in our country. 50 అంబులెన్స్‌లకు రూ. 25 కోట్లు ఇస్తామని మీరు చెప్పిన విషయంపై ఏమి చెబుతారని అడుగుతున్నాను. ఆరోజు కేర్ టేకర్ గవర్నమెంటుగా ఉంటూ జనవరిలో వీళ్లు జీ.ఓ. ఇష్యూ చేశారు without a letter. మాకన్నా there was a request from Schuster. On 7th January there was a letter from Schuster. It says, 'Please participate in the equity.' ఆరోజు విశాఖపట్నంలో భూమి ఇవ్వడానికి, ఇన్‌సెంటివ్స్ ఇవ్వడానికి సంబంధించి అప్పటి ముఖ్యమంత్రిగారు వ్రాసిన లెటర్ మాదగ్గర వుంది. 500 ఎకరాలు కాదు, వెయ్యి ఎకరాలు ఇవ్వడానికైనా

మేము రెడీగా వున్నామని చెప్పారు. We are also going to participate 30% equity. ఈరోజు మేము 2.5శాతం ఈక్వి టీకి ఒప్పుకున్నాం . 30 శాతం ఎక్కడ, 2.5 శాతం ఎక్కడ? This are two sides for the story. అశోక్ జైన్ గురించి మమ్ముల‌ను అడుగుతున్నారు. What is his connection with the Tourism Board? State Tourism Promotion Board లో ఆయనను మెంబర్‌గా ఎలా వేశారు మీరు? టూరిజంతో సంబంధం లేని వ్యక్తిని such a major post he has been given. అతన్ని టూరిజం ప్రమోషన్ బోర్డులో అప్పటి చీఫ్ మినిస్టర్‌గారు ఏవిధంగా మెంబర్‌గా వేశారు? ఇతని కనెక్షన్ ఏమిటో చెప్పాలి . ప్రజలు మిమ్ములను వింటున్నారు, మమ్మల్ని వింటున్నారు. ప్రజలకు చెప్పాలి వాస్తవాలు . మే 14, 2004 న రాజశేఖర్ రెడ్డిగారు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత, మా ప్రభుత్వం వాళ్లను పిలవలేదు. On 4th of June itself, Schuster and Jain came to Hyderabad. వాళ్లు ముఖ్యమంత్రిగారిని కలిశారు. They met the Major Industries Minister. Then they said, "Please confirm to us the continued interest of the State Government in the Project." So, they came forward asking us to continue the same interest which the previous Government had assured. The Government is a continuous process. If the previous Government had done some thing good, it is our duty to continue it in the larger interest of the State. In fact, Schuster has specifically requested the Chief Minister to confirm the support which was already extended to them by the previous Government. Our Chief Minister who was the progressive Chief Minister also responded to them. On 5th June, ముఖ్యమంత్రిగారు అలాగే సపోర్టు చేస్తూ ఒక లెటర్ వ్రాయడం జరి గింది వారికి. ఈ మధ్యలో వారికి, మాకు చాలా డిస్‌కషన్స్ జరిగాయి. మళ్లీ జనవరి ఏడో తారీఖున షూస్టర్, జైన్ హైదరాబా దుకు వచ్చారు. మేము 51 శాతం షేర్ పెడతాం, మీరు నామినల్‌గా ఈక్విటీ షేర్ పెట్టమని వారు కోరడం జరిగింది. అప్పుడు మేమంతా డిస్‌కషన్స్ చేసిన తర్వాత ఎపిఐఐసి ద్వారా వాళ్లకు ఐదు మిలియన్ల యూరోస్ ఇవ్వాలని నిర్ణయం తీసు కున్నాం . ఆ తర్వాత we did not leave it at that. The APIIC has Mangaldas and Amarchand who are the very good solicitors. వారిని కూడా సంప్రదించడం జరిగింది. ఫస్ట్ ఎస్క్రో ఎకౌంట్ అని అన్నారు, కాని ఎస్క్రో కాదు we have to go for Current Account అని నిర్ణయించడం జరిగింది.

ఉ.11.10

మీరు జి.ఒ. చదివితే ఎస్‌ఒ అకౌంట్‌లో పెట్టాలని ఎక్కడా లేదు. That does not stipulate that we should go on ESCRO account. అక్కడ మనకు వాళ్లు మోసం చేస్తారని ఎవరూ ఊహించలేదు. ఒక బ్యాంకులో డబ్బులు పెడతాము. ఒక క్యాషియర్‌కు డబ్బులు ఇస్తాము, ఆ డబ్బులు క్యాషియర్ కాజేస్తే మనం ఏమి చేస్తాము? బ్యాంకు మనకు రిఫండ్ చేయడానికి ప్రయత్నం చేస్తుంది. It is for a parent account. 5 మిలియన్ యూరోలు అన్నా కూడా వాళ్లు తరువాత కమిట్‌మెంట్ చూపిస్తారు. యాంబులెన్సుల ద్వారా రు.25 కోట్లు పెడదామని అనుకున్నాము. జి.ఒ. ఇచ్చారు. Already there is a commitment. వాళ్లు 5 మిలియన్ యూరోస్ అంటున్నారు. కాని మన రూపాయలు వాళ్లకు అర్థం కావు. దానిలో సగభాగం 2మిలియన్ యూరోలు పెట్టాము. అంటే రు.11 కోట్లు పై చిలుకు మేము పెట్టడం జరిగింది. So, it is as simple as that. 10వ తేదికి సూస్టర్ has told us that there will be a specific company which will be nominated. మేము ఏమి అన్నామంటే, మా సొలిసిటర్స్ that there will be a company. Either we put in the Head of Account of Volks Wagen AG or an Indian Company Representative nominated by Volks Wagen AG towards which remittance has to be made. Since this is the man who is the authorized representative of Volks Wagon in India, i.e. Dr.Schuster. ఆయన చెప్పిన ప్రకారం this company was formed with two Directors, Alagh Raja and Bhuvanesh Chaturvedi. They are the Directors of the Company who have been chosen by Dr. Schuster who is the authorized Representative and who is also known to the previous Chief Minister for a long time. He has known him well. They could believe in Schuster then? Why not we? He is the Indian Head and the Indian authorized Representative. That is how ఆ మనీ వాళ్లు పెట్టడం జరిగింది. 10 వతేదిన సూస్టర్‌గారు చెప్పారు. జి.ఒ.ఎమ్ ఎస్. నెం .12 ఇష్యూ చేశాము to release the equity of the APIIC and again on

10th, the Head of Indian Volks Wagen again wrote to us saying that we are forming this new company. దాని హెడ్ ఆఫ్ అకౌంట్సు, సర్టిఫికెట్ రిజిస్ట్రేషన్ అంతా చూపించారు. తీసుకువచ్చారు. Once we knew that it is a registered incorporated company, which happened on the 12th, 13న మేము వాళ్లకు అంతా ఇష్యూ చేయడం జరిగింది. రిజిస్ట్రేషన్ కాకముందు I have Certificate of Registration here also. వాళ్లకు ఎంతో ఆతృత ఉండింది. మేము రు.50 కోట్లు ఇస్తున్నాము యాంబులెన్సులు పంపించండని వాళ్లు అనడం మేము లెటర్ వచ్చిన తరువాత సొలిసిటర్ నుండి డెసిషన్ తీసుకున్న తరువాత అప్పుడు మేము పెట్టాము. What is that we have done wrong ? అలాగే వాళ్ల లీగల్ ఎక్స్‌పర్ట్స్ 11, 12, 13 తేదిలకుగాను ఇక్కడకు రావడం జరిగింది. ఆ తరువాత ఎమ్ఒయు గురించి వాళ్లు అడుగుతున్నారు. డ్రాఫ్ట్ ఎమ్ఒయు మా దగ్గర ఉంది. 25న లెటర్ వ్రాశారు. What is that we have done wrong? On April 26, a letter has been written that the Board of Volks Wagen invited the Chief Minister and Minister for Major Industries to visit Germany. Just listen Sir, to discuss and finalize the last open points of the MOU. Please come to Germany అని చెప్పడం జరిగింది. We have a letter to that and after that, our Minister then has led a delegation to Germany. జర్మనీకి వెళ్లారు. అక్కడికి వెళ్లిన తరువాత వాళ్ల లీగల్ ఎక్స్‌పర్ట్స్ ఏమన్నారంటే that we are conveying to you the finally agreed MOU. మే 3 వతేదికి మన వాళ్లు రిటర్న్ అయ్యారు. On 27th, వాళ్ల టీమ్ ఇక్కడకు వచ్చింది. వాళ్ల జాయింట్ లీగల్ ఎక్స్‌పర్ట్స్ వచ్చిన తరువాత ప్రోటోకాల్‌పై సైన్ చేయడమైంది. They have even signed a joint protocol sir. If you look at it technically or legally sir, a joint protocol is the first step towards signing an MOU. There is an Agreement. There are certain points to be added అనుకున్నాము, సైన్ చేశాము. క్లారిఫికేషన్సు కావాలన్నారు. క్లారిఫికేషన్సు ఇస్తామని అనుకున్నాము. This is on 27th May అని చెప్పి చెప్పడం జరిగింది. On 22nd June, we have received a letter stating that Schuster does not exist anymore as an official of our Volks Wagen because he has resigned on 15th. After that, we have given clarification telling the whole details that Vishista does not exist for them and that of Ashok Jain. కాబట్టి మన ముఖ్యమంత్రిగారు మరల లెటర్ వ్రాసి ఈవెంట్సు అంతా చెప్పడం జరిగింది. ఆ తరువాత జూలై 25కి వాళ్లు లెటర్ వ్రాశారు. Then they sent their Envoy who is a previous Ambassador to India, a distinguished person called Elbale. ఆయనను పంపించడం జరిగింది. మీకు జరిగిన తప్పు మేము ఒప్పుకుంటున్నాము. We are still interested in your Project అని ఒక లెటర్ పంపించారు. Again on 5th and 6th of September, he came back saying that we are really upset as to the cheating done by Schuster. మిమ్ములను చీట్ చేయడం జరిగింది. There is a criminal case against him. We are here readily coming with a cheque of Rs.11 crores extra to hand it over to us. మేము ఏమి చేశాము, చెక్ తీసుకోలేదు. We have been with a very noble gesture said that thank you very much for bringing the cheque. Our continued relationship is very important. డబ్బులు ఎక్కడికీ పోలేదు. మేము సిబిఐ ఎంక్వైరీకి అప్పచెప్పాము. CBI is going to do its job. We are a transparent Government. This is Rajasekahara Reddy's Government. It is a transparent Government.

/అంతరాయం/

I would like to place on record a letter from the Chairman Mr.Pits Rider, Dated 25th July. ఇది ఇంగ్లీషులో ఉంది. ఇంగ్లీషులోనే చదువుతాను. Excellency, Dear Chief Minister, We would like to inform you that due to the unexpected and unpleasant incidents in the recent past, the Volks Wagen India Project only temporarily put on hold so that we can conform again our serious intention and strong interest in entering your market. According to the present findings, Former Board Member, Helmet Schuster acted in India without authority and furthermore, misled the State of Andhra Pradesh with respect to the payments to Vashista Vahan raised by the State of Andhra Pradesh. Volks Wagen will assume the responsibility for the damage caused by suspected illegal dealings by Dr.Helmet Schuster. In order to strengthen our common foundation of trust,

the Board of Management of Vashista Wagen has commissioned Former German Ambassador to India, Mr.Frank Elbay to present the interests of the company as a Special Envoy. With regard to the recent events, Mr.Elbay's responsibility will be to communicate to the authorities of India the Company's firm intention to prevent and avoid any damage to present and also future relationship of Volks Wagen with India. Ambassador Retired Elbay was chosen because of his knowledge of India and his well known and longstanding commitment to serving the German relations. We suggest to the Government of Andhra Pradesh to receive the Ambassador Retired Elbay for talks before the visit of the Government's delegation to Germany. Sir, they have invited us again. మమ్ములను 28కి రమ్మని చెప్పడం జరిగింది. 28కి ఎలక్షన్సు ఉన్నాయి కాబట్టి అఫీషియల్ డెలిగేషన్‌కు బీహార్ ఎలక్షన్ డ్యూటీ పడింది. అప్పుడు కంట్రీ నుండి బయటికి వెళ్లాలంటే పర్మిషన్ తీసుకోవాలి. We have to take permission. We have written to them about our problem and I am very happy to tell this House in your august presence that వాళ్లు మరల వ్రాశారు. If you cannot come due to these difficulties, మేము 13, 14 తేదిలలో దసరా పండుగ తరువాత ఇక్కడికి వ స్తామని వ్రాశారు. నా దగ్గర లెటర్‌ఉంది. మన మీద ఎంతో నమ్మకం, గౌరవం . ఈ ప్రాజెక్టు తప్పకుండా వస్తుందని ఆశిద్దాము. కేశవ్‌గారికి చెబుతున్నాను. మా ఆశయం కూడా అదే ఉంది. వోక్స్ వాగన్ రావాలి. అన్‌ఎంప్లాయ్‌మెంట్ సమస్య తీరాలి. వోక్స్ వాగన్ ఫ్యాక్టరీకి అంబులెన్సులు అన్న సంగతి మరచిపోరాదు. ఇది అసలు పాయింటే కాదు.

ఉ.11.20

అశోక్ జైన్‌ను మర్చిపోకండి, యాభై కోట్ల రూపాయలను మర్చిపోకండి. అలగ్ రాజాను మర్చిపోకండి. గవర్నమెంట్ ఎంతో ట్రాన్స్‌పరెంట్‌గా వుంది. జూలై 14వ తేదీన ముఖ్యమంత్రి గారు దుబాయ్ పర్యటన నుండి వచ్చారు. He immediately asked for a CBI enquiry. సిబిఐ., ఎంక్వయిరీ వాళ్లకు చెప్పారు. CBI is doing its job. If they want more answers, ఎప్పుడైనా వాళ్లు సిబిఐ., ఎంక్వయిరీకి ఇంత తొందరగా ఇచ్చారా? ఇంత ఫాస్ట్‌గా రియాక్ట్ అయ్యారా? I request the Hon'ble Member to depose before the CBI. ఇంకా వారి దగ్గర సమాచారం ఏమైనా వుంటే సిబిఐ., వారి దగ్గర డిపాజిట్ చేయమని చెప్పండి. The CBI will come to its conclusion. ఇంకా వారికేమైనా తెలిస్తే, ఏమైనా సమాచారం వుంటే తప్పకుండా Please go and depose before the CBI. You will be doing the State a lot of good. Lok Ayukata is also doing its job. లోకాయుక్త దగ్గర మా ఫైల్స్ అన్నీ వున్నాయి. APIIC Board పేమెంట్‌కి సంబంధించి డెసిషన్ తీసుకున్న తరువాత మాత్రమే డబ్బులు ఇచ్చారు. Without the Board decision లేకుండా డబ్బులు ఇవ్వలేదు. Thank you very much.

(INTERRUPTIONS FROM SRI P.KESHAV, MEMBER, TELUGU DESAM PARTY)

MR. SPEAKER : It was very elaborative Keshav Garu. You are any thing specific, you please reiterate.

శ్రీ పి. కేశవ్ : స్పీకర్ గారూ, సమాధానాలు తప్ప మంత్రి గారి దగ్గర సమాచారం అంతా వుంది. మీకు ఏమైనా సమాధానం వచ్చి వుంటే మాకు చెప్పండి.

మిస్టర్ స్పీకర్ : కేశవ్ గారూ, మీ ప్రశ్న ఏమిటో అడగండి. సమాధానం రాలేదని మీరు అంటున్నారు. మీకు కావలసిన సమాధానం కొరకు ప్రశ్నను స్పష్టంగా అడగండి. Minister Garu, you make a note of them.

శ్రీ పి. కేశవ్ : మేము అడిగిం¨ ఏమిటో first of all నేను రిపీట్ చేస్తాను. 1. విశాఖలో వోక్స్ వ్యాగన్ ప్లాంట్ పెట్టడానికి వోక్స్ వ్యాగన్‌కు, రాష్ట్ర ప్రభుత్వానికి ఎంఓయు., అయిందా, లేదా? (2) వోక్స్ వ్యాగన్‌కు పోవలసిన పెట్టుబడులలో ఏ పరిస్థితులలో,

ఏ కారణాల చేత, ఎవరి వత్తిడి మేరకు వశిష్ట వాహన్‌కు విడుదల చేయడం జరిగింది? (3) ఏపిఐఐసి.,లో ఈక్విటీ పెట్టాలంటే బోర్డు ఒప్పందం, అనుమతి వుండాలి. ఏపిఐఐసి., అనుమతి లేకుండా ఎట్లా విడుదల చేశారు? (4) ఈ ఫైలు మీద మంత్రి గారు సంతకం పెట్టారా, లేదా? (5) ముఖ్యమంత్రి గారికి ఈ విషయాలన్నీ వివరించిన తరువాత పెట్టారా, లేక వివరించక పోతే అందుకు బాధ్యులు ఎవరు? (6) కంపెనీ రిజిష్టర్ కాకముందే డబ్బులను ఏ విధంగా రిలీజ్ చేశారు? మీరు రిజిష్టర్ అయిందని అన్నారు. దయచేసి మీరు ఆ రికార్డ్స్ అన్నింటినీ సభ ముందు పెడితే We will be glad to have a look at them. ఫైల్ ముందు పెట్టినా ఫరవాలేదు సర్. పదకొండు కోట్ల రూపాయల ఈక్విటీ పైన క్యాబినెట్‌లో నిర్ణయం తీసుకోవాలి. క్యాబినెట్‌లో డిస్కషన్ జరిగిందా, లేదా అని అడిగాను. క్యాబినెట్ డెసిషన్ వుందా, లేదా అని అడిగాను. రాష్ట్ర ప్రభుత్వం నుండి ఏవైతే ఈ పెట్టుబడులు పెట్టారో అవి జనవరిలో తరలిపోయాయి. ఈ విషయం ప్రభుత్వం దృష్టికి పదిహేను రోజులలోనే వచ్చింది. ఆ విషయం ముఖ్యమంత్రి గారికి వివరించారా, లేదా?

MR. SPEAKER : That is enough.

శ్రీ పి. కేశవ్ : అధ్యక్షా, నిధులు తరలిపోయాయన్నది ప్రభుత్వం దృష్టికి వచ్చిందా? మంత్రి బొత్సా సత్యనారాయణ గారి ఆధ్వర్యంలో ప్రతినిధి బృందాన్ని జర్మనీకి ఎందుకు పంపించవలసి వచ్చింది? చేసినటువంటి తప్పులను రెక్టిఫై చేసుకోడానికా? వోక్స్ వ్యాగన్ సిఈఓ.,తో చర్చించినటువంటి మినిట్స్‌ను సభ ముందు వుంచ గలరా? వుంచాలని కోరుతున్నాను.

MR. SPEAKER : That is enough. జవాబు చెప్పిన తరువాత మరలా రిపిటీషన్‌కి అడుగుతున్నారు. Most of them have been answered. You should pose the question. అవునండీ, మొదట మీరు మాట్లాడారు. బ్రీఫ్ చెప్పారు. ప్రశ్నలు రెండుసార్లు అడిగారు.

( తెలుగు దేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం )

మిస్టర్ స్పీకర్ : జనార్ధన రెడ్డి గారూ, మీరు మినిష్టరుగా పని చేశారు. సప్లిమెంటరీస్ ఎన్నింటిని మీరు ఆన్సర్ చేయగలుగుతారు. ఒకటా, రెండా, మూడా, నాలుగా? అవునండీ, వారు సమాధానం చెప్పారు. All the querries have been answered. ఆన్సర్ కానివి కొన్ని వున్నాయి. మరలా వారు ఆన్సర్ చేస్తారు. మినిష్టరు గారు చెప్పినట్లుగా మీరు వినాలి. ఏమిటి, అన్నీ రిపిటీషన్? మీరు చెబుతున్నారు, మిగతా సభ్యులు కూడా అడగాలి కదా?

( తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం )

డా. యన్. జనార్ధన రెడ్డి : అధ్యక్షా, ఒక్క ఆన్సర్ కూడా ఇవ్వలేదు.

( అంతరాయం )

శ్రీ పి. కేశవ్ : అధ్యక్షా, తమరు చెబుతున్నారు. నేను క్వొశ్చ న్స్‌ను రిపీట్ చేస్తున్నానని అంటున్నారు. మంత్రి గారు నోట్ చేసుకోలేదు, అందుకని నేను క్వొశ్చన్స్‌ను రిపీట్ చేస్తున్నాను. మంత్రి గారు ఏ ఒక్క దానికీ సమాధానం ఇవ్వలేదు. వోక్స్ వ్యాగన్‌తో జరిగినటువంటి మీటింగ్ యొక్క మినిట్స్‌ను ఈ రోజు సభ ముందు పెట్టమని అడుగుతున్నాము. మురళీ కృష్ణ అనే వ్యక్తి ఏ పరిస్థితులలో డెలిగేషన్‌తో తీసుకుపోవలసి వచ్చిందో చెప్పాలి. ఈ పదకొండు కోట్ల రూపాయలు దుర్వినియోగం అయినందుకు ఎందరు అధికారుల పైన చర్యలు తీసుకున్నారు? జీవోలు విడుదల చేసిన వారి పైన గాని, లేక నిధులు వశిష్ట వాహన్‌కు తరలించిన వారి మీద గాని, జీవోను తప్పుగా అన్వయించిన వారి పైన ప్రభుత్వం ఇంతవరకు ఏమైనా చర్యలు తీసుకున్నారా? కుంభకోణంలో

ప్రధాన పాత్రధారులైనటువంటి జగదీష్ అలగ్‌రాజాను అరెస్ట్ చేయకుండా, అతనిని జర్మనీకి పంపించడంతో ఈ ప్రభుత్వం కుమ్మక్కు అయినదనే అనుమానం వస్తుంది. అతనిని ఎప్పుడు అరెస్ట్ చేస్తారు అనేది ఒకటి.

మిస్టర్ స్పీకర్ : మీరు అంత సీరియస్‌గా వుంటే మొదటి రోజే అడగాలి కదా. నేను మీకు అవకాశం కల్పించాను.

( అంతరాయం )

శ్రీ చాడా వెంకట రెడ్డి : తెలుగు దేశం పార్టీ వారు చాలా కాలంగా అధికారంలో వున్నారు. ఇప్పుడు మీరు అధికారంలోకి వచ్చారు. కేశవ్ గారి ప్రశ్నలు సుదీర్ఘమైనవి.

( అంతరాయం )

డా. యన్. జనార్ధన రెడ్డి : అధ్యక్షా, మా డిమాండ్ చెప్పనివ్వండి.

మిస్టర్ స్పీకర్ : దాని పైన మీరు క్వొశ్చన్ వేశారు. ప్రశ్నోత్తరాల సమయంలో ఇలా ఎప్పుడైనా జరిగిందా? We have adopted flexibility. Yes, I have allowed it.

డా. జె. గీతా రెడ్డి: అధ్యక్షా, దయచేసి ఇదే దానిలో ఒకే ప్రశ్న మీద రెండు గంటల సేపు చర్చ జరిగిన సందర్భాలు వున్నాయి. నేను దాని పైన పోదలచుకోలేదు. జీవోలో స్పెసిఫిక్‌గా వుంది. గత ప్రభుత్వం వోక్స్ వ్యాగన్ తెచ్చిందని వారు అన్నారు. We are claiming that we have invited Vox Wagon. But, మేము ఎప్పుడూ వశిష్ట్ వాహన్‌ను ఇన్వైట్ చేయలేదు. మా ప్రభుత్వం వశిష్ట్ వాహన్‌ను ఇన్వైట్ చేయడం గాని, వశిష్ట వాహన్‌తో అక్రమ లావాదేవీలు చేయడం గాని ఎప్పుడూ చేయలేదు.

ఆ జీవోను మంత్రిగారు పూర్తిగా చదివితే బాగుంటుంది. గవర్నమెంట్ ఆఫ్ ఇండియాను సెంట్రల్ ఎక్సైజ్ రిలీఫ్ ఇవ్వండి, ఇస్తేనే కొంటామన్న క్లాజ్ ఒకటి వుంది. They are not ambulances. They are Mobile Hospitals capable of taking even a surgery in the ambulances. రెండు లక్షల రూపాయలు మనం పెట్టి కొన్నటువంటి వ్యాన్ కాదు సర్. జీవోలో క్లియర్‌గా వుంది. జీవోలో రెండు మిలియన్ యూరోస్ పెట్టుబడి పెట్టామని ఆదేశాలు ఇచ్చారు. 2 million euros, not in Indian rupeesలో ఆ పెట్టుబడులు ఎలా పెట్టారు. మా డౌట్ క్లియర్‌గా వోక్స్ వ్యాగన్‌లో ....

( అంతరాయం )

జీవోలో 5 million eurosకి అనుమతి ఇస్తే in consideration of the proposal made by the Vox Wagon and after a detailed examintion, the Government of Andhra Pradesh has conveyed Vox Wagon vide letter dated so and so above to participate in the equity of the Project through APIIC wholly owned by Andhra Pradesh Undertaking. The equity will be to the tune of 5 million euros out of which 2 million euros will be released by APIIC immediately after confirmation from the Vox Wagon AG.

(INTERRUPTIONS)

MR. SPEAKER : That is enough. I called Venkata Reddy garu. అవునండీ, ప్రతిసారీ మాట్లాడుతూ అసలు విషయం చెప్పలేదు అంటారు ఏమిటి? అసలు విషయం ఏమిటి? విషయం అయిపోయిన తరువాత అసలు విషయం చెప్పలేదని అంటున్నారు. You can pass it on to the Minister.

శ్రీ చాడా వెంకట రెడ్డి : అధ్యక్షా, తెలుగుదేశం పార్టీ తొమ్మిది సంవత్సరములు అధికారంలో వుంది. వారు సుదీర్ఘంగా ప్రశ్నలు వేశారు. పదహారు మాసాల క్రితమే ఈ ప్రభుత్వం వచ్చింది. మంత్రి గారు కూడా సుదీర్ఘంగా సమాధానం ఇచ్చారు.

ఉ.11.30

అధ్యక్షా, వీళ్లు వేలు పెడితే వాళ్లు కాలు పెట్టారు. పరిస్థితి ఎలా వుందంటే ' మీ మూలంగా సమస్య వచ్చింది' అని వారంటారు. ' మీ మూలంగానే జరిగింది' అని వీరంటారు. ఏది ఏమయినప్పటికీ దీనికి సంబంధించి నేను కొన్ని ప్రశ్నలు వేయదలచుకున్నాను. మంత్రిగారి సమాధానం విన్న తరువాత రు. 11 కోట్ల డబ్బు వాపస్ యిస్తామనే గ్యారంటీ వచ్చినట్లుగా తెలిసింది. కరస్పాండెన్స్‌కు సంబంధించి, లావాదేవీలకు సంబంధించి, అవి జరిగిన తీరుతెన్నులు, అందులో అసలు దొంగ ఎవరనేది అడగదలచుకున్నాను. 1956 కంపెనీల చట్టంలోని 149వ విభాగం ప్రకారం ఒక ప్రైవేటు కంపెనీ ప్రారంభధృవపత్రం పొందుపరచవలసిన అవసరం లేదని మంత్రిగారు సమాధానం యిచ్చారు. ఏ ప్రాతిపదిక లేకుండా కంపెనీ అని ధృవీకరించే అవకాశం వుందా? సర్టిఫికేట్ లేకుండా ఎట్లా ధృవీకరిస్తారనేది ప్రశ్న. రెండు, వోక్స్‌వేగన్ ప్లాంట్ నెలకొల్పడానికి ఆ కంపెనీ మరియు రాష్ట్ర ప్రభుత్వం మధ్య ఎలాంటి ఒప్పందం కుదరలేదు అని ఆ కంపెనీ సిఇవో బెర్నాట్ స్పష్టం చేశారు. దీనిపైన సమాధానం ఏమిటి? మూడు – వోక్స్‌వేగన్ ప్రతినిధి డాక్టర్ షూస్టర్, భారతీయ కంపెనీ వశిష్ట వాహన్ ఈక్విటీ విడుదల చేయండని అభ్యర్థిస్తే , అధ్యయనం లేకుండా , నిబంధనలను పాటించకుండా ఎట్లా రిలీజ్ చేశారు? నాలుగు – వశిష్ట వాహన్ కంపెనీ ఎప్పుడు రిజిస్టర్ చేయబడిందో తెలియజేయండి. ఐదు – రు. 11 కోట్లు విడుదలలో భాగస్వాములైన ప్రధాన ప్రతినిధులు లేదా అధికారులపైన ఏరకమైన చర్యలు తీసుకున్నారు? లేదా డబ్బు వాపస్ వస్తుందన్నందున అవసరం లేదు అనుకుంటున్నారా? ఈ కుంభకోణంలో ప్రధాన పాత్రధారులైన జగదీష్ అలగ్‌రాజాను అరెస్ట్ చేయకుండా జర్మనీకి పంపించడం నిజమా? ఎందుకు ఇప్పటివరకు అరెస్ట్ చేయలేదు. వోక్స్‌వేగన్ యిప్పటికైనా వచ్చే అవకాశం వుందా? ఈవివరాలన్నీ తెలుపవలసిందిగా తమ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

డాక్టర్ జె. గీతారెడ్డి: అధ్యక్షా, గౌరవసభ్యులు కేశవ్ మాట్లాడుతూ.....

( తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి యింటరప్షన్స్ )

శ్రీ బొత్సా సత్యనారాయణ: అధ్యక్షా, వోక్స్‌వేగన్ కార్ల కంపెనీకి సంబంధించి కేశవ్‌గారు మాట్లాడినప్పుడు కొన్ని వాస్తవ విరుద్ధమైన ఆరోపణలు చేయడం జరిగింది. నోటీస్ చేసే చెప్పారు. దానికి సంబంధించి ఒకటి, రెండు వివరణలు చెప్పవలసిన అవసరం వుంది కాబట్టి తమ ద్వారా వారికి, ఈసభకు, ఈ రాష్ట్ర ప్రజలకు తెలియజేయవలసిన అవసరం వుంది కాబట్టి తెలియజేస్తున్నాను. ఈనాడు వోక్స్‌వేగన్ కార్ల కంపెనీ మీద ఈ రకంగా చర్చ జరగడం దురదృష్టకరం . ప్రతిష్టాత్మకమైన కార్ల కంపెనీ ఆంధ్ర రాష్ట్రానికి రావాలని, తద్వారా ఈ రాష్ట్రంలోని నిరుద్యోగ సమస్య కొంతవరకు తగ్గాలనే వుద్దేశంతో పెట్టుబడులను ఆహ్వానించి, ఈ రాష్ట్రాన్ని ఆటోమొబైల్ రంగంలో మేటిగా తీర్చిదిద్దాలని అప్పటి ప్రభుత్వం, ఇప్పుడు రాజశేఖరరెడ్డి గారి నాయకత్వంలోని ఈ ప్రభుత్వం ఆలోచన చేసిన విషయం అందరికీ తెలుసు. వారికి తెలుసు. ఇప్పటికే ప్రభుత్వం ప్రతిపక్షాల కోరిక మేరకు అయితేనేమి, దాని తాలూకు వాస్తవాలను నిర్ధారించడానికి సిబిఐ ఎంక్వయిరీ కూడా వేయడం జరిగింది. స్టాట్యుటరీగా లోకాయుక్త ఎంక్వయిరీ కూడా జరుగుతున్న విషయం తమకు తెలుసు. ఈ సందర్భంలో వారు అడిగిన దానికి వివరణ యిచ్చినా, వాస్తవాలు తెలియజేసినా, ఈ ప్రభావం ఎంక్వయిరీల మీద పడుతుందనే విషయం తెలియజేస్తున్నాను. వారు మాట్లాడుతూ చరిత్ర అంతా చెప్పారు. చాలా విషయాలు తెలియజేశారు. మంత్రిగారు కొన్నింటిని, వాస్తవమైన వాటిని సమర్థించారు. కొన్ని వాస్తవం కాని విషయాలను కాదని చెప్పారు. కేశవ్‌గారు అడిగినప్పుడు అశోక్ జైన్ గారికి, అలగ్‌రాజాకు సంబంధాలు వున్న విషయం, వారు వ్యాపార భాగస్వాములనే విషయం వారు చెప్పడం జరిగింది. అధ్యక్షా, తమద్వారా వారిని అడుగుతున్నాను. వారి నాయకుడు చంద్రబాబు నాయుడు గారు పలు సందర్భాలలో ఈ రాష్ట్రంలో మాట్లాడినప్పుడు గాని, మా జిల్లాలో పర్యటించినప్పుడు గాని ' వోక్స్‌వేగన్ కార్ల కంపెనీని మేము ఈ రాష్ట్రంలో తీసుకురావడానికి ప్రయత్నిస్తూ వుంటే మీ ప్రాంతపు మంత్రి అశ్రద్ధ చేస్తున్నారు' అని , ' పరిశ్రమను తీసుకురావడం కోసం మేము వాళ్లను అల్లుళ్ల మాదిరి చేసుకొని వారికి సత్కారాలు

చేశాము' అని చెప్పడం జరిగింది. అంతే కాకుండా ఎవరికి యిచ్చారో నాకయితే తెలియదు గాని అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు తమ ఇంటికి చాలా ముఖ్యమైన కొంతమందిని మాత్రమే పిలిచి ఆతిథ్యం యిచ్చేవారని, విందులు, వినోదాలు చేసేవారని, అందరికీ చేయరని అప్పట్లో అనుకునేవారు. నాకయితే వాస్తవాలు తెలియవు. ఆ మాటలు తమకు తెలియజేస్తున్నాను. అటువంటి సందర్భాలలో ఘాస్టర్ అనేవ్యక్తికి వారి యింటిలో విందు యిచ్చి, కారు దగ్గరకు తీసుకువచ్చి డోర్ తీసి అప్పటి ముఖ్యమంత్రి కూర్చోబెట్టినప్పుడు కొన్ని ప్రశ్నలు వస్తాయి. వారి యింపార్టెన్స్ ఏమిటనేది, వారికి వున్న ప్రాధాన్యత ఏమిటనేది ఆలోచించవలసిన అవసరం వుంది. ఆరోజే వారు తప్పు చేస్తారని, వారి ప్రభుత్వాన్ని ఛీట్ చేస్తారని, మోసం చేస్తారని తెలిసి వుంటే ఆనాడు చంద్రబాబునాయుడు గారు వారికి విందులు ఎందుకు యిచ్చారని ఈ సందర్భంగా అడుగుతున్నాను. అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారికి దేశంలో, విదేశాల్లో ప్రాముఖ్యత వుండేది. బిల్‌గేట్స్‌తో, బిల్ క్లింటన్‌తో వారికి పరిచయాలున్నాయి. అందువల్ల చంద్రబాబునాయుడు గారికి సంబంధించినంతవరకు, వారిని కొంతవరకు నమ్మవలసి వచ్చింది. అశోక్ జైన్ గురించి వారు మాట్లాడుతున్నారు. అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు ఘాస్టర్‌తో కాకుండా ప్రత్యక్షంగా అశోక్‌జైన్‌తో ఉత్తర ప్రత్యుత్తరాలు జరిపిన విషయం అందరికీ తెలుసు. పెద్దలు రామకృష్ణుడు గారికి, విద్యాధరరావు గారికి విషయాలన్నీ తెలుసు. ఏసందర్భంగా వారితో ఉత్తరప్రత్యుత్తరాలు జరిపారనేది తెలుపవలసిన అవసరం వున్నది. అంతేకాకుండా ఎపి టూరిజం బోర్డ్ ముఖ్యమంత్రి అధ్యక్షతన వుంటుంది. స్టేట్ టూరిజం బోర్డ్‌కు ఆయనను – అశోక్ జైన్‌ను – డైరెక్టర్‌గా నియమించిన విషయం ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. ఆయనను డైరెక్టర్‌గా చేసినప్పుడు వారితో మీకున్న పరిచయాలు, మీకున్న సంబంధాలు అన్నీ మామీద ఆపాదించడం వాస్తవవిరుద్ధమని మీ అందరికి మనవి చేసన్నా ను.

( తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి యింటరప్షన్స్ )

మాకు అలగ్‌రాజాతో సన్నిహిత సంబంధ బాంధవ్యాలు , భాగస్వామ్యం వున్నాయని వారు అంటున్నారు. వారిని ఆలోచించవలసిందిగా కోరుతున్నాను. ఈ రాష్ట్రంలో 2003 సంవత్సరంలో పార్ట్‌నర్ సమిట్ జరుగుతున్నప్పుడు , ఈ రాష్ట్రంలో కేత్‌కాల్ కంపెనీని తీసుకురావాలనుకున్నప్పుడు, ఆనాడు అలగ్‌రాజా అందులో పార్టనర్‌గా వున్నారు. అప్పటి ముఖ్యమంత్రితో ఆయనకున్న పరిచయాలు, ఆయనతో దిగిన ఫోటోస్, ఆయనతో వున్న ఎవిడెన్సులు మా దగ్గర వున్నాయి.

( తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి యింటరప్షన్స్ )

మీరు మాట్లాడినప్పుడు మేము ఒపికగా విన్నాము. వాస్తవాలను మీరు కూడా వినండి. మీ చరిత్ర చెబుతున్నాను, వినండి. గాభరా ఎందుకు పడతారు?

( ఇంటరప్షన్స్ )

మిష్టర్ స్పీకర్: ( బొత్సాసత్యనారాయణను వుద్దేశించి) మీరు పర్సనల్ ఎక్స్‌ప్లనేషన్ యిస్తున్నారు. ఛెయిర్‌ను అడ్రెస్ చేయండి మంత్రిగారూ.

శ్రీ బొత్సా సత్యనారాయణ: వారేఅలగ్‌రాజా గురించి చెప్పారు. దయాకర్ కార్స్‌కు రు. 50 లక్షలు అప్పుగా తీసుకున్న దాన్ని తిరిగి చెల్లించారట. ఎప్పటినుండి అలగ్‌రాజా అనే వ్యక్తితో వారికి ప్రత్యక్ష పరిచయాలు వున్నాయి? ఎవరెవరితో పార్ట్‌నర్ షిప్స్ వున్నాయి అనేది కూడా ఆలోచన చేయవ లసిన అవసరం వుంది. మీరు కాదు, మీ నాయకుడు మా ప్రాంతాలు తిరిగినప్పుడు చెప్పారు.

ఉ 11.40

ఆయనే చెప్పాడు. ఆయనే అవ్వాళ వోక్స్ వ్యాగన్‌లో కోట్ల రూపాయలు తినేసారు. విచారణ వేయమనండి. కోర్టులో వేయించండి అని చెబితే ప్రజలు ఏమి చేశారు అన్నది ఇక్కడ ఉన్న మీ శాసన సభ్యులను అడగండి. ఛీ కొట్టి, మీరు కాదా అని చెప్పిన పరిస్థితి. మీ శాసన సభ్యులను అడగండి. వారు అప్పుడు అక్కడే ఉన్నారు. అంతే కాదు. ఎన్నో కార్యక్రమాల మీద వారి

పైన ఆరోపణలు వచ్చాయి. వారి మీద ఆరోపణలు వస్తే, అప్పుడున్న ముఖ్యమంత్రి గారి పైన ఆరోపణలు వస్తే ఒక్క దానికైనా ఎంక్వయిరీ వేశారా? గుండె మీద చెయ్యి వేసుకుని చెప్పమనండి. మా ప్రభుత్వంలో ఎక్కడైనా చిన్న ఆరోపణ వస్తే మేమే అడిగాము. అయ్యా ముఖ్యమంత్రి గారూ మీకు కూడా మచ్చ వస్తుంది కాబట్టి దాని పైన ఎంక్వయిరీ వేయమని చెప్పి మేము కోరిన మీద ఎంక్వయిరీ వేశారు. మీరు మద్యం ముడుపుల కేసులో ఆరోపణ వస్తే సుప్రీం కోర్టుకు వెళ్లి స్టే తెచ్చుకున్నారు. దాని మీద ఎంక్వయిరీ చేయడానికి ఎందుకు ముందుకు రాలేదు. ఈ రోజు కూడా చిత్తశుద్ధి ఉంటే మీరు వాటి మీద ఎంక్వయిరీకి సిద్ధమా?

(తెలుగు దేశం పార్టీ శాసన సభ్యుల నుంచి అంతరాయం)

మీకు చిత్తశుద్ధి ఉంటే దయచేసి ఆలోచన చేయండి. ఇదే పక్క రాష్ట్రాలలో జరిగితే మీకు తెలుసు --

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:- మినిస్టర్ గారూ మీరు పూర్తి చేయండి.

శ్రీ బొత్సా సత్యనారాయణ:- అధ్యక్షా, ఒకసారి ఆలోచన చేయమని కోరుతున్నాను. ఇదే మన పక్క రాష్ట్రాలలో జరిగితే

(ఇదేమిటి సార్ అంటూ తెలుగు దేశం పార్టీ శాసన సభ్యులు తమ తమ స్థానాలను వదిలి ముందుకు వచ్చారు)

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:- మినిస్టర్ గారు మీరు పూర్తి చేయండి.

శ్రీ బొత్సా సత్యనారాయణ:- అధ్యక్షా, హౌస్ ఆర్డర్‌లో లేదు. వారు మాట్లాడినప్పుడు మేము విన్నాము. మా మాట కూడా వినాలి కదా?

(అంతరాయం)

పెద్ద పెద్ద ఊరేగింపులు చేశారు. దయచేసి ఏమి జరుగుతోందో చెప్పాలి కదా? వారిని ఎంక్వయిరీ వేసుకుని తప్పు లేదు అని నిరూపించుకోమనండి. వారు ఇవ్వాళ చెబుతున్నారు. నేను ఒక చిన్న ఉదాహరణ చెబుతాను. లోక్‌సత్తా, జయప్రకాష్ నారాయణ్ గారు ఒక మాట చెప్పారు. ఇది ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో జరిగింది. ఇదే పక్క రాష్ట్రంలో అయితే ఒక పరిశ్రమ వచ్చిందంటే పార్టీలతో నిమిత్తం లేకుండా అందరూ కలసి కట్టుగా ఆ ఇండస్ట్రీ రావడానికి కలసి పని చేస్తారు. మీరు కూడా కలసి పని చేయండి అని సలహా ఇచ్చిన విషయం గుర్తు చేస్తున్నాను.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:- ప్లీజ్ టేక్ యువర్ సీట్స్. మినిస్టర్ గారూ మీరూ కూర్చోండి. మీరు వన్ మినిట్ కూర్చోండి.

శ్రీ బొత్సా సత్యనారాయణ:- అధ్యక్షా, నేను ఆరోపణలు చేయడం లేదు. వాస్తవాలను చెప్పాను.

మిస్టర్ స్పీకర్:- వన్ మినిట్ మీరు కూర్చోండి.

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, ప్రజలలో సంచలనం కలిగించిన ఒక సమస్య పైన గౌరవనీయులు మిత్రులు ప్రశ్న వేయడం ఆ శాఖా మంత్రిణి గీతా రెడ్డి గారు సమాధానం చెప్పే ప్రయత్నం చేస్తున్నారు. తమరు ఒకసారి ఆలోచించండి. బ్యాక్‌గ్రౌండ్ కూడా చెప్పాలంటే మేము ఎవరమూ అభ్యంతరం చెప్పలేదు. సావధానంగా విన్నాము. అలాగే గీతారెడ్డి గారు చెప్పినా, లేదా బొత్సా సత్యనారాయణ మంత్రి గారు చెప్పినా సరే. ఒక లేఖ పంపించి ఆరోపణ చేశారు. ఆ లేఖను కూడా తప్పు పట్టడం లేదు. మీరు ఆరోపణ చేసినప్పుడు కూడా సైలెంట్‌గా కూర్చున్నాము. కానీ సత్యనారాయణ గారు మాట్లాడేప్పుడు మీకు ఇంత ఓపిక లేకపోతే ఎలా?

(అంతరాయం)

నేను అదే చెబుతున్నాను. దయచేసి సభను గౌరవప్రదంగా నడుపుకోవడానికి ప్రయత్నించండి. దోహదపడండి. మీ రన్నింగ్ కామెంటరీ కొంచెం సేపు ఆపేయండి. దీనిలో ఒక విషయం ఓక్స్ వ్యాగన్ రావాలన్న భావన గతంలో ఉన్న ప్రభుత్వానికి కాని ఈ ప్రభుత్వానికి కానీ ఉంది. రప్పించడం కోసం ప్రయత్నాలు చేస్తూ వచ్చారు. దీనిలో తేడా ఏమీ లేదు. అధ్యక్షా, నేను అన్ని వివరాలలోకి వెళ్లను. చెప్పిందే చెబితే చర్విత చరణం అవుతుంది. 5.9.2003 న మినిస్టర్ ఫర్ మేజర్ ఇండస్ట్రీస్, విద్యాధర రావు గారు ఒక ఉత్తరం రాశారు. అది చదివి వినిపిస్తాను. దీనిలో కంప్లీట్‌గా మనకు అర్థం అవుతుంది.

Dear Mr. Schuster,

It was indeed a pleasure for me and my colleague Minister, Mr. Ramakrishnudu to meet you again in Germany and to discuss Volks Wagen plants for India with you and your colleagues in Volks Wagen. I would, also, like to thank you for the excellent hospitality extended to us during our visit. దానిని మేము తప్పు అనుకోవడం లేదు.

(Interruptions)

నేను తప్పు అనుకోవడం లేదు. జనార్ధన్ రెడ్డి గారూ కొంచెం సేపు సైలెంట్‌గా ఉంటే సభ సజావుగా జరుగుతుంది. దానిలో తప్పు లేదు. నేను ముందే మా వాళ్లకు కూడా చెప్పాను. మీ రన్నింగ్ కామెంటరీ భరించలేక మిమ్ములను కూడా రెక్వెస్ట్ చేస్తున్నాను. కొంచెం ఓపిక పట్టమని చెబుతున్నాను. కాబట్టి హాస్పిటాలిటీ ఇచ్చారంటే నేను తప్పుగా అనుకోవడం లేదు. ఎవరింటికి అయినా వెళ్లినా మంచినీళ్లు ఇచ్చినప్పుడు Thank you అంటాము. అలాగే ఒక దేశం వెళ్లి వచ్చిన తరువాత వారి హాస్పిటాలిటీ పొందిన తరువాత ఈ మాట వాడడం లో దానికి విపరీత అర్థాలు అక్కరలేదు. Since our return we have briefed about our discussions to locate Volks Wagen passenger cars and commercial vehicles projects in Andhra Pradesh to the Hon'ble Chief Minister who has once again reiterated his full support for the project. Sir, as a token of our interest దయచేసి తమరు కూడా వినాలి అధ్యక్షా. as a token of our interest to bring Volks Wagen to our State and to demonstrate our co-operation the Government of Andhra Pradesh is pleased to confirm an order for 50 Nos. ambulances built on Volks Wagen LT 45 chasis. This is the initial requirement and I am sure as a first fleet joint service more and regular requirements will emerge. The Department felt that the Government of Andhra Pradesh has been advised to initiate the order process in this regard. I have asked for quotations and mode of servicing from Ashok Jain. I shall now look forward to a formal confirmation of Volks Wagen decision to locate your passenger cars and commercial vehicles projects in Andhra Pradesh so that we can activate necessary procedures to provide you the support, incentives and co-operation as we have discussed. I am also sending the detailsl of various shipping companies about transit of ships between Siopolo in Brazil and Visakhapatnam. ఈ ఉత్తరంలో ఉన్న సారాంశం ఏమిటి?

శ్రీ పి. కేశవ్:- అది వోక్స్ వ్యాగన్‌కు రాసిందా, వశిష్టకు రాసిందా?

శ్రీ కె. రోశయ్య:– కేశవ్ గారూ  నేను ఇందాకటి నుంచీ మనవి చేస్తున్నాను.  మీరు మాట్లాడుతుంటే మీ నెరేషన్ అంతా కూడా విన్నాము.  దయచేసి ఓపిక తెచ్చుకోండి.  నాలుగు నిముషాలు వినండి.  మేము చాలా ఓపికగా విన్నాం.

శ్రీ పి. కేశవ్:– చిన్న రిక్వెస్ట్.  అది వోక్స్ వ్యాగన్‌కు రాసిందా? వశిష్టకు రాసిందా?

శ్రీ కె. రోశయ్య:– వోక్స్ వ్యాగన్‌కు కాదు.  వశిష్టకు కాదు.  షూస్టర్‌కి రాసింది.

శ్రీ పి. కేశవ్:– ఎవరతను?

శ్రీ కె. రోశయ్య:– ఎవరా? మీకు ఫ్రెండ్‌గా ఉన్నతను, ఆ రోజు ఇండియా రిప్రజెంటేటివ్ అని వోక్స్ వ్యాగన్ కంపెనీ నుంచి ఇండియా రిప్రజెంటేటివ్ అని మీరు ఉత్తరం లేకుండా స్నేహం చేసి భుజం, భుజం కలుపుకుని  తిరిగినాయన.

(అంతరాయం)

నేను ఒక్కటే మనవి చేస్తున్నాను.  ఎప్పుడైతే విషయం లేదో గోల చేయడానికి ప్రయత్నం చేస్తుంటారు.  ఎప్పుడైతే తప్పు జరిగింది అని తెలిసినా, బండారం బయటపడుతుంది అని తెలిసినా ఇలా గోల చేసే ప్రయత్నం చేస్తున్నారు. అడ్డుకోవాలని ప్రయత్నం చేస్తారు.  తప్పు లేకుండా ఉంటే లేక సౌండ్ ఆర్గ్యుమెంట్ ఉంటే దయచేసి వినండి.  కూర్చోండి. ఓపికగా వినండి.
ఉ.11.50

అధ్యక్షా, నేను ఒకటే మనవి చేస్తున్నాను. ఆరోజున వోక్స్‌వేగన్  కంపెనీ నుండి‘   మీరు అంబులెన్స్ తీసుకోండి’ అని వారు కోరడం గాని మరొకటి గాని లేకుండానే యాజ్ ఎ గెశ్చర్, మా కోఆపరేషన్ యిలా వుంటుందని చెప్పి ఒక్కొక్క అంబులెన్స్ రు.50 లక్షల చొప్పున 50 అంబులెన్సులు  కొనడానికి జీవో యిచ్చారు అధ్యక్షా.  ఈమధ్య సత్యం కంప్యూటర్స్ తరఫున 23 అంబులెన్స్‌లు పెట్టి, ఎమర్జెన్సీ కాల్ చేయండి , మేము అంబులెన్స్ పంపుతాము అని 108 నెంబర్ కూడా యిచ్చారు.  ఆ ఫంక్షన్‌లో నేను కూడా పార్టిసిపేట్ చేశాను.  అప్పుడు అంబులెన్స్ చూసే అవకాశం కలిగింది.  ఫస్ట్ ఎయిడ్‌కు కావలసిన ఫుల్ ఎక్విప్‌మెంట్ అందులో వుంది.  వారిని ఎంతయిందండీ అని అడుగుతే రు. 7 లక్షల నుండి రు. 8 లక్షలవరకు అయినట్లుగా చెప్పారు.  హైదరాబాద్ నగరానికే కాకుండా రాష్ట్రం మొత్తానికి  విస్తరింపజేయడానికి ట్రస్ట్ తరఫున ఆయన ప్రయత్నిస్తున్నారు.  మీరు ఒక్కొక్కటి రు. 50 లక్షలు పెట్టి కొనమని వారు అడగలేదు అధ్యక్షా.  దయచేసి అర్థం చేసుకోండి.  వోక్స్ వేగన్ కంపెనీ వారు తమ అంబులెన్స్‌ను కొనవలసిందిగా ఎక్కడయినా అడిగివుంటే దాన్ని అంగీకరించవచ్చు.  కానీ మీరు కూడా సదుద్దేశంతో చేసి వుండవచ్చు. దురుద్దేశాన్ని నేను ఆపాదించడం లేదు.  కంపెనీ వస్తుందని, యిన్సెంటివ్ యివ్వాలని, ప్రోత్సాహం యివ్వాలని చెప్పిఒక్కొక్క అంబులెన్స్‌ను రు. 50 లక్షల చొప్పున ఫస్ట్ ఫేజ్‌లో 50 అంబులెన్స్‌లు  ఆర్డర్ చేసివుండవచ్చు.  రెండవది, హెల్త్ డిపార్ట్‌మెంట్‌ను అడిగామని, ఇక ఆర్డర్స్ ఫ్లో అవుతూ వుంటాయని మీరు లెటర్ వ్రాశారు.  అది సబబేనా?  షూస్టర్ అనే వ్యక్తి, –  ఈ పేరు నాకు నోరుతిరిగి చావడంలే – ఇండియాలో మా రిప్రజెంటేటివ్ అని  వోక్స్‌వేగన్ కంపెనీ రిటెన్‌గా  రాష్ట్ర ప్రభుత్వానికి తెలియపరచిన తరువాత అతను యిండియా రిప్రజెంటేటివ్‌గా ఈ డబ్బును వోక్స్ వేగన్‌లో ఈక్విటీ క్రింద పెట్టండని చెప్పిన తరువాత చేసిన పని తప్పని అంటున్నారా?

( వశిష్ట వాహన విషయం చెప్పండంటూ టిడిపి సభ్యుల నుండి కామెంట్స్ )

డబ్బు అక్కడే కదా పెట్టింది.

( శ్రీ పి. కేశవ్ నుండి యింటరప్షన్స్ )

అది కూడా మాట్లాడదామండీ. వశిష్ట వాహన కంపెనీలో పెట్టమని ఇండియాయొక్క అథారిటేటివ్ రిప్రజెంటేటివ్‌గా వున్న వ్యక్తి, అతను డబ్బు పెట్టాడు. కంపెనీ వారు మొన్న ఎందుకు వచ్చారు అధ్యక్షా? 'మా రిప్రజెంటేటివ్‌గా మేము అపాయింట్ చేసిన వ్యక్తి ఇందులో మోసం చేశారు' అన్నారు. ఇక్కడే కాదు, అక్కడెక్కడో కూడా మోసం చేశారట.

శ్రీ పి. కేశవ్: వోక్స్ వేగన్ పేరుతో కాకుండా వశిష్టవాహన పేరుతో ఎందుకు యిచ్చారు?

శ్రీ కె. రోశయ్య: మహానుభావా, ఏమీ లేకుండానే ఈ ఉత్తరం వ్రాశారా? రాష్ట్రాన్నే ధారాదత్తం చేయడానికి ఏ ఆధారంతో వెళ్లారు.

( శ్రీ ఇ. దయాకరరావు నుండి యింటరప్షన్స్ )

నేను ప్రతిరోజు చూస్తున్నాను. దయాకరరావు సభా కార్యక్రమాలను సాఫీగా జరగనీయడంలేదు.

శ్రీ ఇ. దయాకరరావు: మీరే రెచ్చగొడుతున్నారు.

శ్రీ కె. రోశయ్య: మీ యిష్టం వచ్చినట్లు నోటికి హద్దు అదుపు లేకుండా ఎవరినిబడితే వారిని మీరు యిష్టం వచ్చినట్లు మాట్లాడుతూ వుంటే జవాబుచెప్పనక్కరలేదా?

( తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి యింటరప్షన్స్ )

మిస్టర్ స్పీకర్: వారిని పూర్తి చేయనీయండి.

శ్రీ కె. రోశయ్య: కేశవ్‌గారు దయచేసి ఒక్కసారి వినండి. జీవోలో ఏమి వుంది అధ్యక్షా? వోక్స్ వేగన్ ఆర్ ఇట్స్ నామినేటెడ్ ఇండియన్ కంపెనీ అని వుంది. దయచేసి అర్థంచేసుకోవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ నాయని నరసింహా రెడ్డి (ముషీరాబాద్ ): అధ్యక్షా, పాయింట్ ఆఫ్ ఆర్డర్.

మిస్టర్‌స్పీకర్: వారు రిప్లయ్ మధ్యలో వున్నారు. మీ ఆవేదన నాకు అర్థమయింది. మీరు కూర్చోండి. I will come back to you .

శ్రీ నాయని నరసింహారెడ్డి: నా మొర కూడా వినండి. కాంగ్రెస్, తెలుగుదేశం ఎప్పుడూ వీరి పోట్లాటలేనా?

మిస్టర్ స్పీకర్: ఇది త్వరగా పూర్తి చేసుకొని నెక్స్ట్ ఐటంకు పోదాము. మీరు కూర్చోండి. నరసింహారెడ్డిగారూ, మీ ఆవేదన అర్థం అయింది. రిప్లయ్ తరువాత సబ్జెక్ట్ క్లోజ్ అవుతుంది. ఫైనాన్స్ మినిస్టర్ గారూ, మాట్లాడండి.

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, కేశవ్ ప్రత్యేకంగా జీవోను రిఫర్ చేశారు కనుక చెబుతున్నాను. జీవోలో ' వోక్స్ వేగన్ ఆర్ ఇట్స్ నామినేటెడ్ యిండియన్ కంపెనీ' అని వుంది.

శ్రీ పి. కేశవ్: మొత్తం మూడవ పేరగ్రాఫ్ చదవండి.

శ్రీ కె. రోశయ్య: మొత్తం చదువుతానని అనడంలేదు. నేను తమకు మనవి చేసేది ఏమంటే ఒక్కొక్క అంబులెన్స్‌కు రు.50 లక్షల చొప్పున .....

( తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి యింటరప్షన్స్ )

మీరు చదవమన్న పుస్తకాలన్నీ చదవడానికి కాదు నేను వుంది. నాకు ఏది రిలవెంట్ అవుతే అది చదవడానికి నేను వున్నాను. మీకు రిలవెంట్ అనుకుంటే మీరు మాట్లాడేటప్పుడు చదవండి.

శ్రీ పి. కేశవ్: విషయాలన్నీ ప్రజలకు కూడా తెలియాలి.

శ్రీ కె. రోశయ్య: ప్రజలకు అంతా తెలుసు. ప్రజలకు తెలియబట్టే ఎవరిని ఎక్కడ కూర్చోబెట్టాలో అక్కడ కూర్చోబెట్టారు.

శ్రీ పి. కేశవ్: మీరు చాలా కాలం బైటే వున్నారు. అది గుర్తుంచుకోండి.

శ్రీ కె. రోశయ్య: మీరు త్వరపడుతున్నారు మిత్రమా.

మిష్టర్ స్పీకర్: ఒక సజషన్. మంత్రిగారూ, మైక్ లేకుండా మాట్లాడితే కైండ్లీ యిగ్నోర్.

శ్రీ కె. రోశయ్య: జీవోయంయస్ నంబర్ 1, డేటెడ్ 02.01.2004 అధ్యక్షా. నవంబర్ 14, 2003 నాడు శాసనసభ రద్దయింది. శాసనసభ రద్దయిన తరువాత ఏ ప్రభుత్వం వున్నప్పటికీ రాజ్యాంగంలో స్పష్టంగా ' కేర్ టేకర్' అనకపోయినప్పటికీ, దేశం మొత్తం మీద వున్న సాంప్రదాయం మనం చూస్తున్నాము. శాసనసభను రద్దు చేసినతరువాత లేదా మంత్రివర్గం రాజీనామా చేసిన తరువాత మరొక మంత్రివర్గం ఏర్పాటయ్యేవరకు వుండే మంత్రివర్గం ఆపద్ధర్మం అన్నా అనకపోయినా మేజర్ డెసిషన్స్ తీసుకోరు అధ్యక్షా. ఇది సాంప్రదాయం . వారు విధానపరమైన నిర్ణయాలు తీసుకోరు. అటువంటిది 02.01.04 నాడు జీవోను యిస్యూ చేయడం జరిగింది. అది సబబేనా? నేను ఏమంటున్నానంటే శాసనసభ రద్దయిన తరువాత విధానపరమైన నిర్ణయాలు తీసుకునే సావకాశం లేని ఒక ప్రభుత్వం చాలా మేజర్ నిర్ణయాలు తీసుకుంది అధ్యక్షా. వోక్స్‌వేగన్‌కు సంబంధించినంతవరకు 50 అంబులెన్సులు ఖరీదు చేయడమే కాకుండా ఐయంజీ భారత్ అనే సంస్థకు శాసనసభ రద్దయిన తరువాతే మొదట 450 ఎకరాలు, తరువాత మరొక 400 ఎకరాలు, మొత్తం 850 ఎకరాలు కారుచౌకగా ఎకరం రు. 50 వేల చొప్పున కోట్లరూపాయల విలువైన భూమిని జీవో యిస్యూ చేసి ధారాదత్తం చేశారు. ఇలాంటి పరిస్థితుల్లో ఈనాడు ఈ ప్రభుత్వం మీద మీరు ఆరోపణలు చేయడానికి ఆస్కారంలేదు. ప్రజల మనసులను రెచ్చగొట్టడానికి చేస్తున్నారు. ఏదో జరిగిపోయిందనుకోవడం పొరబాటు. ఏమీ జరగలేదు. రు. 11 కోట్ల 67 లక్షలు వోక్స్‌వేగన్ కంపెనీలో పెడితే , అది తప్పు, అది కూడా బోగస్ అనే భావన వచ్చిన తరువాత అశోక్ జైన్ కానీయండి, అలగ్‌రాజా కానీయండి, మరొకరు కానీయండి , వారంతా అంతకుముందునుండి వున్నవారు. విద్యాధరరావు గారు అతనితో వివరాలు మాట్లాడారు. ఎపి టూరిస్ట్ డెవలప్‌మెంట్ బోర్డులో వారు డైరెక్టర్. ఆయన మన స్టేట్ వాడు కాదు, మీకెవరికీ తెలిసిన వాడు కాదు. మేము వచ్చిన తరువాత మాకు పరిచయమైన మోసకారి అనుకుంటే ఎపి టూరిజం బోర్డ్ డైరెక్టర్‌గా ఎలా వచ్చాడో చెప్పండి? కనుక కొంచెం ఆలోచించి ఆరోపణలు చేయండి. అశోక్‌జైన్ ఏదో మీకు తెలియనట్లు, మేమేదో పట్టుకువచ్చినట్లు ఆరోపణలు చేయడం న్యాయం కాదు. నేను చివరిగా ఒకటి మనవి చేస్తున్నాను. ఈప్రభుత్వానికి, గత

ప్రభుత్వానికి వున్న తేడా ఏమంటే గతంలో వోక్స్‌వేగన్ పైన శాసనసభలో చర్చ జరిగింది. బయట కూడా ఆరోపణలు వచ్చాయి. వీటిని అంగీకరించే ధైర్యం ఆరోజు వుందా?
మ.12.00

విచారణకు అంగీకరించారా? మేము, అంటే రాజశేఖర్‌రెడ్డిగారు ముఖ్యమంత్రి అయిన తరువాత, ఈ ప్రభుత్వంపైన ఆరోపణలు రాగానే మంత్రి తనకు తానుగా వెళ్లి, సార్, నన్ను తొలగించండి అని అడగడమే కాకుండా, సిబిఐకి ఎంక్వయిరీ కోసం అప్పగించండి అని కోరినటువంటి మంత్రి......

(అధికార పక్షం నుండి హర్షాతిరేకం )

ముఖ్యమంత్రిగారు కూడా సిబిఐ ఎంక్వయిరీకి ఆర్డర్ వేశారు. నేను ఎందుకు మనవి చేస్తున్నాను అంటే నిజాయితీగా ఉండాలి. నిజాయితీగా ఉన్నప్పుడు ఎక్కడ పొరపాటు జరిగినా, ఆ పొరపాటును తొలగించి సరిదిద్దుకొందామనే ఉద్దేశ్యంతో సిబిఐ ఎంక్వయిరీ వేశారు. అంతేకాని ఏదో తప్పు చేశామని, పొరపాటు చేశామని కాదు. సార్, వాళ్లు తొమ్మిదేళ్లు పరిపాలన చేశారు. ఎన్ని ఎంక్వయిరీలకు ఒప్పుకున్నారు అధ్యక్షా. తొమ్మిదేళ్లల్లో ఎప్పుడైనా ...కోర్టు చెప్పితే ఒక కేసు. దానిని కూడా అడ్డగించి మేనేజ్ చేసుకున్నటువంటి వారు .......

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం )

నేను ఒకటే మనవి చేస్తున్నాను. నేడు ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న తెలుగుదేశం పార్టీ వారు ఆరోపణ చేసే ఆస్కారం లేనటువంటి స్పష్టమైన సందర్భంలో, కేవలం బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారు. ఈ బురద మా మీద కాదు, మీ మీద కూడా పడుతుంది. అది ఒకటి. రెండవది, కార్ల ఫ్యాక్టరీ రాకుండా అడ్డు పడే ప్రయత్నం చేస్తున్నారు. అది సరైనటువంటి ధోరణి కూడా కాదు. నేను మనవి చేస్తున్నాను, నిర్ణయాత్మకంగా మీరు ఏదైనా సూచన ఉంటే చేయండి, ప్రభుత్వం వినడానికి తయారుగా ఉంది. ఇందాకే నీటిపారుదల గురించి కూడా వచ్చింది. ఇది సందర్భం కాదు కాని ఒకటి చెపుతాను...........

(తెలుగుదేశం పార్టీ నుండి అంతరాయం, అభ్యంతరం )

ఇదెక్కడి పద్ధతి సార్? అధ్యక్షా, ఈ రాష్ట్ర ప్రభుత్వానికి రాష్ట్ర ప్రయోజనాలు ప్రధానం. మేము ఈ మంచి పరిపాలన అందిస్తూ, రాష్ట్ర ప్రయోజనాలను జాగ్రత్తగా చూస్తూ, అభివృద్ధి పరిచే ప్రయత్నంలో తెలిసో, తెలియకో ఎక్కడైనా పొరపాటు ఉంది అని ఆరోపణ వచ్చినపుడు ధైర్యంగా విచారణకు అంగీకరిస్తున్నాము. సరిదిద్దుకుంటాము పొరపాటు ఉంది అని అంటే. పొరపాటు లేకపోతే అది ప్రజలకు తెలుస్తుంది. ఆ రకమైన నడక సాగిస్తున్నాము. కప్పిపుచ్చుకునే ప్రయత్నం కాని, నెట్టివేయాలని గాని చూడటం లేదు మాకు సంఖ్యా బలం ఉంది కదా అని. సార్, ప్రధాన ప్రతిపక్షానికి బహుశా 45, 46 సీట్లు ఉన్నాయి. గతంలో ప్రతిపక్షంలో కాంగ్రెస్‌కు 90 సీట్లున్నాయి....

(26 సీట్లు కూడా ఉన్నాయని తెలుగుదేశం పార్టీ సభ్యులు అనసాగారు)

ఆ రకంగా లెక్కలు చెప్పడం లేదు. మీరు 46 కదా, మీ మాట ఎందుకు వినాలి అని కాదు .......

(26 సీట్ల సంగతి చెప్పండి అని తిరిగి తెలుగుదేశం పార్టీకి చెందిన గౌ.సభ్యులు అనసాగారు. ఈ దశలో తె.రా.స.కు చెందిన శ్రీ ఎన్.నర్సింహరెడ్డి, శ్రీ టి. పద్మారావులు తెలుగుదేశం, కాంగ్రెస్ పార్టీలే మాట్లాడుకుంటే ఇక సభలో మేమెందుకు అంటూ అంతరాయం కల్గించసాగారు)

26 సీట్లు ఉన్న మాట నిజమే. ఆ సంగతి నేను చెప్పలేదు. 90 మంది ఉన్న సంగతి చెప్పాను.....

(తెరాస పార్టీకి చెందిన సభ్యుల నుండి అంతరాయం )

మిస్టర్ స్పీకర్ : చర్చ పూర్తయిపోతున్నదండీ. We are closing the issue now. Please take your seats.

శ్రీ కె.రోశయ్య : అధ్యక్షా, సంఖ్యా బలంతో ఎదుటి వారి నోళ్లు మూయించాలని కాని, నెట్టుకొని పోవాలని కాని ప్రయత్నం చేయడం లేదు. ప్రజాస్వామ్యబద్ధంగా ఒక మంచి పరిపాలన ఇచ్చేదానికి, ఆ పరిపాలన అందించే సమయంలో ఎక్కడైనా లోపాలుంటే, మేము విచారణకు కూడా ఆదేశించి, తెలుసుకుని సరిదిద్దుకుంటామే తప్ప, మూర్ఖంగా తప్పు చేసి కూడా చేయలేదని చెప్పి బుకాయించడానికి మేము తయారుగా లేము.

(శ్రీ వై.రామకృష్ణుడు లేచి మాట్లాడబోతుండగా)

మిస్టర్ స్పీకర్ : రామకృష్ణుడుగారూ, one suggestion to you. ఇది పోస్ట్‌పోన్డ్ క్వశ్చన్. పోస్ట్‌పోన్డ్ క్వశ్చన్‌లో తగినంతగా చర్చ జరిగింది. మీ వర్షన్ మీరు చెప్పారు, గవర్నమెంట్ కూడా తన వర్షన్ చెప్పింది. The matter is now closed. Now. if you want to register your protest, you can do so. దాని తరువాత, I am closing the issue.

(ఈ దశలో టి.ఆర్.ఎస్.కు చెందిన పార్టీ శాసనసభ్యులు పోడియం దగ్గరకు వచ్చి అంతరాయం కల్గించసాగారు)

The House is adjourned for ten minutes.

(Then the House adjourned at 12. 04 P.M.)

## ( తేనీటి విరామం తర్వాత సభ తిరిగి మధ్యాహ్నం 12.18 గం.లకు సమావేశమైనది)
## (గౌ. సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)

### సభా కార్యక్రమము

( టిఆర్ఎస్ పక్షానికి చెందిన గౌరవ సభ్యులందరూ లేచి అందరూ 'పోతిరెడ్డిపాడు, పోతిరెడ్డి పాడు' అంటూ గట్టిగా అడగటం ప్రారంభించారు.)

మిస్టర్ స్పీకర్ : నరసింహారెడ్డి గారూ, మీరు కూర్చోండి . The Minister will reply. Then నిన్నటి left over business we are going to take up. The subject is, గిరిజన ప్రాంతాలలో వైరల్ ఫీవర్.

( తెలుగుదేశం పక్షానికి చెందిన గౌరవ సభ్యులు అందరూ లేచి నిలుచున్నారు.)

శ్రీ పి. కేశవ్ : ఇందాకా బిజినెస్ మధ్యలో ఆగిపోయిందండీ .

మిస్టర్ స్పీకర్ : ఇన్‌కంప్లీట్ కాదండీ . నేను చాలా క్లియర్‌గా చెప్పాను. పోస్ట్‌పోన్డ్ క్వశ్చన్ మీద చర్చ జరిగింది. మీరు మాట్లాడేరు. ప్రభుత్వానికి సంబంధించి వారు చెప్పారు. మీరు మళ్లీ మాట్లాడేరు. The matter is closed. I already gave you an opportunity. I had also given you an opportunity to register your protest....అని చెప్పాను.

మీరు కంటిన్యూ చేద్దామంటున్నారు.  వారు నిన్నటి ఎజెండా ఏమయిందని వారంటున్నారు. There is no way that we can run our business like this.
**మ 12 . 20**

వాళ్లు మాట్లాడారు,  మీరు  మాట్లాడారు .  మీరు డిమాండ్  పెట్టారు . I had given you ample opportunity. ఇంకా  సమయం  ఉంది .  మీరు కూర్చోండి .

శ్రీ వై. రామకృష్ణుడు ః  అధ్యక్షా, ఫైనాన్స్ మినిస్టరుగారు ............

( అంతరాయం )

మిస్టర్ స్పీకర్ ః This is a postponed question.  నిన్న మిగిలిపోయిన  ఎజెండా . నిన్న రిప్లయి వచ్చింది .  దానిపై క్లారిఫికేషన్స్ అడుగుతున్నాను .  తీసుకోనివ్వండి . The discussion was held for one and half hour.

డా జి . విజయ రామారావు ః  పోతిరెడ్డి పాడు చర్చ లేకుండా  చేయాలని  వీరు  ఈ విధంగా  చేయడం  తప్ప  ఇంకొకటి కాదు సార్ .

MR. SPEAKER  :  Let us close the subject.  If you want to register your protest, you can do so. But let us not further waste the time of the House.

శ్రీ వై.రామకృష్ణుడు ః అధ్యక్షా ................

మిస్టర్ స్పీకర్ ః  చాలామంది  సభ్యులు  మాట్లాడాలని  అనుకున్నా  సమయం  లేదు .  ఈ సబ్జక్టు  క్లోజ్  చేద్దాము .

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

మిస్టర్ స్పీకర్ః క్వ.నెం.28(3710). రామకృష్ణ గారూ.........

శ్రీ వై. రామకృష్ణుడు ః  అధ్యక్షా, ఆర్థిక మంత్రిగారు  అరగంట కష్టపడి, శ్రమపడి  గవర్నమెంట్‌లో  వున్న  కరస్పాండెన్స్ అక్కడక్కడ  తీసుకుని  బాగానే  చదివారు, మేము రెయిజ్ చేసిన  ఇస్యూకు  సంబంధించినంతవరకు  ఎక్కడా  లేదు .  మేము డిమాండ్  చెప్పిన  తరువాత  ప్రొటెస్ట్  చేయడం  ఉంటుంది .  డిమాండ్ యాక్సెప్ట్  చేయకపోతే,  ప్రొటెస్టా లేక  ఆల్టర్నేటివ్ చూడడం సమంజసమైన  పద్ధతి  .  డిమాండ్  తరువాత  చెబుతారు .  నా పేరు  కూడా  తీసుకున్నారు .  కరస్పాండెన్స్, మేము గవర్నమెంట్  ఉన్నపుడు  వోక్స్ వ్యాగన్  గురించి  జరిగిన  కరస్పాండెన్స్ ఇప్పుడు వాళ్ల గవర్నమెంట్‌లో  వశిష్ట వాహన్  గురించి  రు 11 కోట్లు రిలీజ్ చేశారు .   వాళ్ల గవర్నమెంట్  ఏ హెడ్ బేసిస్ మీద  వశిష్ట వాహన్‌కు రిలీజ్ చేశారో చెప్పమని  అడిగాము . దానికి  సంబంధించిన  కరస్పాండెన్స్  ఏమన్నా  ఉందా  ?  రోశయ్యగారిని,  టూరిజం మినిస్టరుగారిని  అడుగుతున్నాను . తెలుగుదేశం పార్టీ హయాములో  ఎవరైనా  ఈ వశిష్ట వాహన్  గురించి,  అక్కడ వుంటే వోక్స్ వ్యాగన్ కంపెనీతో డైరెక్టుగా కరస్పాండెన్స్ చేశారా ?  మీరుచేశారు .  డైరెక్ట్‌గా వశిష్ట వాహన్‌కు రు . 11 కోట్లు రిలీజ్ చేశారు .   ఇది చెప్పకుండా  ఏదో అది జరిగింది, ఇది  జరిగింది  అని  చెబితే,  మీరు వోక్స్‌వ్యాగన్  వర్క్‌కు  కరస్పాండెన్స్  చేసినపుడు  వారికి మేము  ఆనాడు  10 ఎకరాలు  ల్యాండ్ ఇస్తే  మీరు  20 ఎకరాలు  ఇచ్చారు .  మనకు  కంపెనీ  కావాలనే ఉద్దేశ్యంతో  మేము ఇచ్చాము .  మేము ఇచ్చిన కంకెషన్ కంటే  మీరు  ఎక్కువ  ఇచ్చారు .  ఆ  రోజు  మేము ఏమీ మాట్లాడలేదు .  కంపెన  కావాలనే  ఉద్దేశ్యంతో  ఇచ్చాము .

అది కాకుండా కొత్తగా వచ్చిన వశిష్ట కంపెనీకి రు . 11 కోట్లు ఇచ్చినదానిమీద గందరగోళం చెలరేగింది . దానిని గురించి సమాధానం చెప్పలేదు .

శ్రీమతి జె . గీతారెడ్డి : Sir, I wants to present my reply to the House. Mr. Shuster is authorised to represent in India.

( అంతరాయం )

మిస్టర్ స్పీకర్ : అవునండీ ఒక్కటే ఒకటి అడిగారు, వారు సమాధానం చెబుతున్నారు. ఇక్కడ చెప్పారు . దానికి అక్కడ నుండి చెబుతున్నారు .

శ్రీమతి జె . గీతారెడ్డి : అధ్యక్షా, వోక్స్ వ్యాగన్ గురించి మేము మాట్లాడాము . మీరు వశిష్ట వాహన్ గురించి మాట్లా డుతున్నారు .

మిస్టర్ స్పీకర్ : మీరు ప్రశ్నలు అడిగిన తరువాత రిప్లయి రావాలి కదా ? ఒకటే అడుగుతాము అంటే మళ్లీ కంప్లీట్ చేయలేదు అంటారు .

( అంతరాయం )

శ్రీమతి జె . గీతారెడ్డి : రామకృష్ణుడుగారికి చెప్పండి సార్, వారు అడిగిన దానికే నేను జవాబు ఇస్తున్నాను .

మిస్టర్ స్పీకర్ : మీరు అడిగినదానికే వారు జవాబు ఇస్తున్నారు .

శ్రీమతి జె . గీతారెడ్డి : జవాబు చెబుతున్నాను . వినండి మీరు . 10 జనవరి కి మాకు లెటరు వచ్చింది .

మిస్టర్ స్పీకర్ : ఫైనల్‌గా మీరు మాట్లాడుతూ ఏమి చెప్పారు రామకృష్ణుడుగారూ, ప్రశ్నలు అడుగుతాము, తరువాత డిమాండ్, తరువాత వాకౌట్ చేస్తామని అన్నారు . That is the normal procedure. సుమారు రెండు గంటలు చర్చ జరిగింది . ప్రశ్నోత్తరాల సమయంలో బ్రీఫ్ ఉండదు . వివరణకు అవకాశం ఇచ్చాను . ప్రశ్నలు వేస్తున్నారు అంటే అవకాశం ఇచ్చాను . మినిస్టరు రిప్లయి ఇచ్చారు . మీరు సంతృప్తి పొందలేదు . మళ్లీ అడిగారు . మళ్లీ రిప్లయి ఇచ్చారు . 10 ప్రశ్నల తరువాత మళ్లీ వచ్చి మళ్లీ వచ్చి నేను అడుగుతాను అంటారు . వారు అడగనే అడగలేదని వారు అంటారు . How can it be posible ?

శ్రీ వై. రామకృష్ణుడు : అధ్యక్షా, పోతిరెడ్డి పాడు డిస్కషన్‌కు రావాలనే ఆతృత మాకుంది . అందుచేత దీనిని 5 నిముషాలలో ముగిస్తే పోతిరెడ్డి పాడు గురించి అందరూ మాట్లాడే అవకాశం వస్తుంది . లేకపోతే దీనిమీద ఇంకా ఎక్కువ డిస్కషన్ జరగవలసి ఉంది .

మిస్టర్ స్పీకర్ : ఇప్పటివరకు జరిగింది తక్కువనా ? ఏమిటండీ ఇది ?

శ్రీ వై. రామకృష్ణుడు : అధ్యక్షా, అసలైన సబ్జక్టు డిస్కషన్ లేకుండా కరస్పాండెన్స్ మొత్తం చెబితే ఎట్లా? We have done correspondence with Volks Vagan but not Vasista Vahan. దీనిలో క్లియర్‌గా వున్నాము . వశిష్టకు రు . 11 కోట్లు మేము ఇవ్వలేదు గదా ?

మిస్టర్ స్పీకర్ ః సర్, మీరు ఏమేమి అడగాలని అనుకుంటున్నారో ఒకేసారి అడిగి కూర్చోండి .

శ్రీ వై. రామకృష్ణుడు ః అధ్యక్షా, మీరు టైం ఇవ్వలేదు కాబట్టి మేము రిటెన్‌గా ప్రశ్నలు మీ ద్వారా పంపుతున్నాము .

మిస్టర్ స్పీకర్ ః మీరు అడిగేది అడగండి .

శ్రీ వై. రామకృష్ణుడు ః మీరు టైం లేదని అంటున్నారు . అందువలన రిటెన్‌గా పంపుతున్నాము . వారిని సమాధానం రిటెన్‌గా పంపమనండి . మేము కూర్చుంటాము .

మిస్టర్ స్పీకర్ ః వారు ప్రశ్నలు అడిగారు . ఇంకా చాలా ప్రశ్నలు వారికి ఉన్నాయి . ప్రశ్న రూపంలో పంపుతామని అంటున్నారు . I have given you adequate time.

శ్రీ వై. రామకృష్ణుడు ః Sir, that is what I am telling. I want to save the time of the House. I am sending these questions through you to the Hon'ble Minister. Let the Minister answer these questions.

( గౌరవ శాసన సభాపతికి అందజేశారు )

మిస్టర్ స్పీకర్ ః నేను మీకు చాలా సమయం ఇచ్చాను . మళ్లీ ఇచ్చాను . 28 ప్రశ్నలు ఉన్నాయి . ప్రశ్నోత్తరాల సమయం ఇక్కడ జరుగుతుందా ? చెప్పండి మీరు . Is it possible ?

శ్రీ వై. రామకృష్ణుడు ః ప్రశ్నలు అడగడానికి సమయం లేదు . ప్రశ్న పత్రం గవర్నమెంట్‌కు మీద్వారా పంపమని చెబుతున్నాము . లేదా నాకు పర్మిషన్ ఇవ్వండి . 20 ప్రశ్నలే అడుగుతాము .

మిస్టర్ స్పీకర్ ః Ramakrishnudu Garu, try to understand the things. మనం 2 గంటలు మాట్లాడిన తరువాత 28 ప్రశ్నలు నాకు పంపి జవాబు కావాలంటే , is it possible ?

శ్రీ కె రోశయ్య ః అధ్యక్షా? రామకృష్ణుడు గారు జవాబు చెప్పమని అడిగారు, జవాబు చెప్పవలసిన బాధ్యత ప్రభుత్వానికి ఉంది . రామకృష్ణుడుగారి పేరుగానీ ఏ ఒక్కరి పేరు గానీ ప్రత్యేకంగా ప్రస్తావించలేదు . లెటరులో రామకృష్ణుడు గారి గురించి ఆయన రాసిన లెటరు చదివి వినిపించాను తప్ప ఆరోపణలు చేయలేదు .

( మీదగ్గర ఏమీ లేదు, అని టిడిపి వైపు నుండి కొందరు గౌరవ సభ్యులు అన్నారు )

ఏమిటీ ........... చెప్పండి . మా దగ్గర ఏమీ లేదా ? మేము వోక్స్ వ్యాన్ కంపెనీతో కరస్పాండెన్స్ చేశాము గానీ వశిష్ఠ వాహన్‌తో గాని మరొకటితో గానీ చేయలేదని అన్నారు .

మ.12.30

( తెలుగుదేశం సభ్యుల నుంచి అంతరాయం )

22-3-2003 నాడు ఆనాటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు ఒక లెటర్ వ్రాస్తూ, " Dear Mr. Schuster, Mr. Ashok Jain, your representative in India has had detailed discussion on all the issues and

we have spelt out very clearly the concessions that would be extended. It is needless to say that we have always struck to whatever was said. " అధ్యక్షా, మేము ఓక్స్ వ్యాగన్‌తో తప్ప, ఇండియాలో వారి రిప్రజెంటేటివ్ అయిన షూస్టర్‌తో ఎప్పుడూ మాట్లాడలేదని వారన్నారు. ఈ 2 ఉత్తరాలూ చూడండి, ఎవరికి వ్రాసారో మీకే తెలుస్తుంది. వారి వాదన సరైంది కాదు. కాబట్టి వారు ఆ నాటి నుంచీ కూడా ఇండియాకు రిప్రజెంటేటివ్‌గానే వున్నారు.

( తెలుగుదేశం సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం )

MR.SPEAKER: The issue is closed. Now, we are going to the next subject. దయచేసి కూర్చోండి. You have sent me a note. Let me examine it and at the approriate manner action would be initiated on it. మీరు నాకు పంపించిన దానిపైన రూల్స్ అండ్ ప్రొవిజన్స్ ప్రకారం appropriate action will be initiated.

SRI Y. RAMAKRISHNUDU: Let me cite one example. I am not going into the question.

MR. SPEAKER: I said that appropriate action would be taken on your note.

SRI Y. RAMAKRISHNUDU: I do not say any thing about the issue.

మిస్టర్ స్పీకర్ : మీరు ఈ నోట్‌ను నాకు పంపించారు. దీనిని మళ్లీ ఏమి చేయాలో నాకు సూచించడం బాగుండదు. I will follow the procedures of the Legislature.

శ్రీ వై.రామకృష్ణుడు : నేను ఇస్యూలోకి పోవడం లేదు, నేను మిమ్మల్ని రిక్వెస్ట్ చేస్తున్నాను.

MR. SPEAKER: I said that I would take necessary action. మీరు పంపించిన దాని మీద యాక్షన్ తీసుకోమని అంటున్నారు.

SRI Y. RAMAKRISHNUDU: I do not refer to the issue. I do not go into the issue.

MR. SPEAKER: The Chair has assured that action will be taken.

SRI Y. RAMAKRISHNUDU: I will conclude within one minute. I will not go into the issue. గవర్నమెంట్ వైపు నుంచి వారు చెప్పేది వారు చెప్పారు, మేము చెప్పేది మేము చెప్పాము. మేము కాని ఎవరైనా కాని ఒక పేపర్‌ను మీకు పంపించినపుడు ఆ పేపర్‌ను డైరక్ట్‌గా వారికి పంపించి, వారు ఇచ్చే ఆన్సర్‌ను మాకు పంపించే ఏర్పాటు మీరు చేయాలి. అట్లా కాకుండా మీరు, మేము పంపించిన పేపర్‌ను ఎగ్జామిన్ చేసి పంపిస్తానన్నారు. Why do you involve in the issue? మీరు డైరక్ట్‌గా పంపించండి, ఎగ్జామిన్ చేయవలసిన అవసరం లేదు. That is my humble request.

MR. SPEAKER: You shouldalso know the procedures. The Speaker never sends it directly to the Government. It will be sent to the Government through the Secretary, Legislature.

శ్రీ వై.రామకృష్ణుడు : ఒ.కె. సెక్రటరీ ద్వారానే పంపించండి. కాని అది బయట వుండే ప్రొసీజర్. ఇక్కడ హౌజ్‌లో డైరక్ట్‌గానే పంపించవచ్చు.

మిస్టర్ స్పీకర్ : ఒ.కె., ఆ సబ్జెక్ట్ అయిపోయింది, ఇప్పుడు పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ మీద నిన్న మిగిలిపోయిన ఎజెండా ఇప్పుడు టేకప్ చేస్తున్నాము.

( తెలుగుదేశం సభ్యులు తమ స్థానాలలో లేచి నిలుచున్నారు )

రామకృష్ణుడు గారూ, మీరు ఇప్పుడే చెప్పారు, మేము నోట్ పంపుతున్నాము, దానికి మంత్రి గారి నుంచి రిటెన్ ఆన్సర్స్ కావాలని. మళ్లీ ఇప్పుడు నిరసన తెలుపుతామని అంటున్నారు.

శ్రీ వై.రామకృష్ణుడు : మా డిమాండ్లు వున్నాయి కదా, వాటికి క్లారిఫికేషన్లు కావాలి.

MR. SPEAKER: I am sorry, I am not permitting. You have already sent me the note seeking answers from the government.

శ్రీ టి.దేవేందర్ గౌడ్ : మేము ప్రొటెస్ట్ చేయకూడదా ?

మిస్టర్ స్పీకర్ : రామకృష్ణుడు గారు చెప్పింది మీరు విన్నారా ? వారు ఒక నోట్ ఇచ్చి దానిని గవర్నమెంట్‌కు పంపించి, సమాధానాన్ని రిటెన్‌గా కోరారు. వారొకటి చెబుతారు, మీరొకటి చెబుతారు, ఏమిటీ కాంట్రాడిక్షన్స్ ?

శ్రీ టి.దేవేందర్ గౌడ్ : డెమాక్రటిక్ ఫార్మ్‌లో మేము ప్రొటెస్ట్ చేయకూడదా ?

మిస్టర్ స్పీకర్ : డెమాక్రటిక్ ఫార్మ్‌లో ప్రొటెస్ట్ చేయమనే నేను చెప్పాను. మీరు వద్దని అన్నారు. Ramakrishnudu garu sent a questionnaire seeking reply from the Government. Now, you take your seats. It is not proper.

( 'మంత్రి బొత్స సత్యనారాయణను డిస్మిస్ చేయాలి ' అనే ప్లేకార్డులను తెలుగుదేశం సభ్యులు, ' జి.ఒ. 170ని రద్దు చేయాలి ' అనే ప్లే కార్డులను తెలంగాణా రాష్ట్ర సమితి సభ్యులు సభలో ప్రదర్శించారు )

శ్రీ నాయని నర్సింహా రెడ్డి : ఒక్కటే నిమిషం సర్. పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ సమస్య తెలంగాణా బ్రతుకు సమస్య. దీనిని కాంగ్రెస్, తెలుగుదేశం చర్చకు రాకుండా చేస్తున్నారు. ఇది అన్యాయం. మీరు తెలంగాణా వాది, తెలంగాణాలో పుట్టి పెరిగారు, వారిద్దరూ దీనిని చర్చకు రాకుండా చేస్తున్నారు ...

( మైక్ కట్ చేయబడింది )

MR. SPEAKER: I cannot help it. You have to decide about what is required for you. ఒకరు ప్రొటెస్ట్ అంటారు, మరొకరు సమాధానం కావాలంటారు. ఒకే పార్టీ నుంచి కాంట్రాడిక్టరీ ఒపీనియన్స్. ఎట్లా చేయాలి ? What is this?

( తెలుగుదేశం సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం )

I cannot help it. What is that you want?

మ.12.40

శ్రీ టి. దేవేందర్‌గౌడ్‌: ఈ వోక్స్ వ్యాగన్ చాలా ముఖ్యమైన ప్రాజెక్ట్ వస్తుందని చాలా ఆశతో మన రాష్ట్ర ప్రజానీకం ఎదురు చూశారు. మేము కూడా ఆ ప్రాజెక్ట్ రావాలని అనుకున్నాము.

( అంతరాయం )

ఇంత పెద్ద ప్రాజెక్ట్ రావాలని మేము అధికారంలో ఉన్నప్పుడు కూడా...

( అంతరాయం )

శ్రీ ఎన్. కిరణ్‌కుమార్ రెడ్డి (వాయల్పాడు): రెండు గంటల సేపు చర్చ జరిగింది. మళ్లీ క్వశ్చనేర్ పంపించారు. వారు దానిని ఏ ప్రొసీడ్యుర్ క్రింద పంపించారో తెలియదు. క్వశ్చన్స్ ఏమున్నాయో తెలియదు. వారు క్వశ్చనేర్ ఏ ప్రొసీడ్యుర్ క్రింద పంపించారో ? వారు అప్పుడు స్పీకర్‌గా ఉన్నప్పుడు ఇలా క్వశ్చన్స్ నేరుగా ఇచ్చి ఆన్సర్ చేయమని చెప్పారో నాకు తెలియదు. మళ్లీ డిమాండ్స్. ఇది ఎక్కడి న్యాయం? What is the procedure being adopted here? Let them follow rules and regulations. రెండు గంటల చర్చ తరువాత 25 క్వశ్చన్స్ పంపించారు, వారు ఏ రూల్ క్రింద పంపించారో తెలియదు. ఏమి ఉన్నాయో తెలియదు. మళ్లీ ప్రొటెస్ట్ దేని మీదనో? ఇంక వారి డిమాండ్ ఏమిటో? ఇది చాలా హాస్యాస్పదంగా ఉంది.

శ్రీ టి. దేవేందర్ గౌడ్: మేము చెప్పదలచుకున్నది పూర్తిగా వారు వింటే కన్‌ఫ్యూషన్ ఉండదు. ఈనాడు చాలా పెద్ద ప్రైడ్ కంపెనీ రావాలని మేము చాలా ఇనీషియేషన్ తీసుకున్నాము. ఇంతలో ప్రభుత్వం మారడం, తరువాత వారి ప్రవర్తన ఈ వశిష్ట వాహన్‌వైపుకి మారడం, దానిని ఎంకరేజ్ చేసి సొంత ఇంట్రస్ట్ డెవలప్ చేసుకొని మొత్తం ఈ రోజు ఆ కంపెనీ రాకుండా పోయింది. రాష్ట్రానికే కాదు, మొత్తం భారతదేశ ప్రతిష్టనే నీరుకార్చే విధంగా వీరు చేసిన తీరు రాష్ట్ర ప్రతిష్టకే భంగకరంగా ఉంది. మంత్రిగారు, వారి తమ్ముడు అక్కడకు వెళ్లడం అనేక అనుమానాలకు దారి తీసింది. మొత్తం ఇది ఒక బోగస్ కంపెనీ, దీని వెనకాల మొత్తం మోసం చేసే ఉద్ధేశ్యం ఉందని ప్రైమా ఫెసి ఆక్సెప్ట్ అయింది. కాబట్టి సి.బి.ఐ.,కి అప్పచెప్పారు. కొంత సొమ్ము వారు పట్టుకున్నారు. కొంత రికవరి జరిగింది. మోసపూరితమైన యాక్టివిటి ఉందని స్పష్టంగా నిరూపణ జరిగింది కాబట్టి మంత్రి గారికి సంబంధించి సి.బి.ఐ., ఎంక్వయిరీ వేశారు. కానీ మంత్రి పదవి నుండి తొలగించలేదు. కాబట్టి వెంటనే వారిని మంత్రి పదవి నుండి డిస్‌మిస్ చేయాలనీ, ఆయన మంత్రిగా కొనసాగడానికి వీలు లేదనీ, మంత్రిగారిని తొలగించాలని డిమాండ్ చేస్తున్నాము. డబ్బులు రికవరి అయిన తరువాత అంతే అంటే సరిపోదు. కేసు బుక్ చేయాలి. వారిని ఆరెస్ట్ చేయాలి. ఎంత డిమాండ్ చేసినప్పటికీ ప్రభుత్వం కుంటిసాకులు చెప్పి జవాబు చెప్పకుండా దాట వేస్తూ, అతనిని రక్షించడానికి ప్రయత్నం చేస్తున్నారు. కాబట్టి దీనికి నిరసనగా మేము మా పార్టీ తరఫున వాకౌట్ చేస్తున్నాము.

( తెలుగు దేశం పక్షానికి చెందిన గౌ. శాసన సభ్యులు వాకౌట్ చేయడం జరిగింది)

డా. జె. గీతా రెడ్డి: వశిష్ట వాహన్ గురించి వినకుండానే వారు వెళితే ఎలా? వశిష్ట వాహన్ ఎక్కడి నుండి వచ్చిందంటే, I will read out the letter. On the 10th of January Mr. Schuster has written a letter to us. You know very well about Mr. Schuster, who is the authorised representative of Volks Wagen in India, with whom even the previous Government has been dealing. He has written a letter to us. " Dear Sir, -- this letter is addressed to the then Principal Secretary, Industries & Commerce Department. Please refer to your

letter dated 7th January, 2005 conveying the acceptance of the Government of Andhra Pradesh to contribue through A.P.I.I.C., a sum of five million Euros towards equity in Volks Wagen Project being located in Visakhapatnam, out of which two million Euros may be released immediately and the balance three million Euros may be released within a week. With reference to your letter and the discussions we had in Hyderabad on 7th January, 2005, I would like to inform that the company by name and style Vashista Wahan Private Limited has been incorporated for the purpose of establishment of Volks Wagen Manufacturing Plant at Visakhapatnam, Andhra Pradesh, wherein Volks Wagen will have 51% equity in the project. As already discussed, the equity in the company shall be allotted to APIIC against its remittance. The equity share of Government of Andhra Pradesh as mentioned above, may be deposited into the following account.

Name of the Account : Vashista Wahan Private Limited
Name of the Bank : H.S.B.C.
Address given is : S - 43, South Extension, New Delhi

The Account Number has been given and the Account Number was blocked on the 10th itself and the Pin Code is HSBC. " This is the letter from Helmet Schuster, the representative of Volks Wagen Company in India. He has written to us that this particual Indian Company, viz., Vashista Wahan has been incorporated, which is being registered for a special purpose of putting this money and it is like special purpose. This money has been put into that account in Indian Rupees but not in Euros as they were talking. And to put money in Indian Rupees in any bank, we do not need the permission of the Reserve Bank of India or the Government of India. There are so many things.

ల్యాండ్ గురించి అయిందని అన్నారు. వైజాగ్‌లో ఇంత ల్యాండ్ ఎందుకు అంటే , the then Chief Minister Mr. Chandrababu Naidu wrote a letter. వశిష్ట వాహన్ ఎందుకు వచ్చిందనేది చెప్పాను. చంద్రబాబునాయుడుగారు అప్పుడు అంటే 22.3.03న లెటర్ వ్రాయడం జరిగింది.

( అంతరాయం )

MR. SPEAKER: The Government wants to give their version on the allegations made. They want to set the records straight. It will be completed in two minutes.

DR. J. GEETHA REDDY: Sir, you must allow me to read the letter. It will be completed within a minute. వారు చెప్పి వెళ్లిన తరువాత జవాబు చెప్పడం మా బాధ్యత. వారు వైజాగ్ ల్యాండ్ ఎందుకని అన్నారు. అప్పుడు చంద్రబాబునాయుడుగారు 22.3.03న లెటర్ వ్రాశారు. ల్యాండ్ గురించి వ్రాస్తే ఏమన్నారంటే, " We are given to understanding that Volks Wagen would require two hundred acres of land for the Car Project and 150 acres of land for the manufacturing of commercial vehicles. The Government of Andhra Pradesh will

provide the required land in a location close to Visakhapatnam, with excellent road, rail, sea and air connectivity. "

ఎం.ఓ.యు., ఎందుకు సైన్ కాలేదన్నప్పుడు -- According to Indian Contract Act, 1872, if there is an Offer and Acceptance then that would constitute an agreement, by which it can be deemed as a Memorandum of Understanding. As already said, the Memorandum of Understanding was ready. The finalities have to be decided. But in the mean time Mr. Schuster played games and he was declared fraud. That is where the Memorandum of Understanding stood. We are going to sign the Memorandum of Understanding. ఆ స్టేజ్ వరకూ వచ్చింది.

Then they also talked about Mr. Murali going along with the Minister. I do not know whether the Minister has given reply for that. As far as I know, any body can take their family members at their own cost and every one does that.

మ.12.50

I would like to go on record. When the Chief Minister went to Germany for Formula - I Racing Car and even returned to Hyderabad, did he not take Nagarjuna Akineni and Kartikeyan. How did Nagarjuna Akineni come into picture at all? I wonder why Mr. Chandrababu Naidu is not present in the House when discussion is taking place on such an important subject as claimed by themselves? ఎందుకు ఆయన సభలో లేరు. He could come here if it is so important.

(INTERRUPTIONS)

Now, I will read only last paragraph.

He says, he hopes that the concessions and incentives spelt out in this communication meet your requirements. In case there are any clarification or information that you may require, we will be happy to provide the same to you. Further, if there are any other issues which you would want us to address, we will be happy to do so. We are keen to provide the assistance whatever necessary to make a success of the Volks Wagen project and make it a model partnership between the Government of Andhra Pradesh and the Corporate Sector. So, he has been committing himself all the time. How can he raise this now?

Thanks all of you.

శ్రీ బొత్స సత్యానారాయణ :- అధ్యక్షా, దేవేందర్ గౌడ్ గారు, అలాగే ప్రతిపక్ష సభ్యులు, అందరూ కూడా షూస్టర్ ని తీసుకువచ్చానని, నన్ను డిస్మిస్ చేయాలని వారి వారి అభిప్రాయంగా చెప్పారు. వీరు ప్రజానీకాన్ని తప్పుదోవ పట్టిస్తున్నారు. ఆ ఇస్యూ జరిగినప్పుడు మొత్తం రాష్ట్రమంతటా ఆజిటేషన్స్, ధర్నాలు చేయించి మా తాలుకా దిష్టి బొమ్మలు తగలబెట్టించారు. మొన్న ఎన్నికల ప్రచారం నిమిత్తం, చంద్రబాబునాయుడు గారు మా ప్రాంతానికి వచ్చి వోక్స్ వ్యాగన్ విషయంలో డబ్బులు తిన్నాడని, అటువంటి అవినీతి పరుడికి ఓట్లు వేస్తారా, వేయవద్దని ప్రజలందరికి చెప్పారు. మొన్న ఎన్నికల్లో ప్రజలు వారికి తగిన బుద్ధి చెప్పారు. ఎవరైతే షూస్టర్ ఉన్నారో, షూస్టర్ మామగారైన చంద్రబాబునాయుడు గారు, ఎందుకంటున్నానంటే నేను 'అల్లుడిగా' చూస్తున్నాను. ఆ మామ గారు లోన కూర్చొని ఎందుకు చూడాలి. ఇక్కడకు ప్రత్యక్షంగా వచ్చి అభిప్రాయాలు చెప్పాలి కదా. ఆయన పైన ఉన్న 'మద్యం ముడుపుల కేసు', చిన్న అత్తగారైన లక్ష్మీపార్వతి గారు ఆయనపై కేసు పెడితే, ఆయన స్టే

తెచ్చుకొన్నాడు. ఏలేరు స్కామ్స్‌పై ఆయన స్టే తెచ్చుకొన్నాడు. వీటిపై ఆయనను యింక్వయిరీకి వెళ్లమని అనడంలేదు. దయచేసి ఆ యింక్వైరీలకి ఆయనని ఒప్పుకోమనండి. నేను నా మంత్రి పదవి మానేస్తాను. వీటిపై ఫైండింగ్స్ తప్పు, ఒప్పు ఏదైనా రావచ్చు. కనీసం ఒప్పుకోమనండి. అలా ఒప్పుకోవడానికిధైర్యం లేని వారు ....... మేము మా నిజాయితీని ప్రజలకు చెప్పుకోడానికి సి.బి.ఐ. ఎంక్వైరీ వేశాము. ఇంతకు ముందు ఆర్థిక శాఖ మంత్రి రోశయ్య గారు వాస్థవాలు చెప్పారు. వాస్తవాలను వారు జీర్ణించుకోలేక వారు ఎదేదో చెపుతున్నారు. దయ్యాలు వేదాలు వల్లిస్తున్నట్లు చెపుతున్నారు. ఈ కార్యక్రమాలు చేస్తున్నారు. వారు చేసిన ఎన్నో కార్యక్రమాలు ఉన్నాయి. డీటేల్స్‌లోకి వెళ్లాలంటే సంబంధిత శాఖ మంత్రి గారు ఉన్నారు కాబట్టి వాటిలోకి నేను వెళ్లడం లేదు. వారు అనేక విషయాలు చెప్పారు. ముందు సిబిఐ యింక్వైరీ వేయమని అన్నారు. వేసిన తరువాత వద్దన్నారు. వారు డబ్బు ఇస్తామని అంటే 'ఎంగిలి మెతుకులు' తీసుకొంటున్నామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం డబ్బుని అంగీకరించక, ఫ్యాక్టరీనే కావాలంటే దానిపై వీరు ఈ రోదు మాట్లాడడం లేదు. గంట గంటకో మాట మారుస్తున్నారు. ప్రజలను తప్పు దారి పట్టించేందుకే ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తున్నారు. ఈ కార్ల ఫ్యాక్టరీ రాష్ట్రానికి రాకూడదనే ఆలోచన చేస్తున్నారు. చంద్రబాబునాయుడు గార్కి చిత్తశుద్ధి ఉంటే, 9 సంవత్సరాలు నిజాయితీగా ఆయన పరిపాలించినట్లు అనుకొంటే ఆయనపై వచ్చిన ఆరోపణలపై ఎంక్వైరీకి ఒప్పుకొమనండి. నేనూ తయారుగా ఉన్నాను. ఏ తప్పూ చేయని మాపై ఏదేదో చెపుతున్నారు. అరెస్టు చేయమంటున్నారు. సి.బి.ఐ. వారు వారి తాలుకా కార్యక్రమాలు చేస్తున్నారు. వారు ఎంక్వైరీ చేస్తేవారి పార్టీలోని వారు ఎంత మంది బయటకువస్తారో చూడాలి. ఇప్పటికే దయాకర్ వచ్చారు.ఇంకా చాలా మంది బయటకు వస్తారు. ప్రజలు అన్ని విషయాలు చూస్తున్నారు. వీరు చేసిన మోసాలకు, మాయలకు ప్రజలే తగిన బుద్ధి చెప్పారు. అయిన వీరికి బుద్ధి రాలేదు. ఇటువంటి కుటిల చీప్ పాలిటిక్స్‌ని మానుకోవాలని కోరుతున్నాను. ఈ అవకాశం ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

MR. SPEAKER: All the papers are deemed to have been laid on the table.

## సభా సమక్షములో ఉంచిన పత్రములు

1. A copy of the 35th Annual Report and Accounts of Andhra Pradesh State Agro Industries Development Corporation Limited for the year ended 31st March, 2004 in compliance with Section 619(A) of the Companies Act, 1956.

2. A copy in each of the following Report and Accounts, as required under Clause (2) of Article 151 of the Constitution of India:

i) Report of the Comptroller and Auditor General of India for the year ended 31st March, 2004 (Revenue Receipts).

ii) Finance Accounts for the year 2004-2005.

iii) Appropriation Accounts for the year 2004-2005.

3. A copy in each of the following Notifications issued, as required under Sections 1(3) and 3(1) of the Andhra Pradesh Mineral Bearing lands (Infrastructure) Cess ordinance, 2005:

i) GO.Ms.No.249 Industries and Commerce (M-I) Department, dated 12.09.2005.

ii) GO.Ms.No.250 Industries and Commerce (M-I) Department, dated 12.09.2005.

iii) GO.Ms.No.251 Industries and Commerce (M-I(2)) Department, dated 12.09.2005.

iv) GO.Ms.No.252 Industries and Commerce (M-I(2)) Department, dated 12.09.2005.

v) GO.Ms.No.253 Industries and Commerce (M-I(2)) Department, dated 12.09.2005.

vi) GO.Ms.No.254 Industries and Commerce (M-I(2)) Department, dated 12.09.2005.

vii) GO.Ms.No.255 Industries and Commerce (M-I(2)) Department, dated 12.09.2005.

viii) GO.Ms.No.256 Industries and Commerce (M-I(2)) Department, dated 12.09.2005.

## విశేషాధికారాల సమితి నివేదిక సమర్పణ

MR. SPEAKER: A copy of the Report of the Privileges Committee is deemed to have been presented.

SRI GADE VENKAT REDDY: Sir, I beg to present:

"The First Report of the Committee of Privileges on Observance of Protocol by the Government officials in dealing with the Legislators."

MR. SPEAKER: The Report presented.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

మిస్టర్ స్పీకర్ః క్వ.నెం.28(3710). నర్సింహయ్య గారూ.........

శ్రీ నోముల నర్సింహయ్య :– అధ్యక్షా, విశిష్టమైన కార్ల కంపెనీ కోసం, వశిష్ట వాహన్‌పై మనం మూడు గంటల పాటు చర్చించాము. గతంలో రాష్ట్ర ప్రభుత్వం 10 ఎకరాలు ఇచ్చిందంటే, ఇప్పుడు వీరు 20 ఎకరాలు ఇచ్చారని అంటున్నారు. మీరు కరస్పాండెన్స్ చేశారంటే, మీరు చేశారని అంటున్నారు. ప్రజలకు ఒక మంచి మెసేజ్ తీసుకువెళ్లాల్సి ఉంది. ప్రాథమికంగా ఈ వశిష్ట వాహన్ విశిష్టమైన కార్ల కంపెనీని విశాఖపట్టణంలో పెట్టించడానికి సరైన ఏజన్సీ కాదని ప్రాథమికంగా ప్రభుత్వం అసెర్టేన్ చేసుకొని దాంట్లో తప్పిదం ఉందని అనుకొంది. తప్పని తప్పుగా అంగీకరించి జరిగిన తప్పిదం జరుగకుండా చేసుకోవాల్సి ఉండేది. డబ్బు వాపస్ వచ్చింది. అది ఒక భాగం. ఏ పద్ధతిలో తప్పు జరిగిందన్నది అసర్టేన్ చేసుకొని, సరిచేసుకోవాల్సింది పోయి, ఆరోపణలు, ప్రత్యారోపణలు చేసుకోవడం వల్ల లాభం ఏమిటి? భవిష్యత్తులో ఇటువంటి తప్పులు పునరావృత్తం కాకుండా ఉండడానికి మీరు చర్యలు తీసుకోవాలి. ఆఫీసర్లు ఎవరైతే అసర్టేన్ చేసుకోకుండా, అమౌంట్ ఇవ్వడానికి తొందరపడిపని చేశారో, అలాగే ప్రొసీజరల్‌ల్యాప్సెస్ ఉంటే వాటి విషయమై కూడా ఆలోచించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. ఇదే కాకుండా కొంత మంది కౌంటర్‌దాడి చేయడం వంటి విషయాల్లో మన ప్రతిష్ట ఇనుమడించే విషయం గురించి ఆలోచించాలి. భవిష్యత్తులో తప్పులు జరుగకుండా చేసుకోవాలి. అనవసరంగా సభా సమయాన్ని వృధా చేసే విధంగా, ఈ రోజు జరుగుతున్న కంపెనీలకు సంబంధించిన రాద్ధాంతం ఉంది. దీని వల్ల వచ్చింది లేదు, పోయింది లేదు. ఆలు లేదు చూలు లేదు కొడుకుపేరు సోమలింగం మాదిరిగా ఏమిటి ఇదంతా. తప్పులు జరుగకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. జరిగిన తప్పిదాన్ని క్లారిఫై చేయకుండా, ఇతరులపై కౌంటర్ చేయడం సరైంది కాదని ఈ విషయంపై ప్రొటెస్ట్ చేస్తున్నాను.

శ్రీ చాడా వెంకటరెడ్డి :- అధ్యక్షా, ఈ వోక్స్ వ్యాగన్‌కి సంబంధించి ఆరేడు ప్రశ్నలు వేశాను. తెలుగుదేశం, కాంగ్రెస్‌ల మధ్య జరిగిన వాదాల వల్ల నా ప్రశ్నలకు సరైన సమాధానం రాలేదు. తెలుగుదేశం హయాంలో ఈ కంపెనీకి నామకరణం చేయడం జరిగిందని, సంస్థ ఏర్పడిందని చెప్పడం ఒక వాదనైతే, మీ కాలంలో అన్ని తప్పులు చేశారు, లేదు మీకాలంలోనే జరిగాయని ప్రత్యారోపణలు చేసుకొన్నారు. దీంట్లో ఉన్న వాస్తవాలు ఏమిటి? ఇప్పటి వరకు లావాదేవీలు జరిపిన అధికారులపై మీరేమి చర్యలు తీసుకొన్నారు. తీసుకోకపోతే ఎప్పటిలోపు తీసుకొంటారు. ప్రజలకు ఒక మంచి మెసేజ్ వెళ్లాలి. డబ్బు వచ్చిందని చెప్పారు. నిజమే. అటువంటి దశలో వాస్తవాలు ఆలోచించి, కంపెనీ వస్తుందా, రాదా అనే అంశంపై మెసేజ్ ప్రజలకు ఇవ్వనందుకు మా పార్టీ తరఫున ప్రొటెస్ట్ చేస్తున్నాను.

శ్రీ జి.కిషన్ రెడ్డి (హిమాయత్‌నగర్ ):- అధ్యక్షా, ప్రభుత్వం వశిష్ట వాహన్ కంపెనీకి రూ.11 కోట్లు చెల్లించిన వాస్తవాన్ని ప్రభుత్వం ఒప్పుకోవడం లేదు. జరిగిన చర్చ అంతా డొంక తిరుగుడు సమాధానంతో తప్పుని, కప్పి పుచ్చడానికని ప్రభుత్వం ప్రయత్నం చేస్తోంది. మీరు బురద చల్లితే, మేము మీపైన బురద చల్లుతామనే పద్ధతిలో వెళుతున్నారు. ప్రజలు అధికారం ఇచ్చినప్పుడు తప్పుని తప్పుగా ఒప్పుకోవాలి. ప్రభుత్వం కప్పదాటుడు వైఖరి అవలంభిస్తోంది. ఈ రోజు ప్రభుత్వం అవలంభిస్తున్న డొంక తిరుగుడు సాంప్రదాయాలకు నిరసనగా మేము ప్రొటెస్ట్ చేస్తున్నాము.

## నక్షత్రపు గుర్తులేని ప్రశ్నలు – వ్రాత పూర్వక సమాధానములు (అనుబంధము -1)

## లఘుచర్చ
## పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ గురించి
(కొనసాగింపు)

MR. SPEAKER : Let us now continue the short discussion on Pothireddypadu Head Regulator.
మ.1.00

డా. జి. విజయరామారావు : స్పీకర్ సర్, చాలా ప్రాముఖ్యత కలిగిన చర్చ జరుగుతూ వుంటే, తెలుగుదేశం పార్టీ, కాంగ్రెసు పార్టీ అప్రధానమైన సమస్యపైన గంటల తరబడి సమయాన్ని వృధా చేశారు. ఇందులో తెలుగుదేశం పార్టీ కొండను తవ్వి ఎలుకను పట్టేరు. రాబట్టగలిగింది ఏమీ లేదు. కేవలం కాలయాపన చేసేందుకే 3-4 గంటల సమయం తీసుకున్నారు.

పోతిరెడ్డి పాడు హెడ్ రెగ్యులేటర్ పైన దాదాపు 4 గంటల సేపు చర్చ జరిగింది. ఇందులో 4 రోజులు చర్చ రోజుకు 3-4 గంటలు చొప్పున జరిగింది. ఈ చర్చలో మొదటి నుంచి కూడా వాస్తవాలను వక్రీకరించారు. తిమ్మిని బమ్మి చేస్తూ అసలు విషయాన్ని బహిర్గతం చేయకుండా పాలకపక్షం వాళ్లు చాలా జాగ్రత్త వహించారు. ముఖ్యమంత్రి గారు అనేక సందర్భాలలో ఈ హౌసులో కేవలం 102 టిఎంసి నీళ్లే పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ ద్వారా మేము కడప, రాయలసీమ ప్రాంతాలకు తీసుకువెడతామని అంతకంటే తరలించే అవకాశాలు లేవని ఇక్కడ చెప్పారు. కాని బయట అనేక సందర్భాలలో శ్రీశైలంలో లభ్యమయ్యే కృష్ణా నదీ జలాలను భవిష్యత్తులో సీమకే వాడతాము, సీమ వ్యవసాయం కొరకు శ్రీశైలం నీటిని వాడతామని, తరలిస్తామని, కడప, రాయలసీమ లకు తీసుకువెడతామని అనేక సందర్భాలలో అనేక సభలలో చెప్పారు. సెప్టెంబరు, 30న కడప జిల్లాలో వారు శ్రీశైలం నీరును సీమకు ఇస్తామని, రేపో ఎల్లుండో పూర్తిగా రాయలసీమకు తీసుకువెడతామని స్టేట్‌మెంట్ ఇచ్చారు. ఇది మేము తయారు చేసిన స్టేట్‌మెంటు కాదు. స్పష్టంగా గమనించదగ్గది, స్పష్టంగా కనిపించేది, కృష్ణా నదిలో లభ్యమవుతున్న నీటిని తెలంగాణా ప్రాంతానికి మొదటి నుంచీ దక్కకుండా అనేక ప్రయత్నాలు జరిగాయి. ఇప్పుడు కూడా కాంగ్రెసు పార్టీ

అధికారంలోకి వచ్చిన తర్వాత గత ప్రభుత్వాలు ఏ ప్లాన్సు వేశారో, ఏ ప్రతిపాదనలు వేసి, మధ్యలో ఆగిపోయిన అనేక ప్రతిపాదనలను మేము పూర్తి చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు ముఖ్యమంత్రి గారు మాట్లాడేరు. ఇక్కడ గౌరవ సభ్యులు శ్రీబాగ్ ఒప్పందం నుంచి మొదలు పెడితే ముఖ్యమంత్రి గారు పిచ్చిరెడ్డి మరెవరో కమిటీ రిపోర్టు వరకూ మాట్లాడేరు. వారు మాట్లాడిన సందర్భంగా ఒకే ప్రాంతంలో ఉన్న కరువు కాటకాల గురించి ఆ ప్రాంతంలో ఉన్న అనేక సమస్యల గురించి చెప్పడం జరిగింది. పక్కన ఉన్న మహబూబు నగరు జిల్లాలో కరువు కాటకాలు నిరంతర కరువు వల్ల లక్షలాది జనం మహబూబు నగరు నుంచి వలస పోయిన విషయం ముఖ్యమంత్రి గారికి గాని, కాంగ్రెసు పార్టీ నేతలకు గాని, ఈ తెలంగాణా ప్రాంతం మహబూబునగరు నుంచి వచ్చిన గౌరవ శాసన సభ్యులకు గాని కనిపించకపోవడం చాలా బాధాకరమైన విషయం.

మహబూబు నగరు జిల్లాకు రావలసిన నీటి గురించి కూడా ముఖ్యమంత్రి గారు గాని, గౌరవ మంత్రి గారు గాని ఎక్కడా చెప్పలేదు. నేను క్లారిఫికేషన్సును కొరకు స్పష్టం గా ప్రశ్న వారి ముందు పెడుతున్నాను. ఒక విషయం గమనించాలి. పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ ద్వారా తీసుకువెళ్లే జలాలు నికర జ లాలా? వరద జలాలా? నికర జలాల పేరు మీద వరద జలాలను తరలించబోతారా? అసలు పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ ఎందుకు వచ్చింది? మద్రాసు నగరానికి మంచి నీళ్లు ఇవ్వడానికి 3 రాష్ట్రాల మధ్య ఒప్పందం జరిగితే 15 టిఎంసిల నీరు మద్రాసుకు పంపించడానికి పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ ఆ దశలో నిర్ధారణ చేశారు. మరి ఆ 15 టిఎంసిల నీరు ఎక్కడిది? 3 రాష్ట్రాల నుంచి, మహారాష్ట్ర, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ ల వారి వాటాల నుంచి నికర జలాలలో 15 టిఎంసిల నీరు కేటాయింపు చేసుకున్నారు ముగ్గురూ. ఆ జలాలను తీసుకువెళ్లడానికి పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్, తర్వాత 19 టిఎంసి, ఎస్ఆర్‌బిసి, కెసి కెనాల్‌లో సగం, మిగతా 8 టిఎంసి లు కలిపి , మొత్తం 19 టిఎంసి ఎస్ఆర్‌బిసి మొత్తం కలిపి 34 టిఎంసి నికర జలాలు పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ నుంచి వెళ్లాలని నిర్ధారించారు. తర్వాత వరద నీరు పేరు మీద శ్రీశైలం డ్యాం కు గండి కొట్టి , తెలంగాణా ప్రాంతానికి మొండి చేయిచూపారు. తర్వాతి కాలంలో తెలుగుగంగ పేరు మీద జిఎన్ఎస్ఎస్ పేరు మీద మరి 30 టిఎమ్‌సిల నీరు, 38 టిఎమ్ంసిల నీరు అన్నీ కలిపి 105 టిఎమ్‌సిల నీరు అని లెక్క చెబుతున్నారు. దీనికి కాలపరిమితి ఉంది. ఈ 15 టిఎమ్‌సిల నికర జలలాలో ఒకటే నెలలో తీసుకు వెళ్లమని ఏ బచావంత్ అవార్డు చెప్పలేదు. అలాగే ఎక్స్‌పర్టు క్రమిటీ ఆ నాటి ముఖ్య మంత్రి ఏర్పాటు చేశారు. వారు ఈ సమస్య పై అధ్యయనం చేశారు. వారు_కూడా ఈ నికర జలనాలను ఒకే నెలలో, రెండు నెలలో తీసుకు వెళ్లమని నిర్ధారణ చేయలేదు. వారు స్పష్టంగా చెప్పారు. జూన్ మొదటి తారీకు నుండి అక్టోబరు 31 వ తారీకులోపు 15 టిఎమ్‌సిల నికర జలాలు ఎస్ఆర్‌బిసి పర్మిషన్ ఇచ్చిన 19 టిఎమ్‌సిలను ఫస్ట్ జూన్ నుంచి, 31 అక్టోబరు వరకూ తీసుకు వెళ్లాలని చెప్పింది బచావత్ అవార్డు తర్వాత ఎక్స్‌పర్ట్ కమిటీ వారు నిర్ధారించారు. దానిని మీ అవసరాలకు అనుకూలంగా జలాలను తరలించేందుకు, దొంగలించేందుకు మీరు నెల రోజుల సామర్థ్యం పెంచుతున్నారు.

అలాగే ఈ సర్‌ప్లస్ వాటర్ , తెలుగు గంగ 30 టిఎమ్‌సిలు, తర్వాత జిఎన్ఎస్ఎస్ 38 టిఎమ్‌సిలు మొత్తం 68 టిఎమ్‌సిలు మొత్తం ఒక నెల రోజుల లోపు తీసుకు వెళ్లాలని ఎక్స్‌పర్ట్ కమిటీ నిర్ధారించలేదు. బచావత్ అవార్డులో ఎక్కడా చెప్పలేదు. నిజంగా సర్‌ప్లస్ వాటర్ ఎన్ని రోజులలో తీసుకు వెళ్లాలి, ఎప్పుడు తీసుకు వెళ్లాలని ఎక్స్‌పర్ట్ కమిటీ కాల నిర్ధారణ చేశారు. వారు 3 నెలల కాల నిర్ధారణ చే శారు. మూడు నెలల కాలంలో ఈ ఫ్లడ్ వాటర్ మీరు తీసుకువెళ్ల_వచ్చని వారు చెప్పడం జరిగింది ఎక్స్‌పర్ట్ కమిటీ రిపోర్టు . మనకు టైము అని ఉంది. ఒకటి 6 నెలలు, ఇంకోటి మూడు నెలలు అని. 11,500 క్యూసెక్కుల స్థాయి కలిగిన ఈ పోతిరెడ్డి పాడు హెడ్ రెగ్యులేటర్ గుండా ఈ జలాలు 3 నెలల్లో బ్రహ్మాండంగా రాయలసీమకు తరలించవచ్చు. కడపకు తీసుకుపోవచ్చు. తెలుగుగంగకు ఇవ్వవచ్చు. మద్రాసుకు తీసుకువెళ్లవచ్చు.

అయితే ఇదే ఎక్స్‌పర్టు కమిటీ ఇంకొక విషయం చెప్పారు. వాళ్లు ఫ్లడ్ వాటరును తెలుగు గంగ జీఎన్ఎస్ఎస్‌కు పర్మిషన్ ఇస్తూ శ్రీశైలం ఎడమగట్టు కాల్వకు 30 టిఎంసిల నీరు ఇవ్వడం జరిగింది. ఈ 30 టిఎంసిలు మహబూబునగరుకు గాని,

నల్గొండకు గాని, అక్కడ ఉన్నటువంటి పెండింగు ప్రాజెక్టులకు సరిపోవు. నల్గొండకు సంబంధించిన ఎడమగట్టుకు సంబంధించిన 30 టిఎంసిలకు బదులు అదనంగా ఇంకో 20 టిఎంసిలు కేటాయింపులు చేసుకోవచ్చు. మీరు రైట్‌సైడు పోతిరెడ్డి పాడు హెడ్ రెగ్యులేటర్ ద్వారా వంద టిఎంసిల నీరు ఇందులో వరద నీరు కూడా తీసుకుపోతున్న సందర్భం ఉంది కాబట్టి ఎడమ గట్టు కాలువ ద్వారా 30 టిఎంసిలకు బదులు 50 టిఎంసిల నీరు తీసుకువెళ్లేందుకు పర్మిషన్ ఎవరిచ్చారు? ఈ ఎక్స్‌పర్టు కమిటీ రిపోర్టులో నిర్ధారించారు.

ము.1.10

ఎక్స్‌పర్ట్ కమిటి రిపోర్ట్‌లో నిర్ణయించారు. ఇదెవరో చెప్పలేదు. ఎక్స్‌పర్ట్ కమిటి ఎడమగట్టు కాలువద్వారా, సొరంగంద్వారా 30 టి.ఎం.సి.లకు బదులు 50 టి.ఎం.సి.లు తీసుకెళ్లే అవకాశం ఉన్నదని చెప్పారు. 30 టి.ఎం.సి., 20 టి.ఎం.సి.లు అదనంగా తీసుకువెళ్లగల అవకాశాలను గత ప్రభుత్వాలు ఎప్పుడూ గమనంలోకి తీసుకోలేదు. ఈ నీటిని ఎడమగట్టు కాలువద్వారా ఎన్ని నెలల్లో తీసుకువెళ్లాలో కూడా చెప్పారు. 6 నెలల్లో తీసుకెళ్లాలి. ఎడమగట్టు కాలువద్వారా 50 టి.ఎం.సి.ల జలాలను నల్గొండ జిల్లాకు తరలించాలని స్పష్టంగా ఎక్స్‌పర్ట్ కమిటి చెప్పింది. ఎడమగట్టు కాలువద్వారా ఆ 50 టి.ఎం.సి.ల నీటిని నల్గొండ జిల్లాకు ఈరోజువరకు ఇవ్వకపోవటానికిగల కారణం ఏమిటి? ఇదివరకటి ప్రతిపాదనలు ఎక్కడకుపోయాయి? నల్గొండ జిల్లాకు 6 నెలల్లో ఇవ్వాలని ఎక్స్‌పర్ట్ కమిటి చెప్పినది. పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్‌ద్వారా 3 నెలలు, 6 నెలల్లో తీసుకువెళ్లవలసిన జలాలను 30 రోజులకు కుదించారు. ఎడమగట్టు కాలువ వ్యాసార్ధము, సొరంగ వ్యాసం పెంచాలని గౌరవ మంత్రివర్యులను నేను మంత్రిగా ఉన్నప్పుడు కూడా అడిగాను. తెలంగాణా ప్రాంతానికి, నల్గొండ జిల్లాకు ప్రతిపాదిస్తున్న సొరంగం ద్వారా 30 టి.ఎం.సి.లు, 50 టి.ఎం.సి.ల నీరు వచ్చే అవకాశమే లేదు. సొరంగ వ్యాసార్ధం పెంచాలి. మీరు ప్రతిపాదించిన ఎడమగట్టు కాలువ సొరంగ వ్యాసం ద్వారా నల్గొండ జిల్లాకు రాగలిగిన జలాలు 20 టి.ఎం.సి.లు మాత్రమే. రైట్‌సైడ్ పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్‌ద్వారా వరదనీరు 68 టి.ఎం.సి.లు తీసుకుంటారు, నికర జలాలు 34 టి.ఎం.సి.లు తీసుకుంటారు.

మిస్టర్ స్పీకర్: దీనిపైన, ఈ సబ్జక్ట్‌పైన అన్ని పార్టీల గౌరవసభ్యులు మాట్లాడారు. దానిపై మినిష్టర్‌గారు, ముఖ్యమంత్రిగారు సమాధానం చెప్పిన తరువాత మరల ఇప్పుడు క్లారిఫికేషన్స్‌పైన ఉన్నాము. తొందరగా పూర్తిచేయండి.

డా. జి. విజయరామారావు: సర్, మీకు ఒక విషయం మనవిచేస్తాను. నిన్న ముఖ్యమంత్రిగారు మట్లాడుతూ ఎక్స్‌పర్ట్ కమిటీలో లేదా, 34,000 క్యూసెక్కులకు పెంచాలని గతంలోనే నిర్ణయం జరిగిందని, తాను కేవలం 6,000 క్యూసెక్కులు కలిపి 40,000 క్యూసెక్కుల సామర్ధ్యానికి తీసుకువెళుతున్నానని చెప్పారు. అది ఎక్స్‌పర్ట్ కమిటి రికమెండ్ చేసిందని గౌరవ ముఖ్యమంత్రిగారు చెబుతున్నారు. మీద్వారా ముఖ్యమంత్రిగారిని, ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. అదే రిపోర్ట్‌లో, ఎక్స్‌పర్ట్ కమిటి రిపోర్ట్‌లో 39వ పేజీలో శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కెనాల్ స్కీమ్‌క్రింద స్పష్టంగా చెప్పారు, " In view of the backwardness of the district irrigation sector, the committee considered a further allotment of 20 T.M.C. of water and also recommended a detailed investigation for extension of the scheme in Nalgonda area." ఎక్స్‌పర్ట్ కమిటి రిపోర్ట్‌లోగాని, బచావత్ అవార్డ్‌లో రిపోర్ట్‌లోగాని వారికి కావలసిన, కన్వీనియెంట్‌గా ఉన్న, అనుకూలంగా ఉన్న పేరాలను, సెంటెన్స్‌లను క్వోట్‌చేస్తూ కరువుపీడిత తెలంగాణా ప్రాంతానికి సంబంధించి జలాల కేటాయింపు విషయంలో ముఖ్యమంత్రిగారు, గౌరవ ఇరిగేషన్ మంత్రిగారు ఎక్కడా కూడా బహిర్గతం చేయకుండా దాటవేసే ప్రయత్నం స్పష్టంగా చేశారు.

శ్రీశైలంలో అదనపు జలాలు ఉన్నాయి. ఈ పంచాయితీ అంతా లేకుండా శ్రీశైలంలో వరదనీరు ఉన్నాయి కాబట్టి, అదనపు జలాలు ఉన్నాయి కాబట్టి పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ద్వారా, తెలుగుగంగద్వారా, జి.ఎన్.ఎస్.ఎస్.ద్వారా రాయలసీమ ప్రాంతానికి సాగునీరు అందిస్తే చాలా సంతోషం. ఈ నిర్ణయంకంటే ముందు శ్రీశైలం డ్యామ్నుండి, కృష్ణా నదినుండి మహబూబ్నగర్ జిల్లాకు సంబంధించిన అనేక ప్రాజెక్ట్లకు కూడా వరదనీరు ఇవ్వాలని గతంలో నిర్ణయం జరగలేదా? నెట్టెంపాడు, కల్వకుర్తి ప్రాజెక్ట్లకు కూడా శ్రీశైలంనుండి 25 టి.ఎం.సి.ల నీరు ఇవ్వాలని ఇదే ఎక్స్పర్ట్ కమిటీ రిపోర్ట్లో చెప్పింది. అట్లాగే ప్రభుత్వం నిర్ణయంచేసి ఆయా ప్రాజెక్ట్లను లిఫ్ట్ ఇరిగేషన్లోకి తీసుకునే విషయంలో 15, 20 సంవత్సరాలనుండి ఒక్క అడుగు కూడా ముందుకుపడదు. నిన్న చర్చ జరిగిన సందర్భంగా మహబూబ్నగర్, నల్గొండ జిల్లాలకు వరదనీరు తరలించే కార్యక్రమంగాని, ప్రణాళికగాని స్పష్టంగా బహిర్గతం చేయకపోవటం ప్రభుత్వంయొక్క మోసపూరితమైన చర్యే. క్రొత్త ట్రిబ్యునల్ వచ్చింది.

మిస్టర్ స్పీకర్: ఈవిధంగా అడిగితే క్లారిఫికేషన్స్ రావు. క్లారిఫికేషన్స్ కోసం మైకు తీసుకున్నారు. నిన్న ఆల్మోస్ట్ 45 నిమిషాలు మాట్లాడారు. అందరూ దీనిపైన మాట్లాడారు. తరువాత మినిస్టర్గారు సమాధానం చెప్పాలి. ఇప్పుడు ఇట్లా గంటసేపు మాట్లాడితే క్లారిఫికేషన్ ఎక్కడ వస్తుంది? క్లారిఫికేషన్స్ అంటే ఈవిధంగా ఉంటాయా చెప్పండి. సబ్జెక్ట్ సెన్సిటివ్గా ఉంది కాబట్టి మీరు కొంచెం ఎక్కువ టైమ్ తీసుకుంటున్నారు. మరల చర్చ తరువాత రెండవ రౌండ్ చర్చ అంటే ఎట్లా?

SRI PONNALA LAKSHMAIAH: Sir, I am bringing it to your notice. ఇది స్వల్పకాలిక చర్చగా ప్రారంభమైనది. ఇది నాల్గవ రోజు.

శ్రీ నాయని నర్సింహారెడ్డి: ఎందుకు నడిపించారు? ఎవరు నడిపించమన్నారు? మీరు కావాలని చేశారు. ఇదంతా తెలంగాణాకు అన్యాయం చేయటానికి చేసే కుట్ర.

MR. SPEAKER: I am suggesting to all the members, one round of discussions అయిపోయాయి. క్లారిఫికేషన్స్ విషయంలో బ్రీఫ్గా ఉండాలని కోరుతున్నాను. I request all the members to please finish their clarifications early.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య: అధ్యక్షా, పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ విషయంలో స్వల్పకాలిక చర్చ జరుగుతోంది. చాలా విషయాలు ఇంకా అడుగుతున్నారు. నేను సమాధానం చెప్పటానికి వెనుకాడను. నాకు తగిన సమయం ఇస్తే అన్ని వివరాలతో సభ ముందుకువస్తాను.

డా. జి. విజయరామారావు: అధ్యక్షా, వరద నీటికి సంబంధించిన ప్రాజెక్ట్లు ఇవి. పోతిరెడ్డిపాడునుండి వరద నీరు పంపించే ప్రయత్నం. వరదనీరు పేరు మీద నికరజలాలను తరలించే ప్రయత్నం. నాగార్జునసాగర్, శ్రీశైలంలనుండి వరదనీటి కొలమానాలు తీసుకోకుండా ప్రకాశం బ్యారేజ్పైన కొలతలు తీసుకున్నారు. అక్కడ డేటా కలెక్ట్చేశారు. ప్రభుత్వం అందిస్తున్న లెక్కల ప్రకారమే 400 టి.ఎం.సి.ల వరదనీరు ఉన్నవి. ఈ సంవత్సరం ఎక్కువగా ఉన్నదని ప్రభుత్వం లెక్కలు చెబుతుంది. ఒకవేళ 400 టి.ఎం.సి.లు లేక 500 టి.ఎం.సి.ల వరదనీరు ప్రతి సంవత్సరం లేదా వారు ఆశించిన 75 సంవత్సరాల డిపెండబిలిటితో లభ్యం అయితే రాబోయే కాలంలో పూర్తిస్థాయిలో అవి ఆంధ్రప్రదేశ్కు వచ్చే అవకాశమే లేదు. ఆ వరదనీరు

తమకు కూడా కావాలని, అందులో తమ వాటా ఉన్నదని, తమ వాటా తమకు పంచమని కర్ణాటక, మహారాష్ట్ర ప్రభుత్వాలు క్రొత్త ట్రిబ్యునల్ముందు డిమాండ్ చేస్తున్నాయి. అదే ప్రభుత్వం ట్రిబ్యునల్కు కూడా చెప్పింది. సెక్షన్ (ఎ) ప్రకారం మనకు వరద నీటిపై సంపూర్ణ హక్కు ఇవ్వలేదు, వాడుకునే అవకాశమే ఇవ్వబడింది. రేపు నూతనంగా ఏర్పాటైన ట్రిబ్యునల్ వారియొక్క రిపోర్ట్లో వరద నీటిని కూడా పైన ఉన్న అన్ని రాష్ట్రాలకు సమానంగా పంపిణీచేస్తే, వారి పరీవాహకప్రాంతానికి అనుకూలంగా పంపిణీ జరిగితే మన రాష్ట్రానికి 100 టి.ఎం.సి.ల వరదనీరు కూడా వచ్చే అవకాశం లేదు. 100 టి.ఎం.సి.ల నీరు కూడా రాకపోతే, వచ్చిన నీరంతా మీరు పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ద్వారా తీసుకెళితే ఎస్.ఆర్.బి.సి, నెట్టెంపాడు, కల్వకుర్తి ప్రాజెక్టులు, మహబూబ్నగర్ జిల్లా ఏమి కావాలి?

మ.1.20

సర్, ఇక్కడొక విషయం గమనించాలి.

మిస్టర్ స్పీకర్: మీరు క్లారిఫికేషన్సే అడుగుతున్నారు కదా?

డా. జి. విజయరామారావు: సర్, పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ సామర్థ్యాన్ని 40 వేల క్యూసెక్కులకు పెంచడం వలన దాని నిర్మాణాన్ని అన్ని హంగులతో పూర్తి స్థాయిలో కంప్లీట్ చేసిన తరువాత అక్కడి రైతుల కోసం రోజుకు దాదాపు మూడు నాలుగు టి ఎం సి ల చొప్పున నీరు తీసుకుపోతారు. రెండేళ్ల తరువాత వరద నీరు రాకున్నా నికర జలాల నుండి బలవంతాన ఫోర్సిబుల్గా తీసుకుపోని అవకాశాలు ఏమీ లేవు. అలా కూడా తీసుకుంటారు. మొన్న నీరు రాకముందే స్థానిక ఎమ్ ఎల్ ఎ మరియు ఎంపిలు అక్కడ లభ్యమైన నీటిని తరలించుకుపోయినసందర్భాలలో దీనిని ఏ విధంగా కంట్రోల్ చేస్తారు? అక్కడ మిలిటరీని పెడతారా? పోలీసులను పెడతారా? ఈ హెడ్ రెగ్యులేటర్కు సంబంధించి తూములను సక్రమంగా పర్యవేక్షించడానికి ప్రభుత్వ పరంగా అధికారం వుండగలిగిన సంస్థకు అప్పగిస్తారా? ఎవరికి ఇస్తారు? దానిని నిర్మాణం చేసి వట్టిగా గాలికి పెడితే కండబలం, గూండాయిజం ద్వారా నీటిని తరలించుకుపోతే ఎలా అడ్డుకుంటారు? మా భయం ఏమంటే క్రింద దాదాపు 150 టి ఎం సి లకు సరిపోయే జలాశయాన్ని నిర్మాణం చేశారు. రేపు ఈ పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ నిర్మాణమైతే శ్రీశైలం జలాలను తరలించుకుపోయేందుకే ఈ ప్రతిపాదన. ఇక చివరి క్లారిఫికేషన్ సార్. శ్రీశైలంలో వున్న జలాలను మీరు సక్రమంగా నాగార్జున సాగర్, తరువాత క్రిష్ణా డెల్టాకు పంపిస్తే, శ్రీశైలం డ్యాం దగ్గర మొదటిసారి విద్యుచ్ఛక్తి ఉత్పత్తి చేస్తారు. ఆ తరువాత మళ్లీ నాగార్జున సాగర్ వద్ద విద్యుచ్ఛక్తి ఉత్పత్తి చేస్తారు. ఈ విధంగా రెండు సార్లు విద్యుత్తు ఉత్పత్తి అయిన తరువాత డెల్టాకు పోతాయని గౌరవమంత్రి గారు అన్నారు. ముఖ్యమంత్రిగారయితే నేను గోదావరి జలాలను దుమ్ముగూడెం, నాగార్జునసాగర్కు ఎత్తిపోతల పథకం ద్వారా తరలిస్తామంటున్నారు. దుమ్ముగూడెం నుండి సాగర్ వరకు ఎంత విద్యుచ్ఛక్తి ఖర్చు పెట్టి లిఫ్టుల ద్వారా ఎత్తాల్సి వుంటుంది? శ్రీశైలం డ్యాంలో లభ్యమౌతున్న విద్యుచ్ఛక్తి, జలాలను రాయలసీమకు ఉపయోగించడం వలన రాబోయే కాలంలో తెలంగాణా ప్రాంతానికి..........

(మైక్ కట్ అయ్యింది)

మిస్టర్ స్పీకర్: విజయరామారావు గారూ, దయచేసి వినండి. మీరు మాట్లాడేది రికార్డులలోకి పోదు. ఎందుకంటే మైకు కట్ అయింది. క్లారిఫికేషన్స్ ఎవరైనా ఒకటి, రెండు లేదా మూడు అడుగుతారు. మీరు సీనియర్ మెంబర్. పైగా నిన్న ఈ విషయం మీద 40 నిమిషాలు మాట్లాడారు. మీరు కేవలం క్లారిఫికేషన్స్ అడగండి.

డా. జి. విజయరామారావు: సర్, మాకు చాలా అనుమానాలున్నాయి. ఈ ప్రభుత్వం మీద నాకు నమ్మకం లేదు సార్. పోతిరెడ్డి పాడు హెడ్ రెగ్యులేటర్ ద్వారా శ్రీశైలం జలాలను తరలించుకుపోయే కుట్ర, మోసం జరుగుతోంది కాబట్టి ఈ 170

జి.ఒను తక్షణమే రద్దు చేసి పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ సామర్థ్యాన్ని పెంచే కార్యక్రమాన్ని ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని టి.ఆర్.ఎస్ పక్షాన డిమాండ్ చేస్తున్నాము. దీనిని ప్రభుత్వం తక్షణమే ఉపసంహరించుకోవలసిన అవసరం ఉంది.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు: అధ్యక్షా, ....

శ్రీ నోముల నర్సింహయ్య: మాకు అవకాశం ఇవ్వలేదు సార్.

మిస్టర్ స్పీకర్ : మీకు అవకాశం ఇస్తాను. Let the Leader of the Opposition complete his speech. Later, I will come to you.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు (కుప్పం ): అధ్యక్షా, నిన్న మీరు నాకు మాట్లాడడానికి అవకాశం ఇచ్చారు. నేను కొంత టైం కావాలని అడిగాను. అందువల్ల మీరు వాయిదా వేసి ఈరోజు నాకు మాట్లాడడానికి అవకాశం ఇస్తున్నారు. ఇప్పుడు ఒకటిన్నర అవుతున్నది. నాకు టైం ఇస్తే మాట్లాడడానికి అబ్జెక్షన్ లేదు. ఎందుకంటే, ఇది ఇంపార్టెంట్ ఇశ్యూ కాబట్టి నాకు కొంత ఎక్కువ టైం కావాలి.

మిస్టర్ స్పీకర్: అప్రాక్సిమేట్‌గా ఎంత టైం కావాలి?

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు: ముప్పై నుండి నలభై నిమిషాలు కావాలి సార్. ఎందుకంటే, ఇది ఇంపార్టెంట్ ఇశ్యూ.

మిస్టర్ స్పీకర్ : నరసింహయ్య గారు! ఇప్పుడు సమయం 1.25 అయ్యింది. లీడర్ అఫ్ ది అపోజిషన్ మాట్లాడిన తరువాత మీరు మాట్లాడుదురు గాని. ఇప్పుడు మాట్లాడతారా లేక రేపు మాట్లాడతారా?

డా.జి. విజయరామరావు: రేపటి రోజు ఈ సమావేశాలకు చివరి రోజు. రేపటి రోజున ఈ విషయం మీద చర్చ లేకుండా చేస్తారా? రేపు పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ అంశం కనిపించకుండా చేసే పద్ధతి సార్ ఇది. ఈరోజు సాయంకాలం తీసుకోండి సార్.

మిస్టర్ స్పీకర్: నరసింహయ్య గారూ, ఇప్పుడే కంటిన్యూ చెయ్యమంటారా?

శ్రీ నోముల నర్సింహయ్య: కంటిన్యూ చెయ్యండి సార్. దీనిని ఈరోజే పూర్తి చెయ్యవలసిన అవసరం ఉంది.

మిస్టర్ స్పీకర్ : మినిస్టర్ గారు! ఇప్పుడు రెండు ఆప్షన్స్ ఉన్నాయి. ఇప్పటికే 1.25 అయ్యింది కాబట్టి లీడర్ అఫ్ ది అపోజిషన్ అరగంట మాట్లాడతానంటున్నారు కాబట్టి ఇప్పుడే కంటిన్యూ చేద్దామా లేక రేపు తీసుకుందామా?

శ్రీ నాయిని నరసింహారెడ్డి: ఈరోజు సాయంకాలం పెట్టండి సార్.

శ్రీ కె. రోశయ్య: సార్, నిన్న ప్రతిపక్ష నాయకులు లేచినప్పుడు అప్పటికే సమయం మ. 2.00 గంటలు అయ్యింది. కాబట్టి రేపు మాట్లాడతానని అన్నారు. దానికి కట్టుబడి ఆయన ఈరోజు మాట్లాడడానికి మీరు అనుమతిస్తానన్నారు. కాని ఇప్పుడు సమయం ఒకటిన్నర అవుతున్నది కాబట్టి ఈరోజు సాయంకాలం గవర్నమెంట్ బిల్స్ తప్ప రెండవది సాధ్యం కాదు. కాబట్టి ఈ

అంశాన్ని రేపు తీసుకోడానికి ప్రభుత్వానికి ఎలాంటి అభ్యంతరం లేదు. దయచేసి అర్థం చేసుకోండి. ప్రతిపక్షనాయకులు ఇక్కడే ఉన్నారు. నేను ఒకటే మనవి చేస్తున్నాను. సాయంత్రం గవర్నమెంట్ బిజినెస్ చూసుకోవాలి. చాలా బిల్స్ ఉన్నాయి. రేపు క్వశ్చన్ అవర్ కాగానే మిగిలిన బిజినెస్ లేకుండా దీనిపైనే టేకప్ చేద్దాము. రేపు అలాగే చెయ్యండి.

MR. SPEAKER: The House is adjourned to meet againt at 4.30 pm today evening.

(The House then adjourned at 1.30 pm)

(మధ్యాహ్న భోజన విరామం అనంతరం సభ తిరిగి సాయంత్రం 4.30 గంటలకు ప్రారంభమైనది.)
(అధ్యక్ష స్థానంలో గౌరవ సభాపతి ఉన్నారు.)
***********

## ప్రభుత్వ బిల్లులు

## 2005, ఆంధ్రప్రదేశ్ విలువ ఆధారిత పన్ను ( సవరణ)బిల్లు
**(2005/ఎల్.ఎ.బిల్.నెం.31 ) (ఆమోదించబడినది)**

MR. SPEAKER : Now, I will request the Minister for Commercial Taxes to move Bill No.2005. i.e., the Andhra Pradesh Value Added Tax (Amendment) Bill, 2005.

SRI K RAMAKRISHNA : Sir, with your permission, I beg to move :

" that the Andhra Pradesh Value Added Tax (Amendment) Bill, 2005 be taken into Consideration."

శ్రీ కె. కళావెంకట్రావు (ఉణుకూరు) ః అధ్యక్షా, ఈ బిల్లు యొక్క ఉద్దేశ్యాలేమిటో మంత్రిగారు చెబితే బాగుంటుంది.

శ్రీ కొణతాల రామకృష్ణ ః అధ్యక్షా, ఈ అమెండ్‌మెంట్స్ మూవ్ చేయడానికి గల కారణాలు గౌరవ సభ్యులు తెలియజేస్తున్నాను. ఈ రాష్ట్రంలో వ్యాట్‌ను ఫస్ట్ టైమ్ 2005 నుంచి మొదలు పెట్టాం . కొత్త చట్టం అయినందు వల్ల కొన్ని ముఖ్యమైన సవరణలు చేయవలసి వచ్చి ఈ బిల్లు పెట్టాం . ఆగస్టు 27, 2005 నుండి జరిగిన వర్క్స్ కాంట్రాక్ట్ విషయంలో ఒక ఆర్డినెన్స్ తీసుకు

రావడం జరిగింది. గవర్నమెంట్ వర్క్స్ మీద 4 శాతం పన్ను విధించి ప్రైవేట్ వ్యక్తుల దగ్గర కాంపొజిషన్‌లో రెండు శాతం పన్ను విధించే పద్ధతి ఉండేది. ఇప్పుడు దాన్ని నాలుగు శాతానికి మార్చడానికి ఈ బిల్లు రూపంలో ప్రవేశపెట్టడం జరిగింది. వేరే ఇతర అంశాలలో నాలుగు జి.ఒలు గతంలో ఇశ్యూ చేసి ఆ జి.ఒలు కాలపరిమితి లోపల సవరణల ద్వారా ఈ బిల్లులో ప్రతిపాదించి షెడ్యూల్ 1,3,4,6 లలో సుమారు 23 సవరణలు తీసుకురావడం జరిగింది. వీటిల్లో కొన్ని కొత్త ఐటమ్స్‌ను ఎగ్జెంప్ట్ చేయడానికి ప్రతిపాదించడం జరిగింది. రైతులు ఉపయోగించే స్ప్రేయర్స్ అదే విధంగా కొన్ని ఇతర ఐటమ్స్‌ను నాలుగు శాతం పన్ను పరిధి లోకి తీసుకురావడం జరిగింది. రైతులకు ఉపయోగపడే టెన్ .హెచ్.పి మోటార్ పంప్ సెట్స్ ను నాలుగు శాతానికి తీసుకురావడం జరిగింది. బయో ఫెర్టిలైజర్స్, స్ప్రింక్లర్స్, పెస్టిసైడ్స్, సిసి పోల్స్, పి.వి.సి పైప్స్, హవాయి చెప్పల్స్ మొదలైన ఐటమ్స్‌లో కొన్నింటికి కన్సెషన్స్ అండ్ ఎగ్జెంప్షన్స్ ఇచ్చి సుమారు 23 సవరణలను ఈ బిల్లు ద్వారా తీసుకురావడం జరిగింది. వాటిని ఆమోదించవల సిందిగా కోరుతున్నాను. ఈ సవరణలను ఆమోదించమని కోరే ముందు ఈ బిల్లులో కొన్ని కరెక్షన్స్ చేయవలసిన అవసరం ఉందని తెలియజేస్తున్నాను. చిన్న చిన్న వెర్బల్ కరెక్షన్స్ వంటి ఆరు తప్పులున్నాయి. ఆ కరెక్షన్స్ ఆమోదించమని కోరుతు న్నాను.

శ్రీ వై. రామకృష్ణుడు: అధ్యక్షా, ఒక్కొకసారి బిల్లుల్లో మిస్టెక్స్ వస్తుంటాయి. ఏ ప్రభుత్వం ఉన్నా దానిని కాదనలేము. అయితే, కరెక్షన్స్ ఐడెంటిఫై చేసిన తరువాత అఫీషియల్ అమెండ్‌మెంట్స్ రూపంలో రావాలే తప్ప ఇప్పటికిప్పుడు కరెక్ట్ చేయడ మన్నది సరైన ప్రొసీజర్ కాదు. ఇవన్నీ కూడా దృష్టిలో పెట్టుకోవలసిన అవసరం ఉంది. ఇన్‌స్టాంట్‌గా కరెక్ట్ చేయడమన్నది మంచి పద్ధతి కాదు. అఫీషియల్ అమెండ్‌మెంట్స్ మూవ్ చెయ్యాలి. మూవ్ చేసి, పాస్ చేసుకోండి. తప్పులేదు.

శ్రీ కె. కళా వెంకట్రావు: సార్, బిల్లు 31 ఆఫ్ 2005 గురించి మంత్రి గారు తెలియజేసారు. ఇందులో కాంట్రాక్ట్ వర్క్స్ సంబంధించి అమెండ్‌మెంట్స్ తీసుకొస్తున్నారు. ముందు రెండు శాతం ఉన్నదాన్ని ఇప్పుడు నాలుగు శాతం స్లాబ్ క్రింద తీసుకొ స్తున్నారు. సార్, వ్యాట్ సిస్టమ్ వచ్చి ఈ సంవత్సరంలో ఆరు నెలలు పూర్తి అయ్యింది. ఈ 2 శాతం చొప్పున ప్రభుత్వం ఈ ఇయర్ ఎంత ఎక్స్‌పెక్ట్ చేసింది? ఈ సిక్స్ మంత్స్‌లో గవర్నమెంట్‌కి వచ్చిన ఇన్‌కమ్ ఎంత? రెండు శాతం నుండి నాలుగు శాతా నికి మార్చడం వల్ల ఎంత ఇన్‌కమ్ ఎక్స్‌పెక్ట్ చేస్తున్నారో స్పష్టంగా తెలియజెయ్యవలసిన అవసరం ఉంది. అలాగే, ఈ యాక్ట్ అమలు లోకి వచ్చినతరువాత అగ్రికల్చరిస్ట్స్‌కి, మిగతా వాళ్లకు కొన్ని కన్సెషన్స్ ఇచ్చారు. ఇంకా కొన్ని ఏరియాస్ ఉన్నాయి. కొత్త యాక్ట్ కాబట్టి ఆరు మాసాలలో వసూలు చెయ్యడంలో కాని వాల్యూ అసెస్ చెయ్యడంలో కొంత ఇబ్బంది ఉంది. ఆరు మాసాలు గడచి పోయింది కాబట్టి ఏ విధంగానైతే కాంట్రాక్టర్స్ వచ్చి రిప్రజెంటేషన్ ఇచ్చారో ఆ తరువాత వారి విషయంలో రెండు శాతం నుండి నాలుగు శాతానికి మార్చాలనుకుంటున్నారో అదే విధంగా చిన్న చిన్న వాళ్ల విషయంలో కూడా మన పట్టణాలలో ఉండే ఛేంబర్ ఆఫ్ కామర్స్ ద్వారా చెయ్యాలని మనవి చేసున్నాను. గవర్నమెంట్ కొంతమందికి ఎగ్జెంప్షన్ ఇచ్చి స్వంతంగా అసెస్ చేసుకునే అవకాశం కల్పించింది. కాని, కొత్త ట్యాక్స్ వల్ల అనేకమైన కాంప్లికేషన్స్ ఉన్నాయి. పెద్ద పెద్ద కంపెనీ వాళ్లయితే ఫరవాలేదు. వారు ఆడిటర్స్‌ను ఎంగేజ్ చేసుకొని పే చేసే కెపాసిటి ఉంటుంది. పెద్ద పెద్ద వ్యాపారస్తులలో కూడా ఆ కెపాసిటీ ఉంటుంది. అయితే ట్యాక్స్ పే చేసే చిన్న చిన్న వ్యాపారస్తులు ఎవరైతే ఉన్నారో, వారికి కొంచెం కష్టంగా ఉంటుంది. ఆరు నెలల తరువాత ఛేంబర్ ఆఫ్ కామర్స్ ద్వారా ఈ డిఫరెంట్ ఏరియాస్‌లో ఉండి పన్ను పే చేసే వాళ్లను గురించి కూడా ఆలోచించాలి. ఏదైతే కాంట్రాక్టర్స్‌కు రాయితీ ఇస్తున్నారో చిన్న చిన్న వాళ్ల విషయం కూడా ఆలోచించి వాళ్లకుండే కష్టసుఖాలు తెలుసుకొని అది కూడా చేస్తే బాగుంటుంది. ఈ ఏడాది టార్గెట్ ఎంత? ఇంతవరకు వచ్చిన అమౌంట్ ఎంత? వ్యాట్ వచ్చిన తరువాత ఏ ఏ ఏరియాస్‌లోనైతే స్టేట్స్ దెబ్బతింటున్నాయని అనుకుంటున్నారో దానికి సంబంధించి సెంట్రల్ గవర్నమెంట్ నుండి వచ్చే కాంపెన్‌సేటరీ అమౌంట్ ఆరు నెలల కాలంలో ఎంత వస్తుందో ఒక ఐడియా ఉంటుంది కాబట్టి ఆ విషయాన్ని కూడా సభకు తెలియజేయాలని కోరుతున్నాను. మనం నష్టపోయిన అమౌంట్‌ను సెంట్రల్ గవర్నమెంట్ భర్తీ చేస్తుందనే మాట గతంలో విన్నాము. అందువల్ల పాత రెవెన్యూస్‌ను కంపేర్ చేసుకుంటే

ఈ ఆరు నెలల కాలంలో  నష్టపోయిన రెవెన్యూ ఎంత? సెంట్రల్ గవర్నమెంట్ ఇచ్చింది ఎంత అన్నది స్పష్టంగా తెలియజేస్తే బాగుంటుంది.
సా.4.40

ఈ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ద్వారా చిన్న చిన్న వ్యాపారస్తుల కష్టసుఖాలు కనుక్కొని వారికి వెసులుబాటు కలిగించాలని కోరుకుంటున్నాము.

శ్రీ వై. రామకృష్ణుడుః మేము సపోర్టు చేసినా, చేయకపోయినా బిల్లు పాస్ చేసుకుంటారు.  క్లారిఫికేషన్సు చెప్పారు.

శ్రీ కె. రోశయ్యః రామకృష్ణుడు గారు వాల్యూ యాడెడ్ యాక్టు వచ్చింది.  వాళ్లు తెచ్చిన యాక్టును  ఇంప్లిమెంట్ చేస్తుంటే సపోర్టు చేయడం , చేయకపోవడం ఎక్కడ వస్తుంది?  సపోర్టు చెయ్యము అంటే  వారే ఎక్స్‌పోజ్ అవుతారు.

శ్రీ వై .రామకృష్ణుడుః లెజిస్లేటివ్ అఫైర్స్ మినిస్టర్‌గారు కరెక్ట్‌గానే చెప్పారు.   ఒరిజినల్ వ్యాట్ యాక్ట్ బిల్లు వచ్చినప్పుడు మేము సపోర్టు చేశాము.  తరువాత అమెండ్‌మెంట్సుది వారిదే పూచి.ఒరిజినల్ బిల్ ప్రవేశపెట్టినప్పుడు వ్యాట్‌ను మేము సపోర్టు చేశాము.  పాస్ అయింది.  ఈ అమెండ్‌మెంట్ పూచీ మీది.  వ్యాట్ మంచిది.  వ్యాట్ తీసుకురావడం నేషనల్ వైడ్  అభిప్రాయం .  ప్రధాన లక్ష్యాలు  సరిగా ఇంప్లిమెంట్ అవుతున్నాయా, లేదా? అనేది ప్రశ్న.  వ్యాపారస్తుల మీద హెరాస్‌మెంట్ పెరుగుతుందని అపోహ  వ్యాపారస్తులలో ఉంది.  అది క్లారిఫై చేయాలి.  వ్యాట్ రావడం వల్ల  ఒక క్యాటగిరీలో ఎగ్జెమ్షన్స్ రేట్సు తగ్గుతాయి. రెండవది రేట్సు పెరుగుతాయి.  రేట్లు తగ్గిన చోట  కన్స్యూమర్స్ మీద కనపడడం లేదని చూస్తున్నాము.  ఏ కమాడిటీస్ మీ యాక్చువల్ వ్యాట్ ఇంప్లిమెంటేషన్ ఎసెస్‌మెంట్ చేశారు?   ఇండస్ట్రీస్ అడ్వాంటేజ్ తీసుకొని ఇంకా రేట్సు పెంచారని అపోహ కలిగిస్తుంది.  రేట్సు తగ్గవలసిన కమాడిటీస్ తగ్గలేదు.  ఇంకా పెరిగాయని అపోహ ఉంది.  అది క్లారిఫై చేయాలని  కోరుతున్నాను.

శ్రీ కొణతాల రామకృష్ణః కళా వెంకట్రావుగారు, రామకృష్ణుడుగారు సపోర్టు చేస్తూ కొన్ని క్లారిఫికేషన్సు అడిగారు.  వాటి విషయంలో వర్క్స్ కాంట్రాక్ట్ సింప్లిఫై చేయడానికి కావలసిన విధంగా గతంలో 8 శాతం ఉన్న దానిని 4 శాతానికి తగ్గించి ప్రయివేటు వర్క్స్ మీద  కంపోజిషన్ మీద 2 శాతం పెట్టిన వాటిని ఇప్పుడు 4 శాతం పెంచడం జరిగింది.  గత ఏడాది 8 శాతం మీద రు.160కోట్లు ఆదాయం వచ్చింది.  ఈ ఏడాది సుమారు  వర్క్స్ కాంట్రాక్ట్ మీద  రు.200కోట్లు వస్తుందని ఇప్పుడు హెడ్ సోర్స్ పెట్టడం జరిగింది. వ్యాట్ కలెక్ట్ అయ్యే విధంగా గవర్నమెంట్ ఏజన్సీ అయితే  గవర్నమెంట్ డిడక్ట్ చేసుకొని పేమెంట్ ఇచ్చే విధంగా పెట్టాము.  లేట్ అయితే 12 శాతం వడ్డీ ఇచ్చే  క్లాజ్ పెట్టడం జరిగింది.ఈ ఏడాది వ్యాట్ వచ్చిన తరువాత గతంలో రేట్సు తగ్గటం వల్ల  రెవిన్యూ లాస్  రు.750కోట్లు ఉంటుందని అనుకున్నాము.  ఆ ప్రకారంగా రెవిన్యూ లాస్ కాస్త ఉంది.  ముఖ్యంగా మనం 20 శాతం నుండి 12.5 శాతానికి తగ్గించిన టాక్స్ వల్ల సుమారు రు.450కోట్లు రెవిన్యూ లాస్ ఉంటుందని అంచనా వేయడం జరిగింది.   టాక్సు రేట్సు పెరగడం వల్ల సుమారు  రు.100 కోట్లు ఆదాయం ఉంటుంది.  ఇన్‌పుట్ లాస్ టాక్స్ రేటు రిఫండ్ ఇవ్వడం వల్ల రు.400 కోట్లురిఫండ్ ఇవ్వవలసి ఉంటుంది.  వెరసి రు.750 కోట్లు స్ట్రెయిట్‌గా రెవిన్యూ లాస్ రాష్ట్రానికి ఉన్న పరిస్థితులలో  దీనికి ప్రిపేరై మొత్తం వ్యాట్‌లోకి వెళ్లడానికి  అంగీకరించి వెళ్లడం జరిగింది.  గత ఏడాది రు.11వేల 22 కోట్లు మనకు టాక్స్ రెవిన్యూ వచ్చింది.  గత ఏడాది 19.8 శాతం గ్రోత్ రేటు ఉంటే అదే ఈ ఏడాది సుమారు 19.36 శాతానికి  బడ్జెట్ ఎస్టిమేట్ వేయడం జరిగింది.  ఆ ఎస్టిమేట్సు ప్రకారం రు.13, 156 కోట్లు ఆదాయం రావలసి ఉంది.  మొదటి ఐదు నెలలు రు.5,434 కోట్లు ఆదాయం వచ్చింది.  గత ఏడాది కంటే ఈ ఆదాయం రు.520 కోట్లు ఖచ్చితంగా వచ్చింది.  క్యుములేటివ్ గ్రోత్ చూస్తే ఆగస్టు నెలాఖరు వరకు 10.9 శాతం క్యుములేటివ్ గ్రోత్ ఉంది.  గ్రోత్ ట్రెండ్ చూస్తే ఏప్రిల్, మే నెలల్లో డిప్రెసివ్ ఫిగర్సులో ఉంది. ఇది రాను రాను ఏప్రిల్‌లో .77 శాతం, మే నెలలో.132 శాతం గ్రోత్, జూన్‌లో 7.23, జూలైలో 14.06 శాతం ఆగస్టులో 18.69

శాతం, ఇప్పుడు 20.42 శాతం గ్రోత్ రిజిస్టర్ అయింది. ఇప్పుడు గ్రోత్‌రేటు ప్రోగ్రెసివ్‌గా ఉంది. కాబట్టి ఈ సంవత్సరం తప్పనిసరిగా 16 నుండి 17 శాతం గ్రోత్ రేటు ఉంటుందని ఆశిస్తున్నాము. గతంలో కేంద్ర ప్రభుత్వంతోఆటోమాటిక్ పెట్టామో దాని ప్రకారం రెవిన్యూ లాస్ ఎంత ఉంటుందో , యావరేజ్ గ్రోత్ రేటు 13.5 శాతం నిర్ణయించడం జరిగింది. దాని ప్రకారం ఫస్టు క్వార్టర్‌లో మొత్తం మూడు నెలల్లో రు.193 కోట్లు రెవిన్యూ లాస్ ఉంటుంది. అది పూర్తిగా కేంద్ర ప్రభుత్వం భరించి ఈ మధ్య దానికి కావలసిన ఆర్డర్సు వచ్చాయి. ఆ అమౌంట్ కేంద్ర ప్రభుత్వం రీఇంబర్స్‌మెంట్ చేస్తున్నది. రెండవది క్వార్టర్ కాలుక్యులేట్ చేయాలి. 13.5 శాతం కంటే ఈ సంవత్సరం గ్రోత్ ఎక్కువగా ఉంటుందని ఆశిస్తున్నాము. ట్రెండ్సు ప్రతి నెల 2 లేక 3 శాతం ఇంప్రూవ్‌మెంట్ ఉంది కాబటి తప్పనిసరిగా మంచి ట్రెండ్సున్నాయి. ఇంకా ఎఫెక్టివ్‌గా మార్చడానికి వీలుగా కార్యక్రమాలు రూపొందించడం జరుగుతుంది. ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఇండస్ట్రీస్ ట్రేడ్ సెక్టార్సుతో సంప్రతింపులు జరిపి ఇబ్బందులున్నచోట, ఇబ్బందులను తొలగించడానికి ప్రయత్నం చేస్తున్నాము. చాలా రాష్ట్రాల కంటే ఈ రాష్ట్రంలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా అంతా మేలు జరిగే కార్యక్రమం జరుగుతుంది. ఇంకా కొన్ని ప్రాబ్లమ్స్ ఉన్నాయి. అవి సరిచేయడానికి కొన్ని చర్యలు తీసుకోవడం జరుగుతుంది. వారు చెప్పింది ఏమిటంటే టాక్స్ తగ్గించిన వాటికి కన్‌స్యూమర్‌కు పాస్ ఆన్ కావడం లేదు. అది వాస్తవము. కన్‌స్యూమర్‌కు పాస్ కాకుండా ట్రేడర్స్ ఎక్స్‌ప్లాయిట్ చేయడం జరుగుతుంది. హోటలీర్సులో గతంలో 8 శాతం ఉంది. మనం 40 లక్షల టర్నోవర్ వరకు ఒక్క పర్సెంట్ చేస్తే అది ఎక్కడ పాస్ ఆన్ అయిన పరిస్థితి కనిపించలేదు. అది రివైజ్ చేసే ఆలోచనలో సంప్రతింపులు జరిపి కొన్ని కార్యక్రమాలు చేస్తున్నాము. ఇప్పటి వరకు మిగతా రాష్ట్రాలతో పోల్చి చూస్తే గ్రోత్ రేటు బాగానే ఉంది. కొత్త సిస్టమ్‌లో హెరాస్‌మెంట్ తగ్గాలని ఆ విధంగా హెరాస్‌మెంట్సు మినిమైజ్ అయ్యాయి. ప్రొసిజరల్ ల్యాప్సెస్ ఉంటే సవరించే కార్యక్రమం చేస్తున్నాము. ప్రవేశపెట్టిన సవరణలు అన్నీ అంగీకరించవలసింది కోరుతున్నాను.

శ్రీ వై. రామకృష్ణుడుః వ్యాట్ ఇంప్లిమెంట్ అయిన ఈ సంవత్సరం హెరాస్‌మెంట్సు ఎక్కడా లేవు. ఇంకా ట్రెయిల్ బేసిస్ మీద ఉన్నాయి. మినిస్టరుగారు అదే చెప్పారు. ఫ్యూచర్‌లో హెరాస్‌మెంట్ పెరుగుతుందనే భయం, ఆందోళన వ్యాపారస్తులలో ఉంది. ఆందోళన పోగొట్టడానికి ఇతర చర్యలు తీసుకుంటారా? కన్‌స్యూమర్‌కు పాస్ అవడం లేదో దానిని రివైజ్ చేస్తామని చెబుతున్నారు. దాని గురించి క్లారిఫై చేయాలి. ఏ కమోడిటీస్ మీద తగ్గించామో తగ్గిన చర్యలు కన్‌స్యూమర్‌కు పాస్ ఆన్ కావాలి. ఆ విధంగా గవర్నమెంట్ చూడవలసిన అవసరం ఉంది.

సా.4.50

అధ్యక్షా, ఇండస్ట్రియలిస్ట్‌లు మరియు మ్యానుఫ్యాక్చరర్స్ అందరూ ట్రిక్స్ ప్లే చేసి, వాళ్లే రెయిజ్ చేసి, మొత్తానికి ఏదో ఒక విధంగా రేటు తగ్గకుండా వుండే విధంగా చేస్తున్నారు. దాని పైన చర్యలు తీసుకోవాలని మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ జి. దేముడు : అధ్యక్షా, తమ ద్వారా మంత్రి గారిని కోరేది ఏమిటంటే 1.7.2005 నాడు ట్రైబల్ అడ్వయిజరీ కమిటీ జరిగింది. ఆ కమిటీలో గౌరవ ముఖ్యమంత్రి గారు అధ్యక్షత వహించారు. అక్కడ వారిని మేము ఒక విషయం అడిగాము. జిసిసి., కొనుగోలు చేసిన వస్తువులపై వ్యాట్ వర్తించకుండా చేయాలని ముఖ్యమంత్రి గారిని మేము అడిగాము. ముఖ్యమంత్రి గారు కూడా ఈ విషయంపై ఎస్యూరెన్స్ ఇచ్చారు. కాని ఈ వ్యాట్‌లో అది తెలుపలేదు. జిసిసి., కొనుగోలు చేసిన వస్తువులపై ట్యాక్స్‌కు సంబంధించి వ్యాట్ నుండి తొలగిస్తారా, లేదా అని తమ ద్వారా గౌరవ మంత్రి గారిని అడుగుతున్నాను.

శ్రీ కె. రామకృష్ణ : అధ్యక్షా, ట్రైబల్ ప్రొడక్ట్స్‌కు సంబంధించి వారు చెప్పిన విషయం పరిశీలనలో వుంది. త్వరలోనే ఒక నిర్ణయం తీసుకుంటాము. గిరిజన మరియు వ్యవసాయ ఉత్పత్తులకు సంబంధించిన విషయాలపైన చర్చలు జరుగుతున్నాయి. తప్పనిసరిగా త్వరలోనే ఒక నిర్ణయం తీసుకుంటాము. రామకృష్ణుడు గారు చెప్పినట్లు ఏయే ఏరియాలకి పాస్–ఆన్ కాలేదో అక్కడ బల్క్ మ్యాన్యుఫ్యాక్చరర్స్‌కి సంబంధించిన కమిటీ వారితో ప్రభుత్వం చర్చలు జరిపి, యంఆర్‌పి.,లు తగ్గించే విధంగా

మాట్లాడుతున్నాము. కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్లడం జరిగింది. వారి మీద తగు చర్యలు తీసుకుంటాము. కాబట్టి బిల్లును అంగీకరించాలని తమ ద్వారా గౌరవ సభ్యులనందరినీ కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ వై. రామకృష్ణుడు ః అధ్యక్షా, మేజర్ ఛేంజస్ అయితే అఫీషియల్ ఎమెండ్‌మెంట్స్‌గా మువ్ చేయమనండి. మైనర్‌గా ఏవైనా టెక్నికల్, క్లెరికల్ అయితే మినిష్టరు గారు చదివితే సరిపోతుంది.

శ్రీ కె. రామకృష్ణ ః అధ్యక్షా, మేజర్‌గా ఎక్కడా లేవు. స్పెల్లింగ్ మిస్టేక్స్‌లో ఒకే వర్డ్ మరలా డూప్లికేట్ కావడం జరిగింది, ఒకసారి చదువుతాను. ఫస్ట్ పేజీలో ' సేల్స్ ట్యాక్స్ లెవీ' అనేది రెండు సార్లు వచ్చినందున రెండవసారి వచ్చిన దానిని తొలగించాలి. 4వ పేజీలో 17వ Item " of all capacities " అనే దానిని తొలగించవలసి వున్నది. 7వ పేజీలో " add entry " అనేది, 8వ పేజీలో " perfusion instead of Transfusion " అనేది. అదే విధంగా 9వ పేజీలో 32.55కు బదులుగా 33.55 వుంది. మొత్తం సవరణలు ఇవే అధ్యక్షా.

SRI Y. RAMAKRISHNUDU: Absolute discretion is there for the Speaker.

MR. SPEAKER : It is O.K. టెక్నికల్‌గా కరెక్ట్‌గా వుండాలని ప్రతి ఒక్కరూ కోరుకోవడం సంతోషం. I am getting absolute co-operation. I am getting reasonably good co-operation right from the morning.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ ః అధ్యక్షా, 5,6 రోజుల వ్యవధిలో 19 బిల్లులు పాస్ చేసుకున్న సందర్భాలు లేవు. మేమంతా కూడా ప్రభుత్వంతో చక్కగా సహకరించడం వలననే ఇంత ఎక్కువగా బిల్లులు పాస్ చేసుకున్నారు. We are actually co-operating with the Government.

MR. SPEAKER: Small amendment to your co-operation. Not 19 bills but 21 bills. The Government has come forward with official amendments

The question is:

> "That the Andhra Pradesh Value Added Tax (Amendment) Bill, 2005 be taken into consideration."

(Pause)

The motion was adopted and the Bill was considered.

<u>CLAUSES 2 and 3</u>

MR. SPEAKER: The question is:

> "That Clauses 2 and 3 do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clauses 2 and 3 were added to the Bill.

<u>CLAUSE 4</u>

SRI KOMIREDDI RAMULU: Sir, I beg to move:

> "That in the proposed sub-section (7) of sub-clause (3) of Clause 4 substitute 'rate of twelve percent (12%) with 'rate of twenty four per cent (24%)."

MR. SPEAKER: Motion moved. The question is:

"That in the proposed sub-section (7) of sub-clause (3) of Clause 4 substitute 'rate of twelve percent (12%) with 'rate of twenty four per cent (24%)."

(Pause)

The motion was negatived and the amendment was lost.

MR. SPEAKER: The question is:

"That Clause 4 do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clause 4 was added to the Bill.

CLAUSES 5 and 6, CLAUSE 1, ENACTING FORMULA AND LONG TITLE

MR. SPEAKER: The question is:

"That Clauses 5 and 6, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clauses 5 and 6, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

SRI KONATHALA RAMAKRISHNA: Sir, I beg to move:

"That the Andhra Pradesh Value Added Tax (Amendment) Bill, 2005 be passed."

MR. SPEAKER: Motion moved. The question is:

"That the Andhra Pradesh Value Added Tax (Amendment) Bill, 2005 be passed.

(Pause)

The motion was adopted and the Bill was Passed.

## 2. 2005, ఆంధ్రప్రదేశ్ న్యాయస్థానాల ఫీజు, దావాల మదింపు ( సవరణ)బిల్లు (2005/ఎల్.ఎ.బిల్.నెం.32 ) (ఆమోదించబడినది)

SRI KONATHALA RAMAKRISHNA: Sir, I beg to move:

"That the Andhra Pradesh Court Fees and Suits Valuation (Amendment) Bill, 2005 be taken into consideration."

MR. SPEAKER: Motion moved.

శ్రీ వై. రామకృష్ణుడు : అధ్యక్షా, దీనిలో మాట్లాడేది పెద్దగా ఏమీ లేదు. ఎవరూ మాట్లాడకపోతే ఎలా అని మా డిప్యూటీ లీడర్ గారు అంటున్నారు. మాది ఒకే ఒక్క సజెషన్. లోక్ అదాలత్‌లో గాని, ఎక్కడైనా అవుటాఫ్ కోర్టు సెటిల్‌మెంట్స్‌కు సంబంధించి రిఫండ్ చేయవలసిన కోర్టు ఫీజులకు సంబంధించి బిల్లును ఒకసారి గమనించవలసిన అవసరమున్నది. కోర్టులలో ఎక్కువగా ఆలస్యం జరుగుతుందనే ఉద్దేశ్యముతో ఈ రోజున క్లెయింట్స్ కూడా విసిగిపోయి బయటనే సెటిల్ చేసుకుంటున్నారు. అవుటాఫ్ కోర్టు సెటిల్ చేసుకొనే పరిస్థితి వచ్చింది. దీనికి సంబంధించి కోర్టులు కూడా సరైన చర్యలు తీసుకోవాలి. ఎందుచేతనంటే త్వరగా జడ్జిమెంట్స్ జరిగితే తప్ప కోర్టుల మీద వున్న నమ్మకం పోయే ప్రమాదం వున్నది. ఎక్కువ సంఖ్యలో కేసులు కోర్టులలో డిలే అవుతున్నాయి. ఆ విధంగా ఆలస్యం జరుగకుండా చూడవలసిన బాధ్యత ప్రభుత్వం మీద వున్నది.

MR. SPEAKER : You have motivated others.

శ్రీ కరణం ధర్మశ్రీ (మాడ్గుల) : అధ్యక్షా, లా కమీషన్ తన 129వ రిపోర్టులో నిర్దేశించిన విధంగా ఎక్కడైతే రాజీ ద్వారా, మధ్యవర్తి ద్వారా కోర్టు పరిధిలో వున్న అంశాలను పరిష్కరించుకొనే ముందు కోర్టులో వున్న గవర్నమెంట్ రిలేటెడ్ కేసులకు సంబంధించి కట్టిన కోర్టు ఫీజును తిరిగి క్షిదారులకు ఇప్పించే విధంగా గౌరవనీయులైన ' లా మినిష్టరు ' గారు ప్రవేశపెట్టినటువంటి ఈ సవరణ బిల్లును నేను పూర్తిగా సమర్థిస్తున్నాను. ఇప్పటి వరకూ ల వివిధ కోర్టు కేసుల వలన క్లెయింట్స్ ముందుగా చెల్లించిన కోర్టు ఫీజులు, కేసులు పరిష్కారం అయిన తరువాత తిరిగి తీసుకోవాలంటే క్లెయింట్స్‌కు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఎందుకంటే వాళ్లకు మళ్లీ లోక్ అదాలత్ సర్టిఫికేట్ ఇచ్చి, ఆ సర్టిఫికేట్ ప్రకారంగా ఫీజులను తిరిగి చెల్లించాలి. క్లెయింట్స్ తిరగలేక పోయినందు వలన ఆ డబ్బును తిరిగి రికవరీ చేసుకొనే అవకాశం లేకపోయింది.

సా 5.00

ఈ బిల్లు వల్ల ఆ పరిస్థితి లేకుండా వాళ్ల ఇబ్బందులు పూర్తిగా పోయే అవకాశం ఉంది. కోర్టు డిక్రీ ఇచ్చిన తర్వాత కలెక్ట ర్‌కు డైరెక్షన్ ఇవ్వడం, ఆ తర్వాత ఫీజు యొక్క ప్రొసీడింగ్స్ కోర్టుకు వచ్చాక , మళ్లీ ఫీజు రికవరీ కోసం అర్జీదారుడు కోర్టులో కేసు ఫైలు చేసి నా డబ్బులు నాకు ఇప్పించడని అనడు . లోక్ అదాలత్ ఇచ్చిన సర్టిఫికేట్‌ను పట్టుకుని తిరగడమే తప్ప క్షిదారులకు ఇంతవరకు చెల్లింపులు మాత్రం జరగడం లేదు. చాలా జాప్యం జరుగుతోంది. ఫైలు అయ్యాక కూడా ప్రయారిటీలో కొంత కాల యాపన చేసి తదుపరి డిడి రూపంలో క్లెయింటుకు చేర్చడం వల్ల ఎంతో సమయం పట్టేది ఇంతవరకు. కాని ఈ బిల్లు వల్ల ఆ పరి స్థితి లేకుండా మేలు జరుగుతుంది. ఉభయ పార్టీల వాళ్లు రాగద్వేషాలతో ఒక సెటిల్‌మెంటుకు రాకుండా కేసు ఫైలు చేస్తూ ఆ వేడిలో డబ్బులు చెల్లించడం జరిగేది. కాని ప్రభుత్వం ఈ బిల్లును ప్రవేశపెట్టడం వల్ల చాలా మేలు జరుగుతుంది. ఈ చట్ట సవర ణలు చాలా విప్లవాత్మకమైనవి. ఇబ్బందులకు గురవుతున్న క్లెయింట్స్ ఈ చట్ట సవరణ ఊరట కలిగిస్తుంది. ఇది మంచి నిర్ణయం . ఆనాడు అసెంబ్లీ సమావేశాలు లేనందున క్లెయింట్స్‌కు అన్యాయం జరుగుతుందనే ఉద్దేశ్యంతో ఆర్డినెన్స్‌ను జారీ చేసింది ప్రభుత్వం . గవర్నమెంటు రిలేటెడ్ కేసులు గాని, లేదా ఉభయ పార్టీల కేసులు గాని లోక్ అదాలత్ ద్వారా, మధ్య వర్తిత్వం ద్వారా పరిష్కారం అయితే వెంటనే కలెక్టర్‌కు ఆర్డర్ పాస్ చేసి నేరుగా క్లెయింట్‌కు ఫీజు చెల్లించడం మంచిదే. ప్రభుత్వం

తరపున కేసులను స్పీడప్ చేయడానికి సిబ్బందిని నియమించ వలసిన అవసరం వుంది. కోర్టుల్లో ఎజిపి లు, గవర్నమెంటు పిపి లు, సిబ్బంది లేక చాలా కేసులు పెండింగులో వున్నాయి. చాలా జాప్యం జరుగుతోంది. దీని వల్ల పైరవీకారులు, మధ్య దళారీలు, రౌడీ షీటర్స్ సివిల్ దావాలలో జోక్యం చేసుకుని లబ్ధి పొందే అవకాశం ఉంది. లక్షలాది ఆస్తులను మధ్య దళారీలు కాజేస్తున్నారు. సివిల్ డిస్ప్యూట్ అనగానే కొంత మంది పెద్దలు ఇన్వాల్వ్ అయి అవకతవకలకు పాల్పడుతున్నారు. కోర్టులలో తగినంత సిబ్బంది లేకపోవడంతో సివిల్ కేసులను డిస్పోజ్ చేయడంలో విపరీతమైన జాప్యం జరుగుతోంది. ఈ విధంగా కాలయాపన జరగకుండా ప్రభుత్వం ఎపిపి లను, జిపి లను, సిబ్బందిని నియమించినట్లయితే కక్షిదారులు మేలు జరుగుతుంది. క్లెయింట్స్‌కు ఇబ్బంది లేకుండా మంత్రిగారు ఎంతో ఆలోచించి తీసుకొచ్చిన ఈ విప్లవాత్మకమైన సవరణలను నేను మనస్ఫూర్తిగా అభినందిస్తూ సమర్థి స్తున్నాను. కాలయాపన లేకుండా కక్షిదారునికి ఈ బిల్లు ఎంతో దోహదపడుతుందని తెలియజేస్తున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, కోర్టు ఫీజు, సూట్ వాల్యుయేషన్‌కు సంబంధించిన సెక్షన్ 66 కు చిన్న *అమెండ్‌మెంటు ఇది,* మంచిదే. సుప్రీంకోర్టు డైరెక్షన్ మేరకు లోక్ అదాలత్ ఒక మంచి సాంప్రదాయంగా ఎప్పటి నుంచో పెండింగులో ఉన్న కేసులను ఒక ఫ్లో మాదిరిగా డిస్పోజ్ చేస్తోంది. ఈ అమౌంట్స్ కు సంబంధించి గవర్నమెంటు ఇచ్చేదైతే ఖచ్చితంగా కోర్టులో డిపాజిట్ చేయడం, కోర్టు ద్వారా తీసుకోవడం, ఈసందర్భంలో జరిగే డిలే ప్రాసెస్‌ను కర్బ్ చేయడం ఈ అమెండ్‌మెంట్ ఉద్దేశ్యం, ఇది బాగానే ఉంది. అయితే ఇందులో నేను చెప్పేదేమంటే, కోర్టు డిక్రీ అయిన కేసుల విషయంలో అమౌంట్స్ డిపాజిట్ చేయబకుండా ప్రక్కన ఉంటున్నాయి. ఇంటెన్షనల్‌గా అమౌంట్ డిపాజిట్ చేయకుండా ప్రక్కన వున్న కేసులున్నాయి. ఒకవైపు నష్టపరిహారం తీసుకోవలసినవాళ్లు ఇబ్బందులకు గురవుతున్నారు. గవర్నమెంటుకు సంబంధించి జిల్లాల వారీగా అప్పలేట్ కోర్టులో ఎన్ని ఉన్నాయి, లోయర్ కోర్టుల్లో ఎన్ని ఉన్నాయి, అవార్డు అయినవి ఎన్ని ఉన్నాయి, మొత్తం జిల్లా కలెక్టర్ల దగ్గర ఎన్ని కేసులున్నాయనే వివరాలు తీసుకుని వాటిని దశల వారీ గా చెల్లించడానికి ఒక ప్రత్యేక పద్ధతి అవలంబిస్తే బాగుంటుంది. ఈవిధంగా ఆర్‌డిఓ ఆఫీసులు, ఎంఆర్ఓ ఆఫీసులు ఎటాచ్‌మెంట్ అయ్యాయనే తప్పుడు పేరు పోవడానికి వీలుంటుంది. ఈవిషయంలో జిల్ల కలెక్టర్ల ద్వారా జిల్లాలకు సంబంధించి జిపి లను సంవత్సరానికి మార్చి టు మార్చి ఒకసారి ఆర్గనైజ్ చేసి ఎన్ని కేసులు అవార్డు అయ్యాయి, ఎన్ని కేసులు అప్పిలేట్ కోర్టులో వున్నాయి, ఎంత ఎమౌంటు పే చేయాలనే విషయంపై జిల్లాల వారీగా విషయాలు తెలుసుకుని మీరు ప్రత్యేకంగా ఆలోచిస్తే బాగుంటుంది. ఈవిధంగా చేస్తే అన్ని రకాలుగా ఉపయోగకరంగా ఉంటుందని మనవి చేస్తున్నాను.

రెండవ విషయమేమంటే ఎజిపిలు మేజిస్ట్రేటు కోర్టుల్లో ఉంటారు, జిపి లు జిల్లా కోర్టుల్లో ఉంటారు, హైకోర్టులో అడ్వకేట్ జనరల్‌గారుంటారు, స్టాండింగ్ కౌన్సిల్స్‌గా చాలా మంది ఉంటారు. గవర్నమెంటు నుంచి బ్రీఫ్ అనగానే వాడికి పట్టనే పట్టదు. పైరవీ మాత్రం మిమ్ములను, మమ్ములను తప్పించేసి ఎజి దగ్గర నుంచి కింది వరకు చేసుకుంటారు. గవర్నమెంటు వైపు నుంచి బ్రీఫ్ ఇంట్రస్ట్‌గా ఉందా లేదా చూడడం ఆఫీసర్లకు పట్టదు. మన ఆఫీసర్లకు పట్టకుంటే ఇక కౌన్సిల్ ఎలా చేస్తుంది? ఆ కౌన్సిల్ కూడా నెగ్లెక్ట్ చేస్తుంది. ఉదాహరణకు నా నియోజకవర్గం నకిరేకల్లులో 14 ఎకరాల వాల్యుబుల్ లాండుంది, అది అసైన్‌మెంటు ల్యాండ్, దీన్ని ఎవ్వరూ విక్రయించకూడదు. అయితే విక్రయించారని చెప్పి అసైన్‌మెంటును క్యాన్సిల్ చేశారు. దాన్ని క్లెయిమ్ చేస్తున్న వాళ్లు హైకోర్టులో రిట్ ఫైలు చేస్తే అది ఎక్స్‌పార్టే అయిపోయింది. ఒక రిట్ ఫైల్ చేస్తే ప్రభుత్వానికి స్ఫురహలేని పరిస్థితి వుంది. నేను కోరుతున్నదేమంటే, జిల్లాలకు సంబంధించి జిపిల దగ్గర కలెక్టర్లే ఒక స్పెషల్ ఏజన్సీను పెట్టి జిల్లాల వారీగా కేసులు ఏమవుతున్నాయి, ఎవరెవరు ఇంటెన్షనల్‌గా ఎక్స్‌పార్టే అవుతున్నారనే సమాచారాన్ని సేకరించి చర్యలు తీసుకోవాలి, ఎందుకంటే విలువైన ప్రభుత్వ ఆస్తులకు నష్టం వాటిల్లుతోంది. ఈరోజు జుడీషియరీకి సంబంధించి కూడా చాలా డిలే జరుగుతోంది. ఆ డిలే కేవలం ఒక్క కోర్టుల వల్లే జరుగుతోందని చెప్పడానికి వీలు లేదు. మన వైపు నుంచి పిపిలు రెండు కోర్టులకు, మూడు కోర్టులకు ఒకరున్నారు. ఎపిజిల కొరత వుంది, వీళ్లందరి నియామకాలు సక్రమంగా జరగడం లేదు. కేసుల తక్షణ డిస్పోజల్ కోసం అవసరమనుకుంటే మనకున్నటువంటి అడ్వకేటు జనరల్‌కు సంబంధం ఉన్న హైకోర్టు కేసులు ఎందుకు

పెండిగులో ఉన్నాయి, మనం పంపించిన కేసులు సుప్రీంకోర్టులో ఎందుకు పెండింగులో ఉన్నాయి, లోయర్ కోర్టులలో ఎందుకు పెండింగులో వున్నాయి, ఈ పెండెన్సీకి కారణమేమిటో చూడకపోతే చాలా నష్టం కలుగుతుంది, ఎవరికి వారు యమునా తీరంటే ఎలా? ఈరోజు జుడీషియరీ మీద అనేక రకాలుగా చర్చ జరుగుతోంది. Judiciary is not above the Constitution. Fair criticism is always permissible. నేనందుకే చెబుతున్నాను. డిలేకు సంబంధించి ఎందుకు ఏరకమైన జాప్యం జరుగుతోందో పరిశీలన చేసి ప్రభుత్వం తగిన విధంగా స్పందించవలసిన అవసరం ఉంది. ఈరోజు న్యాయస్థానాల మీద ప్రజలకు నమ్మకం పోయే పరిస్థితి ఏర్పడుతుంది, . ఆ రకమైన పరిస్థితి రాకుండా చూడవలసిన అవసరం ఉందని మీద్వారా తెలియజేస్తున్నాను.

శ్రీ కొణతాల రామకృష్ణ: స్పీకర్ సార్, కోర్టులో ఆర్బిట్రేషన్ ద్వారా, కన్సిలియేష్ ద్వారా, లోక్ అదాలత్ మీడియేషన్ ద్వారా సెటిల్ అయిన కేసులకు సంబంధించి వెంటనే కోర్టు ఫీజును రీఫండ్ చేయడానికి సంబంధించిన బిల్లు ఇది. గౌరవ సభ్యులు ధర్మశ్రీ, నోముల నర్సింహయ్యగారల సలహాలు స్వీకరిస్తున్నాం . కేసుల డిస్పోజ్ విషయంలో జాప్యం జరుగుతున్న మాట వాస్తవమే . ఉన్నటువంటి కేసుల విషయంలో సక్రమంగా అటెండ్ కాకపోవడం, గవర్నమెంటు ఏజన్సీస్‌కు, జిపిలకు మధ్య ఇంటరాక్షన్ లేకపోవడం వల్ల డిలే జరుగుతోంది. స్పీడీ డిస్పోజల్ కోసం అన్ని కేసులను కంప్యూటరైజ్ చేసి , ఆన్‌లైన్ కనెక్టివిటీ పెట్టి, కోర్టులో ఫైలు అవుతున్న కేసులను ఏరోజుకారోజు సంబంధిత డిపార్టుమెంట్లకు తెలియజేసి స్పందించేలా చర్యలు తీసుకుని, మంత్లీ రెవ్యూ చేయాలని ముఖ్యమంత్రిగారు ఆదేశాలు ఇచ్చారు. గవర్నమెంటు ఇంట్రస్టును ప్రొటెక్ట్ చేయడానికి తగు చర్యలు తీసుకుంటాం . ఇంకా పటిష్టమైన చర్యలు తీసుకోవలసిన అవసరం వుంది. ప్రభుత్వానికి నష్టం జరుగుతున్న సందర్భాలు చాలా వున్నాయి. గౌరవ సభ్యులు చెప్పిన సూచనలు, సలహాలను తప్పనిసరిగా ఆచరణలో పెట్టే విధంగా ప్రయత్నం చేస్తాం, కావున అన్ని సవరణలను ఆమోదించి ఈబిల్లును పాస్ చేయాలని కోరుతున్నాను.
సా 5.10

MR.SPEAKER: The question is:

"That the Andhra Pradesh Court Fees and Suits Valuation (Amendment) Bill, 2005 be taken into consideration."

(Pause)

The motion was adopted and the Bill was considered.

**Clause 2**
**Non-official amendment**

SRI KOMIREDDI RAMULU: Sir, I beg to move:

"That add "within one month" in the end of proposed Section 66-A of Clause 2."

MR. SPEAKER: Motion moved. The question is:

"That add "within one month" in the end of proposed Section 66-A of Clause 2."

(Pause)

The motion was negatived and the amendment was lost.

MR.SPEAKER: The question is:

"That Clause 2 do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clause 2 was added to the Bill.

**Clauses 3 and 1, Enacting Formula and Long Title**

MR.SPEAKER: There are no amendments to Clauses 3 and 1, Enacting Formula and Long Title. The question is:

"That Clauses 3 and 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clauses 3 and 1, Enacting Formula and Long Title were added to the Bill.

SRI KONATHALA RAMAKRISHNA, MINISTER FOR COMMERCIAL TAXES, PROHIBITIUON AND EXCISE, COURTS AND LAW: Sir, I beg to move:

"That the Andhra Pradesh Court Fees and Suits Valuation (Amendment) Bill, 2005 be passed"

MR.SPEAKER: Motion moved. The question is:

"That the Andhra Pradesh Court Fees and Suits Valuation (Amendment) Bill, 2005 be passed"

(Pause)

The motion was adopted and the Bill was passed.

## 3. 2005, ఆంధ్రప్రదేశ్ నీటిపారుదల వ్యవస్థల యాజమాన్యాల బిల్లు (2005/ఎల్.ఎ.బిల్ నెం.24 )(ఆమోదించబడినది)

SRI PONNALA LAKSHMAIAH, MINISTER FOR MAJOR IRRIGATION: Sir, I beg to move:

"That the Andhra Pradesh Farmers' Management of Irrigation Systems (Amendment) Bill, 2005 be taken into consideration:"

MR.SPEAKER: Motion moved.

డా. పొన్నాల లక్ష్మయ్య:- అధ్యక్షా, State of objections and reasons అన్నది స్పష్టంగా హౌస్ ముందు ఉంచడం జరిగింది. ఇందులో ముఖ్యంగా వర్క్స్ పైన స్ట్రెస్ తగ్గించి నీటి యాజమాన్యం మీద ఎక్కువ శ్రద్ధ వహించడానికి, అదే విధంగా ప్రభుత్వం రైతు సంఘాలు రెండూ కలసి పనుల మీద తక్కువ శ్రద్ధ కనపరచి నీటిని సమర్థవంతంగా, తీవ్రతరంగా వినియోగించుకోవడానికి ఏర్పాటు చేసుకుని ఈ బిల్లులో రెండు సవరణలు చేశాము. ఇందులో ముఖ్యంగా వర్క్స్ పైన మొదటి లక్ష రూపాయలు మాత్రమే ఈ కమిటీల ద్వారా చేయడానికి ఆ పైన మెయిన్‌టెనెన్స్ కానీ, వర్క్స్ కానీ మామూలుగా

డిపార్టుమెంట్ పరంగా టెండర్స్ ప్రకారం చేయించడానికి ఒక ఎమెండ్‌మెంట్. రెండవ ఎమెండ్‌మెంట్ స్థానిక సంస్థలలో ప్రజాప్రతినిధులను ఈ నీటి సంఘాలలో కో ఆప్షన్ తీసుకోవడానికి ఉద్దేశించబడిన ఈ చిన్న బిల్లు దీనిని యధాతథంగా అమలు చేయాలని సభ్యులను కోరుతున్నాను.

శ్రీ సానా మారుతి:- స్పీకర్ సర్, Andhra Pradesh Management of Irrigation System Act 1997 లో మనకు ఇండిపెండెన్స్ వచ్చిన తరువాత First Five Year Plan లో ఇరిగేషన్ సిస్టమ్ అంటూ టేకప్ చేసినా నిజానికి ఆశించిన ఫలితాలు రావడం లేదని గుర్తించి వాటికి కారణాలు ఐడెంటిఫై చేస్తే ముఖ్యంగా రైతు ప్లానింగ్ స్టేజ్‌లో కానీ, రిపేర్ స్టేజ్‌లో కానీ, వాటర్ డిస్ట్రిబ్యూషన్‌లో కానీ వీరిని ఇన్వాల్వ్ చేయడం లేదు. కాబట్టి ఆశించిన ఫలితాలు రావడం లేదని, నిర్దేశించిన ఆయకట్‌కు నీళ్లు రావడం లేదని గుర్తించడం జరిగింది. దానిని దృష్టిలో పెట్టుకుని సిస్టమ్‌ను మేనేజ్‌మెంట్‌ను మొత్తం రైతులకు ఆపరేషన్ కానీ, వాటర్ డిస్ట్రిబ్యూషన్ కానీ ఈ రెండు విషయాలు మటుకు వారికే పవర్స్ కలుగ జేస్తూ వారి ద్వారా చేస్తే ఫలితాలు ఎక్కువగా వస్తాయనే ఉద్దేశ్యంతో అప్పుడు ఇంట్రడ్యూస్ చేయడం జరిగింది. ఆశించిన ఫలితాలు వచ్చాయి. మనం కార్య రూపేణా, ఎక్స్‌పీరియన్స్ ప్రకారంగా చూశాము. అయితే మంత్రి గారు అన్నట్లు ఖచ్చితంగా అక్కడ రిపేర్స్ కూడా వీళ్లే చేస్తారు. వర్క్స్ కొరకు చర్యలు కంట్రాక్టర్లు రీప్లే చేయడానికి ఉద్దేశించిన ఆర్గనైజేషన్‌గా ముద్రపడింది. వాటికి ఈ ఛేంజెస్ తో ఎమెండ్‌మెంట్‌ను ఇంట్రడ్యూస్ చేయడం we welcome that thing. అయితే పొలిటికల్ పార్టీస్‌తో ప్రమేయం లేకుండా ఏ పార్టీకి సంబంధించి లేకుండా వీటికి ఉద్దేశించి రైతులు తమంత తాము పొలిటికల్ ఇష్యూస్‌లో ఇన్వాల్వ్ చేయకుండా అక్కడ పెట్టడం జరిగింది. అయితే నిజానికి actual implementation లో పంచాయతీ ఇన్‌స్టిట్యూషన్స్ ప్రజాప్రతినిధులు ఖచ్చితంగా ఇన్వాల్వ్ కావడం జరిగింది. అయితే రెండు పవర్ సెంటర్స్ ఏర్పడి ఆచరణలో కాస్త ఇబ్బందులు జరిగాయి. కాబట్టి వీరిని నామినేట్ చేసి మెంబర్స్‌గా చేయడం అన్నది కూడా వెల్‌కమ్ చేసే విషయం. ఎలాగూ వారు కూడా ఇన్వాల్వ్ అవుతారు కాబట్టి వారిని కూడా ఇన్వాల్వ్ చేసి వాటర్ మేనేజ్‌మెంట్ లో నీటి డిస్ట్రిబ్యూషన్‌లో ఇన్వాల్వ్ చేస్తే తప్పు లేదు. ఎందుకంటే in actual practice వారు ఇన్వాల్వ్ అవుతున్నారు కాబట్టి ఈ విధంగా ఈ ఎమెండ్‌మెంట్‌ను ఇంట్రడ్యూస్ చేశారు. We welcome it. తెలుగు దేశం పార్టీ సపోర్టు చేస్తున్నాము. Unfortunate thing ఏమంటే వాటర్ యూజర్స్ అసోసియేషన్ ప్రాక్టికల్‌గా డిఫంక్ట్ అయ్యాయి. వారు ఎలక్షన్ అయినా మా ప్రాంతాలలో చేయడం లేదు. కొన్నిటికి గవర్నమెంట్ తరఫు నుంచి స్కేల్ ఇచ్చి ఆపడం జరిగింది. వాటిని ఎఫెక్టివ్‌గా చేసి ఇంప్లిమెంటేషన్‌ను ఫుల్‌స్కేల్ అన్నది ప్రోగ్రామ్‌లో ఇన్వాల్వ్ చేయాలని కోరుతూ ఈ ఎమెండ్‌మెంట్స్‌ను సపోర్టు చేస్తున్నాము.

శ్రీ వై. వెంకటేశ్వర రెడ్డి (సత్తెనపల్లి):- అధ్యక్షా, ఈ బిల్లు ప్రధాన ఉద్దేశ్యం స్థానిక సంస్థలను కో ఆప్ట్ చేసుకోవడానికి నీటి సంఘాలలో అలాగే డిస్ట్రిబ్యూషన్ కమిటీలో వచ్చేసరికి మండల పరిషత్తు అధ్యక్షులు, అలాగే ప్రాజెక్టు ఏరియాలో ఎమ్.ఎల్.ఏలను, జడ్.పి చైర్మన్లను ఇక్కడ కో ఆప్ట్ చేసుకుని ఓటు హక్కు లేకుండా వారి సలహాలు తీసుకునేట్లుగా ఈ సంఘాలు తీసుకు రావడం హర్షించదగ్గ విషయం. ఇప్పుడు మారుతి గారు చెప్పినట్లు కంట్రాక్టు విషయంలో గతంలో నీటి సంఘాలు ప్రత్యేకంగా వాటర్ మేనేజ్‌మెంట్ విషయం మర్చిపోయారు. ఆ రోజున దాదాపు కోటి రూపాయల వరకు నీటి సంఘాల పేర వసూలు చేయడం జరిగింది. ప్రత్యేకంగా టెక్నికల్ వర్క్స్ అంటే అవగాహన లేకుండా కంట్రాక్ట్ వర్క్స్ మీద రాజకీయ వ్యక్తులు కొంతమంది ఆ రోజున నామినేషన్ పద్ధతిలో నీటి సంఘాల ద్వారా ఎన్నో రకాల వర్క్స్ చేశారు. ఆ రోజు వర్క్స్ మొత్తం కూడా సిస్టమ్యాటిక్‌గా లేకుండా ఆ రోజున దీనికి 10 శాతం వర్క్ అయినా చేయకుండా రు. 70 నుంచి 80 లక్షల రూపాయల బిల్లులు డిపార్టుమెంట్‌తో కొల్యూడ్ అయి నీటి సంఘాలు దుర్వినియోగం చేయడం జరిగింది. కానీ ప్రత్యేకంగా వాటర్ మేనేజ్‌మెంట్ విషయంలో ఆనాడు సంఘాలకు ఎలాంటి అవగాహన లేకుండా దాని మీద శ్రద్ధ తీసుకోలేదు. ఈరోజు టెక్నికల్‌గా అలాంటి పాయింట్ తప్పించి కేవలం మేనేజ్‌మెంట్ విషయంలో ఈ ప్రభుత్వం ఈ ఎమెండ్‌మెంట్ తీసుకు రావడం ఎంతో హర్షించవలసిన విషయం. అదే విధంగా ఈ

రోజు ఉన్న మినీ హైడల్ ప్రాజెక్ట్స్ ఎన్నో మా ప్రాంతంలో ఈ కెనాల్స్ ఉన్నాయి. నీటి సంఘాల పైన అవగాహన లేకుండా డిపార్టుమెంటు వారు ప్రత్యేకంగా హైడల్ ప్రాజెక్టులలో నీటిని దుర్వినియోగం చేయడం జరుగుతోంది.
సా.5.20

అంటే వాటర్ మేనేజ్‌మెంట్ ప్రత్యేకంగా అక్కడ తీసుకోకుండా సంఘాలు వర్క్స్ చేయవనే వుద్దేశంతో చేశారు. వాటర్ మేనేజ్‌మెంట్ విషయంలో శ్రద్ధ తీసుకోలేదు. వాటర్ ఎంత ఎవైలబుల్‌గా వుండేది వాటర్ యూజర్స్ సంఘాలకు మనం క్లియర్‌గా యిచ్చి వాటర్ మేనేజ్‌మెంట్ విషయంలో సంఘాలు శ్రద్ధ తీసుకునే విధంగా ప్రేరేపిస్తే బాగుంటుందని ఆశిస్తూ, మంత్రిగారిని చిన్న క్లారిఫికేషన్ అడుగుతున్నాను. నీటిసంఘాలలో గ్రామపంచాయతీ సభ్యులు వుంటారన్నారు. ఒక్కొక్క నీటిసంఘంలో ఐదారు గ్రామాలు వుంటాయి. ఏ గ్రామం నుండి సభ్యులను తీసుకుంటారో క్లియర్‌గా వుంటే బాగుంటుంది. నీటిసంఘాల ద్వారా కావలసిన పనులు చేయిస్తారని భావిస్తూ, ఈ బిల్లును సమర్థిస్తూ, ఈ అవకాశం యిచ్చిన తమకు ధన్యవాదాలు తెలియజేస్తూ ముగిస్తున్నాను.

శ్రీ పి. వెంకటరెడ్డి: అధ్యక్షా, ఈ సవరణను సిపిఐ పార్టీ తరఫున పూర్తిగా బలపరుస్తున్నాము. గత ప్రభుత్వం ఏ వుద్దేశంతో నయితే ఈ సంఘాలను ఏర్పాటు చేసిందో ఆ వుద్దేశం పూర్తిగా నెరవేరలేదు. వారి వుద్దేశం మంచిది అయినప్పటికీ ప్రాక్టికల్‌గా చూస్తే యింతకుముందే మంత్రిగారు సెలవిచ్చినట్లుగా అవి కేవలం కాంట్రాక్ట్ చేసే సంఘాలుగా మాత్రమే మిగిలిపోయాయి. నీటి వినియోగం క్రమబద్ధీకరణ విషయంలో కూడా వారికి కొన్ని హక్కులు యివ్వవలసి వుంటుంది. గత అనుభవాన్ని బట్టి వీరు కేవలం కాంట్రాక్ట్స్‌కే ప్రయారిటీ యిచ్చినట్లుగా తేలింది. వాస్తవంగా మధ్య తరహా ప్రాజెక్టుల మీద ప్రాజెక్టు కమిటీలు లేవు. డిస్ట్రిబ్యూటరీ కమిటీలు వున్నాయి. దానివల్ల ప్రాజెక్టు స్థాయిలో సమన్వయం లోపించినట్లు మేము భావిస్తున్నాము. మీడియం ప్రాజెక్టులకు సంబంధించి ప్రాజెక్టు స్థాయి కమిటీలు వేస్తే తప్ప నీటి క్రమబద్ధీకరణ చేయడం అసాధ్యం . ఆ విషయం మంత్రిగారు ఆలోచన చేయాలి. వారి సవరణ సిపిఐ పార్టీ తరఫున బలపరుస్తున్నాము.

శ్రీ జి. ముకుందరెడ్డి (పెద్దపల్లి): అధ్యక్షా, భారీ యిరిగేషన్ శాఖామాత్యులు ప్రవేశపెట్టిన బిల్లును సమర్థిస్తున్నాను. గత ప్రభుత్వం వాటర్ యూజర్స్ అసోసియేషన్స్ ద్వారా వాటర్ యాజమాన్య పద్ధతులలోను అంతే కాకుండా నిర్వహణలోను మెరుగైన ఫలితాలను సాధించాలనే వుద్దేశంతో ఈయొక్క వాటర్ యూజర్స్ అసోసియేషన్స్‌ను యింట్రడ్యూస్ చేసి , ఎన్నికలు జరిపించి వాటినన్నింటిని ప్రత్యక్షంగా ఆచరణలోనికి తెచ్చిన విషయం మనందరికీ తెలుసు. వాస్తవంగా యింతకుముందే మిత్రులు మాట్లాడినట్లుగా చాలా ప్రాజెక్టుల క్రింద, పెద్ద పెద్ద ట్యాంక్స్ క్రింద ఈయొక్క వాటర్ యూజర్స్ అసోసియేషన్స్ వుండి, కేవలం కాంట్రాక్టుల కొరకే పరిమితమైన సంస్థలుగా నిలిచిపోయాయి. అంతే కాకుండా యాజమాన్య నిర్వహణ పద్ధతుల్లో మెరుగైన ఫలితాలను సాధించలేదనే విషయంలో ఎలాంటి సందేహం లేదు. అది ఒకటే కాకుండా ప్రపంచబ్యాంక్ సహాయంతో తీసుకువచ్చిన వేల కోట్ల రూపాయల అప్పులతో వాటర్ యూజర్స్ అసోసియేషన్స్ చేపట్టిన ఆధునికీకరణ పనులు మెస్ అయి, అందులో అవినీతి జరిగి రెండు మూడు సంవత్సరాలలోనే డ్రాప్స్, లైనింగ్ పనులు మొదలైన చేసిన పనులన్నీ దెబ్బతిన్నాయి. నా నియోజకవర్గంలో చాలాచోట్ల కూలిన పరిస్థితులు ప్రత్యక్షంగా కనబడుతున్నాయి. ఈనాడు బిల్ ద్వారా ప్రవేశపెట్టిన ముఖ్యమైన మార్పులు ఏవయితే వున్నాయో అవి మంచివే. ఎందుకంటే నీటి సంఘాలకు ఈ పనులను అప్పచెప్పకుండా లక్ష రూపాయలనపైన వర్క్స్ వుంటే టెండర్స్ పిలవాలనే ఆలోచనను నేను మనస్ఫూర్తిగా బలపరుస్తున్నాను. మీడియం, భారీ యిరిగేషన్ ప్రాజెక్ట్స్ విషయంలో శాసనసభ్యులను, పార్లమెంట్ సభ్యులను మండలపరిషత్ చైర్మెన్, జిల్లా పరిషత్‌ల చైర్మెన్‌కు కూడా సభ్యత్వం కల్పించడం హర్షణీయమని నేను అభిప్రాయపడుతున్నాను. వాటర్ యూజర్ అసోసియేషన్స్ ఎక్కువగా చొరవ చూపించి టెయిల్ ఎండ్ ఏరియాస్ సమస్యలు కూడా పరిష్కరిస్తే బాగుంటుంది. టెయిల్ ఎండ్ ఏరియాస్‌కు చాలా సమస్యలు వున్నాయి. వాటిని పట్టించుకునే నాథుడు ఈనాటి వరకు లేడు. ఎన్నికైన వాటర్ యూజర్స్ అసోసియేషన్స్ వారు , అధికారులు

సమన్వయపరచుకొని టెయిల్ ఎండ్‌కు నీటి వసతిని కల్పించితే నిజమైన రూపకల్పన చేసిన వారము అవుతామని తెలియజేస్తూ, సత్వరమే చేపట్టాలని కోరుతూ, ఈ బిల్లును సంపూర్ణంగా బలపరుస్తూ, సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ జె. రంగారెడ్డి: అధ్యక్షా, ఈ బిల్లు వుద్దేశాలు పేపర్‌మీద చక్కగా, శాస్త్రీయంగానే కనబడుతున్నాయి. దీనిలో పార్లమెంట్ సభ్యులు, శాసనసభ్యులు, స్థానిక సంస్థలకు సంబంధించిన సభ్యులు కూడా వుండాలని నిర్ధారించారు. ఇది మంచిదే. దీన్ని మేము బలపరుస్తున్నాము. కానీ దీన్ని సమర్థవంతంగా నడపడానికి కావలసిన చర్యలను ఖచ్చితంగా తీసుకోవలసివుంటుంది. ఎందుకంటే వారు లక్ష రూపాయల వరకు పనులను చేయించడం కోసం వీలు కల్పిస్తున్నారు. ఆ లక్ష రూపాయల పని సక్రమంగా జరుగుతుందా,లేదా అనే చెకప్ వుండాలి. చాలా చోట్ల డబ్బు దుర్వినియోగం అవుతున్న విషయం మనం చూస్తున్నాము. పనులు కూడా నాణ్యంగా జరగడంలేదు. ఈనాడు పార్లమెంట్ సభ్యులు, శాసనసభ సభ్యులు, స్థానిక సంస్థల సభ్యులు వీరందరితో కలిసి చేయాలంటే అదంత తేలికగా జరిగే పని కాదు. పనులు సక్రమంగా జరగడానికి కావలసిన చర్యలను నిర్దుష్టంగా తీసుకోవలసి వుంటుంది. ఎక్కడయితే అర్జెంట్‌గా పనులను చేపట్టవలసివుంటుందో, అందుకుకావలసిన నిధులు కూడా వారి దగ్గర వుండాలి. ఇప్పుడు యిస్తున్నట్లుగా సింగిల్ చెక్ పవర్ కాకుండా జాయింట్ చెక్ పవర్ వుండాలి. లేనట్లయితే వారికి యిష్టంవచ్చినట్లుగా పనులు చేయకుండానే చెక్కులు మార్చుకొని జేబులు నింపుకున్న సందర్భాలు కూడా చూశాము. జాయింట్ చెక్ పవర్ అయినా నిఘాకూడా వుండాలి. పనులు అవసరమైన చోట్ల వెంటనే చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలి. గండ్లు పడి, తూములు దెబ్బతిని, షట్టర్స్ లేక చిన్న చిన్న పనులు చేయడానికి డబ్బు లేక , అందుకోసం అనేకమంది దగ్గరకు రైతులు తిరిగి యిబ్బందులు పడుతున్న పరిస్థితులను చూస్తున్నాము. అర్జెంట్‌గా కావలసిన పనులను చేపట్టేందుకు అవసరమైన నిధులు వుండడమే కాకుండా వాటిని సక్రమంగా ఖర్చు చేయడానికి అవసరమైన విధానం కూడా వుండాలి. జాయింట్ ఎకౌంట్ వుండాలి. ఆవిధంగా చూస్తే దానివల్ల ఉపయోగం వుంటుంది. పేపర్ మీద కాకుండా ప్రాక్టికల్‌గా బాగుండాలంటే , సమర్థవంతంగా వుండడానికి కావలసిన ఏర్పాట్లన్నీ చేయవలసివుంటుంది. ఈ విషయమాలన్నీ పరిగణనలోనికి తీసుకొని వాటిని సమర్థవంతంగా నడపడానికి కావలసిన ప్రయత్నాలు చేయాలని కోరుతున్నాను.

శ్రీ జి. కిషన్‌రావు: అధ్యక్షా, నీటిపారుదల సంఘాలకు సంబంధించి, వాడకందార్లకు సంబంధించిన ఈయొక్క బిల్లులో శాసనసభ్యులు, పార్లమెంట్ సభ్యులు జిల్లాపరిషత్ సభ్యులు అన్‌అఫిషియల్ మెంబర్స్‌గా వుండేవిధంగా పొందుపరచారు. వుద్దేశం మంచిదే అయినప్పటికీ, గ్రామీణ రైతాంగానికి అంతగా ఉపయోగపడడం లేదనే విషయం మనం గుర్తించవలసిన అవసరం వుంది. ఇది పొలిటికల్ ఎంప్లాయ్‌మెంట్ సెంటర్‌గా ఉపయోగపడడం తప్ప వాస్తవంగా ఈనాడు ఏ లక్ష్యం కోసం మనం నీటిసంఘాలను పెట్టుకున్నామో అది పూర్తిగా నెరవేరడం లేదు. వాటర్ మేనేజ్‌మెంట్ ఒకటే కాకుండా సంఘాలను పెట్టినప్పుడు యింకా అనేక ఆలోచనలు వున్నాయి. చెరువులు, కాలువలు ఆక్రమణకు గురికాకుండా చూడవలసిన అవసరం వుంది. రైతాంగం, లబ్దిదారులు సెల్ఫ్ సర్వీస్‌తో పూడికలు తీసేవిధంగా వారిని మోటివేట్ చేయడం, నీటిని క్రమబద్ధీకరించడం, అందుకోసం రెవిన్యూ అఫిషియల్స్‌తో కోఆర్డినేట్ చేసుకోవడం, దానితోబాటు గ్రౌండ్ వాటర్ పెంచడానికి కావలసిన చర్యలు తీసుకోవలసిన బాధ్యత కుడా నీటిసంఘాల మీద వుంది.

సా.5.30

దానితోపాటు, గ్రౌండ్ వాటర్‌ను పెంచడానికి తీసుకోవలసిన బాధ్యత ఆ యొక్క నీటి సంఘాల మీద ఉంది. అదే నీటి సంఘాల పరిధిలోని రైతులకు, కార్యవర్గానికి శాస్త్రీయ పద్ధతుల్లో నిరంతర శిక్షణ ఇచ్చి, భూగర్భ జలాలను పెంచుకోవలసిన అవసరం ఉంది. ఈరోజున గ్రామీణ ప్రాంతాల్లో ఊట చెరువులు ఎండిపోయే పరిస్థితి చూస్తున్నాము. అది చాలా ప్రమాదకరమైన పరిస్థితి. అదృష్టవశాత్తు ఈ సంవత్సరం కొంతమేరకు వర్షాలు పడినప్పటికీ, ఊట బావుల్లో భూగర్భ జలాలు పెంచుకోవలసిన

అవసరం ఎంతైనా ఉంది. ఈ విషయమై ప్రభుత్వం నీటి సంఘాల యాజమాన్యాలకు శాస్త్రీయ పద్ధతిలో శిక్షణ ఇచ్చేందుకు చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ పి. శశిధర్ రెడ్డి (మెదక్ ) : అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్ నీటిపారుదల వ్యవస్థల యాజమాన్యాల బిల్లును నేను ఒక రైతుగా సమర్థిస్తున్నాను. ప్రధానంగా ఈ బిల్లు ద్వారా కొన్ని అనుమానాలు ఏర్పడుతున్నాయి. ఈ బిల్లు ద్వారా Water Users' Associations ఉంటాయా, పోతాయా తెలియచేయాలి. ప్రధానంగా వాడకందార్ల మధ్య నీటి పంపిణీ సక్రమంగా జరిగేటట్లు, ఆ పంపిణీ కొరకు చేపట్టే పనులను ఆ ప్రాంతంలోని రైతుల ద్వారానే నిర్వహిస్తే బాగుంటుంది. అంతేకాకుండా లక్ష రూపాయలు దాటిన పనులకు టెండర్లు పిలిచి పనులు చేయించాలని ఈ బిల్లులో పొందుపరిచారు. అయితే దీని వల్ల పూర్తిగా కంట్రాక్టర్ల పరమైపోతుందేమోనని మా యొక్క అనుమానం. ఆ విధంగా కాకుండా లక్ష అయినా, రెండు లక్షలు అయినా, ఆఖరికి అయిదు లక్షల రూ.లు అయినా పరవాలేదు ఆ పనులను కూడా రైతుల ద్వారానే, రైతుల భాగస్వామ్యంతోనే చేయిస్తే బాగుంటుంది. ఈ ప్రభుత్వం పూర్తిగా రైతు సంక్షేమ ప్రభుత్వం అని మరోసారి చెప్పనవసరం లేదు. రైతు సంక్షేమంపై దృష్టి పెట్టే ఈ ప్రభుత్వం టెండర్ల వ్యవస్థ నుండి కొంచెం విముక్తి కల్గించి, Water Users' Associations ద్వారా పనులు చేయించి, నిర్వహింపచేస్తే బాగుంటుంది. ఎందుకంటే ఆ గ్రామ పరిధిలో ఉన్న కాల్వలు, చెరువుల గురించి స్థానిక రైతులకు పూర్తిగా అవగాహన ఉంటుంది. కాబట్టి రైతు సంస్థలకే అప్పగించే విధంగా బిల్లుకు సవరణ తీసుకుని రావాలని కోరుతున్నాను.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ : సార్, చిన్న సజేషన్. బిల్లులో ఏమి చెప్పారంటే, పార్లమెంట్ సభ్యులు, శాసనసభ్యులను నామినేట్ చేసే పవర్స్ కలెక్టర్లకు ఇచ్చారు. వాటిని కనీసం గవర్నమెంట్‌కు అయినా పెట్టుకోండి. లేదా అక్కడ ఉన్నటువంటి డిస్ట్రిక్ట్ ప్లానింగ్ బోర్డ్సుకు అయినా పెట్టండి. నామినేట్ చేసే పవర్స్‌ను కలెక్టర్లకు ఇచ్చే విషయం గురించి ఆలోచించాలి. మేజర్ డిస్ట్రిబ్యూటర్స్‌కు పెట్టారు. మీడియంకు కూడా అదే పద్ధతిలో గవర్నమెంట్‌కు అయినా పెట్టండి. లేదా జిల్లా పరిషత్ వంటి ఎలక్టెడ్ బాడీస్‌కు అయినా ఇవ్వండి. కలెక్టర్లకు ఇచ్చే విషయం కొంచెం ఆలోచిస్తే బాగుంటుంది.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : అధ్యక్షా, ఇరిగేషన్ సబ్జెక్టుకు సంబంధించి మొట్టమొదటిసారి గౌరవ సభ్యులు తమ సంపూర్ణ మద్ధతు ప్రకటిస్తూ, కొన్ని అబ్జర్వేషన్స్ మాత్రమే ముందు ఉంచారు. ఈ బిల్లు మీద ఎనిమిది మంది సభ్యులు మాట్లాడారు. గౌరవనీయులు మారుతిగారు, వెంకటేశ్వరరెడ్డిగారు, వెంకటరెడ్డిగారు, రంగారెడ్డిగారు, కిషన్‌రెడ్డిగారు, శశిధర్‌రెడ్డిగారు, దేవేందర్ గౌడ్‌గారు మాట్లాడారు. అన్ని నీటి సంఘాలకు ఎలక్షన్లు నిర్వహించలేదు, కొన్ని సంఘాలకు స్టేలు ఇచ్చారని చెప్పారు. ఎలక్షన్ ప్రాసెస్‌లో కొన్ని ఫిర్యాదులు వచ్చినందు వల్ల కొన్నింటికి మాత్రమే స్టే ఇవ్వడం జరిగింది. అయితే ఇప్పటివరకు స్టే ఇచ్చిన వాటి విషయంలో స్టేలు వెకేట్ చేయడమయింది. వీటన్నింటికి ఎలక్షన్స్ నిర్వహించబడతాయి. అదే విధంగా 2003 లో 13 జిల్లాల్లో 621 Water Users' Associations కు ఎలక్షన్స్ జరుపబడ్డాయి. 2005, ఏప్రిల్ నెలలో 9 జిల్లాల్లో 3790 నీటి సంఘాలకు కూడా ఎన్నికలు నిర్వహించబడ్డాయి. ఈ విధంగా మొత్తం 10,011 నీటి సంఘాలకు ఎన్నికలు జరుపబడ్డాయి. మిగతా 732 నీటి సంఘాలకు జరపవలసి ఉంది. వీటిలో ముఖ్యంగా కృష్ణా జిల్లాలో మీడియం, మైనర్ మరియు కృష్ణా డెల్టాకు సంబంధించినవి ఉన్నాయి. ఇవే కాకుండా మొట్టమొదటిసారిగా జరిగిన ఎన్నికల్లో వన్ థర్డ్ రిటైర్‌మెంట్ పదవుల పదవీ కాలం డిసెంబరు చివరి నాటికి ముగిస్తాయి. దానితోపాటు 2006 జనవరిలో ఖాళీ అయ్యే సంఘాలతోపాటు, ఈ 732 నీటి సంఘాలకు కూడా ఎన్నికలు డిసెంబరులో జరపాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నది. మరి కొంత మంది సభ్యులు మాట్లాడుతూ, మూడు నాలుగు గ్రామాల పరిధిలో నీటి సంఘాలుంటే, ఎట్లా నామినేట్ చేస్తారని అడిగారు. ఏ గ్రామంలో అయితే ఎక్కువ ఆయకట్టు ఉంటుందో, ఆ గ్రామ పంచాయితీకి చెందిన ఒక మహిళ మరియు ఒక పురుషు పంచాయితీ మెంబర్లను కోఆప్ట్ చేసుకోవడం జరుగుతుంది. అదే విధంగా చెక్ పవర్ గురించి మెన్షన్ చేశారు. Joint Cheque Power is with the President and Vice President of WUAs. లక్ష రూపాయలు మించిన పనులను కంట్రాక్టర్లకు అప్పగించడానికి కారణం పనులు వెనువెంటనే

చేపట్టేందుకు వీలుగా కంట్రాక్టర్లకు అప్పజెప్పుతున్నాము. దీని వల్ల సంఘాలకు వెసులుబాటు కల్గుతుంది. గతంలో ఈ అధికారం చాలా పెద్దఎత్తున దుర్వినియోగం అయింది అనలేను కాని అవసరానికి ఉపయోగపడే విధంగా కాలేదు కాబట్టి ఈ కొత్త ప్రావిజన్‌ను బిల్లులో పొందుపరచడమయింది. అదే విధంగా నీటి సంఘాల సభ్యుల్లో అవగాహన కల్పించేందుకు, శిక్షణ ఇచ్చేందుకు కార్యక్రమాలు తీసుకుంటారా అని అడిగారు. జిల్లా స్థాయిలో, డివిజనల్ స్థాయిలో ఈ సంఘాల సభ్యులకు, ఫీల్డ్ స్టాఫ్‌కు వాలంతరీ ఆర్గనైజేషన్ ద్వారా శిక్షణ ఇవ్వడం జరుగుతోంది. మైనర్ ఇరిగేషన్‌కు సంబంధించి WUAs సభ్యులను డిపిఓల ద్వారా ఇద్దరు సర్పంచులు నామినేట్ చేయబడతారు. డిస్ట్రిబ్యూటరీ కమిటీలకు, మీడియం ప్రాజెక్టులకు మాత్రమే కలెక్టరు ద్వారా నామినేట్ చేయబడతారు. మేజర్ ఇరిగేషన్ ప్రాజెక్టులకు సంబంధించి ఎంఎల్ఏలు, ఎం.పి.లు, జిల్లా పరిషత్ ఛైర్మన్లను గవర్నమెంటే నామినేట్ చేస్తుంది. అందుకోసం ఈ బిల్లును ఆమోదించవలసిందిగా మరొక్కసారి కోరుతున్నాను.

CHAIRMAN: The question is:

"That the Andhra Pradesh Farmers' Management of Irrigation Systems (Amendment) Bill, 2005 be taken into consideration."

(Pause)

The motion was adopted and the Bill was considered.

**Clauses 2 to 8, Clause 1, Enacting Formula and Long Title**

CHAIRMAN: There are no amendments to Clauses 2 to 8, Clause 1, Enacting Formula and Long Title. The question is:

"That Clauses 2 to 8, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clauses 2 to 8, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

SRI PONNALA LAKSHMAIAH, MINISTER FOR MAJOR IRRIGATION: Sir, I beg to move:

"That the Andhra Pradesh Farmers' Management of Irrigation Systems (Amendment) Bill, 2005 be passed."

CHAIRMAN: Motion moved. The question is:

"That the Andhra Pradesh Farmers' Management of Irrigation Systems (Amendment) Bill, 2005 be passed."

(Pause)

The motion was adopted and the Bill was passed.

## 4. 2005, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యామండలి ( సవరణ) బిల్లు (2005/ఎల్.ఎ.బిల్.నెం.43 )(ఆమోదించబడినది)

SRI PINNAMANENI VENKATESWARA RAO, MINISTER FOR HIGHER EDUCATION: Sir, I beg to move:

"That the Andhra Pradesh State Council of Higher Education (Amendment) Bill, 2005 be taken into consideration."

CHAIRMAN: Motion moved.

శ్రీ నోముల నర్సింహయ్య : సార్, Salient features చెప్పండి.

ఛైర్మన్ : మినిస్టర్‌గారు ఉద్దేశ్యాలు చెప్పండి.

సా. 5.40

శ్రీ పిన్నమనేని వెంకటేశ్వర రావు: అధ్యక్షా, స్టేట్ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ 1988 లో ప్రారంభించారు. మొట్టమొదట ఈ కౌన్సిల్ స్థాపించినపుడు ఒక ఛైర్మన్, వైస్ ఛైర్మన్ ఈ చట్టంలో ఉంది. దీనికి అప్పుడున్న పరిస్థితులలో అప్పుడున్న యూనివర్శిటీస్ కంటే ఇప్పుడున్న యూనివర్శిటీలలో కాలేజీల సంఖ్య పెరగడం వల్ల పనిభారం పెరిగి మరొక వైస్ ఛైర్మన్ పదవి కావలసి వస్తుందని చేయడం జరిగింది. ఆ రోజున 157 గవర్నమెంట్ కాలేజీలు, 185 ప్రైవేటు ఎయిడెడ్ కాలేజీలు, 34 అన్ ఎయిడెడ్ కాలేజీలు ఉన్నాయి. ఈ రోజున అన్నీ కలిపి మొత్తం 1,657 అయ్యాయి. ఆ రోజున ఇంజినీరింగ్ కాలేజీలు చాలా తక్కువ ఉండేవి. ఈ రోజున 258 ఇంజినీరింగ్ కాలేజీలు, ఎమ్‌బిఏ, ఎమ్‌సిఏ, బిఎడ్, బిఫార్మసీ కాలేజీలను మానిటర్ చేయడానికి, సీట్స్ ఎలాట్‌మెంట్ దగ్గర నుంచి అన్నిటినీ చూడటం ఒక ఎత్తు అయితే, రెండు స్ట్రీమ్స్‌లో హయ్యర్ ఎడ్యుకేషన్ మూవ్ అయ్యే పరిస్థితి . ఒకటి Social Sciences and Humanities, రెండవది Science and Technology including Engineering. రెండు స్ట్రీమ్సులో సోషల్స్ ఒక సైడు అయితే సైన్స్ అండ్ టెక్నాలజీ ఒక సైడు. మొత్తం ఇద్దరు వైస్ ఛైర్మన్లు ఉంటే సమర్ధవంతంగా కౌన్సిల్‌ను ముందుకు తీసుకు వెళ్లడానికి, చేపట్టిన అన్ని కార్యక్రమాలను సమర్ధవంతంగా చేయగలుగుతామని, అలాగే పని భారం పెరిగినందువల్ల ఈ రెండవ వైస్ ఛైర్మన్ కావాలని చెబుతూఎక్స్ అఫీషియో మెంబర్సుగా వైస్ ఛాన్సలర్‌లు ఉంటే, వీళ్లు పెట్టిన కార్యక్రమాలను వి.సి.లు ఆ యూనివర్సిటీలలో అమలు జరుగుతున్నాయో లేదో చూస్తారని ఎక్స్ అఫీషియో మెంబర్సుగా ఉస్మానియా యూనివర్సిటీ, ఆంధ్రా యూనివర్సిటీ, శ్రీ వెంకటేశ్వరా యూనివర్సిటీ, శ్రీ కృష్ణదేవరాయ యూనివర్సిటీ, ఆచార్య నాగార్జున యూనివర్సిటీ, కాకతీయ యూనివర్సిటీ మరియు జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీల వైస్ ఛాన్సలర్లను ఎక్స్ అఫీషియో మెంబర్సుగా ఈ కౌన్సిల్‌లో చేర్చుకోవడం జరిగింది. ఈ రెండు రకాల ఎమెండుమెంట్సు చట్టంలో తేవడానికి ఈ బిల్లును ప్రతిపాదించడం జరిగింది. దయచేసి సభ్యులందరూ దీనిని ఆమోదించాల్సిందిగా కోరుతున్నాను.

శ్రీ పి. కేశవ్ : అధ్యక్షా, ఈ రోజు ఉన్నత విద్యాశాఖ మంత్రి గారు ఈ బిల్లు ఆబ్జెక్టివ్స్ చెప్పారు. ఆలోచన అయితే బాగానే పెట్టారు. అయితే ఈ రోజు ఉన్నత విద్యా వ్యవస్థ చాలా సమస్యలలో ఉంది. అన్నిటి మీద దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంది. ఒక వ్యక్తి కోసం ఈ బిల్లు అనిపిస్తోంది. ఈ రోజు ప్రధానంగా ఒక పోస్టు క్రియేట్ చేయడం కోసం ఈ బిల్లును తెచ్చాము. పోస్టు ఇంపార్టెంటే గాని, దానితో బాటు స్టాండర్డ్సు కూడా పెంచాల్సిన అవసరం ఉంది. మొత్తం హయ్యర్ ఎడ్యుకేషన్‌లో ఏం జరుగుతోంది అని చూస్తే, గత 20 ఏళ్లుగా అదే సిలబస్ కంటిన్యూ అవుతోందే తప్ప అప్‌డేషను అయ్యే ఆలోచన, పరిస్థితి కనబడటం లేదు. ప్రపంచ వ్యాప్తంగా మార్పులు శరవేగంగా వస్తున్నాయి. 5 సంవత్సరాల క్రితం కంప్యూటర్సుకు డిమాండు అని, ఈ రోజు బయోటెక్నాలజీ అంటున్నారు. అట్లా భవిష్యత్తులో ఏ రంగానికి ప్రాధాన్యత ఉంటుందో ఎసెస్ చేసుకుని ఆ ఓరియెంటేషనులో విద్యార్థులను తయారు చేసుకుంటే, వారికి విద్యావకాశాలు మెరుగవుతాయి. ఉపాధి దొరికే అవకాశాలుంటాయి. సమాజానికి మంచి జరుగుతుంది. కాలేజీలలో రుటీన్‌గా బిఏ, బికాం, బిఎస్‌సి క్లాసులే తప్ప ఇండస్ట్రీ

ఓరియెంటేషను లేకుండా పోయింది. ఈ రోజు ఒకవైపు సాఫ్ట్‌వేర్ సంస్థలు, బయోటెక్నాలజీ సంస్థలు హైదరాబాదులో ఎస్టాబ్లిష్ అయినప్పటికీ కూడా ఎంప్లాయిమెంటులోకి తీసుకునే వారు ఒకటి లేక ఒకటిన్నర సంవత్సరాలు ట్రైనింగ్ ఇవ్వవలసిన అవసరం ఉందని అంటున్నారు. అదే ఇండస్ట్రీ ఓరియెంటేషను మనం తెచ్చి, అవసరాల మేరకు సిలబసును ఎడాప్టు చేసుకోగలిగితే ఇరు పక్షాలకు, ఇటు విద్యార్థులకు, అటు ఇండస్ట్రీస్‌కి కూడా మెరుగైన పరిస్థితులు వస్తాయి. ఆ దిశగా దీనిని రీఓరియెంట్ చేయాలి.

అట్లాగే ప్రైవేటు యూనివర్సిటీల నుంచి కాంపిటీషను వచ్చే పరిస్థితి ఎస్టాబ్లిష్ అయింది. ఇప్పటికే దేశంలో చాలా ప్రైవేటు యూనివర్సిటీలు స్టార్ట్ అవుతున్నాయి. మన ఉన్నత విద్యా శాఖ దానికి సమాయత్తం కావాలి. ప్రైవేటు వారితో కాంపిటీషనులో నిలదొక్కుకోవాలంటే, ట్రాడిషనల్ అప్రోచ్‌లో చేయకుండా పోవలసిన అవసరం ఉంటుంది. ఐఐఐటి తీసుకువచ్చాం. అలాగే ఐఐటి కోసం ప్రయత్నాలు చేశాం. ఈ రోజు ప్రభుత్వ కళాశాలల్లో ఇంకా బిఎ, బిఎస్‌సిలను ఫస్టు ఆప్షనుగా పెడుతున్నారు. రాకపోతే వొకేషనల్ కోర్సులకు స్టూడెంట్సును పంపుతున్నారు. వొకేషనల్ కోర్సులు చదివిన విద్యార్థులకు ఎంప్లాయిమెంటు జనరేషను ఆ సెక్టారులో చేయగలుగుతున్నామా? ఆల్టరేటివ్‌గా ఏం చేయాలనేది గవర్నమెంటు స్టడీ చేయాల్సిన అవసరం ఉంది. రెవ్యూ చేయాల్సిన అవసరం ఉంది.

రెండవది, స్టూడెంట్సు సంఖ్య ఒక్కొక్క క్లాసులో ఎంతమంది అనేది చూస్తే 140 నుంచి 180 మంది వరకూ పెరిగింది. ప్రాక్టికల్‌గా చూస్తే 180 మందికి కమ్యూనికేట్ చేయాలంటే, మీకు అర్థం అవుతుంది అధ్యక్షా, 300 మంది ఉన్న ఈ శాసనసభలో మీరు నిర్వహించడం ఎంత కష్టంగా ఉంటుందో, అట్లాగే క్లాస్ టీచర్ అంత కష్టపడి కమ్యూనికేట్ చేయాల్సిన పరిస్థితి. ఈ పరిస్థితుల్లో క్లాసుల స్ట్రెంగ్త్ పెంచాల్సిన అవసరం ఉంది. టీచింగ్ స్టాఫ్‌ను పెంచాల్సిన అవసరం ఉంది. ఉన్నత విద్యాశాఖ రీఓరియెంటేషను ఇప్పుడు చేయలేకపోతే భవిష్యత్తులో చాలా ఇబ్బందులు పడే పరిస్థితి ఉంటుంది. శరవేగంగా వస్తున్న మార్పులకు అనుగుణంగా ఈ ఉన్నత విద్యాశాఖను కూడా తయారు చేయాలి. ఒక వైస్ ఛైర్మన్ పోస్టును అడిషనల్‌గా క్రియేట్ చేయడానికి ఈ బిల్లును పెట్టారు. దానితోబాటు యూనివర్సిటీ విసిని ఎక్స్ అఫీషియో మెంబరుగా పెట్టాలంటున్నారు. దీనితోబాటు మా సజెషన్ ఏమిటంటే, ఇండస్ట్రీకి సంబంధించిన వ్యక్తులను కూడా పెట్టండి. ఎడ్యుకేషనలిస్టులను, మేధావులను, వివిధ రంగాలకు చెందిన సలహాదారులను పెట్టి ఒక కమిటీగా చేస్తే, కనీసం కొంతైనా న్యూ బ్లడ్ వస్తుంది. న్యూ థింకింగ్ వస్తుంది. న్యూ ఓరియెంటేషను వస్తుంది. ఆ దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతూ, టోటల్ రివైవల్ ఆఫ్ ద సిస్టంగా కోసం మంత్రి గారు ఆలోచన చేయాలని కోరుతూ ఈ బిల్లును సమర్థిస్తున్నాము.

శ్రీ కె. రవిబాబు (శృంగవరపుకోట) : అధ్యక్షా, రాష్ట్ర ఉన్నత విద్యా శాఖ మంత్రి గారు ప్రవేశ పెట్టిన ఈ బిల్లును సంపూర్ణంగా సమర్థిస్తున్నాను. 1988లో అప్పుడు రాష్ట్రంలో 14 విశ్వవిద్యాలయాలు ఉండేవి. రాష్ట్రంలో ఉన్న కాలేజీలు, బిఎడ్ కాలేజీలు మొత్తం ఉన్నత విద్య కింద దాదాపు ఐదున్నర లక్షల మంది విద్యార్థులు ఉన్నారు ఆ రోజు. రాష్ట్రంలో ఉన్నత విద్యాశాఖ కింద చదువుతున్న విద్యార్థులకు కామన్ సిలబస్ లేకపోవడం, అలాగే విద్యా వ్యవస్థను హయ్యర్ ఎడ్యుకేషన్ నియంత్రించే పరిస్థితి లేకపోవడం వల్ల ఆ రోజు ఉన్నత విద్యా మండలిని 1988లో ఏర్పాటు చేయడం జరిగింది. అలా ఏర్పాటు చేసుకున్న పరిస్థితులలో దానికి ఒక ఛైర్మన్‌ను, ఒక వైస్ ఛైర్మన్‌ను ఎన్నిక చేయడం జరిగింది. అయితే ఈవేళ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నత విద్యా మండలి పరిధిలోకి వచ్చే విద్యార్థుల సంఖ్య 11 లక్షల 55 వేల మంది. ఈ పరిస్థితులకు అనుగుణంగా సంపూర్ణంగా రాష్ట్రంలో ఉన్న కళాశాలలు, విశ్వవిద్యాలయాలు, ఎంసిఎ చదువుతున్న విద్యార్థులు, ఎంబిఎ, బిఎడ్ చదువుతున్న విద్యార్థులు దాదాపు 11 లక్షల 55 వేల మంది ఉన్నారు. వారి ఆలోచనలను సమన్వయపరచాలి. నాణ్యమైన ఉన్నత విద్యను అందించాలన్న మంచి ఆలోచనతో ఈ బిల్లును ప్రవేశపెట్టడం జరిగింది. దీని ప్రకారం పెరిగిన విద్యార్థులకు అనుగుణంగా రాష్ట్రంలో ఉన్న కొంత మంది వైస్ ఛాన్సలర్‌లను మండలిలో సభ్యులుగా నియమించడం జరిగింది. కాబట్టి దీనిని సంపూర్ణంగా సమర్థిస్తున్నాను. 1988లో ఆ రోజు మండలిని ఏర్పాటు చేసినపుడు రాష్ట్రంలో విశ్వవిద్యాలయాలు 14 వున్నాయి.

సా.5.50

157 ప్రభుత్వ కళాశాలలు, 185 ప్రైవేట్ ఎయిడెడ్ కళాశాలలు, 34 నాన్‌ఎయిడెడ్ కళాశాలలు వున్నాయి. ఈనాడు వాటితో పోలుస్తే రాష్ట్రంలో ప్రాథమిక విద్యతోబాటు ఉన్నత విద్యను అభ్యసించే విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరిగింది. ఈనాడు రాష్ట్రంలో 17 యూనివర్సిటీస్ వచ్చాయి. వాటిలో ఉన్నత విద్యామండలి పరిధిలోకి వచ్చే 11 విశ్వవిద్యాలయాల్లో 70 వేలమంది విద్యను అభ్యసిస్తున్నారు. అలాగే గవర్నమెంట్ కళాశాలలు, ఎయిడెడ్ కళాశాలలు , అన్‌ఎయిడెడ్ కళాశాలలు కలిపి రాష్ట్రంలో 1657 కళాశాలలు వున్నాయి. వీటిలో 10800 మంది విద్యార్థులు ప్రతి సంవత్సరం అడ్మిషన్ పొందుతున్నారు. రాష్ట్రంలోని అన్ని కళాశాలలలో కలిపి ఆరు లక్షలమంది విద్యార్థులు రాష్ట్రంలో విద్యాభ్యాసం చేస్తున్నారు. ఈనాడు రాష్ట్రంలో 258 ఇంజనీరింగ్ కళాశాలలు వున్నాయి. ఈ కళాశాలల్లో సంవత్సరానికి 91 వేలమంది విద్యార్థులు అడ్మిట్ అవుతూ వుంటే మొత్తం 3 లక్షల 60 వేలమంది విద్యార్థులు రాష్ట్రంలో చదువుతున్నారు. అదేవిధంగా 218 ఎంబిఎ కళాశాలలు రాష్ట్రంలో వుంటే వాటిలో 13,585 మంది విద్యార్థులు ప్రతి సంవత్సరం అడ్మిట్ అవుతూ వుంటే మొత్తం 27 వేలమంది సంవత్సరానికి ఎంబిఎ చదువుతున్నారు. రాష్ట్రంలో 308 ఎంసిఎ కళాశాలలు వుండగా, వాటిలో సంవత్సరానికి 16,180 మంది విద్యార్థులు అడ్మిట్ అవుతూ వుండగా, మొత్తం 48 వేలమంది విద్యార్థులు ఎంసిఎ చదువుతున్నారు. బిఇడి కళాశాలలు రాష్ట్రంలో 304 వుండగా, ప్రతిసంవత్సరం 32 వేలమంది విద్యార్థులు బిఇడి చదువుతున్నారు. బిఫార్మసీకి సంబంధించి రాష్ట్రంలో 78 కళాశాలలు వుండగా అందులో 4602 మంది విద్యార్థులు అడ్మిట్ అవుతూ వుండగా, మొత్తం 18 వేలమంది బిఫార్మసీ చదువుతున్నారు. ఉన్నతవిద్యామండలి పరిధిలోకి వచ్చే విద్యార్థులు రాష్ట్రంలో మొత్తం 11 లక్షల 58 వేలమంది వున్నారు. ఎప్పుడో 1988లో ఉన్నత విద్యామండలిని ఏర్పాటు చేసినప్పుడు ఒక చైర్మన్, ఒక వైస్‌చైర్మన్‌తో మొదలైతే ఆనాడు కేవలం 5 లక్షల 52 వేలమంది విద్యార్థులు వుండేవారు. ఈనాడు రాష్ట్ర ప్రజానీకంలో ఉన్నత విద్యనభ్యసించాలనే ఆలోచన గణనీయంగా పెరగడం వల్ల విద్యార్థులసంఖ్య 11 లక్షలు దాటడం వల్ల , రాష్ట్రంలోని అన్ని విద్యాలయాలను, విశ్వవిద్యాలయాలను సమీక్షించడానికి, పర్యవేక్షించడానికి, గణనీయమైన విద్యను విద్యార్థులకు అందించాలంటే , వీటన్నింటిని సమన్వయం చేయడం కోసం మరొక ఉపాధ్యక్షుడిని, ప్రముఖ విశ్వవిద్యాలయాల వైస్‌ఛాన్సలర్‌లను సభ్యులుగా చేయడం జరిగింది. అంటే రాష్ట్రంలో అనుబంధ కళాశాలలు వున్న యూనివర్సిటీస్ వారిని సభ్యులుగా చేయడం జరిగింది. ఉస్మానియా యూనివర్సిటీ, ఆంధ్ర యూనివర్సిటీ, వెంకటేశ్వర యూనివర్సిటీ, కృష్ణదేవరాయ యూనివర్సిటీ, ఆచార్య నాగార్జున యూనివర్సిటీ, కాకతీయ యూనివర్సిటీ, జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీల వైస్ ఛాన్సలర్లు యిందులో సభ్యులుగా వుండి హైయ్యర్ ఎడ్యుకేషన్‌కు సంబంధించి చక్కని సలహాలు యివ్వడానికి, సంప్రదింపులు చేయడానికి వీలుగా వుంటుందనే వుద్దేశంతో ఈ బిల్లును ప్రవేశపెట్టడం జరుగుతోంది. అంతే కాకుండా ఈనాడు కొందరు గౌరవసభ్యులు మాట్లాడుతూ వ్యక్తుల కోసం బిల్ ప్రవేశపెడుతున్నారని అనడం సమంజసం కాదు. ఈనాడు ప్రభుత్వం ఒక వైపు టెక్నాలజీ, మరొకవైపు సైన్స్ అభివృద్ధి చేస్తూ సైంటిఫిక్ అండ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ అభివృద్ధి చేయాలనే వుద్దేశంతో బడ్జెట్‌లో దాదాపు 1004 కోట్లు కేటాయింపు చేసి , హైయ్యర్ ఎడ్యుకేషన్‌ను అత్యున్నతంగా అభివృద్ధి చేసి రాష్ట్రంలోని విద్యార్థులను మంచి మేధావులుగా తయారు చేసి, రాష్ట్రాన్ని అన్ని రంగాలలో ముందుకు తీసుకువెళ్లాలనే ప్రభుత్వ ఆలోచనను మనస్ఫూర్తిగా సమర్థించవలసిన అవసరం వుంది. యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్‌కు హైయ్యర్ ఎడ్యుకేషన్ ప్రమోట్ చేయాలనేఆలోచన వుంది. రాష్ట్రంలోని అన్ని విశ్వవిద్యాలయాలను, కళాశాలలను ప్రమోట్ చేసి విద్యా నైపుణ్యాన్ని పెంపొందించడమే కాకుండా , అన్ని రంగాలలో ఉన్నతమైన, నాణ్యమైన విద్యను రాష్ట్రప్రజానీకానికి అందించవలసి వుంటుంది. పరిపాలనా సౌలభ్యం కోసమే కాకుండా, మంచి సాంప్రదాయాలను తీసుకురావాలని, పిజి స్థాయిలో ప్రముఖ పారిశ్రామికవేత్తలను, మేధావులను పిలిచి వారితో సంప్రదింపులు జరిపి, విశ్వవిద్యాలయాలలోని పరిస్థితులను క్షుణ్ణంగా పరిశీలించి ఈయొక్క చక్కటి బిల్లును ప్రవేశపెట్టినందుకు ప్రభుత్వాన్ని, ముఖ్యంగా మన ముఖ్యమంత్రి రాజశేఖర రెడ్డి గారిని, ఉన్నత విద్యా శాఖ మంత్రిగారిని హృదయపూర్వకంగా అభినందిస్తూ, ఈ బిల్లును మనస్ఫూర్తిగా సమర్థిస్తూ, ఈ అవకాశం యిచ్చిన తమకు ధన్యవాదాలర్పిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఆర్. రవీంద్రకుమార్ : అధ్యక్షా, ఈరోజు ఉన్నత విద్యా శాఖ మంత్రి ప్రవేశపెట్టిన బిల్లును మా పార్టీ పూర్తిగా సమర్థిస్తున్నది. ఈ సందర్భంగా విద్యా రంగంలోని కొన్ని అంశాలను తమ ద్వారా సభ దృష్టికి తెస్తున్నాను. మంత్రిగారు ప్రవేశపెట్టిన ఈ బిల్లులోని ఉద్దేశాలను గమనించినట్లయితే కొన్ని విషయాలు తేటతెల్లం అవుతాయి. 1988 నుండి 2005 వరకు విద్యాసంస్థలు బ్రహ్మాండంగా పనిచేస్తున్నాయని, పెరిగాయని ప్రస్తావించడం జరిగింది. మనం ఆలోచించినట్లయితే 1988లో గవర్నమెంట్ కాలేజెస్ 157 వుండగా 2004 నాటికి 176 కాలేజెస్ మాత్రమే వచ్చాయి. అంటే గవర్నమెంట్ కాలేజెస్ 19 మాత్రమే పెరిగాయి. 1988లో ప్రైవేట్ కాలేజెస్ 185 వుండగా ఈనాడు 938 ప్రైవేట్ కాలేజెస్ వున్నాయి. ప్రైవేట్ కాలేజెస్ అత్యధికంగా పెరిగిన విషయం గమనించవలసిందిగా కోరుతున్నాను. అంటే 750 కాలేజెస్ అదనంగా పెరిగాయి. గౌరవ మంత్రివర్యులు మాట్లాడుతూ వెయ్యికి పైచిలుకు కళాశాలలు పెరిగాయని అన్నారు. ప్రభుత్వ కళాశాలు, ప్రైవేట్ కళాశాలలు ఎన్ని పెరిగాయనేది సభ దృష్టికి తీసుకురాలేదు. ప్రభుత్వ పరంగా వున్న విద్యాసంస్థలలో విద్య నభ్యసించడం కోసం ప్రాధాన్యత యివ్వకుండా చేస్తున్నారు. ఇందువల్ల పూర్తిగా ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లోకి వున్నత విద్య వెళ్లిపోయే ప్రమాదం వుంది. ఇటీవలి కాలంలో 225 ఇంజనీరింగ్ కాలేజెస్, 207 ఎంబిఎ కాలేజెస్, 271 ఎంసిఎ కాలేజెస్, 313 బిఇడి కాలేజెస్ ప్రారంభించడం జరిగింది. దీనివల్ల ఉన్నత విద్య అంతా ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లోకి పోయే పరిస్థితి వస్తూ వుంది. ఈ విషయం ప్రభుత్వం ఆలోచించవలసిన అవసరం వుంది. సామాన్య ప్రజానీకం వృత్తి విద్యా కోర్సులను చదివే అవకాశం లేకుండా ప్రభుత్వం చట్టాలు తెస్తున్నదిని వారు భావిస్తున్నారు. ఈ బిల్లును సిపిఐ సమర్థిస్తున్నప్పటికీ, విద్యాపరంగా వున్నటువంటి ఈయొక్క అవకతవకలను సరిచేయడంలో ప్రభుత్వం శ్రద్ధ వహించవలసిందిగా కోరుతున్నాను. ఈ సంవత్సరం మన రాష్ట్రంలోని యింజనీరింగ్ కళాశాలల్లో దాదాపు 15 వేల సీట్లు ఫిలప్ కాని దుస్థితికి చేరుకున్నాము. 15 వేలమంది యింజనీరింగ్ స్టూడెంట్స్‌ను భర్తీ చేయలేని స్థితిలో యింజనీరింగ్ కాలేజెస్ వున్నాయి. మంత్రిగారు వివరించిన విధంగా విశ్వవిద్యాలయాలలో రీసెర్చ్ వర్క్ ఏమీ చేయడం లేదు. విశ్వవిద్యాలయాల్లో రీసెర్చ్‌కి సంబంధించిన కోర్సులలో కేంద్రీకరణ తగ్గుతున్నది. అదే విధంగా డబ్బున్నవారు డబ్బుతో చదువును కొనే అవకాశం వస్తోంది. మా ప్రాంతంలో ఒకే డిగ్రీ కాలేజ్ వుంది. గతంలో కూడా విద్యా శాఖ మంత్రికి తెలియజేశాము. ఆ కళాశాలలో అనేక లెక్చరర్స్ పోస్టులు ఖాళీ వున్నాయి. యస్‌సి, యస్‌టి, బిసి విద్యార్థులకు అడ్మిషన్స్ సరిగా యివ్వలేని పరిస్థితి వుంది. ఒక్కొక్క సెక్షన్‌కు 400 అప్లికేషన్స్ వుంటే 110 మంది కంటే ఎక్కువ మందిని తీసుకునే అవకాశం లేదు. ఇంక్రీజ్ ఆఫ్ సీట్స్‌కు సంబంధించి ప్రైవేటుగా రు. 15 వేలు డిపాజిట్ చేసి సీట్స్ తీసుకునే పరిస్థితి వుంది.

సా.6.00

మారుమూల ప్రాంతాలలో వున్న కాలేజీలలో లెక్చరర్ పోస్టులు ఖాళీగా వుంటున్నాయి, చదువుకుంటామని విద్యార్థులు అప్లికేషన్లు పెట్టుకుంటే సీట్లు వుండడం లేదు. ఈ విషయాలపై ప్రభుత్వం దృష్టి సారించాలి. ఇంటర్మీడియట్, డిగ్రీ కోర్సులలో పరిస్థితి అట్లానే వుంటోంది. ప్రభుత్వ జూనియర్ డిగ్రీ కళాశాలలో లెక్చరర్ పోస్టులు ఎప్పుడూ అధిక సంఖ్యలో ఖాళీగానే వుంటున్నాయి. మా దగ్గర కామర్స్ లెక్చరర్ పోస్టులు ఖాళీగా వున్నాయి. ఆ సబ్జక్టులు ఎవరు చెప్పాలి ? ఆ పిల్లలు పైకి ఎప్పుడు రావాలి ?

కాంట్రాక్ట్ లెక్చరర్లను నియమిస్తారనుకుంటే, ఎకడమిక్ ఇయర్ ప్రారంభంలో నింపాల్సిన ఆ పోస్టులను కాలేజీలు తెరిచిన 3, 4 నెలల తరువాత నింపుతుంటే, ఆ విద్యా సంవత్సరాన్ని ఆ విద్యార్థులు కోల్పోతున్న పరిస్థితి వస్తోంది. కాబట్టి దయచేసి ప్రభుత్వ పరంగా వున్న డిగ్రీ, జూనియర్, ఇంజనీరింగ్ మొదలైన కళాశాలలో ఖాళీగా వున్న లెక్చరర్ పోస్టులను ఫిలప్ చేసి నాణ్యమైన విద్యను పేదవారికి అందించడానికి తగిన చర్యలను వెంటనే తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తూ, ఈ బిల్లును మా పార్టీ తరపున సమర్థిస్తున్నాను. ఇదేదో వైస్ చైర్మన్ పోస్టును కొత్తగా పెట్టుకుందాము, అందుకోసమే బిల్లును పెడదామనే పద్ధతిలో కాకుండా,

అక్కడున్న వైస్ ఛాన్సలర్లు రీజియన్‌వైజ్ పర్యవేక్షణ చేసి, జరుగుతున్న అవకతవకలను గుర్తించి సమస్యలను పరిష్కరించడానికి పని చేయాలని తమరి ద్వారా ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను.

శ్రీ ఎం.ఎ.గఫూర్ : అధ్యక్షా, ఈ బిల్లు ఉద్దేశ్యం మంచిదే. అయితే లోతుగా అధ్యయనం చేసి, ఉన్నత విద్యా మండలిని ఈనాటి సామాజిక అవసరాలకు తగిన పద్ధతిలో సంస్కరించడానికి తగిన పద్ధతిలో ప్రభుత్వ ఆలోచన లేదు. మీరు ఒక పోస్టును క్రియేట్ చేయదలచుకున్నారు, మాకు అభ్యంతరమేమీ లేదు. ఇప్పుడు సొసైటీలో వైవిధ్యం పెరిగింది. భారత దేశం మానవ వనరులను అధికంగా కలిగి వుండే దేశం. ఇక్కడ ట్రైన్ అయ్యే యూత్, మన దేశంలో ఉద్యోగాలు దొరకకపోతే ప్రపంచంలో నలు దేశాలకూ వెళుతున్నారు. ఆ రకమైన కాంపిటీషన్ పెరగాలి. సాంకేతిక పరిజ్ఞానం రోజు రోజుకూ పెరుగుతోంది, స్పెషలైజేషన్ పెరుగుతోంది. దానికి అనుగుణంగానే సబ్జక్టులు, సిలబస్ తయారు చేయడంలోకాని, ఆ రకంగా మన పిల్లలకు ట్రైనింగ్ ఇవ్వడంలో కాని, అంకితమైన, సూక్ష్మమైన పరిశీలన మన ఉన్నత విద్యా మండలికి లేదని నేను అభిప్రాయపడుతున్నాను.

ఇప్పుడు గౌరవ మంత్రిగారు చాలా సింపుల్‌గా చెప్పేది, ఇద్దరు వైస్ చైర్మన్లు వుండాలి, ఒకరు వున్నారు, మరొకరు కావాలి కాబట్టి పెడుతున్నామని అన్నారు. వారు లోతుగా పరిశీలిస్తే మంచిది. ఈ బిల్లును ఎటూ బలపరుస్తున్నాము, అందుకు అభ్యంతరం లేదు. ఇప్పుడు చాలా కాలేజీలు పెరిగాయి. అసలు లెక్చరర్లు వున్నారా లేదా, ఫాకల్టీలు నాణ్యంగా వున్నాయా లేదా అనేది ఎవరూ చూడడం లేదు. గవర్నమెంట్ కాలేజీల దుస్థితి ఎట్లా వుందంటే, అసలు చాలా సబ్జక్టులలో లెక్చరర్లు లేరు, బిల్డింగులు లేవు. షిఫ్ట్ సిస్టమ్‌లో 3, 4 గంటలు మాత్రమే చాలా చోట్ల పనిచేస్తున్నాయి. ఈ రకమైన పరిస్థితులలో నాణ్యమైన చదువు ఎట్లా వస్తుంది ? ఈ పరిస్థితులలో వున్నత విద్యా శాఖా మంత్రి గారు ఒక వైస్ చైర్మన్ పోస్టును క్రియేట్ చేసుకుని, తమకు తగిన వాడిని వేసుకుంటున్నామని సంతృప్తి చెందితే సరిపోదు. మీ బాధ్యత చాలా వుంది.

ఈ రోజు రాష్ట్రంలో ఒక క్రమ పద్ధతిలో ఒక మెకానిజమ్‌ను డవలప్ చేసి, అన్నిటినీ అదుపు చేయగలిగి, అన్నిటినీ గైడ్ చేయగలిగే పరిస్థితి వుండాలి. నాణ్యమైన విద్యను మన పిల్లలకు అందించి, ప్రపంచంలో వున్న పోటీకి తగిన పద్ధతిలో మన పిల్లలను తయారు చేసుకోవాలనుకుంటే, ఈ బిల్లు మాత్రమే సరిపోదు. ఈ బిల్లుకు మించి ఇంకా చాలా వుంది. ఫీజు స్ట్రక్చర్ విషయంలో అసలు కంట్రోలే లేకుండా పోయింది. ప్రైవేటు అన్ ఎయిడెడ్ కాలేజీలలో ఫీజు స్ట్రక్చర్‌ను గవర్నమెంట్ ప్రిస్క్రయిబ్ చేసి వుంటుంది. కాని వాస్తవ పరిస్థితులలో సీటు తెచ్చుకోవాలనుకుంటే అంతకంటే ఎక్కువ డబ్బు కట్టాల్సి వుంటోంది.

మా దగ్గర ఒక కంప్లయింట్ వచ్చింది. ఎన్.టి.ఆర్. హెల్త్ యూనివర్సిటీ క్రింద, బి.ఫార్మసీ కోర్సుకు రు.12000 ఫీజు కడితే సరిపోతుంది. కాని ఆ కళాశాల వారు రు.50,000 కట్టాల్సిందేనని, లేకపోతే సీటు రాదని తేల్చి చెప్పారు. అట్లాగే మనం పత్రికలలో చూసాము, షాదన్ కాలేజ్ యాజమాన్యం ఎన్.టి.ఆర్. హెల్త్ యూనివర్సిటీని లెక్క చేయకుండా పోయిన పరిస్థితిని మనం చూసాము. మనం ప్రైవేటు కాలేజీల వారికి పర్మిషన్లు ఇస్తున్నది వారి ఇష్టానుసారం దోచుకోవడానికి కాదు కదా ? ఒక వైపున ప్రభుత్వం ఉన్నత విద్యను అందించడం తన బాధ్యత కాదని అంటోంది. అటువంటప్పుడు ఉన్నత విద్య కోసం ప్రైవేటు కాలేజీలకు వెళ్లాల్సిన పరిస్థితి వస్తే, ప్రైవేటు కాలేజీల వారు సరస్వతీ దేవిని నడి బజారులో అమ్ముకుంటుంటే ప్రభుత్వం గుడ్లప్పగించి చూస్తూ వుండకూడదు.

ప్రభుత్వ నియంత్రణ వుండాలి, ఉన్నత విద్యా మండలి చక్కగా పర్యవేక్షించాలి. కోఆర్డినేషన్ కోసం యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్‌ను పెడతామని అంటున్నారు, ఒక వైస్ చైర్మన్‌ను పెడతామని అంటున్నారు. అది మాత్రమే చాలదు. 3 రీజియన్లకూ ముగ్గుర్ని పెడతారా అనేది ఇంకా లోతుగా ఆలోచించండి. నాణ్యమైన విద్యను మన పిల్లలకు అందించడానికి ఉన్నత విద్యా

మంత్రిగారు దృష్టి సారించాలని కోరుతూ ఈ బిల్లును బలపరుస్తున్నాను. ఉన్నత విద్యా మండలిని, ప్రపంచ పోటీకి తగిన పద్ధతిలో మన పిల్లలను తీర్చి దిద్దేలా రూపొందించాలని కోరుతూ ఈ బిల్లును బలపరుస్తూ, సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ జి.కిషన్ రెడ్డి : అధ్యక్షా, ఈ రోజు ఉన్నత విద్యకు సంబంధించి బిల్లును మంత్రిగారు ప్రవేశపెట్టినపుడు ఇందులో చాలా విషయాలు వుంటాయని మేము అనుకున్నాము కాని, ఉన్నత విద్యా మండలికి సంబంధించిన ఒక వైస్ చైర్మన్‌ను, యూనివర్సిటీల వైస్ ఛాన్సలర్స్‌ను ఎక్స్ అఫిషియో మెంబర్స్‌గా పెట్టడానికి మాత్రమే ఈ బిల్లును పెట్టినట్లుగా కనిపిస్తోంది.

వైస్ చైర్మన్ పోస్టును క్రియేట్ చేయడం ద్వారా, నాణ్యమైన విద్యను రాష్ట్రంలో అందించడం కోసం, సమగ్రమైన, ఉన్నత విద్యను అందించడం కోసం ఉన్నత విద్యా మండలిని రూపుదిద్దుతామని అన్నారు. మన దగ్గర వృత్తి పరమైన విద్యా సంస్థలు పెద్దఎత్తున పెరిగాయని ఈ బిల్లులో చెప్పారు, అది వాస్తవం కూడా. మెడికల్ కాలేజీలు కాని, ఇంజనీరింగ్ కాలేజీలు కాని, ఎం.సి.ఎ., ఎం.బి.ఎ. కళాశాలలు కాని, మీ రిపోర్టు ప్రకారమే అవి బాగా పెరిగాయి. అది శుభసూచకం కూడా. కాని ఆ కాలేజీలలో ఫాకల్టీలు ఏ రకంగా వున్నాయి అనే విషయం కూడా ఆలోచించాలి.

ఆ కాలేజీల ఇన్‌స్పెక్షన్‌కు వెళితే, ఒక్కొక్క ప్రిన్సిపాల్, ఒక్కొక్క లెక్చరర్ 5, 6 కాలేజీలలో దొంగ సర్టిఫికెట్లతో, బినామీ పేర్లతో పనిచేస్తున్న పరిస్థితిని మనం పత్రికలలో చూస్తున్నాము. మెడికల్ కళాశాలల విషయానికి వస్తే, నకిలీ ప్రొఫెసర్లు, నకిలీ రోగులు, వుంటున్న పరిస్థితులు వున్నాయి. పి.జి. కోర్సులలో నాణ్యమైన విద్యను అందించవలసిన అవసరం వుంది. పి.జి. కోర్సులు ప్రైవేటు రంగంలో తక్కువగా వున్నాయి కాబట్టి ప్రభుత్వం అటువైపు దృష్టిని పెట్టవలసిన అవసరం వుంది. అదే విధంగా ప్రైవేటు కాలేజీలు జిల్లా హెడ్ క్వార్టర్స్‌లోనే వుంటున్నాయి. ఉదాహరణకు పాడేరు గిరిజన ప్రాంతం వుంది. అక్కడ డిగ్రీ కాలేజీలో 3000 మంది విద్యార్థులు వుంటే, 5 మంది లెక్చరర్లు వున్నారు, 5 క్లాస్ రూమ్‌లు వున్నాయి. గిరిజన ప్రాంతాలలో గిరిజన విద్యార్థులకు నాణ్యమైన విద్యను ఇవ్వవలసిన పరిస్థితులలో డిగ్రీ కాలేజీలు ఏ రకంగా వున్నాయో, రూమ్స్ ఏ రకంగా వున్నాయో మనం ఆలోచించవలసిన అవసరం ఎంతైనా వుంది. ఇటువంటి పరిస్థితులలో మారు మూల గిరిజన ప్రాంతాలలో నాణ్యమైన విద్యను ఎట్లా ఇస్తాము ?

అక్కడ 3 గంటలు సైన్సు, 3 గంటలు ఆర్ట్స్ క్లాసులు జరుగుతాయి. మిగతా టైమ్‌లో పిల్లలకు ఆడుకోవలసిన పరిస్థితి ఏర్పడింది. ఆ విషయాన్ని గురించి ఆలోచించవలసిన అవసరం వుంది. ప్రైవేటు ఇన్‌స్టిట్యూషన్స్ అన్నీ తమ కళాశాలలను హైదరాబాదులోనే పెడుతున్నారు. వారు గ్రామీణ ప్రాంతాలలో కాలేజీలను నెలకొల్పే విధంగా బాధ్యతను ఫిక్స్ చేయవలసిన బాధ్యత ప్రభుత్వం మీద వుంది. కార్పొరేట్ కళాశాలలు ఈ రోజు వ్యాపార సంస్థలుగా మారాయి తప్ప, నాణ్యమైన విద్యను పేద వారికి ఇవ్వడం లేదు. కాని వాస్తవంగా పేద వారికి నాణ్యమైన విద్యను ఇవ్వవలసిన బాధ్యత వారిపై వుంది. క్వాలిటీ విద్య కోసం సమగ్రమైన పర్యవేక్షణను విద్యా సంస్థలపై ఏర్పాటు చేయాలి. వాటిపై సమగ్రమైన నియంత్రణ పెట్టాల్సిన అవసరం వుంది. అదే విధంగా ఫీజు కూడా ఏ రకంగా వసూలు చేస్తున్నారు, రిజర్వేషన్లను అమలు చేస్తున్నారా లేదా అనేది ఆలోచించవలసిన అవసరం కూడా వుంది. కన్వీనర్ కోటా క్రింద సీట్లను ఎన్.ఆర్.ఐ. కోటా క్రింద సీట్లను భర్తీ చేసే విషయంలో ఏ రకంగా కళాశాలలు పనిచేస్తున్నాయనేది ఆలోచించవలసిన అవసరం వుంది.

సా.6.10

ఆ విధంగా ఉన్నత విద్యా మండలిని నియంత్రణ చేయాలి. సుప్రీం కోర్ట్ తీర్పు ఇచ్చింది. ఈ రోజు ఇన్ని రకాల వృత్తిపరమైన సంస్థలురిజర్వేషన్ లేకుండా ప్రభుత్వ జోక్యం లేకుండా మేనేజ్‌మెంట్ ఇష్టం వచ్చినట్లు అమ్ముకోవచ్చు. ఏ రేట్ల ప్రకారమైనా చేసుకోవచ్చు. నచ్చిన విద్యార్థిని చేర్చుకోవచ్చునని సుప్రీం కోర్ట్ జడ్జిమెంట్ ఇచ్చింది. అటువంటి ప్రమాదకరమైన పరిస్థితి

ఉంటే, రాష్ట్రంలో, దేశంలో, తీవ్ర పరిణామాలు ఎదుర్కోవలసి వస్తుంది. రిజర్వేషన్ సిస్టంలో ఉన్నతవిద్యా మండలికి ఆ ప్రైవేట్ విద్యా సంస్థలమీద సమగ్రమైన నియంత్రణ ఉండే విధంగా చట్టంలో మార్పులు తీసుకువచ్చి ఇంప్లిమెంట్ చేయాలని తమ ద్వారా కోరుతున్నాను.

శ్రీ పిన్నమనేని వెంకటేశ్వరరావు: ఈ బిల్లు మీద కేశవ్, రవిబాబు, రవికుమార్, గఫూర్, కిషన్‌రెడ్డిగార్లు మాట్లాడారు. మంచి సూచనలు ఇచ్చారు. వారికి ముందుగా ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. కౌన్సిలింగ్‌కి సంబంధించినంతవరకూ ఏ ఏ తేదీలలో ఏ ఏ కార్యక్రమాలు ఎప్పుడు చేస్తున్నది పేపర్లలో ఇచ్చాము. యంసెట్ ఎగ్జామినేషన్ ప్యాట్రన్ నిర్వహించే సిస్టం యూనివర్సిటీలలో రేషనలైజేషన్ చేస్తున్నాము. స్టాఫ్ రూల్స్‌కి సంబంధించి యూనిఫార్మ్‌గా సర్వీస్ రూల్స్ టీచర్లందరికి ఒకే విధంగా ఉండాలనే యూనివర్సిటీలలో మార్పులు చేయిస్తాము. హయ్యర్ ఎడ్యుకేషన్ సిస్టంలో regulatory mechanism to examining issues and moralities for establishment of new universities కేశవ్‌గారు చెప్పారు. కొత్త యూనివర్సిటీలు వస్తున్నాయని అన్నారు. దానికి సంబంధించి ఏ రకంగా చేయాలని ఒక కమిటి తయారుచేయడం జరిగింది. వారి దగ్గర నుండి సమాచారం తెప్పించుకొనే పరిస్థితిలో క్యారికులమ్ గైడ్‌లైన్స్ ఎప్పటికప్పుడు అప్‌టుడేట్ చేసి అండర్ గ్రాడ్యుయేట్, పి.జి. లెవెల్‌లో ఈ 5 కార్యక్రమాలు ముఖ్యంగా చేస్తూన్నాము. గత సంవత్సర కాలంలో ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత కమిటిని మానిటరి చేయడం జరిగింది. రెగ్యులర్‌గా మానిటరి చేస్తూ, అండర్ గ్రాడ్యుయేట్ , పీ.జీ. కోర్సులలో సిలబస్ వస్తున్నా, సామాజిక మార్పులకుఅనుగుణంగా ప్రాంతాలలో జరుగుతున్న మార్పులకు అనుగుణంగా ఏ సిలబస్ ఈనాడు విద్యార్థులకు అవసరం ఉంటుందో ఆ విధంగా చేస్తున్నాము. ముఖ్యమంత్రి డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డిగారు అన్ని యూనివర్సిటీల వైస్‌ఛాన్సిలర్‌లనుపిలిచి నగరంలోని కొంత మంది వ్యాపారవేత్తలను పిలిచి ఏ రకమైన సిలబస్ ఉంటే, మీ పరిశ్రమలకు విద్యార్థులు ఉపయోగపడతారని, ఆవిధంగా మా సిలబస్‌ని మార్చుకునే సిద్ధాంతానికి మేము వస్తున్నామని మీరందరూ ఆ విధంగా కోఆర్డినేషన్ అందించాలంటూ, వారితో సమావేశమయ్యారు. ఈ రాష్ట్రంనుండి ప్రత్యేకంగా, ఇంజనీరింగ్ విద్యార్థులు టెక్నికల్‌వారు చాలా మంది బయటి దేశాలకు వెళుతున్నారు. క్రితం సంవత్సరం జవహర్ నాలెడ్జ్ సెంటర్‌అని 33 సెంటర్లతో ప్రారంభం చేయడం జరిగింది. ఈ సంవత్సరం 50 సెంటర్స్‌కి పెంచడం జరిగింది. దాదాపు 5,000 మంది విద్యార్థులను నాలెడ్జ్ సెంటర్ నుండి ట్రైనింగ్ ఇప్పించారు. వారందరిని క్యాంపస్ రిక్రూట్‌మెంట్ ద్వారా తీసుకొని ట్రైనింగ్ ఇవ్వడం జరుగుతుంది.అన్నీ కూడా ప్రత్యేకంగా స్టేట్ కౌన్సిల్ ఆర్గనైజ్ చేస్తుంది. మిగతా సభ్యులు ఈ విషయం కాకుండా మిగతా విషయాలు మాట్లాడారు. ప్రత్యేకంగా కేశవ్‌గారు అడిగారు. కొత్త యూనివర్సిటీలు స్థాపించడం కోసం కమిటి వేశారని చెప్పాను. సిలబస్ మార్చడానికి ఈనాడు ప్రైవేట్ కళాశాలలకు అనుగుణంగా జరుగుతోందని చెప్పాను. దేవరకొండ ఎం.ఎల్.ఏగారు మాట్లాడారు. లెక్చరర్లు లేకపోవడం వల్ల ఈనాడు ఇబ్బంది అన్నారు. కాంట్రాక్ట్ పద్ధతిలో లెక్చరర్లను ఇన్‌టైమ్‌లో తీసుకోవడం లేదన్నారు. వారుచెప్పినట్లుగా సెప్టెంబరు నెలలో కాదు, అక్టోబరు నెలలో నియామకాలు జరిగిన సందర్భాలు ఇంతకుముందు ఉన్నాయి. ఈప్రభుత్వం వచ్చిన తరువాత ఈ విషయంలో దాదాపు 15 రోజులు, నెల ఆలస్యం అయింది. దానికి సంబంధించిన కార్యక్రమాలు ముందుగా సిద్ధం చేసుకొని ఈ సంవత్సరం అకడమిక్ ఇయర్ మొదలవుతూనే కాంట్రాక్ట్ లెక్చరర్లను అపాయింట్ చేయడం, ఫిబ్రవరి నెలాఖరువరకూ పరీక్షలు నిర్వహించడం జరుగుతుంది. ఎప్పటి వరకూ కాంట్రాక్ట్‌లెక్చరర్లు అంటే 8 నెలలు, 9 నెలలు సమయం లేకుండా పరీక్షలు నిర్వహించే వరకూ విద్యార్థులకు ఇబ్బంది ఉండకుండా ఉండేందుకు అకడమిక్ ఇయర్ ప్రారంభం నుండి చివరి వరకూ కాంట్రాక్ట్ లెక్చరర్లను నియమిద్దాము. ప్రత్యేకంగా ఈవిషయం గురించి చాడా వెంకటరెడ్డిగారికి పూర్తిగా తెలుసు. కాంట్రాక్ట్ లెక్చరర్స్‌ని మానిటౌరింగ్ చేసేటప్పుడు వారు కూడా మాతో ఉన్నారు. గఫూర్‌గారు చెప్పినట్లు గ్లోబలైజేషన్‌కి అనుగుణంగా ఈ రోజు ఎక్కువ మంది విద్యార్థులు విదేశాలకు వెళుతున్నారు. ఇందాక చెప్పినట్లుగా సాఫ్ట్ స్కిల్స్‌కి యూనివర్సిటీలలో ఏర్పాటు చేస్తున్నాము. లెక్చరర్లందరికి ట్రైనింగ్ ఇచ్చి వారంతా మంచి లెక్చరర్లుగా ఉండే విధంగా, స్టేట్ కౌన్సిల్ యూనివర్సిటీతో ట్రైనింగ్ ఇచ్చే కార్యక్రమం చేపట్టడం జరుగుతుంది. దానికి అనుగుణంగా, విద్యార్థులందరిని ఈ గ్లోబలైజేషన్‌లో తప్పకుండా అందరూ ఫారెన్ ఛాన్స్‌లలో ఉండాలని అందరికి మంచి ఉద్యోగాలు ఉండాలనీ, బయటకు వెళ్లినప్పుడు అందరూ దానికి అనుగుణంగా ఉంటారనీ, అలా చాలా

మంది విద్యార్థులు ఈ రోజు బయట దేశాలకు వెళ్లి మంచి ఉద్యోగాలలో ఉన్నారనీ, కాబట్టి అటువంటి అవకాశాలను ఇంకా ఇంప్రూవ్ చేస్తున్నాము. వాషింగ్టన్ నుండి కొత్తగా కొంత మంది ఇంగ్లీష్‌కి సంబంధించి స్పెషల్‌గా ఒక టీమ్ ఆంధ్రప్రదేశ్‌కి వచ్చింది. వారి చేత ట్రైనింగ్ కార్యక్రమం అక్టోబరు నుండి మొదలై ఫిబ్రవరి వరకూ వివిధ యూనివర్సిటీ కాలేజ్‌లలో ఉంటుంది. ఈనాడు ఈ టెక్నికల్ ఎడ్యుకేషన్‌కి సంబంధించి రు.154 కోట్లతో డక్‌విప్‌లో ఒక కార్యక్రమం టీచింగ్ మెథడాలజి ఇంప్రూవ్ చేయడం జరుగుతుంది. ప్రత్యేకంగా ఇంజనీరింగ్ విద్యార్థులకు ఉపయోగపడే విధంగా ఉంటుంది. కాలేజీలకు సంబంధించినంత వరకూ బిల్డింగ్ ఫెసిలిటీస్ లేవని అన్నారు. లెక్చరర్లు లేరు. ఇంతకుముందు ప్రభుత్వ కాలేజీలలో లెక్చరర్లు తక్కువ ఉన్న మాట వాస్తవమే. ఈ రోజుకీరోజు అయ్యేది కాదు. గత 14 సంవత్సరాల నుండి అంటే 1994 నుండి రిక్రూట్‌మెంట్ లేకపోవడం వల్ల ఈ పరిస్థితి ఏర్పడింది. ఈ రోజుకీరోజు తయారయిన సమస్య కాదు. కొత్త లెక్చరర్ల కోసం ఏ.పి.పి.ఎస్.సి., నుండి తీసుకోవాలి. అందరినీ ఒక్కసారి తీసుకోవడం సాధ్యం కాదు. కొంత మందిని కాంట్రాక్ట్ లెక్చరర్లను నియామకం చేసుకుంటే విద్యార్థుల ఎకడమిక్ ఇయర్ దెబ్బ తినకుండా ఉండేటట్లుగా కొత్తరిక్రూట్‌మెంట్ ద్వారా లెక్చరర్లు రావాలనే ఉద్దేశ్యంతోకొత్త వారిని ఎంకరేజ్ చేయాలి. కొంతమంది కాంట్రాక్ట్ లెక్చరర్లను తీసుకుంటూ, సమన్వయం చేసుకుంటూ, ఈ రోజు ఈ విద్యా శాఖ నడుపుతున్న విషయం అందరికి మనవిచేస్తున్నాను. ఇకబిల్డింగ్ విషయాలకు వస్తే, డిగ్రీకాలేజీలకు సంబంధించినంతవరకూ ప్రతి సంవత్సరం రు.29 కోట్లతో బిల్డింగ్‌లను ఏర్పాటు చేస్తున్నాము. రానున్న రెండు, మూడు సంవత్సరాల కాలంలో మొత్తం అన్ని కాలేజీలకు బిల్డింగ్స్ ఉండేటట్లుగా ఏర్పాటు చేస్తున్నాము. కాలేజీలు షిఫ్ట్ సిస్టంలో నడుస్తున్నాయని మాట్లాడారు. డిగ్రీ కాలేజీలో, జూనియర్ కాలేజ్ షిఫ్ట్ సిస్టంలో నడుస్తున్నాయి. నాబార్డ్ నుండి గ్రాంట్ కాకుండా దీనికిగాను అడిషనల్‌గా రు.36కోట్లు శాంక్షన్ తెప్పించుకొని జూనియర్ కాలేజీలకు సెపరేట్ బిల్డింగ్ కట్టిస్తూ డిగ్రీ కాలేజీలకు సెపరేట్‌గాబిల్డింగ్ ఉండేటట్లుగా చూడడం జరుగుతుంది. రెండూ కూడా షిఫ్ట్ సిస్టం నుండి తొలగించేటట్లుగా ఈ ప్రభుత్వం ప్రయత్నం చేస్తోంది.

సా.6.20

రెండూ కూడా షిఫ్ట్ సిస్టమ్ నుండి తొలగించడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నది. నాబార్డు నుండి మంజూరు వచ్చింది. బిల్డింగ్స్ కట్టే కార్యక్రమాలను త్వరలో తీసుకొంటాము. ఈ రకంగా లెక్చరర్ల పోస్టుల భర్తీ, ల్యాబ్స్‌ని అభివృద్ధి చేసే విషయం, కాలేజీలో అన్ని సౌకర్యాలను విద్యార్థులకు అందించే విధంగా ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకొని కార్యక్రమాలను చేస్తున్నది.

స్టేట్ కౌన్సిల్‌కి సంబంధించినంత వరకు గత ఒకటిన్నర సంవత్సరాల కాలంగా చేపట్టిన కార్యక్రమాలు, సిలబస్‌లో మార్పులు చేయించడం కానీ, యునివర్శిటి విధి విధానాలు, కరికులం గురించి ప్రత్యేక శ్రద్ధ తీసుకొని స్టడీస్ చెప్పించే విధం మరియు అన్ని యూనివర్శిటీల్లో సర్వీసు నిబంధనలు ఒకే విధంగా ఉండేట్లు ఏర్పాటు చేయడం, ఎకనామిక్ ఫంక్షనింగ్ ప్రతి యూనివర్శిటిలో ఎలా ఉంటోందో వాచ్ చేసి విషయంలో అన్ని ప్రత్యేకంగా పరిశీలిస్తున్నాము. సుప్రీం కోర్టు ఎన్విరాన్‌మెంట్ సైన్సెస్ అన్ని స్థాయిల్లో పెట్టాలని చెప్పింది. స్కూల్ ఎడ్యుకేషన్, ఇంటర్మీడియట్ మరియు డిగ్రీ స్థాయిలో సిలబస్‌ని ఏ విధంగా ప్రవేశపెట్టాలనే ప్రత్యేకమైన కార్యక్రమాన్ని కౌన్సిల్ చేస్తోందని తెలియజేస్తున్నాను. ఈ కార్యక్రమాలు ఇంకా మంచిగా జరగాలంటే ఒక ఛైర్మన్ పోస్టు, యునివర్శిటీకి కౌన్సిల్‌కి సమర్థవంతమైన సమన్వయంగా ఉండడం కోసం, స్వమన్వయం వాచ్ చేయడానికి ఎక్స్ అఫీషియో మెంబర్‌గా వైస్ ఛాన్సిలర్‌ని చేర్చుకోడానికి తెచ్చిన ఈ అమెండ్‌మెంట్‌ని అందరూ సమర్థించి ఈ బిల్‌ని పాస్‌చేయాలని కోరుతున్నాను.

శ్రీ చాడా వెంకటరెడ్డి :- అధ్యక్షా,మంత్రి గారు చాలా వివరాలు చెప్పి అనుమానాలను నివృత్తి చేశారు. ఒకటి, రెండు విషయాలు అడుగుతాను. జూనియర్ కాలేజీలను, ఉన్నత విద్యా మండలి పరిగణలోకి తీసుకురావడానికి ప్రయత్నం చేస్తారా? ఉన్నత విద్య క్రింద జూనియర్ కాలేజీలను పెడితే బాగుంటుందన్నది నా అభిప్రాయం. దీని పరిధిలోకి తీసుకు వస్తారా? రెండవది, ఉన్నత విద్యా మండలి కేవలం ప్రయివేటు కాలేజీలను మంజూరు చేయడానికే ఏర్పాటు అయిందా? ప్రభుత్వ డిగ్రీ కాలేజీలను

ఏర్పాటు చేయడానికి కూడా ఏమైనా ఆలోచన ప్రభుత్వం చేస్తుందా? గత ప్రభుత్వ కాలం నుండి ఈ ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కాలేజీలను మంజూరు చేయడం ఆగిపోయింది. జనాభా పెరిగిపోతోంది. పెరుగుతున్న జనాభా అవసరాలకు గాను ప్రైవేటు కాలేజీలను పెంచుతున్నాము. కానీ ప్రభుత్వ కాలేజీలు పెరగడం లేదు. దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న బడుగు, బలహీన వర్గాల ప్రజలు చదువుకోలేక పాఠశాల విద్యా స్థాయిలోనే ఆగిపోతున్నారు. వీరు జూనియర్ మరియు డిగ్రీ చదువులు చదివే పరిస్థితి లేదు. ఉన్నతమైన ఫీజులు ఉన్నాయి. పేదవాడికి అందుబాటులో లేని విద్య ఉంది. అందువల్ల ప్రభుత్వ పరంగా జూనియర్ కాలేజీలు, డిగ్రీ కాలేజీలు చేయడానికి ప్రభుత్వం ఆలోచిస్తోంది.

శ్రీ సున్నం రాజయ్య :- అధ్యక్షా, మంత్రి గారు బిల్‌కి సంబంధించిన చాలా విషయాలు చెప్పారు. గత ప్రభుత్వం జూనియర్ కాలేజీలను ఇవ్వలేదు. ఇచ్చినా, మారుమూల ప్రాంతంలో 26 ఇవ్వాలి. నా నియోజకవర్గంలోని వెంకటాపురంలో ప్రత్యేకంగా ఒక జూనియర్ కాలేజీని ఇవ్వాలి. భద్రాచలంలో ఒక డిగ్రీ కాలేజీ ఇవ్వాలి. ఆంధ్ర రాష్ట్రంలో ఏజన్సీ ప్రాంతంలో 2500 మంది విద్యార్థులు ఉన్నారు. అందులో 1500 మంది గిరిజన విద్యార్థులు ఉన్నారు. అక్కడ లెక్చరర్స్ లేరు. 25 మంది లెక్చరర్స్‌ని ఇస్తే, ఆ ప్రాంతంలోని గిరిజన, పేద విద్యార్థులు చదువుకోడానికి అవకాశం ఉంటుందని తెలియజేస్తున్నాను.

శ్రీ పిన్నమనేని వెంకటేశ్వరరావు :- అధ్యక్షా, కొత్త కాలేజీలను అడుగుతున్నారు. అప్లికేషన్స్ పెట్టుకోమనండి. ట్రైబల్ ఏరియా అయితే కొంత వరకు కన్సిడర్ చేయడానికి అవకాశం ఉంటుంది. ఉన్న కాలేజీలను డెవలప్ చేస్తే తరువాత కొత్త కాలేజీలను తీసుకోవచ్చు. తప్పకుండా వారు దానికి సంబంధించిన రిప్రజంటేషన్ పంపిస్తే తప్పకుండా పరిశీలిస్తాము. జూనియర్ కాలేజీలను స్టేట్ కౌన్సిల్‌లో తీసుకోవచ్చని వెంకటరెడ్డి గారు చెప్పారు. తప్పకుండా దానిని స్టేట్ కౌన్సిల్ ఫర్ హయ్యర్ ఎడ్యుకేషన్ ద్వారా మానిటరింగ్ చేస్తాను. ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ యొక్క డెవలప్‌మెంట్ సరిగా లేదు, దాన్ని ఇంప్రూవ్ చేయాలని చాల మంది వక్తలు చెప్పారు. ఇంతకు ముందు 'ఎమ్‌సెట్' పై కమిటి వేసినప్పుడు రిపోర్టు అడిగినప్పుడు ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్‌లో ఇంప్రూవ్‌మెంట్ తప్పకుండా ఉండాలని చెపితే, దాని గురించి కూడా ప్రయత్నాలు చేస్తున్నారు. హయ్యర్ ఎడ్యుకేషన్‌కి సంబంధించి అన్ని విషయాల్లో జోక్యం చేసుకొని ప్రభుత్వానికి ఉపయోగపడే విధంగా, విద్యార్థులకు ఉపయోగపడే విధంగా ప్రమాణాలు పెంచడానికి స్టేట్ కౌన్సిల్ తీసుకోడానికి అవకాశం ఉంది. ఆ కార్యక్రమాలను స్టేట్ కౌన్సిల్ చేస్తున్నారని తెలియజేస్తున్నాను.

శ్రీ జి. దేముడు :- అధ్యక్షా,గౌరవ మంత్రి గారు జూనియర్ కాలేజీలు కావాలంటే, అప్లికేషన్ పెట్టుకోమని అన్నారు. నా నియోజకవర్గంలోని చింతపల్లిలో డిగ్రీ కాలేజీకి సంబంధించి నోడల్ అధికారిగా విశాఖపట్టణం నుండి ఒక ప్రిన్సిపాల్‌ని నోడల్ ఆఫీసర్‌గా వేశారు. 11 ఎకరాల భూమి, బిల్డింగ్స్‌అన్ని ఇచ్చాము. కాబట్టి ఆ డిగ్రీ కాలేజీ ఇవ్వాలి. ఆల్‌రెడీ అప్లికేషన్ ఉన్న మా డిగ్రీ కాలేజీని ఎప్పుడు ఇస్తారో చెప్పండి.

శ్రీ పిన్నమనేని వెంకటేశ్వరరావు :- అధ్యక్షా, ఆ అప్లికేషన్‌ని వెరిఫై చేయిస్తాను. వెరిఫై చేసి చెపుతాను.

MR. SPEAKER: The question is:

"That the Andhra Pradesh State Council of Higher Education (Amendment) Bill, 2005 (LA.Bill No. 43 of 2005) be taken into consideration."

(Pause)

The Motion was adopted and the Bill was considered.

MR. SPEAKER: I shall now put the clauses to vote. There is one non-official amendment to clause 2.

SRI KOMIREDDI RAMULU: Sir, I beg to move:

"That at the end of item (v) of sub clause (2) of Clause 2 add "Five (5) MLAs be nominated by the Hon'ble Speaker."

MR. SPEAKER: Motion moved. The question is:

"That at the end of item (v) of sub clause (2) of Clause 2 add "Five (5) MLAs be nominated by the Hon'ble Speaker."

(Pause)

The Motion was negatived and the Amendment was lost.

MR. SPEAKER: The question is:

"That Clause 2 does stand part of the Bill."

(Pause)

The Motion was adopted and Clause 2 was added to the Bill.

MR. SPEAKER: There are no amendments to Clause 3, Clause 1 - Enacting Formula and Long Title and they are before the House.

The question is:

"That Clauses 3, Clause 1 - Enacting Formula and Long Title do stand part of the Bill."

(Pause)

The Motion was adopted and Clause 3, Clause 1 - Enacting Formula and Long Title were added to the Bill.

MR. SPEAKER: I shall now request the Minister to move the Motion for passing the Bill.

SRI PINNAMANENI VENKATESWARA RAO: (MINISTER FOR HIGHER EDUCATION): Sir, I beg to move:

"That the Andhra Pradesh State Council of Higher Education (Amendment) Bill, 2005 (LA.Bill No. 43 of 2005) be passed."

MR. SPEAKER: Motion moved. The question is:

"That the Andhra Pradesh State Council of Higher Education (Amendment) Bill, 2005 (LA.Bill No. 43 of 2005) be passed."

(Pause)

The Motion was adopted and the Bill was passed.

సా. 6.30

## 5. 2005, ఆంధ్రప్రదేశ్ వినోదపు పన్ను (సవరణ)బిల్లు (2005/ఎల్.ఎ.బిల్.నెం.33)
## 6. 2005, ఆంధ్రప్రదేశ్ వినోదపు పన్ను ( రెండవ సవరణ)బిల్లు (2005/ఎల్.ఎ.బిల్.నెం.34)
## 7. 2005, ఆంధ్రప్రదేశ్ వినోదపు పన్ను ( మూడవ సవరణ)బిల్లు (2005/ఎల్.ఎ.బిల్.నెం.35)

(ఆమోదించబడినవి)

SRI K. RAMAKRISHNA (HON'BLE MINISTER FOR COMMERCIAL TAXES): Mr. Chairman, Sir, I beg to move:

"That the Andhra Pradesh Entertainments Tax (Amendment) Bill, 2005 be taken into consideration".

MR.CHAIRMAN: Motion moved.

SRI K. RAMAKRISHNA (HON'BLE MINISTER FOR COMMERCIAL TAXES): Mr. Chairman, Sir, I beg to move:

"That the Andhra Pradesh Entertainments Tax (Second Amendment) Bill, 2005 be taken into consideration".

MR.CHAIRMAN: Motion moved.

SRI K. RAMAKRISHNA (HON'BLE MINISTER FOR COMMERCIAL TAXES): Mr. Chairman, Sir, I beg to move:

"That the Andhra Pradesh Entertainments Tax (Third Second Amendment) Bill, 2005 be taken into consideration".

MR.CHAIRMAN: Motion moved. Now, the discussion on the Bills.

శ్రీ టి.దేవేందర్ గౌడ్ : అధ్యక్షా, పెద్దలు రోశయ్య గారు , అందరూ ఉన్నారు. ఇవన్నీ చాలా చిన్న చిన్న బిల్స్ అండీ . We can club there itself. 139 ఎంటర్‌టైన్‌మెంట్ టాక్స్ ఉంది. దానిలో ఈ క్లాజులన్నీ కూడా క్లబ్ చేస్తే బాగుంటుంది. చట్టాలు ఎక్కువైతే బాగుంటుందనుకోవడం పొరబాటు. చట్టాలు ఎక్కువ ఉంటే సమస్యలు ఎక్కువ ఉంటాయి. చట్టాలు తక్కువ ఉంటే అడ్మినిస్ట్రేషను అంత బాగుంటుంది. బిల్సు క్లబ్ చేసుకోడానికి అవకాశాలున్నాయి. నిన్నటి నుంచి చూస్తున్నాను. 21 బిల్సు పెట్టారు. మనం వాటిని కూడా ఆలోచన చేయాలని, it is only my suggestion.

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, their suggestion is well taken. నిజానికి ఇది మంచిదే సార్. ఇవి కన్సాలిడేట్ చేయడం పై ఒకసారి ఆలోచించి, సవరణలు లేకుండా చూడటానికి ప్రయత్నం చేస్తాము.

శ్రీ డి. నరేంద్ర కుమార్ (పొన్నూరు) : అధ్యక్షా, బిల్ నెం.33 ప్రవేశపెట్టారు. ఎవరైతే రాయతీలను అక్రమంగా వినియోగించుకుంటారో వారి మీద పెనాల్టీలు వేసే విధంగా ఈ బిల్లును తెచ్చారు. దానికి నేను మద్దతును తెలియజేస్తున్నాను. కాని ఈ 3 బిల్లులలో బిల్ నెం.34 విషయంలో నేను మంత్రి గారిని కోరుతున్నాను. మరొకసారి పరిశీలన చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను. ఎందుకంటే ఇది ఈవేళ ప్రవేశపెట్టిన బిల్లును చూస్తే, కొత్తగా ఏవైతే ఎంటర్‌టైన్‌మెంటు పరిధిలోకి సాంస్కృతిక

పరమైన కార్యక్రమాల కోసం మనం నిర్వహిస్తున్నటువంటి వన్నీ కూడా ఈ బిల్లు పరిధిలోకి తీసుకురావడం, 20 శాతం ఎంటర్‌టైన్‌మెంట్ టాక్సు ఇంపోజ్ చేసే విధంగా ఉంది. దీనిని మేము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని తెలియజేస్తున్నాను. ఎందుకంటే, ఒకసారి మనం బిల్లులో చూస్తే, ఎంటర్‌టైన్‌మెంట్సు రకరకాలుగా ఉంటాయి. ఈ బిల్లులో చూపినవి చూస్తే, మ్యూజికల్ కన్‌సెర్ట్స్, మేజిక్ షోలు, కల్చరల్ ఈవెంట్సు వీటన్నిటి మీద టాక్సేషను వేసే ఈ బిల్లు తీసుకురావడం సరైనది కాదు. ఎందుకంటే ట్రాడిషనల్‌గా మనం ఇప్పటికే చాలా చోట్ల మాట్లాడుతూ ఉంటాము. సాంస్కృతిక పరంగా తరాల తరబడి వచ్చే సాంప్రదాయాలను మనం కోల్పోతున్నాము. ట్రాడిషనల్ సంస్కృతిని మనం మరచిపోయే పరిస్థితులు ఉన్నాయి. కళలను ప్రోత్సహించే విధంగా ప్రభుత్వ నిర్ణయాలు ఉండాలి. అవి భారం కలిగించే విధంగా ఉండకూడదని నేను విజ్ఞప్తి చేస్తున్నాను. పెద్ద పెద్ద సాంస్కృతిక పరమైన విషయాలను మనం చూస్తే, సంగీతం, నృత్య కళా పరంగా గాని, ఇటువంటి కన్‌సెర్ట్స్ నిర్వహించడం మనం చూస్తున్నాము. మన ఎమ్మెల్యేలందరం రవీంద్ర భారతిలో గత సంవత్సరం నాటకాలు వేయడం వంటివి ఇవన్నీ సాంస్కృతిక కార్యక్రమాలు. మంత్రి గారు వీటి మీద కూడా టాక్సేషను వేస్తారేమో. మాకు అర్థం కావడం లేదు. ఎమ్ ఎస్ సుబ్బలక్ష్మి గారు మ్యూసిక్ కన్‌సెర్ట్సు పెట్టినా వాటిని ప్రోత్సహించే విధంగా ఉండాలి. అందరినీ ప్రోత్సహించే విధంగా ఉండాలి. బడ్జెటు సెషనులో మనం అందరం సాంస్కృతిక కార్యక్రమాలను పెట్టుకున్నపుడు వాటి మీద కూడా మళ్ళీ టాక్సేషను వేస్తారేమో. డబ్బులు వసూలు చేస్తే, ఆ డబ్బులు కూడా స్పీకరు గారు ఇవ్వాలి. వారివ్వాలంటే రోశయ్య గారు మళ్ళీ అనుమతి ఇవ్వాలి.

శ్రీ కొణతాల రామకృష్ణ: టికెట్ లేకపోతే వాటి మీద ఉండదు.

శ్రీ కె. రోశయ్య : గౌరవ నీయులు నరేంద్ర గారి ఇంప్రెషన్ ఏ ప్రోగ్రాం ఎక్కడ జరిగినప్పటికీ టాక్సు వేస్తారని. That is not correct. కమర్షియల్ లైనులో సాంస్కృతిక కార్యక్రమాలు జరిగితే టాక్సు ఉంటుంది. అధ్యక్షా, వంద రూపాయలు టికెట్ మీద వసూలు చేస్తే, అలాంటి వారు కొంత టాక్సు పే చేయడానికి మనం వెసులుబాటు కల్పించడమే తప్ప కమర్షియల్ కాకుండా ఫ్రీగా పెట్టే ఎంటర్‌టైన్‌మెంటు మీద లేదు. ఎం ఎస్ సుబ్బులక్ష్మి తిరిగి రాదు పాపం, పోయింది. ఫ్రీగా ప్రోగ్రాం చేసే వారి మీద ఎంటర్‌టైన్‌మెంటు టాక్సు వసూలు చేయము. దానికి సంబంధించింది కాదు ఈ బిల్లు.

శ్రీ డి. నరేంద్ర కుమార్ : అధ్యక్షా, రోశయ్య గారు చెప్పే మాటలు ఈ బిల్లులో ఎక్కడా లేవు. మ్యాజిక్ షోలు మనం చూస్తూ ఉంటాము. పి.సి. సర్కార్ మ్యాజిక్ షోలు రవీంద్ర భారతిలో పెట్టే పరిస్థితి ఉంది. ఇప్పుడు మేము అనేది ఏమిటంటే, పూర్తిగా వ్యాపార పరమైన దృక్పథంతో చేసే వాటి మీద వేస్తే ఇబ్బంది లేదు. ఈ బిల్లు పెట్టి ప్రతి ఒక్క దాని మీద టాక్సు వేస్తామని చెప్పడం సరైంది కాదు. దీనిలో కొన్ని ఛారిటీ షోలు ఉంటాయి. కొంతమంది ఛారిటీ షోల కోసం టికెట్లు పెట్టి ఆ వచ్చిన సొమ్మును ఆర్గనైజేషన్సుకు ఇచ్చే పరిస్థితులు ఉంటాయి. అటువంటి ఛారిటీ షోలకు కూడా టికెట్సు పెట్టారు కాబట్టి మేము టాక్సు వేస్తామని ప్రభుత్వం మాట్లాడితే దానిలో అర్థం ఏముంది? ఛారిటీ కోసం పెద్ద పెద్ద ఫరమ్సు షోలు ఏర్పాటు చేస్తారు. టికెట్లు పెడతారు. కొంతమంది పెద్ద పెద్ద వారికి ఆ టికెట్సు అమ్మి, ఆ వచ్చిన డబ్బుతో అనాథాశ్రమాలు, లేక ఒక మంచి యాక్టివిటి సమాజంలో ఉపయోగకరంగా ఉండే పరిస్థితి మనం చూస్తున్నాము. కాబట్టి నేను కోరేది, మీరు ఈ చట్టంలో తీసుకువస్తున్న దానిలో ఈ విషయాన్ని కన్సిడరేషనులోకి తీసుకువచ్చి, దానికి సంబంధించిన రూల్సు ఫ్రేం చేయాలి. మీరు పేటెంటుగా పెట్టి, ఎవరు టికెట్ పెట్టినా వాళ్ల మీద టాక్సు వేస్తామంటే రేపు చాలా మంది దీనివల్ల ఇబ్బంది పడే పరిస్థితి ఉంది. ఒక మంచి పని కోసం ముందుకు వచ్చే వారు ఇబ్బంది పడతారని మీరు గుర్తుంచుకోవాలని కోరుతున్నాను. ఎవరైతే వ్యాపార దృక్పథంతో చేస్తారో వాటిని చూడాలి. చాలా మంది వ్యాపారం కోసం పెద్ద పెద్ద షోలు పెడతారు. అటువంటి వారి మీద వేస్తే ఎవరికీ అభ్యంతరం లేదు. దీనిలో క్లారిటీ మీరు చెప్పిన మాటలు లేవు. మ్యూజిక్ కన్‌సెర్ట్స్, షోలు, కల్చరల్ ఈవెంట్సు అన్నారు. మీరు వాడిన పదజాలం గాని, మీరు వాడిన భాష గాని ఇక్కడ చూస్తే మామూలుగా జరిగేది తప్ప, అటువంటి వాటి మీద మీ దృష్టి ఉన్నట్లు కనబడటం లేదని నేను

తెలియజేస్తున్నాను. ఇటువంటి పరిస్థితిలో ఈనాడు మనం దీనికి ఒక క్లియర్ డెఫినిషన్ ఇవ్వవలసిన అవసరం ఉంది. కల్చరల్ ఈవెంట్స్ అంటే వాటికి మనం చాలా డెఫినిషన్ ఇవ్వవలసిన అవసరం ఉంది.
సా.6.40

ఈ రోజు రకరకాలైన కల్చరల్ ఈవెంట్స్ పెట్టేవారు ఉన్నారు. ట్రైబల్ యాక్టివిటీస్, ట్రెడిషనల్ యాక్టివిటీస్, కల్చరల్ ఈవెంట్స్ చాలామంది చేస్తున్నారు. నామినల్‌గా టిక్కెట్ పెట్టిన వారిపైన కూడా మనం టాక్స్ వేస్తామనటం సరి కాదు. డబ్బులు వచ్చే అవకాశం ఉంది కాబట్టి దీనిని ఉపయోగించుకునే విధంగా మేము చేస్తున్నామని చెబుతున్నారు. దీంట్లో క్లియర్ డెఫినిషన్ లేకుండా, సరైన నిర్వచనం లేకుండా మీరు దీనిని తీసుకువస్తే మంచి ఉద్దేశ్యంతో ఎవరైతే సమాజం కోసం సేవచేయాలని ముందుకువస్తారో వారు ఇబ్బందిపడతారు కాబట్టి మీరు ఈ బిల్లు వెనక్కు తీసుకుని పూర్తి ఎమెండ్‌మెంట్స్‌తో రావాలి. ఎవరైతే సదుద్దేశ్యంతో కార్యక్రమాలు చేస్తారో వారికి ఇబ్బంది కలిగించకుండా, వారి మీద భారంపడకుండాచేసి తరువాత మీరు దీనిని ముందుకుతీసుకువస్తే బాగుంటుంది. కాబట్టి ప్రస్తుతం ఉన్న ఫామ్‌లో మేము దీనిని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాము. బిల్ నంబరు.35, దీనిద్వారా స్లాబ్ సిస్టమ్ తీసివేసి సేల్ ఆఫ్ టికెట్స్‌మీద ఎంటర్‌టైన్‌మెంట్ టాక్స్ వచ్చేవిధంగా చేస్తున్నారు. ఈ ఎంటర్‌టైన్‌మెంట్ టాక్స్ అంతా స్థానికసంస్థలకు వెళ్లవలసిన నిధులు. స్లాబ్ సిస్టమ్‌ద్వారా మీకు వచ్చే నిధులు ఎంత? ప్రవేశపెట్టిన మార్పులవలన వచ్చే రెవెన్యూ ఎంత? దీనివల్ల స్థానికసంస్థలకు నష్టం వస్తుంది కాబట్టి ఆ నష్టాన్ని రాష్ట్రప్రభుత్వం భరిస్తుందా అని నేను అడుగుతున్నాను. ఆ నష్టాన్ని ప్రభుత్వం భర్తీచేసేవిధంగా, కాంపెన్‌సేట్ చేసేవిధంగా రాష్ట్ర బడ్జెట్‌నుండి స్థానికసంస్థలకు జరుగుతున్న రెవెన్యూ లాస్‌ను భర్తీచేసేవిధంగా ఏదైనా నిర్ణయం చేస్తారా అనేది కూడా తెలియచేయాలి.

శ్రీ ఎమ్. గోపాలకృష్ణ (కాకినాడ): అధ్యక్షా, ఈనాడు ప్రభుత్వం ప్రవేశపెట్టిన బిల్ నంబర్స్ 33, 34, 35 ప్రభుత్వపరంగా మేము సమర్ధించాలి, వారు విమర్శించాలి. అది ఒక ప్రక్రియ. ఈ సందర్భంలో nature of bills కొద్దిగా ప్రస్తావించాలని అనుకుంటున్నాను. నేను నాలుగు సభల్లో మెంబర్‌గా ఉన్నాను. nature of bills ఎలా ఉంటాయంటే అధికారులు ఆదాయం చూస్తారు, లీగల్ ఎక్స్‌పర్ట్స్ వాటికి రూపకల్పన చేస్తారు, అది ఇక్కడ ప్రవేశపెట్టబడితే మేము నామమాత్రంగా డిస్కస్‌చేసి పాస్‌చేయటం జరుగుతోంది. కాని ఈ సభలో ఒక ప్రత్యేకత ఉన్నది. ఈ సభలో ప్రవేశపెట్టిన అన్ని బిల్స్‌కు కొంత ప్రత్యేకత ఉన్నది. కొన్ని గర్వించదగిన బిల్స్ కూడా ఉన్నాయి. ఉదాహరణకు మైనారిటీస్ బిల్లు ఉన్నది. దీనిని ప్రవేశపెట్టినప్పుడు చాలామంది అనేక రకాలుగా విమర్శించారు. కాని బిల్లు పాస్ అయిన తరువాత దేశం అంతా హర్షించినది. కొన్ని రాష్ట్రాలవారు ఇంకా పెంచాలని కూడా భావిస్తున్నారు. మనం ప్రవేశపెట్టిన బిల్స్ ఒకసారి చూస్తే మనం బిల్స్ ప్రవేశపెట్టిన విధానం, చర్చించిన విధానం కొంత క్రొత్త పోకడను తీసుకువచ్చిందని భావిస్తున్నాను. గతంలో చాలావరకు టెక్నికల్‌గా మాట్లాడి క్లోజ్‌చేసేవారు. బిల్స్ అన్నీ అధికారులు కోరతారు. ఉన్న అధికారాలు సరిపోవటం లేదని, ప్రజలు మోసం చేస్తున్నారని, దానిని మార్పుచేయాలని అధికారులు బిల్లులలో కోరతారు. ఒక్కొక్కసారి ఎన్నికల వాగ్దానాలకు అనుగుణంగా బిల్స్ ప్రవేశపెడతాము. ఒక్కొక్కసారి ప్రజలు ఆందోళనలు చేస్తారు, డిమాండ్స్ వస్తాయి. వాటికి అనుగుణంగా బిల్స్ ప్రవేశపెడతాము. ఈనాడు ప్రవేశపెట్టిన బిల్స్ ఆవిధంగా లేవు. ఈ సందర్భంగా ఎంటర్‌టైన్‌మెంట్ టాక్స్ బిల్లును నేను ఉదహరించాలి. ప్రభుత్వాన్ని ప్రవేశపెట్టమని ఎవరూ కోరలేదు, ఎవరూ అడగలేదు. ఇది ఎలక్షన్ ప్రామిస్ కూడా కాదు. ఈ ప్రభుత్వం ఈ బిల్లును ప్రవేశపెడుతుందంటే నేను కూడా నమ్మలేదు. ఎన్నికల సమయంలో సినిమా ఫీల్డ్ కాంగ్రెస్‌పార్టీకి కల్పించిన ఇబ్బంది చూస్తే పాటలు పాడటానికిగాని, ట్యూన్స్ కట్టటానికిగాని ఎవరూ ముందుకురాలేదు. బహిష్కరించిన వ్యవస్థ అది. ఈనాడు కొల్లాప్స్ అవుతున్నటువంటి వ్యవస్థను బ్రతికించాలనే సదుద్దేశ్యంతో రాజశేఖరరెడ్డిగారు బిల్లును ప్రవేశపెట్టటంద్వారా నూతన జీవం కల్పించారు. డిమాండ్ రాకపోయినప్పటికీ, ఎవరూ కోరకపోయినప్పటికీ ప్రజల ఆలోచనలు గమనించి రాజశేఖరరెడ్డిగారు ఈ బిల్లును ప్రవేశపెట్టటం జరిగింది.

రిజిస్ట్రేషన్ ఫీజులు ఉన్నాయి. ఎవరూ అడగలేదు. క్లోజర్ సర్కిల్స్‌లో టాక్సెస్ చాలా ఎక్కువగా ఉన్నాయి. గత ప్రభుత్వం టాక్సెస్‌ను చాలా ఎక్కువగా పెంచేసింది. తండ్రీబిడ్డలు పంచుకున్నప్పటికీ పెద్దయెత్తున టాక్స్‌లు కట్టవలసిన పరిస్థితులు ఉన్నాయన్న విషయం ప్రభుత్వం ముందు పెట్టలేదు. రాజశేఖరరెడ్డిగారు ముందుకువచ్చి క్లోజ్ సర్కిల్స్‌లో ఉన్న ధరలను దృష్టిలో పెట్టుకుని బిల్లును ప్రవేశపెట్టటం జరిగింది. రిజిస్ట్రేషన్ టాక్సెస్ తగ్గించాము, ఎంటర్‌టైన్‌మెంట్ టాక్స్‌లో మార్పులు చేస్తున్నాము, కోర్టు ఫీజెస్ బిల్లు మరియు ఎక్సైజ్ రిఫామ్స్‌పైన కూడా బిల్లు తీసుకువచ్చాము. వ్యాట్ కన్‌సెషన్స్ ఇచ్చాము. రకరకాల బిల్స్‌ను ఈనాడు ప్రవేశపెట్టిన విషయాన్ని గమనించి మనందరం ఈనాడు ఈ సభలో ఉన్నందుకు గర్వించాలి. దేశవ్యాప్తంగా ఒకే ఒక బిల్లు చర్చకు దారితీసింది. పార్లమెంట్‌లో మహిళా రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టినప్పటినుండి తీవ్ర చర్చకు గురైనది. మొత్తం దేశం అంతా దానిని చర్చించినది. అటువంటి విధానం ఉండాలి. మనం ప్రవేశపెట్టే బిల్స్ అన్నీ నేమ్‌సేక్, ఫార్మాలిటీసేక్‌కు ప్రవేశపెట్టటం, అధికారులకు ఎక్కువ అధికారాలు ఇవ్వటం, ప్రజలను ఇబ్బందికి గురిచేసే పనిలు చేయటం తప్పించి ఎప్పుడూ ప్రభుత్వం ప్రజలకు రిలీఫ్ ఇచ్చే బిల్స్ డిమాండ్‌లేకుండా ప్రవేశపెట్టటం జరగలేదు.

నరేంద్రగారు చెప్పినట్లుగా బిల్ నంబరు.34 ఒక మంచి ఉద్దేశ్యంతో పెట్టినప్పటికీ అధికారులు తప్పుదోవ పట్టించారని అనుకుంటాను. ఎంటర్‌టైన్‌మెంట్ విధానాలు ఈనాడు అనేక విధాలుగా మారాయి. ఒక్క సినిమా హాల్స్ మాత్రమే కాదు పెద్దపెద్ద ఎంటర్‌టైన్‌మెంట్ పార్క్స్ కూడా వచ్చాయి. స్నోవరల్డ్, వాటర్ వరల్డ్‌వంటి పెద్దపెద్ద ఎంటర్‌టైన్‌మెంట్ పార్క్స్ వచ్చాయి. వంద, రెండు వందలు, మూడు వందలు టికెట్స్ పెట్టి డబ్బు కలెక్ట చేస్తున్నారు. టూరిస్ట్ స్పాట్స్‌లో కోట్ల రూపాయలు సంపాదిస్తున్నారు. అటువంటివారిపై టాక్స్ వేయాలని ఆలోచిస్తున్న పరిస్థితుల్లో అనవసరంగా మేజిక్ షోలు, మ్యూజిక్ షోలు లేక పాట కచేరీలపై కూడా పన్ను వేయటం కరెక్ట్ కాదు. ప్రభుత్వం ఒక్కసారి తిరిగి ఆలోచించాలి. ఈనాడు రాష్ట్రంలో మేజిక్ షోలు ఎక్కడైనా జరుగుతున్నాయా? దసరాకు, సంక్రాంతికి తప్పించి ఎక్కడైనా కచేరీలకు టిక్కెట్స్ కొని వెళ్లే పరిస్థితులు ఉన్నాయా? అటువంటప్పుడు కచేరీలు, మేజిక్ షోలు తీసుకువచ్చి ప్రభుత్వాన్ని అప్రతిష్ట పాలుచేయటానికి చిన్నచిన్న తప్పులు వారు చేసిన పరిస్థితుల్లో ప్రభుత్వం తిరిగి ఆలోచిస్తే బాగుంటుంది. ఇటువంటి చిన్నచిన్న వాటిమీద ఆదాయం వస్తుందంటే ఎంత ఆదాయం వస్తుందో మంత్రిగారు చెప్పాలి. ఎన్ని కోట్ల రూపాయల ఆదాయం వస్తుందో వారు చెప్పగలిగితే అప్పుడు ప్రవేశపెడితే బాగుంటుంది. దీని విషయంలో ఎమెండ్‌మెంట్ సరిపోతుంది. ఈ ఒక్క విషయం తప్పించి ఈ బిల్లుకు వ్యతిరేకంగా చెప్పటంలేదు. చిన్నచిన్న షోలపైన టాక్సెస్ వేసే విధానం పునరాలోచించాలని మరొక్కసారి మంత్రిగారిని కోరుతూ ఈ అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు తెలియచేస్తూ శెలవుతీసుకుంటున్నాను.

శ్రీ జి. దేముడు: అధ్యక్షా, ఎంటర్‌టైన్‌మెంట్ టాక్స్ యాక్స్ బిల్ నంబరు.35ను మేము సమర్ధిస్తున్నాము. 1994నుండి రాష్ట్రంలో స్లాబ్ పద్ధతి విధించి పన్నును వసూలుచేస్తున్నారు. అయితే దీనికి సంబంధించి ఆర్డినెన్స్ తీసుకువచ్చినప్పుడు పెట్టుబడులుపెట్టి సినిమాలు తీసేవారు వ్యతిరేకించారు. సినిమా ఇండస్ట్రీవారు చాలామంది సమర్ధించారు. సినిమా హాల్ ఓనర్స్ చాలామంది మా హాల్‌లో మేము కూర్చుంటామంటూ మాట్లాడారు. నూతనంగా రాజశేఖరరెడ్డిగారి నాయకత్వంలో ఏర్పడిన ప్రభుత్వం ఈ సిస్టమ్‌ను రద్దుచేయటం జరిగింది. అందువలన పెద్ద సినిమాలు తీసేవారికి ఇబ్బందిగాని మిగిలినవారికి ఇబ్బందిలేదు. అభ్యుదయ సినిమాలు ఎవరైతే తీస్తారో వారికి ప్రభుత్వం తరపున సహకారం అందించాలి.

సా.6.50

అధ్యక్షా, సి క్లాస్ సెంటర్లలలో చిన్న చిన్న థియేటర్ల వాళ్లకు సంబంధించి కొన్ని ఇబ్బందులున్నాయి. వాటిని సరిచేయాలని కోరుతున్నాను. అలాగే సినిమాలు తీసేటప్పుడు మనకు తెర మీద కనపడేది కొద్ది మంది మాత్రమే. కాని ఆ సినిమా తీయడానికి రాత్రింబగళ్లు పని చేసే సిబ్బంది మరియు టెక్నీషియన్స్ పరిస్థితి కూడా చాలా దయనీయంగా వుంది. వారిని ప్రోత్సహించి బయట పడేందుకు కూడా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. హీరో మరియు హీరోయిన్ల చుట్టూ తిరుగుతూ లబ్ధి పొందే కొంత మంది ప్రముఖులుంటారు. అలాంటి విధానంలో మార్పులు తీసుకురావలసిన అవసరముందని తెలియజేస్తున్నాను.

ఇక బిల్లు నెంబర్ 33 ను మా పార్టీ తరఫున పూర్తిగా సమర్థిస్తున్నాను. మీ ద్వారా మంత్రి గారిని మూడు ప్రశ్నలకు సమాధానం చెప్పాలని కోరుతున్నాను. ఈ విధంగా ప్రభుత్వాన్ని మోసం చేసిన సంస్థలున్నాయా? వుంటే వాటిపై తీసుకున్న చర్యలేమిటి? వాటిని బ్లాక్ లిస్టులో పెట్టారా? ఆయా సంస్థలు లబ్ది పొందడంలో అధికారుల పాత్ర ఏమిటి?

ఇక బిల్లు నెంబర్ 34ను మా పార్టీ తరఫున వ్యతిరేకిస్తున్నాము. ఎందుకంటే ప్రపంచీకరణ, ప్రైవేటీకరణ జరిగిన తరువాత ప్రపంచవ్యాప్తంగా ఎలాంటి మార్పులు వచ్చాయో అందరికీ తెలుసు. ఇప్పుడు టీవీలు గ్రామాలలోనూ, నగరాలలోను వచ్చిన తరువాత పరిస్థితులు ఏవిధంగా వున్నాయో కూడా మనందరికీ తెలిసిందే. దాని మూలంగా ప్రాచీనమైన మన సంస్కృతి కూడా మూలన పడిపోయింది. ఈ బిల్లును ఆమోదించినట్లయితే ఇప్పటికే మూలన పడిపోయిన మన సంస్కృతి పూర్తిగా లేకుండా పోయే ప్రమాదముంది. పూర్వం గ్రామాల్లోహరికథలు, బుర్ర కథలు, తోలు బొమ్మలాట , కీలు బొమ్మలు మొదలగు వివిధ కళలకు చెందిన కళాకారులు తమ ప్రదర్శనల ద్వారా మన సంస్కృతి పరిరక్షణకు తోడ్పడేవారు. ప్రస్తుతం టీవీలు వచ్చిన తరువాతఈ పోటీ ప్రపంచంలో అలాంటి కళాకారులకు సరియైన ఆదరణ లేనందువల్ల వారు బ్రతకడమే కష్టమైపోయింది. ఇప్పటికే కనుమరుగవుతున్న అలాంటి కళాకారులపట్ల ఈ బిల్లు గోరు చుట్టుపై రోకటి పోటు లాగా వుంటుంది. అలాంటి కళాకారులను ఆదరించడం ద్వారా మన ప్రాచీన కళలు,సంస్కృతి పరిరక్షణకు ప్రభుత్వం చర్యలు తీసుకోవలసిన అవసరముందని ఈ సందర్భంగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. క్యాబరే డ్యాన్సుల వల్ల ఎక్కువ ఆదాయం వస్తుంది కాబట్టి అలాంటి వాటిపై పన్ను వసూలు చేస్తే ప్రభుత్వానికి ఆదాయం కూడా బాగానే వస్తుంది. కాని చిన్న చిన్న నాటకాలు, ఇంద్రజాల ప్రదర్శనలు, సంగీత కచేరీలు లాంటి వాటికి వచ్చే ఆదాయంతక్కువగా వుంటుంది కాబట్టి అలాంటి వాటి పై కూడా 20 శాతం పన్ను విధించడం వల్ల ప్రభుత్వానికి వచ్చే ఆదాయం పెద్దగా వుండదు కాబట్టి అలాంటి వాటిపై పన్ను విధించడం సమంజసం కాదని మనవి చేస్తూ నాకు ఈ అవకాశమిచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎమ్.ఎ గఫూర్ః అధ్యక్షా, ప్రభుత్వం 35వ నెంబర్ బిల్లును ముందుగా తీసుకొచ్చి అందులోని లోపాలను, తప్పులను సరిదిద్దుకొని 33వ నెంబర్ బిల్లును తీసుకొచ్చినట్లు కనపడుతున్నది. 35వ నెంబర్ బిల్లును మొదట తీసుకుంటే ఎవరు అడిగారని తగ్గిస్తున్నారో మాకు తెలియడం లేదు. గౌ.సభ్యులు గోపాలకృష్ణ గారు ఇంతకుముందుమాట్లాడుతూ క్లోజ్ సర్కిల్ మాట విని ప్రభుత్వం స్పందించినట్లు చెప్పారు. కాని ప్రభుత్వం ఈ విషయమై ఏమీ చెప్పలేదు. సినిమా థియేటర్ల యజమానులు తమకు కొన్ని ఇబ్బందులున్నాయని, పన్నులు తగ్గించమని చెప్పారు. పన్నులు తగ్గించమన్న డిమాండ్ ఎగ్జిబిటర్స్ నుండి గవర్నమెంటుకు వచ్చింది. వారు గవర్నమెంటుకు రెప్రజెంట్ చేసుకున్నారు. దాన్ని క్లోజ్ సర్కిల్ అంటున్నారేమో. గవర్నమెంటు ఎగ్జిబిటర్స్‌ను తమ వైపు ఆకర్షించడానికి,వారికి మంచి చేయదలచుకున్నదేమో. వారిని మంచి చేసుకుంటే మాకు అభ్యంతరం లేదు. అధ్యక్షా, ఇప్పుడు పాయింటేమిటంటే ప్రస్తుతమున్న స్లాబ్ సిస్టంను తీసేయమని గవర్నమెంటుకు డిమాండ్ వచ్చింది. ప్రస్తుతమున్న టీవీ ఛానళ్ల వల్ల కేబుల్ ఛానళ్ల వల్ల ఎవరూ సినిమా థియేటర్లకొచ్చి సినిమాలు చూడడం లేనందున సినిమా థియేటర్ల కలెక్షన్లు తగ్గిపోయాయని అందువల్ల స్లాబ్ సిస్టంను తీసేయాలన్న డిమాండ్ వచ్చిన మేరకు ఈ బిల్లును తీసుకురావడం జరిగింది.

శ్రీ ముత్తా గోపాల కృష్ణః సర్, క్లోజ్ సర్కిల్ అంటే పూర్వం శ్రీ కృష్ణదేవరాయుల కాలంలో రాజులు మారువేషాలలో తిరుగుతూ ప్రజల బాధలు, ఇబ్బందులు తెలుసుకొని వాటి పరిష్కారం కోసం కృషి చేసే విధంగా పరిపాలన చేసే వారు. క్లోజ్ సర్కిల్ అంటే సొంత మనుషులు కాదు.వారే ప్రజల సమస్యలను స్వయంగా తెలుసుకొని పరిష్కరించడం కోసం చేసే ప్రయత్నమన్న మాట. ఈ రోజున తండ్రి ఆస్తి కొడుకుకు రావడం వల్ల కొడుకు కట్టవలసిన ట్యాక్స్ పెరిగిపోయింది. అలాంటి వాళ్లు తాము బాధ పడుతున్నప్పటికీ తమ బాధలు ఎవరికీ చెప్పుకోకుండా వుంటారు. క్లోజ్ సర్కిల్ అంటే బయటికి చెప్పుకోలేని వాళ్ల

సమస్యలను గుమనించి వాటికి ఒక సొల్యూషన్ చేయడం. కమ్యూనిస్టు పార్టీలు ప్రజల సమస్యల కోసం పోరాటాలు చేస్తే ప్రజల మనసు తెలుసుకొని వాళ్ల గుండె చప్పుడుకు స్పందించేది ఈ ప్రభుత్వం.

శ్రీ ఎమ్. ఎ. గఫూర్‌: అధ్యక్షా, నేను గౌ. సభ్యులు గోపాల కృష్ణ గారి మాటలను వివాదం చేయదలచుకులేదు. వారు మారువేషాలు వేసుకొని సంచరించే రాజుల కాలాన్ని ప్రస్తావిస్తున్నారు. ఈ రోజున తమ సమస్యల పరిష్కారం కోసం నడిబజారులో మొత్తుకున్నా ప్రభుత్వాలు స్పందించడం లేదనేది ఫ్యాక్ట్. ఇందిరా పార్కు దగ్గర ప్రతి రోజూ ధర్నాలు జరుగుతూనే వుంటాయి. వాటిపై ఏ ప్రభుత్వమూ స్పందించడం లేదు. ఇప్పుడు పాయింటేమిటంటే ఈ విషయంలో ఎగ్జిబిటర్స్ గవర్నమెంటుకు డిమాండ్ చేశారు. ఎగ్జిబిటర్స్ చేసిన డిమాండ్‌ను గవర్నమెంట్ చాలా ఉదారంతో కన్సిడర్ చేసింది. గతంలో స్లాబ్ సిస్టం ద్వారా వసూలు చేసే ట్యాక్స్‌ను ఇప్పుడు టికెట్ సేల్స్ ప్రకారం చేయడానికి చర్యలు తీసుకుంది. పాయింటేమిటంటే స్లాబ్ సిస్టం ఎందుకు వచ్చిందనేది, గతంలో టికెట్లు చించకుండా అమ్మిన వాటినే అమ్మడం ద్వారా ట్యాక్స్ ఎవేషన్ జరుగుతున్నదని దానిని అరికట్టడానికి తీసుకొచ్చారు. ఇప్పుడు ఎవరికి సహాయం చేయడం కోసం ఈ చట్టం తెచ్చారని అడుగుతున్నాను. క్లోజ్ సర్కిల్ అంటున్నారు. ప్రజలు అడిగారా? పేదవారికి సహాయం చేయమని, వాళ్లకు కన్సెషన్స్ ఇవ్వమని గిజగిజ కొట్టుకున్నా ఇవ్వడం లేదు. కాని ధనవంతులు అడిగారు, ప్రభుత్వం స్పందించింది. ధనవంతులు పలుకుబడి వున్న వాళ్లు కాబట్టి ప్రభుత్వం వెంటనే స్పందించింది. మరి ఈ పరిస్థితుల్లో ట్యాక్స్ ఎవేషన్ గురించి ఏమి చర్యలు తీసుకుంటారు? ఇప్పుడు 33వ నెంబర్ బిల్లులో స్లాబ్ సిస్టంలో వుండే వారి విషయంలో ట్యాక్స్ ఎవేషన్ జరిగినట్లయితే ఫైవ్ టైమ్స్ పెనాల్టీ వేస్తామన్నారు. ఇప్పుడు టికెట్స్ రీసేల్ చేసిన వారి విషయంలో ఏమి చర్యలు తీసుకుంటారో ఈ బిల్లు చదివినా మాకు అర్థం కాలేదు. ఈ ప్రభుత్వం ధనవంతులకు అనుకూలంగా వుంటే వాళ్లు కోరిన మేరకు ఇవ్వాలనుకుంటే మాకు అభ్యంతరం లేదు. ట్యాక్స్ ఎవేషన్ గురించి ఏమి చర్యలు తీసుకుంటారో చెప్పండి. 33 బిల్లుకు సంబంధించి మాకు అభ్యంతరం లేదు. కాని వచ్చిన ప్రమాదమేమిటంటే బిల్లు నెంబర్ 34కు సంబంధించి. మిత్రులు నరేంద్ర కుమార్ చెప్పారు. కాని గవర్నమెంట్ ఉద్దేశం నాకు అర్థం కాలేదు. మంత్రి గారు ఎంటర్‌టైన్‌మెంట్ పేరుతో అమ్యూజ్‌మెంట్ పార్కులు, జూదగృహాలను నడిపితే అలాంటి వారిని పనిష్ చేయాల్సిందే. కాని ఇక్కడ రాసిన పదజాలం మాత్రం చాలా అన్యాయంగా వుంది. ఎందుకంటే మా రాయలసీమలోని కల్చర్ ప్రకారం అక్కడ శ్రీ రామాంజనేయ యుద్ధం, శ్రీ కృష్ణపాండవీయం లాంటి డ్రామాలు, నాటకాలు వేస్తూ వాటికి రు. 50, 20, 10 ధరలతో టికెట్లు అమ్ముతారు. ఈ డబ్బుతో పేదవారైన తోటి కళాకారుల సంక్షేమం కోసం ఉపయోగిస్తారు. అలాంటి డ్రామాల విషయంలో కూడా 20 శాతం ట్యాక్స్ వసూలు చేయడమనేది ఎక్కడి పద్ధతి? అలాగే ఏదైనా ఛారిటీ పర్పస్ కోసం మ్యూజికల్ నైట్స్ లాంటి కార్యక్రమాలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తున్నది అలాంటి వాటిపై కూడా 20 శాతం పన్ను వేయడం మంచిదేనా? ఇదేమి న్యాయం సార్?

రా 7.00

మీరు యాజమాన్యం మీద భారం పెట్టండి, అభ్యంతరం లేదు. రెగ్యులర్‌గా నడిచే జూద గృహాల మీద యాక్షన్ తీసుకుని పన్నులు వేయండి, అభ్యంతరం లేదు. ఇప్పుడు టూరిజం ఇంప్రూవ్ చేయాలని, ఎంటర్‌టైన్‌మెంటు పెంచాలని అనుకుంటున్నారు, టూరిజాన్ని ఇంప్రూవ్ చేయాలన్నది గవర్నమెంటు పాలసీ. ఈరోజు మీరు తీసుకుంటున్న చర్యలను చూస్తే, టూరిజం మీద కూడా కత్తెర వేసే విధంగా వుంది. కాబట్టి బిల్లు నెంబర్ 34 ను విత్‌డ్రా చేసుకోండి, నెక్స్ట్ సెషన్‌లో పెట్టండి . 33, 35 బిల్లులను మేము బలపరుస్తున్నాం .అయితే బిల్లు 34కు సంబంధించి కొన్ని అనుమానాలు ఉన్నాయి, కావున దాన్ని విత్‌డ్రా చేసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ జి. కిషన్ రెడ్డి : అధ్యక్షా, ముందుగా బిల్లు 35 ను నేను పూర్తిగా సమర్థిస్తున్నాను. ఇది పెద్ద నిర్మాతల కోసమో, లేక పోతే కొద్దిమంది వ్యక్తిగతమైన ఫ్రెండ్స్ కోసమో తీసుకొచ్చినటువంటి బిల్లు కాదు ఇది . తెలుగు పరిశ్రమ చెన్నై నుంచి హైదరాబా

దుకు తరలి రావాలని, తెలుగు పరిశ్రమ పరాయి రాష్ట్రం నుంచి మన రాష్ట్రానికి తరలి రావాలని స్వర్గీయ చెన్నారెడ్డిగారు ప్రయత్నం చేశారు. అప్పుడు ఈ పన్ను లేదు. అనేక మంది కార్మికులతో ఈ పరిశ్రమ తమిళనాడు నుంచి వచ్చి హైదరాబాదులో స్థిరపడింది. కాలక్రమేణా స్వర్ణీయ ఎన్.టి. రామారావుగారు ఆరోజు ఆవేశపూరితంగా నిర్ణయం తీసుకుని స్లాబు సిస్టం పెట్టిన కారణంగా ఈ తెలుగు పరిశ్రమ చాలా ఇబ్బందులు పడింది. తెలుగు పరిశ్రమ పూర్తిగా హైదరాబాదుకు రావాలని మనమందరమూ భావించినప్పటికీ, ఇక్కడికి వచ్చిన తర్వాత స్లాబు సిస్టం వల్ల అనేక ఇబ్బందులకు గురైంది. సినిమా ఇండస్ట్రీ అన్నది కొంతమంది వ్యక్తులకు సంబంధించినది కాదు. ధనిక పేద అనే తారతమ్యాలు లేకుండా ఇది కోట్లాది మంది ప్రజలకు వినోదాన్ని పంచుతోంది, కోట్లాది రూపాయలు మన రాష్ట్ర ప్రభుత్వ ఖజానాకు అందుతున్నాయి, లక్షలాది మంది కార్మికులు ఆధారపడి జీవిస్తున్న పరిశ్రమ ఇది. ఈ స్లాబు సిస్టం వల్ల పెద్ద హీరోల సినిమాలు తీసే పెద్ద నిర్మాతలే లబ్ధి పొందారే తప్ప చిన్న నిర్మాతలకు దీని వల్ల భారం పడింది. అనేక రకాలుగా నష్టం కలిగింది. ఈ స్లాబు సిస్టం వల్ల అనేక అనర్థాలు కలిగాయి. రాజశేఖర్‌రెడ్డిగారు ముఖ్యమంత్రి అయిన తర్వాతే వచ్చిన చర్చ కాదు ఇది. 1985 నుంచి వస్తోంది, 1990 మొత్తం చర్చ జరిగింది. 2000 సంవత్సరం నుంచి కూడా అనేక రకాలుగా చర్చ జరిగింది. అనేక రెప్రజెంటేషన్స్ వచ్చాయి. దాన్ని రాజశేఖర్ రెడ్డిగారు కన్సిడర్ చేయడం జరిగింది. హౌస్ ఫుల్ అయినా కాకపోయినా ట్యాక్స్ కట్టాలనే నిబంధన వల్ల అనేక థియేటర్స్ మూతపడ్డాయి. ఈ స్లాబు సిస్టం వల్ల ఆంధ్ర ప్రదేశ్‌లో అనేక థియేటర్లు మూట పడ్డాయి. మ్యారేజ్ హాల్స్‌ను, సినిమా థియేటర్స్‌ను కూల్చేసి మల్టీ స్టోరీడ్ కాంప్లెక్స్‌లను కట్టారు స్లాబు సిస్టం కారణంగా. దీని కారణంగా థియేటర్ల యజమానులకు, బ్యాక్‌గ్రౌండ్‌లో పని చేసే వందలాది మంది కార్మికులకు నష్టం కలిగింది. స్లాబు సిస్టం తీసుక రావాలని సినిమా ఇండస్ట్రీస్ వారు కోరారా? దురదృష్టకరమంటే, ఈరోజు పరిశ్రమ బతికి బట్టకట్టాలంటె పెద్ద సినిమా తీయాలా, చిన్న సినిమా తీయాలా అనే చర్చ జరుగుతోంది. ఈ స్లాబు సిస్టం వల్ల లాభం పొందే సినిమాలు సంవత్సరానికి 25 కూడా రావు. అయితే సామాజిక స్పృహతో వచ్చే సినిమాలు 75 వస్తున్నాయి. ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత సినిమా ఇండస్ట్రీస్ వాళ్లతో మాట్లాడి జూన్ 8న జీ.ఓ. నెం . 1116 ను తీసుకొచ్చారు. అయితే ఇక్కడ పెట్టిన బిల్లుకు ఆ జీ.ఓ. కు కొంత తేడా వుంది. ఆ జీ.ఓ. లో యాజ్ ఇటీజ్‌గా వున్న ఫెసిలిటీస్‌ను ఈ బిల్లులో కొంత మార్చడం జరిగింది. ఈ విషయాన్ని ఆలోచన చేయవలసిన అవసరం వుంది. ఫిల్మ్ ఛేంబర్ ఆఫ్ కామర్స్ వాళ్లతో కూర్చుని మాట్లాడిన తర్వాతే మీరు ఈ జీ.ఓ. 1116 ను జారీ చేశారు. దానికి ఈ బిల్లుకు ట్యాక్స్ కు సంబంధించి కొంత తేడా కనబడుతోంది. లోబడ్జెటు పిక్చర్ కు, హై బడ్జెట్ పిక్చర్‌కు సంబంధించి ట్యాక్స్ పర్సెంటేజీ విషయంలో, రేట్ల విషయంలో అనేక మార్పులు ఈ బిల్లులో వున్నాయి, ఇవి సినిమా ఇండస్ట్రీ కి న్యాయం చేసే విధంగా లేవు. ఆరోజు సన్మానం చేసుకున్నాం పూల దండలతో ,అప్పుడే ఇంత తొందరగా మార్పులు తీసుకొస్తే పరిశ్రమకు నష్టం వాటిల్లుతుంది. ఆ విషయాన్ని పునరాలోచన చేయలని, మంచి చట్టాన్ని తీసుకొచ్చి సినిమా ఇండస్ట్రీని పరిరక్షించడానికి కొంత మేలైన ప్రయత్నం చేయాలి. మున్సిపల్ కార్పోరేషన్ ఏరియాలో, సెలెక్షన్ గ్రేడు మున్సిపాలిటీలో, స్పెషల్ గ్రేడ్ మున్సిపాలిటీలో గాని ట్యాక్స్ రేటు సమానంగా వుంది. దీన్ని మార్పు చేసి స్పెషల్ గ్రేడు మున్సిపాలిటీ వంటి ప్రాంతాలలో ట్యాక్స్‌ను తగ్గించాలి. ఈరోజు అమ్మకం పన్నుకు సంబంధించి అన్ని మున్సిపాలిటీలలో, కార్పోరేషన్లలో ఒకటే రేటు పెట్టారు. చిన్న మున్సిపాలిటీలలో, సెలెక్షన్ గ్రేడు మున్సిపాలిటీలలో ఈ రేట్లు తగ్గించాలి. జీ.ఓ. లో మంచిగానే అవకాశాలు కల్పించారు గాని బిల్లులో వాటిని మార్చారు. కావున బిల్లు నెం . 34 విషయంలో ప్రభుత్వం పునరాలోచన చేయవలసిన అవసరం వుంది. దీని వల్ల కొన్ని విపరీతమైన పరిస్థితులు ఏర్పడుతున్నాయి. ప్రదర్శనలు, సంగీత కచేరీలను డబ్బులు పెట్టి తిలకించే పరిస్థితులు మన రాష్ట్రంలో లేవు. మన భారతీయ సంస్కృతిని కాపాడడానికి ఇంద్రజాల ప్రదర్శనలు, సంగీత కచేరీలు తదితర నాటకాలున్నాయి. ఇంద్రజాల ప్రదర్శనను వేల మంది ప్రజలు వచ్చి చూస్తే పరిస్థితి మన దగ్గర లేదు. ఇటువంటి వాటి విషయంలో ప్రభుత్వం పునరాలోచించాలి. వీటిని ప్రోత్సహించాలి. ఈ వినోదానికి సంబంధించి దాన్ని పొందడమే గాని ప్రభుత్వపరంగా దానికి ఏమీ ఖర్చు చేయడం లేదు. సినిమాల ద్వారా గాని ఇతరత్రా గాని మనం పెడుతున్న ఖర్చు ఎంత? ప్రభుత్వానికి వస్తున్న లాభం ఎంత? ప్రభుత్వం ఈరోజు చిన్న సినిమాలకు సామాజిక స్పృహ వున్న సినిమాలకు సబ్సిడీ ఇవ్వాలి, సంగీత కచేరీలు, ఇంద్రజాల ప్రదర్శనలను ప్రోత్సహించాలి. వాటిని ప్రోత్సహించకుండా ఇంకింత భారం వేస్తే ప్రభుత్వానికి వచ్చే ఆదాయం తగ్గుతుందని మనవి చేస్తున్నాను. మన భారతీయ సంస్కృతిని కాపాడడానికి ఇంద్రజాల ప్రదర్శనలు, సంగీత కచేరీలు తదితర నాటకాలను ప్రభుత్వం

ప్రోత్సహించి, వాటికి ప్రభుత్వపరంగా మరింత ఆర్థిక సహాయం చేయాలని కోరుతూ, ఈ బిల్లు విషయంలో మరొక సారి ఆలోచిస్తే బాగుంటుందని చెబుతున్నాను. మీరు ఎ.పి. ఫిల్మ్ ఛేంబర్ వారితో అగ్రిమెంటు చేసుకున్న తర్వాతే ఈ జీ.ఓ. నెం . 1116 ను ఇచ్చారు. ఫిల్మ్ ఇండ్రస్టీని రక్షించాలనే ఉద్దేశ్యంతో మీరు తీసుకొచ్చిన ఈ జీ.ఓ.లో ఇప్పుడు మార్పులు చేయకండి, యాజ్ ఇటీజ్‌గా చట్ట రూపంలో పెట్టండి, అవసరమైతే వాయిదా వేసి దీన్ని చట్ట రూపంలో తీసుకరండని ప్రభుత్వాన్ని కోరుతూ సెలవు తీసు కుంటున్నాను.

రా.7.10

శ్రీ నాయని నర్సింహారెడ్డిః అధ్యక్షా, ప్రభుత్వం బిల్లు నెం .35 ప్రవేశపెట్టింది. దానిని మేము సమర్థిస్తాము. ఎందుకంటే నిజంగా ఈనాడు స్లాబ్ తీసివేసి సినిమాలు నడపడానికి ప్రభుత్వం ప్రయత్నం చేయడం చాలా ప్రశంసనీయము. సినిమా హాల్సు కమ్యూనిటీ హాల్సులుగా, ఫంక్షను హాల్సుగా మారి పోయాయి. చాలా మంది నష్టపోయారు. దానిని మార్చినందువల్ల ఉద్యోగస్తులు, ప్రొడ్యూసర్సు నష్టపోయారు. ఈ సిస్టమ్ పెట్టడం చాలా మంచి కార్యక్రమం . దీనిని సమర్థిస్తున్నాము. బిల్లు నెం .34 అనేది చాలా అన్యాయం . వినోద పన్ను ఏమిటి? వాళ్లకు పన్ను వేయడమేమిటి? సామాజిక జాగృతి కొరకు వినూత్న కార్యక్రమాలు చేసే వారికి పన్ను వసూలు చేయడం న్యాయం కాదు. సమ్మతం కాదు. దానిని పునరాలోచించాలి. ఒకటి మంచి పని చేశారు. ఇంకొకటి మంచి పని కాదు. అన్నీ మంచి పనులు చేయండి. మంచి పేరు తెచ్చుకోండి. సినిమా ప్రొడ్యూసర్సును కాపాడుతూ, టాక్సులు వేయడం న్యాయం కాదు. గ్రామాలలో నాటికలు, వీది నాటకాలు వేసే వారి మీద, టాక్సులు వేస్తే చాలా కష్టం . సోషల్ ఆర్గనైజర్సు కొన్ని ప్రోగ్రామ్స్ ఆర్గనైజ్ చేసి టికెట్ పెట్టి, కలెక్ట్ అయిన డబ్బును వీకర్ సెక్షన్సుకు, వికలాంగులకు ఇస్తారు. ఇటువంటి మంచి కార్యక్రమాలకు సహాయం చేసే వాటి మీద పన్ను వేయడం న్యాయ కాదు. దీని గురించి పునరాలోచించాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ రౌతు సూర్య ప్రకాష్‌రావు (రాజమండ్రి)ః అధ్యక్షా, చలన చిత్ర రంగానికి ఈ బిల్లు గొప్ప వరము. ఒకసారి చరిత్రను పరిశీలించినట్లయితే 1984లో ఈ శ్లాబ్ సిస్టమ్ ప్రవేశపెట్టడం జరిగింది. ఈ శ్లాబ్ సిస్టమ్ వచ్చిన తరువాత పూర్తిగా ధియేటర్సు అన్నీ కూడా మూతపడే పరిస్థితికి వచ్చింది. తక్కువ బడ్జెట్‌తో తీసే చలన చిత్రాలు నిలిచిపోయే పరిస్థితి వచ్చింది. చలన చిత్ర రంగంపై ఆధారపడ్డ అన్ని రంగాల వారు కూడా పూర్తిగా నష్టపోయే పరిస్థితి వచ్చింది. గత సమావేశాలలో ముఖ్యమంత్రిగారు వీడియో పైరసీ బిల్లును తీసుకురావడంతో పూర్తిగా చలన చిత్ర రంగమునకు మరల ఉపశమనం కలిగింది. ఈ బిల్లు ద్వారా పూర్తిగా చలన చిత్ర రంగానికి మరల ఉపశమనం కలిగే పరిస్థితి ఉంది. ఈ బిల్లులో 34 మాత్రమే సంగీత కచేరిలు, చిన్న చిన్న సాంస్కృతిక ఎంటర్‌టైన్‌మెంట్ టాక్సు ఉపశమనం కలిగించే బిల్లు ను పూర్తిగా ఆమోదిస్తూ చలన చిత్ర రంగానికి ఉపశమనం కలిగిస్తుందని తెలియ చేస్తున్నాను.

శ్రీ మాగంటి వెంకటేశ్వరరావు ః అధ్యక్షా, ఈ రోజున మన వాణిజ్య శాఖా మంత్రిగారు ప్రవేశపెట్టిన బిల్లు పూర్తిగా సమర్థిస్తున్నాను. చాలా మంది సభ్యులు అనేక రకాలుగా ఎన్నో విషయలు చెప్పారు. సినిమాల గురించి, సినిమా రంగం గురించి ఎంటర్‌టైన్‌మెంట్ టాక్సు గురించి ఆనాటి ముఖ్యమంత్రి లేట్ మర్రి చెన్నారెడ్డిగారు ఆంధ్ర రాష్ట్రానికి ఇండస్ట్రీని తీసుకురావాలని పట్టుపట్టి ఈ రాష్ట్రానికి వచ్చిన తరువాత సినిమాలు తీసిన తరువాత సబ్సిడీలు ఇవ్వడం జరిగింది. స్టూడియోలు , యూనిట్సు వారు అవుట్ డోర్ యూనిట్సు, డబ్బింగ్, రికార్డింగ్ ధియేటర్సు మొదలైనవి పెట్టడం జరిగింది. దానికి భిన్నంగా ముఖ్యమంత్రిగారు అధికారంలో రాగానే కేవలం రాష్ట్ర ప్రజలకు ముఖ్యమంత్రి అయినప్పటికి తొమ్మిది సంవత్సరాల నుండి అనేక రకాలుగా చాలా మంది చేయలేదనే ఉద్దేశ్యముతో , వారికి మంచి చేయాలని ఉద్దేశ్యముతో చాలా మంచ్రి కార్యక్రమాలు సినిమా ఇండస్ట్రీస్‌కి చేయడం జరిగింది. రైతంగానికి అన్ని రంగాలలో ఎలా చేశారో అలాగే సినిమా రంగానికి కూడా చేయడం జరిగింది. క్లోజ్ సర్క్యూట్ ద్వారా అని ఇంకొకటి కాదు. రాష్ట్ర ప్రజలను కాని ధియేటర్సును, ఎగ్జిబిటర్సు, డిస్ట్రిబ్యూటర్సును

దృష్టిలో ఉంచుకొని సినిమా రంగానికి ముఖ్యమంత్రిగారు చాలా బాగా చేశారు. ఫిల్మ్ ఇండస్ట్రీ ఇక్కడికి రాగనే ఫిల్మ్‌నగర్, కల్చరల్ సెంటర్, **మా** అసోసియేషన్, ప్రొడ్యూసర్స్ అసోసియేషన్ మొదలైనవి వచ్చాయి. సినిమా రంగంలో ఉన్న వారికి గల ఇబ్బందులను తొలగించుకోవడం కోసం అసోసియేషన్ పెట్టడం జరిగింది. ఈ టాక్సు విధానం చూస్తే పర్సెంటేజ్ టాక్సు పెట్టారు. శ్లాబ్ విధానం వల్ల ఎన్నో థియేటర్సు మూతపడ్డాయి. ఇప్పుడు ఎన్నో థియేటర్సు తెరవడానికి అవకాశం ఉంటుంది. కొన్ని కొన్ని రాష్ట్రాలలో తమిళనాడు, కర్నాటక, మద్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, ఢిల్లీలో, వెస్ట్‌బెంగాల్‌లో మొదలైన చోట్ల హీరో పరంగా కొన్ని సినిమాలకు ఎక్కువగా రెవిన్యూ రావడానికి అవకాశం ఉంటుందని, అటువంటి సినిమాలకు 2, 3 వారాల వరకు ఒక శ్లాబ్ సిస్టమ్ పెట్టడం జరిగింది. ఆ విధంగా చేయడం వల్ల రెవిన్యూ కలెక్షన్సు బాగుంటాయి. ప్రతి సినిమా వారం రోజుల వరకు మాఫియా గ్యాంగుల దగ్గర, బ్లాక్ మార్కెటింగ్ వారి దగ్గర, గ్యాంగ్సు దగ్గర టికెట్లు ఉండడం జరుగుతుంది. ఆ కలెక్షన్ అంతా వాళ్లు తీసుకోవడం జరుగుతుంది. తప్పనిసరిగా ఈ బిల్లులో ఆ సిస్టమ్ పెట్టాలని మంత్రిగారిని కోరుతున్నాను. మల్టిప్లెక్స్ థియేటర్సు, బెంగుళూరు, కర్నాటకలలో చూస్తే ప్రతి రోజు రు.300లు, రు.500లు టికెట్సు అమ్మేవారు. దానిలో ఇంక్లూడింగ్ ఫుడ్ అన్నీ సర్వ్ చేస్తారు. పూర్వం దూరదర్శన్‌లో బ్లాక్ అండ్ వైట్ లో వారానికి ఒక సినిమా మాత్రమే వచ్చేది. ఇప్పుడు 170 ఛానల్సులో రోజుకు ఒక్క సినిమా చొప్పున అన్ని భాషలలో 170 సినిమాలు వస్తున్నాయి. అయినా సినిమా రంగాన్ని ప్రభుత్వం ఎన్నో రకాలుగా ఆదుకుంటుంది. మిగతా సభ్యులందరూ ఈ బిల్లును తప్పనిసరిగా ఆమోదించాలని కోరూకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎమ్. వెంకట రమణ (కూచినపూడి) : మన సాంప్రదాయ బద్ధమైన పద్య నాటకాలు, ఇంద్ర జాలాలు, సర్కస్ కోసం వేరే రాష్ట్రాల నుండి మన రాష్ట్రానికి వచ్చి ప్రదర్శనలు ఇవ్వడం జరిగింది. వారి మీద మనం టాక్సు వేస్తే చాలా కష్టం . సుమారు 20 సంవత్సరాల క్రితం అనేక సర్కస్ కంపెనీలు, ఇంద్రజాలికులు ఉండేవారు. ఇప్పుడు అరుదుగా 1, 2 కంపెనీలు మాత్రమే ఉన్నాయి. మన రాష్ట్రానికి వచ్చే వారి మీద టాక్సు వేస్తే వారు ఇక్కడికి వచ్చే మార్గం ఉండదు. పద్యనాటకాలలో ఆంధ్ర భాషలో నే ఉన్నాయి. అవి ఏదో ఒక ఊరిలో జరుగుతూ ఉంటాయి. ఉదాహరణకు సురభి నాటక సంస్థను ప్రోత్సహించాలని మన ప్రియతమ ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డిగారు వారిని ప్రోత్సహించాలని సబ్సిడీ రూపంలో ప్రతి రోజు కార్యక్రమాలు ఒక ఏరియాలో ఏర్పాటు చేయాలని మన ప్రభుత్వం నిర్ణయించింది.
రా.7.20

అటువంటప్పుడు వారికి టాక్స్ వేస్తే చాలా ఇబ్బంది అవుతుంది. అదే విధంగా, కొన్ని సమస్యలకు నాటకాలు, నృత్యాలు,మిమిక్రీ మొదలైనవి చేసి డబ్బు సంపాదించే ఏర్పాటు ఉంది. వాటన్నింటిని టాక్స్ నుండి తప్పించాలని తమద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ పి. కేశవ్: ఈ సభ్యులందరిలో ఏకాభిప్రాయం వచ్చింది. ఈ బిల్లు కొణతల రామకృష్ణగారు పెట్టారంటే ఎవరూ నమ్మరు. చిన్న చిన్న ప్రాణాల మీద పెద్ద పెద్ద టాక్స్ వేసే విధంగా ఈ బిల్లు వచ్చింది. కాంగ్రెస్ పార్టీ వైపు నుండి మాట్లాడిన ప్రతీ సభ్యుడు దీనిని విభేదించారు. మేము చెబితే ఎలాగూ ఆలోచించే పక్షంలో ఉండరు. మిత్ర పక్షాలు చెప్పాయి. కాంగ్రెస్ పార్టీ స్వపక్షం చెప్పింది. బిల్లును మొత్తం సొసైటీ అంతా వ్యతిరేకిస్తుంది. కాబట్టి ప్రభుత్వం పునరాలోచించుకొని, బిల్లును విత్‌డ్రా చేసుకొవలసిందిగా కోరుతున్నాను, లేదు, అవసరం అనుకుంటే కొన్ని మార్పులు చేసుకోవలసిందిగా కోరుతున్నాను. పెద్ద వారు ఉంటే, వారినే టార్గెట్ పెట్టుకొని చేస్తే బాగుంటుంది. దానికి అభ్యంతరం లేదు. చిన్న చిన్న ప్రాణాలను ఇబ్బంది పెట్టడానికి ఈ బిల్లును డిజైన్ చేశారు. దీని ద్వారా సాధించేదేమంటే, హైదరాబాదు చుట్టుప్రక్కల ఉన్న వారిని టార్గెట్ చేయవచ్చు. పల్లెలలో, గ్రామాల్లో జిల్లా హెడ్ క్వార్టర్స్‌లో ఉండేవారు డిపార్ట్‌మెంట్ హెరాస్‌మెంట్‌కి గురవుతున్నారు. మాకు ఫ్రీ టిక్కెట్లు పంపిస్తారాఅనేది మొదలై ఎక్కడికో సమస్య పోతుంది. తమ ద్వారా కోరేదేమంటే, ఈ బిల్లుని ప్రస్తుతానికి ఉపసంహరించుకొని

పునరాలోచించవలసిందిగా కోరుతున్నాను. తొందర లేదు. కావాలంటే వచ్చే శాసనసభ సమావేశాల్లో బిల్లు పెట్టుకోవాలని రిక్వెస్ట్ చేస్తున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్యః బిల్లు నెంః34 కొంచెం కాన్సన్ట్రేట్ చేయవలసిన అవసరం ఉంది. దీనికి సంబంధించి మంత్రిగారు వినాలి. ఉద్దేశ్యాలకు సంబంధించిన కారణాల్లో క్లారిటి లేదు. సురభి కంపెనీ మూత పడింది. ఫ్రీగా నడిపించారని పోలీసుల వేధింపులు, ఇతరత్రా వేధింపులు, అవసరం అనుకుంటే టాక్స్ కట్టడం లేదని కేసు కూడా రిజిష్టర్ అవుతుంది. వీరు టార్గెట్ పెట్టారు. విదేశాల వారు రకరకాలుగా చేస్తున్నారు. బ్రిడ్జ్‌లు దిగకుండా ఫ్లై ఓవర్ నుండి పోతున్నారు. దీనికి వారిని స్పెసిఫిక్‌గా పెట్టమంటున్నాను. తప్పు ఏమిటని అడుగుతున్నాను. స్పెసిఫిక్‌గా పెడితే మంచిది. ఆ విధంగా అయితే ఆ జోలికి ఎవరూ పోరు. పడేదల్లా చిన్న చేపే. పెద్ద చేప అయితే మంచి మేత పెడుతుంది. వారి జోలికి పోరు. మిత్రులు గఫూర్‌గారు చెప్పిన దాని గురించి మంత్రిగారు ఆమోదించారో, లేదో తెలియదు. బిల్లులోని ఉద్దేశ్యాలు కారణాలులో పేజి.నెం.10లో , " ఈ చట్టం క్రింద వినోదము అను పదము ప్రవేశము కొరకు చెల్లింపుపై వ్యక్తులను అనుమతించు చలనచిత్ర ప్రదర్శనగా నిర్వచించడం జరిగింది. చలన చిత్ర ప్రదర్శన కానట్టి ఇతర వినోదములు స్వభావరీత్యా వినోదములే అయినా అవి ప్రస్తుతమున్న వినోదపు పన్ను పథకము యొక్క పరిధిలోకి రావు.

వినోదము యొక్క నిర్వచనము వినోదపు పన్ను విధింపులో రాజ్యము యొక్క అధికారముల పై పరిధులను విధిస్తున్నందువలననూ మరియు ఆ వినోదములు కూడా తీరికతో కూడిన క్రియాశీలత కలిగినవే అగుటవలన, సంగీత కచేరీలు, ఇంద్రజాల ప్రదర్శనలు, సాంస్కృతిక ప్రదర్శనల వంటి ఇతర విధమైన వినోద కార్యక్రమాలను కూడా కలుపుకొంటూ వారి యొక్క ప్రవేశ ఛార్జీలపై కూడా పన్ను విధించి సముచితముగా ఉపయోగించవలెనని ప్రభుత్వము ప్రతిపాదించింది.''అని ఉంది. ఈ పదజాలం అంతా కూడా చిన్న చిన్న కళ లన్నింటికీ వస్తుంది. ప్రాచీన కళలవారు భరతనాట్యం చేసే వారిని ఎందుకు పెట్టలేదు . తమరికి తెలుసో, తెలియదో, చిన్నప్పుడు మేము చూసేవారము. భాగవతులు వస్తే, ఆ పోలీస్ పటేల్‌కి చెప్పకుండా వారు వస్తే వారికి తన్నులే తన్నులు. తమరి ఏరియాలో ఉందో, లేదో. మా చిన్న తనంలో అనుమతి లేకుండా వేశారని ఆ విధంగా చేసేవారు. ఇప్పుడు ఈ టాక్స్ వీరు పెట్టిన తరువాత పోలీసు వారికి కోపం వస్తే, అటువైపు నుండి వచ్చేవి తన్నులే. వారి టార్గెట్, వారి లక్ష్యం మాకు అర్థం అయింది. ఆ లక్ష్యాన్ని ఎలా నిర్వర్తిస్తారో స్పష్టంగా పెట్టవలసిందిగా కోరుతున్నాను. ఇది వినోదానికి పెట్టింది. జల విజ్ఞాన జాతర వారు మూఢ నమ్మకాల వల్ల ఇంద్రజాల మహేంద్రజాలం లాంటివి ఎన్నో సృష్టిస్తున్నారు. ఈ మూఢత్వం మీద కోపం ఉన్న పెద్దలు నువ్వు ఉత్తగా చూపిస్తున్నావుఅని తన్నడానికి వీలుంది. ఇది కూడా ఆలోచించవలసిన అవసరం ఎంతైనా ఉంది. అయ్యగారి జంధ్యాలు, అయ్యగారికే ముప్పు అవుతాయని మా వద్ద అన్నారు. వారి టార్గెట్ అర్థమయ్యింది. దీనిని ఇప్పుడు పెట్టకుండా వచ్చే సమావేశాల్లో ప్రవేశపెట్టవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ చాడా వెంకటరెడ్డిః ముఖ్యమంత్రి డా.వై.ఎస్. రాజశేఖరరెడ్డిగారు స్వయంగా ఆంధ్రప్రదేశ్ ప్రజా నాట్య మండలి కళా ఉత్సవాలకు వచ్చినప్పుడు, వారి ఆలోచనా విధానాన్ని వ్యక్తపరచారు. వృత్తిరీత్యా కళాకారుల మీద ఒక్కపైసా కూడా టాక్స్ వేయరాదని, మా ప్రభుత్వం కళలను ప్రోత్సహిస్తుందని అన్నారు. అందులో మన కళాకారుల పట్ల మా ప్రభుత్వానికి సదుద్దేశ్యం ఉంది. గతంలో ఉన్న ప్రభుత్వానికి మాకూ తేడా ఉందని స్పష్టంగా చెప్పారు. ప్రపంచీకరణ సరళీకృతం అయిన తరువాత వచ్చిన మార్పులకు అనుగుణంగా, ఈ కేబుల్స్ వచ్చిన తరువాత గౌరవ కళాకారులు బజారులో పడిపోయారు. వారు అంతా అన్నమో రామచంద్ర అని అలమటిస్తున్నారు. వారిని ఆదుకోవలసిన పరిస్థితి ఉంది. 20 శాతం టాక్స్ వేస్తామని చెబుతున్నారు. అధికారులతో ఆలోచించారు. అధికారులు పాండిత్యం అంతా పొందుపరచారు. ఇందులో వీరి పైన టాక్స్ 20 శాతం వేయకుండా మార్పు చేసి ఈ బిల్లును పాస్ చేసుకుంటే అభ్యంతరం లేదు.

శ్రీ కొణతాల రామకృష్ణ: తమ ద్వారా సభ్యులందరికి అభినందనలు తెలియచేస్తున్నాను. మొట్టమొదటసారిగా ఈ సభలో అందరూ ఏకాభిప్రాయాన్ని వ్యక్తపరచారు. ఇందులో మిస్‌కాన్సెప్షన్ ఉంది. వాస్తవానికి ఈ రాష్ట్రంలో సినిమాటోగ్రఫీ అభివృద్ధి చెందాలని, పూర్తిగా వ్యవస్థ నామరూపాలు లేకుండా పోతున్న తరుణంలో స్లాబ్ సిస్టాన్ని ప్రవేశపెట్టారు. చాలా థియేటర్లు మూతపడ్డాయి. సామాన్యుల చీపెస్ట్ ఎంటర్‌టైన్‌మెంట్ సినిమా. అక్కడికి వెళ్లి చూడడంతప్ప వేరే ఎంటర్‌టైన్‌మెంట్ ఉండదు. అటువంటిది ఈ స్లాబ్ సిస్టం వచ్చి లోయర్ రేట్ల సీట్లు తగ్గించి, రేట్లు విపరీతంగా పెంచారు. దానికి లిమిట్ కూడా లేదు. ఒక్కో చోట రు.500, రు.1,000 లు కూడా ఉంది. సామాన్యుడు సినిమా చూసే పరిస్థితి లేదు. ఆఖరికి ప్రజలకు ఉపయోగపడే సామాజిక స్పృహతో సినిమా తీసే పరిస్థితి పూర్తిగా లేకుండా పోయింది. గతంలో కళాత్మక సినిమాలు, లో బడ్జెట్ సినిమాలు నెలకు ఒకటి చొప్పున వచ్చేవి.

ఇప్పుడు ఆ పదజాలం లేకుండా పోయింది. వాస్తవానికి ఈ రాష్ట్రంలో సినిమా పరిశ్రమ అభివృద్ధి చెందటానికి కాంగ్రెస్ హయాంలో చెన్నారెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కృషి చేసి, ఈ పరిశ్రమను ఇక్కడికి తీసుకువచ్చారు. చాలా విధాలుగా ప్రోత్సాహకాలు కల్పించారు. చెన్నైలోని పరిశ్రమను ఇక్కడకు తీసుకురావడానికి వారు ఎంతో ఇబ్బంది పడ్డారు. అల్టిమేట్‌గా వారు సక్సీడ్ అయ్యారు. ఈనాడు మొత్తం దేశంలోనే, అత్యధిక సినిమాలు ప్రొడ్యూజ్ చేసుకునే కేంద్రంగా హైదరాబాదు రూపొందింది. ఈ గౌరవం తప్పకుండా కాంగ్రెస్‌కే పార్టీకే దక్కుతుంది. ఈనాడు సామాన్యులకు ఉపయోగపడే విధంగా కాకుండా ఎగ్జిబ్యూటర్స్, డిస్ట్రిబ్యూటర్స్, ప్రొడ్యూజర్స్‌కి అందరికి హెల్దీ కాంపిటీషన్ వచ్చే విధంగా అన్ని వర్గాల ప్రజల సహకారం తీసుకొని చేస్తున్నారు. ఇందాకే సభ్యులు గోపాలకృష్ణగారు మాట్లాడారు. సినిమా పరిశ్రమలో అప్పుడు పాటలు పాడడానికి ముందుకు వచ్చే వారు కాదన్నారు. వారు కూడా ఏదీ మనసులో పెట్టుకోకుండా మాట్లాడారు. ఒక మంచి వ్యవస్థ అనేది ఉండాలి. అటువంటి వ్యవస్థ రావడానికి అన్ని చర్యలు తీసుకోవాలనే ఆలోచనతో ఒక సబ్ కమిటిని ఏర్పాటు చేసి సిఫారసులు తీసుకొని ఒక ఆర్డినెన్స్ ద్వారా ఈ స్లాబ్ సిస్టంని తొలగించి రేట్లను సవరించడం జరిగింది. దానికి నిబంధనలు పెట్టారు. హయ్యస్ట్ రేట్ రు.40కన్నా ఎక్కువ కార్పొరేషన్లలో ఉండరాదని సీలింగ్ పెట్టడం జరిగింది. మున్సిపాలిటీలలో ఆ రేటు రు.30 కి పెట్టారు. లోయర్ కెపాసిటి గతంలో తగ్గించిన దానిని, కనీసం 20 శాతం వరకూ లోయర్ రేట్ సీట్ కెపాసిటి ఉండాలనే లోయర్ క్లాసెస్‌కి పెట్టారు. సామాన్యుడు రు.10 తో సినిమాకు వెళ్లి ఇంటికి వచ్చేటట్లు కార్యక్రమాలను ఏర్పాటు చేశారు.

రా.7.30

అధ్యక్షా, రేట్లు పెరిగిపోవడం వల్ల వీడియో పైరసి వచ్చి అందరూ నష్టపోయే పరిస్థితి వస్తే, వీడియో పైరసీని అరికట్టే బిల్లును కూడా మన ముఖ్యమంత్రి గారు తీసుకొచ్చి, దానిని అరికట్టే చర్యను తీసుకున్నారు. ఇటువంటి మంచి ప్రయోగం చేసి, సామాన్య ప్రజలకు తక్కువ ఖరీదుతో ఎంటర్‌టెయిన్‌మెంట్ తీసుకురావడానికి, అందరికీ లబ్ధి చెందడానికి ముఖ్యమంత్రిగారు ఈ కళ అభివృద్ధి చెందే విధంగా అమలుజరుగుతుంది. ఈనాడు రెండు వందలు, మూడు వందలు పెట్టి ఎంటర్‌టెయిన్‌మెంట్ చూపించేటువంటి వాటి మీద ట్యాక్స్ వేయకూడదనడం ఏమాత్రం ధర్మంగా ఉందనేది ఒకసారి అందరూ ఆలోచించాలి. రవీంద్రభారతిలో సంగీత కార్యక్రమాలు, భరత నాట్య కార్యక్రమాలు జరిగినా అటువంటి వాటి మీద ఏ పనిష్‌మెంట్ ఉండదు. దీనికి కూడా సెపరేట్‌గా రూల్స్ ఫ్రేం చేసుకొని, లిమిట్ దాటినటువంటి వాటికి మాత్రమే ఇది వెయ్యాలని ఉన్నాము.

(ఇంటరప్షన్స్)

సెపరేట్ రూల్స్ కూడా ఫ్రేం చేయడం జరుగుతుంది. ఇవన్నీ ఆలోచించే ఇది తీసుకురావడం జరిగింది. మ్యాజిక్ షోస్ మీద పీనలైజ్ చేసే ఆలోచన లేదు. వాటికి ఒక క్యాటగిరీ పెట్టుకొని ఆ క్యాటగిరీ దాటినప్పుడు మాత్రమే వేయడం జరుగుతుంది. ఈ ప్రభుత్వం నుండి వచ్చిందంటే తప్పనిసరిగా చట్టం అయి తీరుతుంది. తప్పనిసరిగా రూల్స్ ఫ్రేం చేయడం జరుగుతుంది. అందువల్ల ఎటువంటి అపోహలు పెట్టుకోనక్కరలేదు. రవీంద్రభారతిలో చాలా షోస్ జరుగుతుంటాయి. ఒకొక్క షో అయితే అయిదు వందలు, కొన్ని వెయ్యి రూపాయలు కూడా ఉంటాయి. అటువంటి వాటి పైకూడా ట్యాక్స్ వేయొద్దనడం ఏమాత్రం

ధర్మం కాదు.  సినిమాటోగ్రాఫి మాత్రమే కాదు, ఎంటర్‌టెయిన్‌మెంట్ కూడా  ఈ పరిధిలోకి తీసుకురావడానికి  ఈ బిల్లు. దానికి విపులంగా రూల్స్ వస్తాయి. ఎంటర్‌టెయిన్‌మెంట్ తీసుకురావడానికి తప్ప ప్రొడ్యూసర్లను కాపడడానికి కాదు.

(అంతరాయం)

34 విషయంలో సభ్యులు ఎవరూ కూడా అపోహ పడనవసరం లేదు.  రూల్స్ ఫ్రేం చేస్తాము.  రూల్స్ ఫ్రేం చేసేటప్పుడు గౌరవసభ్యుల సలహాలు కూడా తీసుకుంటాము.  ఇందులో వచ్చేది అంతా కూడా లోకల్ బాడీస్‌కే!  90 శాతం మున్సిపాలిటీస్‌కి వెళ్తుంది. పంచాయతీలకైతే యాభై ఆరు శాతం, 34 శాతం మండలాలకు వెళ్తుంది తప్పితే ప్రభుత్వానికి వచ్చే ఆదాయం కాదు. కాబట్టి  ఏ ఉద్దేశ్యంతో ఈ బిల్లును ప్రవేశపెట్టామో అర్థం చేసుకొని అందరినీ ఆమోదించవలసిందిగా  కోరుతున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య:  అధ్యక్షా,  మంత్రి గారు  అందరినీ అభినందించారు.  మేమనేదేమిటంటే ఒక్క మాట చేర్చమంటున్నాము.  కార్పొరేట్ వినోదం అని ఒక్క మాట చేర్చండి.  అది ఒక్కటి పెట్టమనండి చాలు. రూల్స్  ఇష్టం వచ్చినట్లు ఫ్రేం చెయ్యండి.   ఇరవై కాదు యాభై శాతం పెట్టమనండి we are welcoming it. కాని అన్నీ డీవియేట్ చేస్తున్నారు. చట్టం పెద్ద వాళ్లకు చుట్టం. ఇది మనం వింటున్నాము, చూస్తున్నాము.  కాబట్టి ఆ ఒక్క మాట పెట్టమనండి.

శ్రీ పి. కేశవ్ :  అధ్యక్షా, మంత్రి గారు  హడావిడిగా బిల్లు తెచ్చారు.  వారు మిస్‌కాన్సెప్షన్ మెంబర్స్‌కి ఉందని అన్నారు. ఎవరికీ కూడా మిస్‌కాన్సెప్షన్ లేదు.  టోటల్ క్లారిటీతో ఉన్నాము. టైపోగ్రాఫికల్ ఎర్రర్ చేసినా, అసెంబ్లీలో పాస్ అవుతుంది అదే ఇంప్లిమెంట్ అవుతుంది. ఇక్కడ పాస్ అయ్యే బిల్లు ఆమోదించకుండా పోతే  అధికారులు ఇబ్బంది పడతారు.  దయచేసి సామాన్యుడికి ఇబ్బంది పరిచే విధంగా తీసుకోకండి.   తొందర పడకండి. అఫీషియల్ అమెండ్‌మెంట్ పెట్టి కార్పొరేట్ ఎంటర్‌టెయిన్‌మెంట్ మీద మీకు అభ్యంతరాలున్నాయో you are free to take a decision.  రవీంద్ర భారతిలో అడుగుపెట్టి పది రూపాయలు పెట్టి టికెట్ కొంటే కూడా  I have to pay the  tax.  యం.ఎస్. సుబ్బలక్ష్మి బ్రతికొచ్చి  కచేరి పెడితే కూడా చాలా మంది వస్తారు.  దాన్ని డిస్కరేజ్ చేసే విధంగా చేస్తున్నారు. గతంలో శిల్పారామం కట్టారు ఎందుకు కట్టారు, ట్రేడిషనల్ ఆర్ట్స్‌ని ఎంకరేజ్ చెయ్యాలని కట్టారు.  ప్రతి టౌన్‌లో కట్టారు. ముఖ్యమంత్రి గారి స్వంత జిల్లాలో అవస్థ పడుతున్న సురభి సంస్థలను కూడా చూచి ఇట్లాండి చట్టాన్ని తీసుకురావడం సమంజసం కాదు. దయచేసి  అఫీషియల్ అమెండ్‌మెంట్ పెట్టండి.

శ్రీ చాడా వెంకట రెడ్డి:  అధ్యక్షా,  నవంబర్ 1న ముఖ్యమంత్రి గారు హామి ఇచ్చారు.  ఇందిరా పార్క్‌లో హామి ఇచ్చారు. కళాకారులకు మద్ధతు ప్రకటించారు.  కళలను ప్రోత్సహిస్తాము, కళలు కనుమరుగవుతున్నాయని చెప్పారు. నోటితో చెప్పి నొసటితో వెక్కిరిస్తున్నట్లుగా ఉంది.  తప్పనిసరిగా కార్పొరేట్ అని పెడితే బాగుంటుందని మా అభిప్రాయం.
రా.7.40

శ్రీ జి. కిషన్ రెడ్డి:  అధ్యక్షా, జి.ఒ. 1116,  ఏ.పి ఫిం ఛేంబర్ అఫ్ కామర్స్, చీఫ్ సెక్రెటరీతో  కమిటీ ఏదైతే ఫార్మ్ చేసారో , దానికి దీనికి చాలా తేడా ఉంది. అది క్లారిఫై చెయ్యాలి.

శ్రీ కొణతాల రామకృష్ణ:  అధ్యక్షా, ఇది తప్పని సరిగా కార్పొరేట్ ఎంటర్‌టెయిన్‌మెంట్  మీద మాత్రమే ఉద్దేశించబడింది. దీనికి సంబంధించిన రూల్స్ తప్పనిసరిగా తీసుకుంటాము.  రూల్స్ తీసుకొచ్చి  ఈ హౌస్‌లో పెడతాము. రూల్స్ చూడమనండి. అప్పుడు కూడా అసంతృప్తి పడితే, వారి సలహాలు కూడా తీసుకుంటాము.   అంతే కాని ఈ కళలను ఏ మాత్రం ప్రోత్సహించకపోవడం కాదు. సురభి నాటకాలు కూడా ప్రతి జిల్లాలో పెట్టాలని ఉద్దేశించారు.  అటువంటి దానికి ఏమి ఉండదు. అదే విధంగా జానపద కళా బృందాల  వంటి వాటికి కూడా వర్తించదు. అటువంటి ఆలోచన లేదు. ముఖ్యమంత్రి  గారు ఏ విధంగా

ప్రకటించారో ఆ విధంగా తూచా తప్పకుండా అమలు పరుస్తాము. రూల్స్ తప్పకుండా వస్తాయి. వాళ్లకంటే ఎక్కువ కన్సెర్న్ మాకుంది. కళలను పోషించాలి, కళలను ప్రోత్సహించాలనే ఆలోచనతో మేమున్నాము. తప్పనిసరిగా ఆ దిశలోనే వెళ్తాము. ఇవన్నీ కూడా చేస్తాము. రెవెన్యూ దీని మీద ఎక్కువ రాదు. ఎనిమిది నుండి పది కోట్లు వస్తుంది. అది కూడా లోకల్ బాడీస్‌కు వెళ్తుందని కోరుతూ అందరూ దీనిని ఆమోదించాలని కోరుతూ సెలవుతీసుకుంటున్నాను.

CHAIRMAN: The Question is

"That the Andhra Pradesh Entertainment Tax (Amendment) Bill, 2005 be taken into consideration."

(Pause)

The motion was adopted and the Bill was considered.

**Clause 2**
**Non-official amendment**

SRI KOMIREDDI RAMULU: Sir, I beg to move:

"That substitute the words "not be less than three times" with "not be less than four times" in Clause 2."

CHAIRMAN: Motion moved. The question is:

"That substitute the words "not be less than three times" with "not be less than four times" in Clause 2."

(Pause)

The motion was negatived and the amendment was lost.

CHAIRMAN: The question is:

"That Clause 2 do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clause 2 was added to the Bill.

**Clause 1, Enacting Formula and Long Title**

CHAIRMAN: There are no amendments to Clause 1, Enacting Formula and Long Title. The question is:

"That Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

SRI KONATHALA RAMAKRISHNA, MINISTER FOR COMMERCIAL TAXES, PROHIBITION AND EXCISE, COURTS AND LAW: Sir, I beg to move:

"That the Andhra Pradesh Entertainment Tax (Amendment) Bill, 2005 be passed."

శ్రీ పి. కేశవ్: అధ్యక్షా, సార్ ఈరోజు సాయంత్రం నుండి కూడా బిజినెస్ చాలా చక్కగా జరిగింది. ఈ బిల్లు పట్ల ఇంక్లూడింగ్ కాంగ్రెస్ పార్టీ కూడా వారికున్న అనుమానాలు వ్యక్తపరిచారు. ఇంత నిర్దయగా సామాన్యుడికి నష్టం కలిగించే విధంగా ఈ బిల్లును తీసుకువస్తున్నందుకు మేము వాకవుట్ చేస్తున్నాము.

(ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీకి చెందిన సభ్యులు సభ నుండి వాకౌట్ చేసారు)

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, అఫీషియల్ అమెండ్‌మెంట్ పెట్టారా అని మంత్రిగారిని అడుగుతున్నాను. రూల్స్ ఎవరు చేస్తారు? ఏ విధంగా ఫ్రేం చేస్తారు? నిమ్స్ హాస్పిటల్‌లో అవుట్ పేషెంట్‌గా ఎక్స్ ఎం.ఎల్.ఏలు వెళితే వాళ్లకు దిక్కు లేదు. నర్రా రాఘవరెడ్డి గారు ఇదే హౌస్‌లో మొత్తుకున్నారు. అప్పుడు ఎన్.టి. రామారావు గారు ఉన్నారు. అఫీషియల్ అమెండ్‌మెంట్ పెట్టమనండి. అఫీషియల్ అమెండ్‌మెంట్ పెట్టడానికి ఏమిటి ఇబ్బంది? వారికి వస్తున్నటువంటి సిగ్నెల్స్ నాకు అర్థమవుతున్నాయి. చాలా కాలం మీరు అటువైపు కూర్చోరు. వాళ్లను గైడ్ చేసే తీరు తప్పుగా ఉంది. వాళ్ల పద్ధతి బాగా లేదు. ఇది ప్రజా వ్యతిరేకమైన బిల్లుగా వ్యక్తమవుతుంది.

శ్రీ ఎన్. కిరణ్‌కుమార్ రెడ్డి: అధ్యక్షా, మంత్రి గారు రెండు సార్లు క్లియర్‌గా చెప్పారు. రూల్స్ ఫ్రేం చేసేటప్పుడు అందరి సలహాలను తీసుకుంటామని అన్నారు. వారు వినకపోతే ఎట్లా? ఇది మంచి పద్ధతి కాదు. మినిస్టర్ గారు categoricalగా చెప్పారు.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, కిరణ్‌కుమార్ రెడ్డి గారు పై నుండి బెల్లం పెడుతున్నారు, క్రింద నుండి కారం పెడుతున్నారు. వాళ్లు అర్థం చేసుకోవడం లేదు భేషజాలకు పోతున్నారు. ఇది ఆందోళనకరం, బాధాకరం. అందుచేత అఫీషియల్ అమెండ్‌మెంట్ పెట్టండి. రికార్డ్ తీసుకోండి.

రా.7.50

మేము అరచిన రికార్డ్, వారు చెప్పిన రికార్డ్ ఎవరూ తీసుకోరు. ఆ రకమైన పాత్రలో మంత్రిగారు ఒక మాట చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ కొణతాల రామకృష్ణ: వారు ఎందుకు అపోహ పడ్డారో నాకు అర్థం కావడం లేదు. ఇందులో స్పష్టంగా, ఈ హౌజ్‌లో ఒక అనౌన్స్‌మెంట్ చేసిన తరువాత అది అష్యూరెన్స్ అవుతుంది. అది వాయిలేట్ చేస్తే బ్రీచ్ ఆఫ్ ట్రస్ట్ అవుతుంది. తప్పకుండా ఏదైతే హౌజ్‌లో చెప్పడంజరిగిందో దానిని అమలు జరిపి తీరుతాం, రూల్స్ వారికి చెబుతాము. వారికి స్పష్టత లేకపోతే అమెండ్‌మెంట్ రూల్స్ ఉంటే, తప్పకుండా వాటిని తీసుకురావడానికి ఎటువంటి అభ్యంతరం లేదు. మేము చిత్తశుద్ధితో ఉన్నాము. వేరే రకంగా ఇబ్బంది పెట్టే ఆలోచన లేదు. రూల్స్ ప్రకారంగా, అందులో స్పష్టంగా ఏ క్యాటగిరిస్ ఉంటాయె అవి వారికి కూడా చూపిస్తాము. వారు కూడా చదవడం జరుగుతుంది. ఇందులో ఎటువంటి అపోహలు అవసరం లేదు. మేము అన్నాము కాబట్టి ఆ మాట చెల్లదని వారు, మేము కాదన్నాం కాబట్టి మాట చెల్లదుఅనే విధంగా అనుకుంటే ఇది మంచి పద్ధతి కాదు. తప్పకుండా కాన్ఫిడెన్స్ తీసుకోవాలి. ఒకరొకరికి మ్యూచ్యువల్ ట్రస్ట్ ఉండాలి. ఈ హౌజ్‌లో అష్యూరెన్స్ ఇచ్చాక కూడా ట్రస్ట్ లేకపోతే, ఇది ఆగస్ట్ హౌజ్‌ని ఇన్‌సల్ట్ చేసినట్లు అవుతుంది. ఇక్కడున్న పెద్దలు, విజ్ఞులయిన వారికి తెలియనిది కాదు. తప్పకుండా రూల్స్ ఫ్రేమ్ చేసేటప్పుడు వారికి సర్క్యులేట్ చేస్తాము. అవి చూసుకొని వారిని అభ్యంతరాలు తెలియచేయమనండి.ఆ మేరకు మార్పులు చేద్దాము. దయచేసి ఇవన్నీ కూడా ఆమోదించాలని కోరుతున్నాను.

CHAIRMAN: The question is:

"That the Andhra Pradesh Entertainment Tax (Amendment) Bill, 2005 be passed."

(Pause)

The motion was adopted and the Bill was passed.

**THE ANDHRA PRADESH ENTERTAINMENT TAX (SECOND AMENDMENT) BILL, 2005**

CHAIRMAN: The question is:

"That the Andhra Pradesh Entertainment Tax (Second Amendment) Bill, 2005 be taken into consideration."

(Pause)

The motion was adopted and the Bill was considered.

**Clause 2**
**Non-official amendment**

SRI KOMIREDDI RAMULU: Sir, I beg to move:

"That delete the words "musical concerts" in Clause 2(ii)(4)."

CHAIRMAN: Motion moved. The question is:

"That delete the words "musical concerts" in Clause 2(ii)(4)."

(Pause)

The motion was negatived and the amendment was lost.

CHAIRMAN: The question is:

"That Clause 2 do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clause 2 was added to the Bill.

**Clauses 3 and 1, Enacting Formula and Long Title**

CHAIRMAN: There are no amendments to Clauses 3 and 1, Enacting Formula and Long Title. The question is:

"That Clauses 3 and 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clauses 3 and 1, Enacting Formula and Long Title were added to the Bill.

SRI KONATHALA RAMAKRISHNA, MINISTER FOR COMMERCIAL TAXES, PROHIBITION AND EXCISE, COURTS AND LAW: Sir, I beg to move:

"That the Andhra Pradesh Entertainment Tax (Second Amendment) Bill, 2005 be passed."

CHAIRMAN: Motion moved. The question is:

"That the Andhra Pradesh Entertainment Tax (Second Amendment) Bill, 2005 be passed."

(Pause)

The motion was adopted and the Bill was passed.

## THE ANDHRA APRADESH ENTERTAINMENT TAX (THIRD AMENDMENT) BILL, 2005

CHAIRMAN: The question is:

"That the Andhra Pradesh Entertainment Tax (Third Amendment) Bill, 2005 be taken into consideration."

(Pause)

The motion was adopted and the Bill was considered.

### Clause 2
### Non-official amendment

SRI KOMIREDDI RAMULU: Sir, I beg to move:

"That substitute the item (c) of the Table (in page 2) of Clause 2 with the following:

| | | |
|---|---|---|
| "(c) Special Grade Municipality | (i) A/C and Air Cooled Theatres | 15% |
| | (ii) Other Theatres | 10%" |

CHAIRMAN: Motion moved. The question is:

"That substitute the item (c) of the Table (in page 2) of Clause 2 with the following:

| | | |
|---|---|---|
| "(c) Special Grade Municipality | (i) A/C and Air Cooled Theatres | 15% |
| | (ii) Other Theatres | 10%" |

(Pause)

The motion was negatived and the amendment was lost.

CHAIRMAN: The question is:

"That Clause 2 do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clause 2 was added to the Bill.

**Clauses 3 and 1, Enacting Formula and Long Title**

CHAIRMAN: There are no amendments to Clauses 3 and 1, Enacting Formula and Long Title. The question is:

"That Clauses 3 and 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clauses 3 and 1, Enacting Formula and Long Title were added to the Bill.

SRI KONATHALA RAMAKRISHNA, MINISTER FOR COMMERCIAL TAXES, PROHIBITION AND EXCISE, COURTS AND LAW: Sir, I beg to move:

"That the Andhra Pradesh Entertainment Tax (Third Amendment) Bill, 2005 be passed."

CHAIRMAN: Motion moved. The question is:

"That the Andhra Pradesh Entertainment Tax (Third Amendment) Bill, 2005 be passed."

(Pause)

The motion was adopted and the Bill was passed.

CHAIRMAN: The House is adjourned to meet again at 8.30 a.m. tomorrow, the 8th October, 2005.

(The House adjourned at 7.55 p.m. to meet again at 8.30 a.m. on 8th October, 2005.)